పరిశోధన

నాయని కృష్ణకుమారి

సారస్వత పరిషత్

హైదరాబాదు.

పరిశోధన

నాయని కృష్ణకుమారి

ఆంధ్ర సారస్వత పరిషత్

తిలక్ రోడ్ హైదరాబాదు.

ముద్రిణము 1970

వెల రూ. 6-00

ముద్రణ
శివాజీ ప్రెస్
సికింద్రాబాదు

తొలిపలుకు

శ్రీమతి నాయని కృష్ణకు[illegible] 'పరిశోధన' వ్యాసములు స్థాలీపులాకముగా చదివినాను ఈ వ్యాసములు మన సాహిత్యమునకు, సంస్కృతికి, భాషకు, జానపద వాఙ్మయమునకు [illegible], వా రప్పు డప్పుడు ఆయా పత్రికలకు వ్రాసినవి. కృష్ణకుమారిగారి బుద్ధి సునిశితము. ఒక పదమునుగూర్చికాని, ఒక పండుగను గూర్చికాని, కవి దేశకాలములగూర్చికాని, కవితా మాధుర్యమునుగూర్చికాని సరిక్రొత్తగా ఆలోచించు దృష్టి వారి కున్నది ఇట్టి గవేషణముతో సాగినవే వారి వ్యాసములన్నియు అందుకే ఈ సంకలనమునకు పరిశోధనమని పేరిడినారు. ఈ వ్యాసములందు ప్రతిదానిలో ఏదో ఒక క్రొత్త విషయము ప్రతిపాదింపబడినందున దీని కీ పేరు [illegible] నే యున్నది శ్రీమతి కృష్ణకుమారిగారు ఈ [illegible] ప్రతిపాదించిన విషయము లన్నింటితో అందరును ఏకీభవించలేకపోయినను వారి పరిశోధన దృక్పథమును, జిజ్ఞాసను అభినందింపకతప్పదు. జానపదగేయ గాథలగూర్చి పరిశోధించి నూతన విషయము లెన్నియో ప్రతిపాదించి పరిశోధకులుగా, పద్య గద్య కవిత అల్లి వారసత్వపు కవయిత్రిగా లబ్ధప్రతిష్ఠులైన శ్రీమతి నాయని కృష్ణకుమారిగారిని [illegible], వారింకను [illegible] మన భాషా సారస్వతరంగములందు ఇతోధిక కృషి చేయగలరని ఆశించుచున్నాను

హైదరాబాదు
20-2-1978.

డాక్టర్ బి. రామరాజు

నా మా ట

ఈ సంకలనంలో పొందుపరిచిన వ్యాసాలు, 1961 నుండి 1978 వరకూ అప్పుడప్పుడూ వివిధ ప్రముఖ పత్రికలకు నేను వ్రాసిన వ్యాసాలు – సారస్వత రంగంలో, వివిధ విషయాలమీద ఈ పాతికేళ్ళుగా, నాలో క్రమ పరిణామం చెందుతున్న అభిప్రాయాల స్వరూపాన్ని చూపించే వ్యాసావళి. ఈ అభిప్రాయాలను నేను వెల్లడించిన పద్ధతిలో, నా వయస్సుకు సంబంధించిన [illegible] ఎవరికయినా కనిపించవచ్చు. ఒక్కొక్కచోట, భాషను అందంగా చెక్కాలనే తాపత్రయమూ, భావాన్ని మరింత దృఢంగా స్పష్టం చెయ్యాలనే ఉద్రేకమూ, అసలు విషయానికి హంగులు కల్పించాలనే దృష్టిలో ప్రాసంగిక విషయాలను పట్టుకుని [illegible] వెళ్ళిపోవడమూ, ఇటువంటి పిన్నకాలపు చేష్టలు ఇందులో లేకపోలేదు. ఒక వ్యక్తి సాహిత్య పరిణామాన్ని గుర్తించడానికి ఇవి లోపాలుగా పరిగణింపబడవు. మీదు మిక్కిలి ఇవన్నీ విమర్శకులు కావాలని కోరుకునే గుణాలు.

ఈ వ్యాసాలలో ఆరవ వ్యాసం, తెలుగు స్వతంత్రల్లో, ''తెలుగు మనుగడ, తెలుగు పదాల అర్థవైవిధ్యం, తెలుగు వాడకం'' అనే పేర్లతో, మూడు భాగాలుగా [illegible] ఆ మూడిటినీ కలిపి తెలుగుమీద సంస్కృతాధికారం అనే పేరు పెట్టుకున్నాను. పదవ వ్యాసం ఆంధ్ర సారస్వత పరిషత్తు రజతోత్సవ సంచికలో జనపద సాహిత్య చరిత్ర స్వరూపం అని ప్రచురితం కాగా దానికి 'సుజాత'లో ప్రచురితమైన 'జానపద వాఙ్మయం' అనే వ్యాసాన్ని కలిపి ''జానపద సాహిత్య చరిత్ర రచన'' అని పేరు పెట్టుకున్నాను.

ఈ పుస్తకం ఇట్లా రూపు దిద్దుకోవడానికి మూల కారకులు శ్రీ దేవులపల్లి [illegible] రామానుజరావుగారిని ఎప్పుడు తలుచుకున్నా, ఆయన హోదా, పదవి, సంఘంలో ఆయనకున్న పలుకుబడీ యివి కావు నా లెక్కలోనికి వచ్చేవి. ఆయన నిరాడంబరత నాకు ఇష్టం. స్నేహశీలతా, చప్పున కోపంవచ్చినా

వెంటనే సమ్మోహించుకునే సహృ ... , అప్పులమీద అప్రయత్నంగా కురిసే ఆత్మీయతా, ఇవే నన్ను కదిలించే అంశాలు. ఆయన స్వతహాగా కవి. మంచి పద్యాలు వ్రాస్తారు. ఇప..ర్య..ప్రవృత్తుడై నిర్దాక్షిణ్యంగా కవితాత్మను ఆయన అణచిపెట్టడం నాకు నచ్చదు ఆమాటే నేను అన్నప్పుడల్లా "మీరు ఎంతోకాలం నుంచి రాస్తున్నా పుస్తకాలు వేయరేం?" అని నన్ను మందలించి తాను తప్పుకో జూడడం నాకే లాలించింది. ఆయనే సర్వస్వమూ అయి నడిపే సారస్వత పరిషత్తు ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్నది అందుకు పరిషత్తుకు నా కృతజ్ఞతలు

దీనికి ... ట వ్రాయమని శ్రీ రామరాజుగారిని నేను కోరుకున్నాను. ఇద్దరమూ ఒక సంస్థకు చెందిన సోదరులం. అటువంటప్పుడు ఒకరు మరొకర్ని గురించి వ్రాస్తే స్వోత్కర్ష క్రిందికి వస్తుందేమో నని నేను ఒక్కక్షణం సంశయించకపోలేదు. శ్రీ రామరాజుగారికి కృతజ్ఞత చెప్పుకోవడం నాకు నేనే చెప్పుకున్నట్లు.

నా సాహిత్య వ్యాసంగాన్ని అప్పుడూ, ఇప్పుడూ, ఒకేరీతిగా సహకరిస్తున్న వివిధ పత్రికల్ని ఈ సమయాన కృతజ్ఞతతో స్మరించకుండా ఉండలేను.

నాయని కృష్ణకుమారి

18-2-78.

విషయ సూచిక

పద వాఙ్మయంలో స్త్రీ

జానపదులచేత ఏనాటినుండో పాడబడి నేడు ఉండదమా అన్న స్థితిలో ఉన్న పాటలు పాతపాటలు. పాతపాట లనగానే దీనికి వెనుక ఎంతో చెప్పవలసి ఉంటుంది. నన్నయగారే మొదట తెలుగు కవి కాదనీ, భారతమే ఆది ఆంధ్రకావ్యం కాదనీ అనవలసి ఉంటుంది. అంతకు ముందు ప్రజలు కావ్యాత్మ కలవారనీ, వారి నోట పె[illegible]ల్లే భావావేగం కవిత్వమై పొంగి పొరలిందని వారే తెలుగుకు ప్రాణప్రతిష్ఠ చేసి విడచిన విరాణ్మూర్తులనీ అంగీకరింపవలసి ఉంటుంది. ఇట్లా అనడంలో చిక్కులు వస్తాయని అందరికీ తెలుసు. తేలికగా చప్పున అనడం కూడా కష్టమే అయినా ఇది సత్యం.

నన్నయ్యగారు సంస్కృత కవుల సొత్తుకు తెలుగు బురఖా తొడిగి మన దనుకొమ్మన్నారు. ఈ రసోన్మాదులు వాళ్ళ జాతికి అనువైనట్లు వాళ్ళ భావాలనే స్వంతంగా వాళ్ళ మాటల్లో వాడుకున్నారు. ఇందులో ఎవరు మెరుగు త్రోవలు త్రొక్కింది, ఎవరిని మనం విస్మయంలో ఆమోదించవలసింది మన మనస్సులకు తెలుసు.

పాల్కురికి సోమన, తుమ్మెదపదాలూ, చంద్ర, వెన్నెల పదాలూ పాడుతూ యాత్రికులు శ్రీశైలయాత్ర సాగిస్తూండే వారనిచెప్పాడు. ఇంకొక సోమన వీటి కొక లక్షణం చేకూరుద్దామని యత్నించి విఫలుడై విసిగి కాబోలు "అనియతగణైః యతిర్వా ప్రాసోవా" అని మాత్రం చెప్పి సరిపెట్టుకున్నాడు. కాకపోతే వీటికి బంధమేమిటి ? యతి ప్రాసల గొడవేమిటి ?

మనుష్యుడు కష్టంకానీ, సుఖంకానీ ఇను మిక్కుటమై పట్టరానప్పుడు దానినే గొంతు విప్పి స్వేచ్ఛగా పాడుకుంటాడు. తన ఉద్వేగ

ఉత్సాహాలను బహిః ప్రపంచంలో మూకంగా ఉన్న శక్తులకు పంచి బరువు [illegible]డు. అక్కడికి అతనికి ఒక తృప్తి. అటువంటి భావనైకర్షణలకు మనిషి పదాలు సరిగా పడ్డవా అని చూడడు. పండితులు మెచ్చుకుంటున్నారా అని చూడడు. యతీ ప్రాసా కుదరాలని చూడడు. కాని చిత్రమేమంటే అతని ముఖంలో పాటగా రూపొందుతున్న పాదాలు ఎక్కడికక్కడే సొంపుగా విరగడం మొదలుపెడతవి. అది తెలుగు మాట్లాడేవాడి మనస్తత్వంలో ఉన్న రహస్యం తనకు [illegible]కుండానే మ[illegible]న్నప్పుడూ వాడు మొదలు పలికిన పదానికి ఉచ్చారణలో సమీపంలో ఉన్న పదం మళ్ళీ పలకాలని చూస్తాడు.

అంటే ''ఆకూ అలమూ అన్న జంట ఉన్నదనుకోండి. అక్కడ "అలానికి" అర్థం ఉంది. అట్లా గడ్డీగాదంలో గాదానికి అర్థం ఉంది. కాని వంకర టింకర అన్నప్పుడు టింకరకుగానీ, మంచీ గించీలో గించికి కానీ అర్థం లేదు అట్లా అని వ్యర్థపదాలయినా మొదట పలకబడ్డ మాటల కొక సౌష్ఠవాన్నీ, సౌందర్యాన్నీ తెచ్చి పెడతవి. వినేవారి చెవులకు ఇంపును కలిగిస్తవి.

ఇటువంటి ఎ[illegible] పాండిత్య ప్రకర్ష ఉండదు. కాకపోతే భావావేగ[illegible] లౌకికజ్ఞానం పరిపూర్ణంగా ఉంటుంది. కావ్యాల్లో కవి తన పాత్రల్ని నఖశిఖ పర్యంతం నిండుగా అలంకరించి ముచ్చి బొమ్మలా నిలువ బెడతాడు. ఆ కన్ను, ఆ ముక్కూ, ఆ తీరు దూరంగా ఉండి చూడటానికేగాని దగ్గరికి వచ్చి తడివి పరిశీలించేటట్లయితే నిర్భాగ్యుడి స్వప్నంలా ఎక్కడికక్కడ ఛిద్రమైపోతుంది.

ఇంకొక విషయం చెప్పాలంటే కావ్య నాయికలూ [illegible] లేదా ఉన్నత వంశోద్భూతులు. నాయికలు ఆకాశంలో విహరిస్తూంటారు. కాని భూమి మీద నిలువరు. వారికి తల్లీ, తండ్రీ, అన్నా, చెల్లెలూ, భర్తా, అత్తా, మామా [illegible] ఉన్నట్లు

కవి చూచాయగా తెలుపుతాడు. అదీ కథావసరాన్ని బట్టి మాత్రమే. అంతే కాని అందుకు వారిలో గల పొత్తు ఎట్లాంటిదో, వాళ్ళ వాళ్ళ మెలకువలు ఎట్లాంటివో మనకు తెలియదు. ఎంతసేపూ నాయిక విరహ వేదన పడు తుంది. నాయకుడి కోసం ఎదురు తెన్నులు చూస్తుంది. చెలికత్తెలు శైత్యోప చారాలూ, చంద్రాద్యుపాలంభనాలూ చేస్తారు. చివరకు వివాహం. ఇదీ జరిగే కలాపం. నాయకుడు కూడా ఏ ధీరోదాత్తుడో, దక్షిణ నాయకుడో, ధీరోదాత్తుడే అయితే ప్రియాన్వేషణ, సమాగమంతోనే కావ్యాంతానికి వచ్చే స్తాడు. దక్షిణ నాయకుడే అయితే ముందటి భార్యలాళ్ళకు మ్రొక్కుతూనే, ఆవిడ "చెల్వగు పద పళ్ళంపు తాకిళ్ళ" తో తను పులకాగ్ర కంటక వితాసుడవుతూనే మరికొందరు స్త్రీలకోసం అరళ్ళు పడుతూ ఉంటాడు.

ఎప్పుడూ ఇటువంటి ఇతివృత్తాలను తీసుకుని పాండిత్య ప్రకర్ష కోసం పాకులాడుతూ యతి ప్రాసలతో తమ భావాలను బిగించుకుంటూ నడిచే కవిలో, మనస్సుకు తట్టిన ఊహను, హృదయం వెలువరించాలనుకున్న భావాల్ని అప్రయత్నంగా చెవుల కింపుగా [illegible] నిష్పందితుడి పాట కున్న మార్దవంకాని భావస్ఫోరకత కాని ఉండటం కష్టం.

అతని పాటల్లో అర్థం లేని పదాలు ఉండవచ్చు. వేంకట పార్వ తీశ కవుల గీతాల మాదిరి కేవలం శ్రుతి మాధుర్యమే కలిగి తీసివేసినా చెప్పలోయే భావం చెడని పాదాల అవర్తన ఉండవచ్చు. అయినా అతణ్ణి భావలోపంలేని మహా రసికు డనాలి. చెప్పదలచుకున్నది వినే వారికి సులు వుగా [illegible] చెప్పగలిగిన ధన్యశీలి అనాలి.

ఇటువంటి పాటలు [illegible] రచింపబడనీ, ఎక్కువగా పాడలదేది స్త్రీలచేత. అసలు నా ఉద్దేశంలో వీటిలా ఒక గుంపుకు కేవలం స్త్రీలే కర్తలని, అవి జోలపాటలూ, సంసార సంబంధి అయిన మరికొన్ని పదాలూ.

ఈ సంసారానికి సంబంధించిన దీలో సామాన్య సంసారి జీవితం విస్పష్టంగా విదిత[illegible]ది. తెలుగు సంసారంలో తల్లి, తండ్రి, కూతురు, అల్లుడు, కొడుకు, కోడలు వీళ్ళకున్న స్థానం ఎటువంటిది? ఎవరిది రాచరికం? ఎవరిది తొత్తరికం, అనే స[illegible]లకు జవాబులు దొరుకుతవి.

సంసార శకటానికి స్త్రీ పురుషులు రెండు చక్రాలు. అయినా ఈ గీతా వాఙ్మయంలో స్త్రీ కున్న ప్రా[illegible], ప్రా[illegible] పురుషుడికి లేదు. ఆవిడ బిడ్డగా, కోడలుగా, భార్యగా తల్లిగా, అత్తగాసంసారరంగంలో విశ్వవిహారం చేస్తుంది. ఆరితేరిన [illegible], అన్ని రంగాల్లోనూ, తన్ను నిరూ[illegible]. మగవాడి విషయం అట్లాకాదు. అతడు బాల్యంలో మాత్రమే గోముగా లాలింపబడతాడు. బాల్యదశ గడచిన పురుషుడికి ఈ పాటల్లో అంతగా స్థానం ఉండదు. ఆ బాల్యంలోనైనా, ఆ ముచ్చట అతడికి జరగడం, తల్లికి మగపిల్లలమీద మోజు జాస్తిగాఉండడంవల్లనేమో!

ఇటువంటి సంసారాల్లో [illegible] హంసలు. చిన్నకోడళ్ళు చిలకలు. పారువాలు బాలపాపలు. కొత్తకోడళ్ళు కోయిలలు.

"చిలకల్లు చిలకల్లు అందురే కాని
చిలకలకు రూపేమి పలుకులేకాని."

అని ఒక ఇల్లాలు ప్రశ్ని[illegible]ది ఆవిడకు చిలుకలో అందమేమీ కనిపించదు. కాకపోతే దానికి పలుకు సొగసు ఉన్నది. ఇంతమాత్రమేనా మా చిన్నకోడలికి పలుకుతోపాటు అన్నీ ఉన్నవని ఆ ఇల్లాలు గర్వపడుతుంది. ఆ భావనలో అసలు చిలుకలని త్రోసిరాజని "చిలుకల్లు మా ఇంటి చిన్న కోడళ్ళు" అని సృష్టికి క్రమీదికే సవాలు తీస్తుంది. అట్లా

"హంసలకు రూపేమి ఆటలేకాని
పార్వాలకు రూపేమి పాటలేకాని
కోయిలకు రూపేమి గొంతులేకాని—"

అని నిరసించి

"హంసల్లు మా ఇంటి [illegible]
పార్వాలు మా యింటి బాలపాపల్లు
కోయిల్లు మా ఇంటి కొత్త కోడళ్లు—"

అని నిర్ధారిస్తుంది. ఆ విధంగా ఆ సంసార మొక పూల రథం.

ఇక తల్లిగా స్త్రీకి చక్కని బాధ్యత ఉన్నదని నిరూపిస్తవి పాటలు. ఆవిడ పిల్లల్ని లాలిస్తుంది, గోముగా [illegible] ఉయ్యాలలో ఊచుతూ తన మనోభావాల్ని ఆ హృదయం లేని పసికూనతో చెప్పుకుని [illegible]. తన బిడ్డను గూర్చి అడిగినవారికీ, అడగనివారికీ చాటుతుంది. అందులో ఆవిడకు ఆడపిల్లలమీదకన్న మొగపిల్లలమీద మోజు హెచ్చు. కాబట్టే

"కొడుకుల కనని వాళ్ళ కడు పేమి కడుపు"

అని నిశ్చలంగా ఒక గిరి గీసుకుంటుంది. ఇట్లాంటి కొడుకు పక్షపాతం చాల ఎక్కువగా కనిపిస్తుంది ఇక్కడ. ఒక ఇల్లాలికి వాంఛనీయాలు చాలా ఉంటవి. చూడండి. అందులో ముఖ్యమైనవి ఇవి

''తింటేను తియదోసపండు దినాలి
కంటేను కొడుకుల్ల కాన్పే కనాలి
అందితే అన్నతో వియ్యమందాలి
అడిదే వదినెతో జగడ మాడాలి.''

అటువంటి కొడుకుల కోసమై గొడ్రాళ్ళంతా సింహాద్రి అప్పన్న గుళ్ళముందు ప్రాణాధారం పడతారు. "కామాళ్ళ నియ్యమని కోరి పడతారు. అందుకు లంచంగా దేవుడికి,

''గుడిదిరుగు వస్త్రమ్ము గుమ్మిడీ పండూ
తాడాగళ్ళవడపప్పు దండి బెల్లాలూ...

అర్పిస్తారు. అంత కష్టపడి కొడుకును కన్న బాలెంతరాలికి తోటి స్త్రీ మండలిలో గౌరవం అతిగా జరుగుతుంది. చూడండి.

"గోరింట పువ్వువంటి కొడుకు నెత్తుకొని...

బాలింత ఒకతె బావికి నీళ్ళకు వచ్చెనా ? ఆ వచ్చినదానిచుట్టూ చేరి అమ్మలక్కలు విరగబడి చూస్తారు. ఏదేది బాలింత ఎంత చక్కనిది? అని చెప్పుకుంటారు. తరువాత వారిలో వారు

"మాసిన్న పట్టుచీర మణవలకు పసుపు
కళ్ళోది కాటుక్క పళ్ళాది ఎరుపు
ఆ వాడ బాలింత అబ్బాయి తల్లి—

అని అబ్బాయి తల్లిగాబట్టి అన్నట్లు ధ్వనించే గౌరవ సూచకమైన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చుతూ చెప్పుకుంటారు.

ఇటువంటి కొడుకును కన్నతల్లి వాడ్ని ఎట్లా చూసుకుంది అనేది ప్రశ్న. క్రింద పద్దురా నెత్తిమీద నడువు అన్నట్లుగా చూసుకుంది మనం చప్పున ఊహించవచ్చు. ఆ ఊహను బలపరిచే ఉధాహరణలు కొల్లలు.

ఆ తల్లికి వాడు ఒక దీపం. వాడి మాట మంచిగంధానికంటే చల్లన. చూడండి.

ఇంతంత దీపమ్ము ఇల్లెల్ల వెలుగూ
ఈశ్వరుడి చందమామ జగతెల్ల వెలుగూ
గోరంత దీపమ్ము కొండలకు వెలుగూ
మాడంత దీపమ్ము మేడలకు వెలుగూ
మా ఇంటి అబ్బాయి మాకెల్ల వెలుగూ.

అంటే అటు కృష్ణుడికీ ఇటు ఈశ్వరుడి తలమీద పెరిగే జాబిల్లికీ. ఆ తల్లి దృష్టిలో ఆవిడ కొడుకు తీసిపోడు. ఇంకా వాడిని చూస్తే చిలుక లాడుతవి, హంస లాడుతవి, పావురా లాడుతవి.

పీధి నెందరుఉన్న విసరదేగాలి
రచ్చ నెందరు ఉన్న రాదమ్మ వాన".

వాడు వీధిన నిల్చుంటే ఆ తల్లికి విసిరేదీ కురిసేదీ

మొగలి పువ్వుల గాలి, [illegible]

ఇక ఆవిడ, పిల్లవాడికి జోలపాడుతూ,

"ఏడవకు ఏడువకు వెఱ్ఱి నా తండ్రి
ఏడిస్తే నీకళ్ళు నీలాలు కారూ"

అని విచారిస్తుంది.

"నీలాలు కారితే నే చూడలేను
పాలైన కారవే బంగారు కండ్లా

అని అర్థిస్తుంది.

తన కొడుకుకు సేవ చెయ్యమని సృష్టిలో తా నెరిగిన జీవ జాలాని కంతటికీ ఆసలు పెడుతుంది. ఆ సేవ విశిష్టంగా [illegible]

పిల్లి రావే పిల్లి పిల్లల తల్లి
పత్లేరు ముళ్ళలో పాలిచ్చి పోవే ।

అన్న తల్లి ఊహలో దాని పిల్లలకు పాలుపోసి అది పనులకు పంపవలె, తన బిడ్డకు పాలుపోసి ఆడుకో పంపవలె.

ఇంకా ఆవిడ దృష్టిలో ఒకరి అందం తన కొడుకు అందం ముందు లొచ్చు.

పిల్లెమ్మ కన్నుల్లు బీరపువ్వుల్లా
అబ్బాయి కన్నుల్లు కలువరేకుల్లా

అని పాడుతూ ఆటు కొడుకును ఉబ్బిస్తుంది. ఇటు తాను [illegible] వాడు అతి అందగా డాయెను. వాడి చిన్ననాటి చిరు మోగం చూచి,

"సిగ్గుపడి చంద్రుడు పొరవజాలడు"-వాడు పుట్టినప్పుడు తల్లి ఊహలో

[illegible] కురిసె సముద్రాల కథనూ
పాలవానలు కురిసె బంధువుల ఇండ్లా

వాడు ముంగిట [illegible] -తే,

"[illegible] ముసిరె చిలకల్లు
[illegible] తనీ భ్రమిసె చిలకల్లు
పట్టిమామీదనీ వచ్చె చిలకల్లు"

ఆ తల్లికి కొడుకు అంతేకాదు. వాడు నిద్రపోవడానికి కృష్ణుడు జోలపాడితే బ్రహ్మ జోకొట్టాలి. భద్రకాళి పాలిస్తే, శివుడు నిద్రపుచ్చాలి. అట్లా ఆ ఇల్లాలి గారాబం పట్టికి దేవతలూ సేవకులే

ఇక తల్లి ఊహించే వాడి [illegible] చిత్రవిచిత్రం. [illegible] బాగా అలంకరించి కొడుకుని చల్లగాలికి తిరిగిరమ్మని పంపు[illegible]ది. వాడు ఏటిగట్టున వెళ్ళుతుంటాడు. ఆ గట్టుమీది చెట్లు గాలికి [illegible] ఆ కదలికకు అబ్బాయి ధరించిన గొలుసులు [illegible]తవి. బంగారు తలపాగ అంచు అల్లాడుతవి. అప్పుడు వాడు గాలికి చెదిరిన మేఘ శకలంలా ఉంటాడట. ఇక తల్లి వాడి [illegible] విషయాల్లో అందరినీ పురమాయిస్తుంది

"తేరె మా అబ్బాయికి [illegible]
ముత్యాలచుట్టుకి మూడు రేకల్లా
రత్నాలచుట్టుకి రావిరేకల్లా

దానికి

వజ్రాలు తాపిరీ వాడి మామల్లా
కెంపుల్లు తాపిరీ వాడి బావల్లా —

దీనినిబట్టి ఇంకొక విషయం అబ్బాయికి తండ్రితోనేకాక [illegible]తో ఎక్కువ బంధం కట్టి పెడుతుంది తల్లి. "అందితే అన్నతో [illegible],

అనేది స్త్రీ వాంఛించే వాంఛలలో ఒకటని ఇందాక చెప్పుకున్నాం. అందుకని యీ పాటల్లో మేనమామల ప్రసంగాలు తరుచూ వస్తూ ఉంటవి. వారిని వర్ణిస్తూ,

చెవి చెవికి జారేడీ పోగుల్లవారూ
అం[illegible] రు అంగీలవారు
[illegible] రు పాగాలవారు
పెసర[illegible] పెదిమల్లవారూ
క[illegible] కనుబొమలవారు
మిరెప[illegible] మీసాలవారూ -

అని చెప్పి "వారు మా అబ్బాయి మేనమామల్లూ" అని ఠీవి వలకబోస్తుంది. ఆదే కూతురి మామగారిని, అనగా తన [illegible] పాడేటప్పుడు ఆవిడ ధోరణి వేరు. అక్కడ ఆమె ఎంత ఎగతాళైనా చేసి హాస్యాన్ని ఒలక రిస్తుంది చూడండి.

"అమ్మాయి మామల్లు [illegible]
చేపగంపలవద్ద చెయి జాచువారూ
గుడ్డిగుఱ్ఱాన్నెక్కి గోణారువారూ
పందిపిల్లానెక్కి పరుగెత్తువారూ"

ఇట్లా అనడానికి కారణం ఆ "మామ" తన తోడ [illegible] కాదు కనుక. ఏమంటే ఆ కాలంలో ఎదురు మేనరికాలు నిషిద్ధం- అన్న కూతుర్ని తన కొడుక్కి చేసుకు[illegible], లేదా తన తమ్ముడికి కూతుర్నిచ్చిచేస్తుంది అంతే కాని అన్న కొడుక్కి తన కూతురిని ఇవ్వదు.

ఆటువంటి మామ దగ్గర తన కొడుక్కు ఎక్కడలేని ఆధికారం. వాడంటే వాళ్ళు బెదరాలి. అల్లుణ్ణి మంచిచేసుకోవడానికి అవీ ఇవీ తెస్తూ ఉండాలి. తెచ్చినా లేకపోయినా తల్లిమాత్రం

"పెదమామ తెచ్చాడు పచ్చల్లదండ
నడిమామ తెచ్చాడు నాగ బంధాలు
చినమామ తెచ్చాడు బంకల్లి తొట్టి"

అని పాడడానికి ముచ్చటపడుతుంది

పెద్దవాడై ఆ అబ్బాయి మామగారింటి పిల్లకోసం కాచుకుని ఉంటాడు. పూవులు తస్కరిద్దామని దొంగలు తోటకు కాపుకాసినట్లు అబ్బాయి మామ ఇల్లు.

"కానకుండా పువ్వు కట్టేద" మని కాస్తాడు, తీరా ఆ మామలు పిల్లనిచ్చినప్పుడు మాత్రం బిగిసి కూర్చుంటాడు. అప్పు డా మామ వచ్చి "మా పట్టి నిచ్చేము దిగవయ్య రాజా" అని బ్రతిమలాడుకోవలె. వా డెంత అల్లరి చేసినా అందరూ సహించాలని ఆ తల్లి కోరిక.

"ఆడంగ ముద్దమ్మ పాడంగ ముద్దూ
అల్లరీ అబ్బాయి అందరికి ముద్దూ

అని వాడిని అవిర సమర్థిస్తూ ఉంటుంది.

ఇంత శ్రద్ధతో చూచే తల్లి పని

"ఉంగరమ్ములు పెట్టి ముంగురులు దువ్వి"

వద్ద పెట్టుకుని ముద్దులాడేవరకే. తండ్రిమాత్రము,

"పలక బలపము లిచ్చి పద్యాలు పాడి"

సరస పెట్టుకుని చదువు నేర్పుతాడు. చెప్పినది వినక మారాము చేసినట్లాయేనా తండ్రి దయ చూడడు. చిన్న దెబ్బలన్నా తగిలిస్తాడు. కాని తల్లి మెల్లిగా,

"చదువంటె అబ్బాయి చెండికేళాడు
బద్దెపలుపా రావె బుద్ధి చెప్పాలి"

అని వెక్కిరిస్తే? అదీ చాలగే [illegible] ముద్దాళ్ళ ముచ్చటగా [illegible] బోయే కూతురు చదువును మెచ్చుకుంటూ కొడుకు వినేటట్లు

"చదువంటె అమ్మాయి సంతోషపడును
అగసాలి రాయ్య నగలు చెయ్యాలి"

అని పురికొల్పుతుంది. అంతటితో ఆగక,

"చదువుకో నాయనా చదువుకో తండ్రి
చదువుకుంటే నీకు సౌఖ్యమబ్బేను"

అని నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తుంది. వాడు చిన్నబుచ్చుకొని యేడ్చెనట్లాయెనా,

"ఎవ్వరే మా తండ్రి నేమి అన్నారూ
వెలలేని వీధిలో ఏనుగన్నారూ
మత్తేభమన్నారు మావారలోనూ"

అని వినకపోతే ఏడ్చే అబ్బాయికి ఎఱ్ఱావు పాలు పోస్తానంటుంది. నవ్వితేనే నల్లావుపాలు. నల్లావుపాలు అన్ని ఆవులకంటే రుచి అని ప్రతీతి.

తల్లి దృష్టిలో వాడు ఒక రాజు. "ఈ ఇంటి పేరేమి ? ఇందరి పేరేమి" అని ఎవరయినా తన్ను ప్రశించునట్లాయెనా,

"ఈ ఇల్లు మాదమ్మ వీరు మా వారు
దంతపూ తలుపుల్లు దరవాజులు మావి"

అని చెప్పినతల్లి, ఆ సంపత్తుకు స్వామిగా తన భర్తను చెప్పదు. తానెవరిని ఉయ్యాలలో చూస్తూ పాడుతున్నదో వాడే దానికి రాజు కావాలి కాబట్టే "ఈ రచ్చ కూర్చున్న రాజు మా బాబు" అని గర్వంగా చెప్ప[illegible]

ఊరివా రందరూ తన బిడ్డను తను చూచినట్లే చూస్తారని ఆమె నమ్మకం. వాడికి దారిన పోయేవారు బహ[illegible]లిస్తారు. కంసాలి మువ్వలు

కదలాడు. నగల వర్తకుడు రాళ్ళ మువ్వలు కదలాడు. ఇదంతా "కులశాలి పట్టని" [illegible] కూర్చి వారు చేసే చేష్టలు.

తల్లి కెప్పుడూ తనబిడ్డ లక్ష్మీ సంపన్నుడు కావాలని ఆశ. కాని ఆవిడ నోరు తెరచి నీవు ధనవంతుడవు కావాలి నాయనా అనదు. కాని ఆ ఉద్దేశాన్ని చిత్రవిచిత్రంగా వెలిబుచ్చుతుంది. ఆవిడను, శ్రీ లక్ష్మి వర లక్ష్ములు ఎవరిని పొందనివ్వమ్మా అని అడుగవచ్చేరట, వస్తే ఆమె,

"తూర్పు ఇంట్లో ఉన్న పెదబాలును పొందు
పడమటింట్లో ఉన్న చినబాలును పొందు
దక్షిణ ఇంట్లో ఉన్న బుచిబాలును పొందు
ఉత్తరమింట్లో ఉన్న చిదిబాలును పొందు"

అని అత్తగారైనట్లుగానే అక్షలు పెడుతుంది. ఈ విధంగా తల్లి తన కొడుకును చూచే తీరు అద్వితీయం.

అట్లా అని ఆవిడకు కూతురిమీద ప్రేమ ఉండదనికాదు. అదెట్లా లేకుండా పోతుంది? తానూ ఒకరి కూతురేనాయె; కాని ఆక్కర ఆమె అనురాగ ప్రకటనకు పరాయి ఇంటికి పోబోయే పిల్ల, అనే దిగులు అడ్డువస్తుంది. దానితో ఆ కొత్తచోట ఎట్లా మెలగవలెనో ఎన్ని జాగ్రత్తలు కలిగి ఉండవలెనో ఆ విధంగా కూతురిని తయారుచెయ్యవలెనన్న జిజ్ఞాస కలుగుతుంది కాబట్టి ఆమె గురువు. కుమార్తె శిష్య-ఈ విధంగా కొడుకుకు విషయంలో ప్రకటించే అంత గోము ఈ సందర్భంలో ప్రకటిత మవడానికి వీలు చిక్కదు.

కూతురు పుట్టిననాటినుండి ఇంటెడు చాకిరి చెయ్యడంలో తరిఫీదు కావలె. వంట వండడంలో, చేయెత్తి పోటువెయ్యడంలో, ఎద్దడి నీళ్ళు తేవడంలో, ఆఖరికి ఏడు పిడకలు సంగ్రహించుకోవడంలో దానికి నేర్పు కావలె. ఇవన్నీ అత్తింటి కోడలయినప్పుడు ఆ పిల్లను అత్తగారి ఆగ్రహం నుంచి కాచుచువచ్చే సాధనాలు.

కాబట్టి ఒక చెల్లెలు అన్నను వస్తువాహనాలడగదు. చీరసారె లడగదు. కాగా,

''నాచేతి రోకళ్ళు నల్లరోకళ్ళు
చేయించు అన్నయ్య చేవ రోకళ్ళు
చేయించు అన్నయ్య వెండి పొన్నుల్లు''

అని అర్థిస్తుంది. అనగా ఈనాడు ఒక వీణకు, ఒక ఫిడేలుకు ఉన్న గౌరవం ఆనాడు రోకళ్ళ కుండేది కాబోలు, ఇక ఆమె ఆ రోకలితో, సువ్వాని ఒక పోటువేస్తే,

''దిక్కులు పిక్కటిల్ల సూరన్న కదులు''

చిన్నపిల్లగా స్త్రీపొందే సరదాలలో వదినలతోనూ, బావలతో నూ సరసాలాడడం ఒక దొడ్డ సరదా. అవి చాలసార్లు హద్దులు మీరుతుంటవి. అయినా ఎవ్వరికీ కోపం రాదు. ఒక పిల్ల తన మరిదిని ఇట్లా మర్యాద చేస్తానంటది.

మేనత్త కొడుకమ్మ నా మేనమరిది
నన్ను చూడావచ్చి పాతర్లొ పడెను.
పాతర్లొ పడ్డవాణ్ణి రోకళ్ళకుమ్మి
మూల మంచంవేసి ముంతపొగ బెడుదు
కుండ కడిగిననీళ్ళు కాళ్ళ కందింది
తవ్వ కడిగిన నీళ్ళు దాహాని కిస్తు.

ఇంకొకచోట వదినెనూ, బావనూ కలిపి,

ఒదినగారూ మీరు వాసి కలవారూ
వంటబోయినచోట కుండ నాకేరు
బావగారూ మీరు ప్రతిభ కలవారూ
నిండినా సభలోన పిండి బొక్కేరు.

అని ఎగతాళి చేసి అంతకూ తృప్తిలేక

చక్కిలాలబుట్ట చంక పెట్టుకుని
సభలోన మా బావ సంగీత పరుడు

అని చెణుకు [illegible] ది.

పెళ్ళయిన తరువాత ఆవిడ యింటికి అన్నలు వస్తే, కూర.

అరటి కాకరకాయ అరచంద పప్పు -

తమ్ములు వస్తే,

గుత్తి చిక్కుడు కాయ గుమ్మడికాయ

ఆదే బావలు మరుదులు వస్తే,

మందాన నల్లుల్లు గోద బిల్లులా
వెలుగులో వాటాడిన తొండలున్నూ.

అత్తా ఆడబిడ్డల ఆఘాయిత్యాలే ఆస్సని ఒక వో చేస్తే

ఆకాశం తల్లడిల్లు చంద్రన్న కదులు

ఇంకా ఆమెకు దంపు.

వదినెల్లు మరదల్లు [illegible], పుట్టిల్లు ఎంత దూరమున్నా, నాలు గడుగుల దూరమే ఎట్టాగో, నల్తాము బియ్యమున్నా ఆవిడకు నాలుగు వాయిలే ఆ పిల్ల దృష్టిలో.

చేపలము తే నోటిమాట, మాట ఎట్లాకాదో చేయిత్తి వేయని పోటు, పోటు అట్లాకాదు - ఇదే ప్రజ్ఞ ఆడపిల్లకు వంట చెయ్యడంలోకూడా ఉంటుంది. ఆమెకు వంట వంటనగానె వంటెంతసేపూ! ధాన్యరాసులమీద [illegible] - అబ్బాయి అందలాలూ గుఱ్ఱాలూ కోరితే, అమ్మాయి పసుపూ కుంకుమా కోరుతుంది. పిల్లలతల్లి అయిన తరువాత [illegible] మోజు ఆవిడ కెక్కువ. [illegible] ఉన్న సరదాకొద్దీ ఆడపిల్ల.

ఊరికి కుంకమ్మ అమ్మవచ్చింది
కొంగు మాదలు పోసి కొనరె కుంకమ్మ
చేతి మాడలు పోసి చేయించు బరిణె
గోల్కొండ తీసుకెళ్ళి గొలుసు వేయిస్తు
పాలకొండ తీసుకెళ్ళి బందు లేయిస్తు.

[illegible]గ. ఇటువంటి సరదా లేనాడే ఉంటే ఏమిటమ్మా నాదం దొరికిందని గుణాన్ని కొనమంటావా అని ఎగురుతారు పెద్దవాళ్ళు, పసుపుకు ఆ స్త్రీల చేతుల్లో చక్కని గౌరవం ఉన్నది. ఒక్కొక్క దశలో ఉన్న స్త్రీ రాచుకుంటే ఒక్కొక్క విధంగా అది శోభలీనుతూ ఉండేది ఆ కాలంలో.

సీలాటి రేవంత సిగ్గుదేలింది.
ఏచేడె కడిగింది ఈ ఛాయపసుపు

అన్న ప్రశ్నకు

పచ్చి పసుపుబావల్ల మరదలాడింది
ఆణుప్పసుపు అన్నల్ల చెల్లెలాడింది
కొట్లు పసుపు కొమాళ్లల తల్లి ఆడింది
బావల్ల మరదలే తాను అమ్మాయి
పణతి ఆడిన పసుపు [illegible]యు
అన్నల్ల చెల్లెలే తాను అమ్మాయి
అతివ ఆడిన పసుపు [illegible]య
కొమాళ్ల తల్లియే తాను అమ్మాయి
గొంతి ఆడిన పసుపు గోవపూఛాయ

అని జవాబు వస్తుంది. ఇక్కడి వర్ణనలు చక్కనివీ నిరాడంబరమైనవిన్నీ, అసలు ఈ వాఙ్మయంలో వర్ణనలన్నీ ఇట్లాగే ఉంటవి. చూడండి తల్లి తనకూతురిని గూర్చి చెప్పతుంటూ,

చిక్కుడూ పువ్వెరుపు చిలకమ్మ ముక్కెరుపు
చిగురెరుపు చింతల్ల దొరపండెరుపు

రక్కసపం దెరుపు రాగిచెంబెరువు
తా ఎఱుపు అమ్మాయి తనవారిలోన

అని వర్ణిస్తుంది. తన కూతురితో ఆవిడ [illegible] రోజూ తన దృష్టిలో పడే ఎఱ్ఱని వస్తువులు తన కూతురు [illegible]ంటుంది. ఆ సత్యం అందరికీ తెలియ[illegible]ని ఏట్లా చెప్తే ఏం? కాగా ఆమెకు నిత్యమూ వ్యవహారంలో ఉండే కొన్ని పదాలకన్నా ఎక్కువ తెలియవు. కాబట్టి మెరిసి పోతున్న తన కూతుర్ని శంపాలతాభ అనలేదు. ఉషాదేవత అనలేదు. కాని ఆవిడ రాగిచెంబుకూ, రక్క[illegible]గానూ ఉన్న వర్ణం తనపిల్లకు ఉంటే అందంగానే ఉండవచ్చునని [illegible]ది. అట్లాగే చెప్పు[illegible]ది.

ఇక తల్లి తన కూతురికి ఎంతసేపూ చీరెలు నగలూ కావాలని ఆరా[illegible]ది.

చిన్న నా అమ్మన్న చీర కేది స్తే
నెయ్యవోయి సాలివాడ నేత్రంపుపట్టు
వెయ్యవోయి కంసాలి వెండి జల్తారు —

అని వారికీ వీరికీ పురమాయిస్తుంది. ఆ తయారయిన చీరను తన కూతురు వెయ్యేళ్ళు కట్టాలని ఆ తల్లి ఆశ. ఇట్లాగే గాజుల సరదా ఒకటి.

పట్నం నుంచి వచ్చాయి పచ్చగాజుల్లు
పచ్చన మాచిన్ని అమ్మి చేతుల్లు
ఊరు తిరిగి వచ్చాయి ఉత్తగాజుల్లు
గుర్తాన మాచిన్న అమ్మి చేతుల్లు —

అని తల్లి కూతురి చేయి పుచ్చుకుని

చిన్నారి పొన్నారి గాజుల్లసెట్టి
తేరె మా అమ్మాయికి తేనేగాజుల్లు
పాదుతూ తొడిగిస్తు పచ్చగాజుల్లు

నవ్వుతూ తొడిగిస్తు నల్ల గాజుల్లు
ఏరేరి తొడిగిస్తు ఎఱ్ఱగాజుల్లు —

అని మోజుపడుతుంది.

ఏమీ తెలియని పసికూన ఉయ్యాలలో పాల కేడ్చినా అదుగో నమ్మా వారు నీకు లుబ్టెరు నగలు తెస్తున్నారు. ఇదుగోనమ్మా పీరు నీకు పెట్టెడు చీరలు తెస్తున్నారు అని సముదాయిస్తుంది. అట్లా తెచ్చేవారిలో తన పుట్టినింటి తరపు వారెక్కువ వాళ్ళు పిల్లను మెచ్చి ముత్యాలు గుప్పించిన నత్తు చిలకలు వేయించిన చీర, రత్నాలు తాపించిన రవికలు పంపుతారు. వాళ్ళ ఆశ అంతా ఆ పిల్లమీద తల్లి ఊహకూడ ఎప్పుడూ తన తమ్ముణ్ణి చేసుకోవాలని ఉంటుంది. అట్లా కొత్తగా పెళ్ళయిన ఒక కూతురు

''అలసంద పప్పొండి అవునెయి కాచి
అమ్మ నీ తమ్ముణ్ణి ఏ పేర పిలుతు ?'

అని తల్లి నడిగితే, అవిడ

''శంభులింగమ లెమ్మి జనమూర్తి లెమ్మి
నందికేశవలెమ్మి నా ప్రాణవిభుడా ?'

అని [illegible], తల్లి తండ్రి తాత కూడ మనుమరాలితో [illegible] తయారవుతాడు.

ఊంచక్రోచేత ఉగ్గమోచేత
ఊంగుతూ వచ్చిన తాతెవ్వరమ్మ—

అని ఒక ముసలిని చూచి పిల్ల తల్లినడిగితే దానికి ఆ తాత,

మానిక నిండాను మారలోసుగుని
మనుమరాలా నిన్ను మనుమరుగ వస్తి—

అని సరస మాడుతాడు. ఈ విధంగా తల్లిపాడే పాటల్లో తన వారి ప్రసక్తేగాని, భర్తవైపు వారి చుట్టరికం లేకుండా ఉంటే ఇంటికోడలూ

ఆరపరచూ కలసి హాస్యరసస్పంది అయ్యే ఇటువంటి సంబంధంతో ఆ ఇంటిని స్వర్గం చెయ్యవచ్చు.

కాని ఈ వాఙ్మయంలో అత్తాకోడలూ కలిసి మెలిసి పూనర్లో దారానికి మల్లే ఉన్నట్లు ఎక్కడా కనిపించదు. ఎప్పుడూ అత్త కోడలిమీద కారాలు మిరియాలు నూరడం, కోడలు చాటున మాటున గ్రుడ్లనీరు గ్రుడ్ల [illegible] ఈ శని ఎప్పుడు విరగడవుతుందా అని దణ్ణాలు పెట్టడం పరిపాటి. అత్తకోడల్ని సాధించ లేని మేదకురాలయితే కోడలే తిరగబడి అత్తను సాధిస్తుంది వారిద్దరి మధ్యా ఎప్పుడూ పులిమేకా సంబంధం. అత్త ఎదుగ[illegible] కోడల్ని.

కోడలా కోడలా కొడుకు పెళ్లమా
పచ్చి పాలా మీద మీగళ్ల ఏవి?
వేడి పాలా మీద వెన్నల్లు ఏవి?
నూనె ముంతం మీద నురగల్లు ఏవి?

దానికి కోడలు ఎదురుగా సమాధానం చెప్పదు. కళ్ళు వప్పజెప్పి [illegible] కాని సందు దొరికితే వారినీ వీరినీ పిలిచి,

ఇరుగు పొరుగులార ఓ చేడెలారా
అత్తగా రారళ్ల చిత్తగించండి
పెత్తనం లాగేస్తే పేచీలు పోను—

అని ఎత్తిపోస్తుంది అంటే కోడలూ స్వతహాగా మెత్తనిది. కాదు. కాకపోతే అత్త అనే శక్తికి భగవంతుడు లొంగి ఉండమన్నాడని ఆవిడ నమ్మకం' కాబట్టి తన అత్త తన మీద చె[illegible] అధికారం తను కోడలిమీద చూపడానికి ఎదురుచూస్తుంది. ఈ కత్తికి రెండువైపులాదును, ఇది ఒక చక్రం. కాబట్టే,

అత్తలేని కోడలుత్తమూరాలూ
కోడలూ లేనత్త [illegible]

అనే పాడు భావన సత్యమై కూర్చున్నది.

ఒక దొడ్డకాలంలో అత్తవచ్చి, కోడలికి దణ్నం పెట్టిందట. ఇక ఆ కోడలు దీవిస్తుంది.

చాలు చాలత్తయ్య చాలత్తగారూ
నీ కొడుకు వెయ్యేళ్ల మొదలు కావాలీ
నీ కోడలు పట్టంపురాణి కావాలీ

ఇంతటితో ఆగితే చక్కగానే ఉండేది. కాని చిగురు మాటగా,

నూవెళ్లి పంచల్లపాలు కావాలి.

అని [illegible]. అత్తమీద కోడలికి కసి అంత-కాని అత్తగారిని ఆరడిపెట్టే కోడలికన్న అత్తగారింట తిప్పలు పడేవారే హెచ్చు,

అక్కడ అరణాలు లేవు. కట్నాలు లేవు. అని వేధిస్తారు.

వేసంకాలం వచ్చె వలువల్లు చిరిగె
వనిత నీ పుట్టింటి వారేలరారు
మారుకాలం వచ్చె మడతలూ చిరిగె
మగువ నీ పుట్టింటి వారేలరారు ?

అని ఎత్తిపొడుస్తారు. ఇంటెడు పనిచేసి అడుగులకు మడుగులు ఒత్తుతున్నా అత్త,

దంచక్క నలగవే [illegible]
వంచకా వంగరే వనిత కోడళ్లూ

అని ప్రచారం చేస్తుంది.

చెల్లెలిని పుట్టింటికి తీసుకుపోవాలని అన్నలు వస్తారు. వాళ్ళను చూచి సంతోషమే కాని వాళ్ళతో తనను పంపుతారో లేదో అని దిగులే ఆ కోడలికి. కాబట్టి ఆవిడ, కాళ్ళకూ, నీరిచ్చి కన్నీరు [illegible], కాని,

ఎందుకూ కన్నీరు ఏం కన్నీరు
తుడుచుకో కన్నీరు ముడుచుకో కురులు
ఎత్తుకో పాపడిని ఎక్కు అందలము

అని ఇంకా చెల్లెలు చలనం లేకుండా నిలుచుని ఉంటే, సందేహించి,

మీ అత్తమామలకు చెప్పిరావమ్మా

అని ప్రోత్సహిస్తారు. ఇక ఆమె అప్పుడు [illegible]

కుర్చీ పీటమీద కూర్చున్న అత్తా
మా అన్న లొచ్చారు మమ్మంపుతారా ?

అని అడుగుతుంది. దానికి నేనెరుగ నేనెరుగ మీ మామనడుగూ అని సమాధానం; ఇట్లాగే మామ నడగమని అత్తా, బావ నడగమని మామా, వదిన నడగమని బావా ఎవరికివారు తప్పిం[illegible]రు. మీ అన్న లెవ రెరుగు ? మిమ్ము లెవరెరుగు? అని నిర్లక్ష్యాన్ని చూపుతారు.

పుట్టినింటి మీద ఆడపిల్లలకు ఆశ ఎక్కువట !

కాశీ కెళదామంటె పదలవే కాళ్లు
ఢిల్లీ కెళదమంటె తిరగదే మనస్సు
దూరాన పుట్టింటి కెళదాము అంటే
నాకాళ్లు పన్ని నారథములై నడచు
నానే[illegible] చేరులై దాగు [illegible]

అని ఆమె అను[illegible]ది. అటువంటి పుట్టింటి ప్రయాణానికే విఘాతం కలిగినప్పుడు స్త్రీ

ఎన్నెన్ని జన్మాలు ఎత్తినా కాని
ఈ ఆడజన్మమూ ఇక నెత్తరాదు
ఆడజన్మ ఎత్తి ఆడలుటాకంటే
అడవిలో వృక్షమై అట్లుంటె మేలు !

అని [illegible]

అట్లాగని అత్తింటికోడలు అలిగిపడుకుంటే అలకల్లు తీర్చేది ముఌకల్ల కట్టు ఇది కోడలిజీవితం.

ఆ దశ దాటిన భార్యభ్రాతుకు చక్కనిదే, ఆవిడ అక్కడ అన్నీ [illegible]గలదు. భర్త్రప్రమేయం లేకుండా ఇల్లు సరిదిద్దుకోగలదు. దానికి దీనికీ అనక చాలావరకు భర్తపై అధికారం చెలాయించగలదు. వారిద్దరికి మధ్య అప్పుడప్పుడు అలుకలుసాగు[illegible]. అప్పుడు భార్య భర్తతో మాట్లాడదు.

వంకాయ వండాను వరికూడు వార్చాను
తినమనీ చెప్పవే తడికా తడికా !

అని భర్త వినేటట్లు మధ్య నిర్జీవ వస్తువుతో సంభాషణ సాగిస్తుంది. దానికి సమాధానంగా అతడు

వగలాడి మాటలకు వశ్యంత మంది
వద్దనీ చెప్పవే తడికా తడికా !

అని తిప్పి కొడతాడు. దానితో ఆ కోపంపెరుగుతుంది. దానిని సహించలేక ఈసారి కొంచెం మెత్తబడేగుణం భర్తది. ఈ మారు అలిగే వంతు భార్యది.

పట్టుచీర తెచ్చాను పెట్టిలో పెట్టాను
కట్టమని చెప్పవే తడికా తడికా ।

అని తన నిరసన [illegible], కాని తరువాత వారిద్దరికీ ఎట్లాగో ఒకట్లా రాజీ [illegible] వారికి ఇక ఆరోపాలు ఉండవు. తెల్లగా తెల్లవారినా భర్త నిద్ర లేవకపోతే, భార్య సరసంగా,

చుక్క తెల్లవారె తూర్పు తెలవారె
బూరుగ పూచింది వారువనంలో
కలువలచెర్లోకి నీళ్ల చేరాయ
కాళ్ల కడుగ మీకు వేళాయె లెండి ।

అని లేపుతుంది. ఆవిడ భర్తను ఉడికించాలని ఎప్పుడూ అతని ముందు తన వారిని పొగుడుతుంది. దానికి ఊరుకోక భర్త కర్మ చాలక,

అన్నల్ని పాడేవు తమ్ముల్ని పాడేవు
నన్నేల పాడవే !

అని అడిగినా,

ఏమని పాడేది వెఱ్ఱి మాధవుడా !

అని అమాయికతను నటిస్తూనే, నీవు వెఱ్ఱివాడవని వెక్కిరిస్తుంది.

ఈ పాటల్లోదే ఒక ఘట్టం. సీతారాముడూ తమతమ వారితో దొవన వెళ్తుంటారు. కాని సీతకు చిరిదబ్బముళ్ళు కాలిలో విరుగుతవి. చుట్టూ ఉన్నవారు,

తియ్యవోయి రామన్న తియ్యవోయి ముళ్ళు అని ఆజ్ఞాపిస్తారు. రాముడు తీయడు.

ముళ్లేల తీస్తును ఈ మూకలోన
చెయ్యేల ఎత్తుదును చెల్లెళ్ళలోన,

అని [illegible] వెలువరిస్తాడు. సీత అంతకన్న గడుసరి. [illegible] పుల్లగా ఉంటవనాలని ఆవిడకూ తెలుసు.

[illegible] కాలేం ఎత్తుదును కలవారిలోన !

అంటుంది. అప్పటికి రాముడిమీద సీతది పైచెయ్యి. ఇట్లాంటి నరసాలు ఈ పె[illegible] బోలెడు విదితమౌతవి.

అటువంటి ప్రేమగల భార్య బిడ్డకు జోల పాడేటప్పుడుకూడా భర్తను మర్చిపోదు.

నిద్రపో బలభద్ర [illegible]
నిద్రకూ నూరేళ్లు నీకూ నూరేళ్లు

అని భర్తనుకూడా కలుపుకుని ఆశీషాలు కురిపిస్తుంది

తన ఇంటికి చుట్టాలు పక్కాలు రావాలని ఇల్లాలు ఎప్పుడూ ఆశ పడుతుంది.

కాకమ్మ కుయ్యవే తరిమికుయావే
కుయ్యవే మాయింటి గుమ్మాలలోన !

అని ఆర్థిస్తుంది.

వెళ్లవే మావారి ఆరటి చెట్లకూ
మెసలవే మావారి మల్లెసాలల్ల !

అని ఆహ్వానిస్తుంది కాకి అరుపు చుట్టపు రాకకు సూచన కాబట్టి ఆమె ఆశ చక్కనిదే

భూమిగల ఇల్లాలయితే వానలు కురిపించమని దేవుణి ప్రార్థిస్తుంది. ఆ ప్రార్థన భక్తుడు భగవంతుడికి విన్నవించినట్లు కాదు. ఒక బంధువు మరొక బంధువు నడిగినట్లు,

వానదేవుడ నీకు వరస చెల్లెలిని
వర్షాలు కురిపించు పరిమళ్ళలోన

అని దేవుడితో ఆవిడ వరసలు కలుపుకుంటుంది లాలనలోనే కాక కోపం వచ్చినప్పుడు ఆమె శాపాలు పెట్టడానికి సమర్థురాలే,

ఆశ్చర్యం జరిగే పక్షంలో
వరుసగా నీవార్చి వరుసాడటోతే
పురుషుడా నీసిరసు ధరణి కొఱిగేనీ
కాని వార్నీ నీవు కారాడటోతే
కాముడా నీశిరసు కాటి కారిగేనీ

అని కోపోద్రిక్త అవుతుంది. ఇక వారి తుష్టిని నిష్కామలబ్ధిని గూర్చి ముక్తసరిగా చెప్పాలంటె వాళ్ళకు ఉండే కోరికలు చాలా కొద్ది. అయినా ఆశపాశలు లేని వారి సంసారం సజావుగా [illegible] వరిఅన్నం వండినా దారు చేసినా వారికి పండు, కూర, తాలింపు పెట్టుకున్నరోజు పర్వదినమే. వడ్లు దంచి, కూలి తెచ్చుకునే ఇల్లాలు చూడండి ఎట్లా ఫిల పిస్తుందో!

ఈ వేళ మా వడ్లు నలగవు కాబోలు
వెలగపూడి సంతకు వెళ్లవు కాబోలు
ఏగాణి వెల్లులి తేను కాబోలు
ఎగరేసి తాలింపు పెట్టను కాబోలు

ఆమెకు పరాయివారి ఎదుట జంకు ఉండదు. వాళ్ళనుండి సహాయం కోరడానికి ఆవిద సందేహించదు.

వడ్లఉత్తూడా ఓరినాయన్నా
వడ్డింపు కోసమని తెడ్డొక్కటియ్యి
కమసాలి నాయన్న ఒరి నాయన్న
కమ్మని నేతిలోకి గరిటొక్కటియ్యి

అంటుంది.

నీళ్ళు తేవడానికి ఏటికి వచ్చి వారాపీరా అని కేకలు వేసి

ఆవులా కలవారి ఆదమనిషిని
కోడలూ కలవారి కోడల్ని నేను
మేకలూ కలవారి మేనకోడల్ని

అని తన స్థితి చెప్పి

బిందెత్తి పోవయ్య బిందెత్తిపొమ్ము

అని ఎవరైనా సరే ప్రార్థించి పని సాగిం[illegible]

ఈ విధంగా స్త్రీ అన్ని రంగాల్లోనూ ఉన్నది. ఆవిద కూతురు, కోడలు, భార్య తల్లి, చివరకు అత్త. ఈ పాత్రల జీవితాలు ఒకస్థితిలో

ఉన్న విధంగా మరొకస్థితిలో పొసగవు. అయినా వీటిని ఆవిడ ఒక్కొక్క దశలో అతినేర్పుగా నిర్వహిస్తుంది. తన శక్తిని సర్వతోముఖంగా విజృంభింపజేసి విశ్వవిహారం చేస్తుంది. కుటుంబాన్ని [illegible] కాచుకుని వస్తుంది.

ఇటువంటి స్త్రీ లేనివాడు మగవాడు ఏనాడో మూలపడి ఉండవలె. ఇక స్వాతంత్ర్యం వారు ఇచ్చే దేమిటి, వీరు పుచ్చుకునే దేమిటి ?

ఒరుగుమాటగా స్త్రీ జీవితాన్ని ఆ జానపదుల మాటలోనే చెప్పాలంటే,

ఆడుచుకోను పొడుచుకోను ఆడవారివంతు
కూర్చొని భోంచెయ్య మగవారివంతు ।

—కిన్నెర అక్టోబరు 1951

మనుష్యులకే తెలియకముందు అమరినవి. మానవాంతర శక్తి బాహ్య ప్రేరణకు తెలిసేలోపలనే చేసిన యీ యేర్పాటువల్ల భాష భగవన్నిర్మిత మనుకోవలసి వచ్చింది.

అయితే మాటకూ అర్థానికీ ఈ శక్తి ఎప్పుడూ అనేది ఒక ప్రశ్న మాట, మాటగా, ఒంటరిగా ఉన్నంతవరకూ దానిలో సొగసుదనం రాదు. దానిలోని అర్థం తన శక్తి సామర్థ్యాలు చూపించే సమయం రాలేదని [illegible]. మాటకున్న సొగసూ, అర్థంలేని సుకుమారతా బయటికి రావాలంటే, దానికీ ఏన్నో హంగులు అమరాలి అ రెంటి మధ్యా కంటికి కనిపించని మార్పేదో జరిగి మన మనుకున్న ఫలితం బయటకు రాగలగాలి – అంటే మాటలు వాక్యరూపంలో కూడితే వివిధార్థదాలయిన పదాలు ఏక ముఖాలయి రమణీయత్వ ప్రతిపాదకాలు కాగలవు.

కాబట్టి భాషలోని సొగసంతా వాక్యరచనలో ఉన్నది. వాక్యము నేది రసాత్మకమైన కావ్యమన్నారు [illegible]రికులు – అప్పుడు భాష భాషంతా ఒక కావ్యం కారాదా ? అనేది ప్రశ్న సరే – ఇది తెగని ప్రశ్న:

ఇంతకూ మాటల పొందికలోనే ఉంది భాషలోని తీ[illegible]ంతా అని చెప్పడానికీ ఈ ఊహ ఉపోద్ఘాతం.

తెలుగు భాష తీయని భాష. ఆ మాటకు వస్తే ఏ భాషలో నైనా తీయదనం ఉన్నది. కాని ఆ తీ[illegible] ప్రతిభాషలోనూ చూడ గానే కనిపించేది కాదు. భాషలో, వివిధమార్గాలలో ప్రసరించే మెఱుగులను తెచ్చి జిజ్ఞాసువులకళ్లలో ఆ కాంతి కిరణాలు జొనిపేవరకూ ఏ భాష గొప్ప తనమూ ప్రకాశితం కాదు. అయితే అనంతమై, ప్రవాహి అయిన భాషను అవలోడనం చెయ్యాలనడం [illegible] ఇదేకాదు ; ఏ విషయాన్ని పూర్తిగా తఱచడానికి మానవ జీవితమే చాలదు. అన్ని కోణాలనుండీ సమగ్రంగా ఒక విషయ పరిశీలనమనేది ఒక్కరివల్ల కానిపని. అట్లాగే తెలుగు భాషకు తీయదనం ఎం[illegible]చ్చిందో అని ప్రశ్నించుకుంటూ,

ఈ సంబంధం చిత్రవిచిత్రంగా కనిపిస్తుంది. ఒక్కొక్క పదం మరొక పదం పక్కన ఉంటే ముచ్చటగా భర్త మనస్సు తెలిసి మెలిగే భార్యలా అనిపిస్తుంది. మరొకటి పసిపాపలా? అమాయకంగా లోకవ్యవహారమే తెలియనట్లు స్తబ్దుగా ఉండి అంతులేని అందాన్ని కూరుస్తుంది. ఇంకొకటి ఉత్త వసపోసిన వాగుడు పిట్టలా అర్థం లేని మాటలాడుతున్నట్లుంటుంది. మరొకరి అర్థమూ, పర్థమూ లేకపోయినా అది అక్కడ ఉంటేనే నిండూ, అందమూ.

కాబట్టి ఈ జంట మాటలలో ప్రయోజకత్వమంతా రెండవ మాటది. ఆ మాటా దానితీరూ, అది యిచ్చే అర్థమూ వీటిమీదే ఆ జంట యొక్క రామణీయకం ఆధారపడి ఉంటుంది. ఈ రెండవ పదాన్ని మనస్సులో పెట్టుకుని చూస్తే జంట మాటల నన్నీ చేర్చి అయిదు రకాలుగా విభజించుకోవచ్చు. అవి,

1. మొదటి మాటకు కించద్వ్యత్యయ. కనుక అర్థం లేకపోయినా వచ్చిచేరే మాటలు.

2. మొదటి మాటతో అర్థసారూప్యం కలిగో, లేక అదే అర్థాన్ని వెలువరించో, అందాన్నిచ్చే మాటలు

8. మొదటి మాటకు పూర్తిగా వ్యతిరిక్తమైన అర్థాన్ని సూచిస్తూ సన్నివేశాన్ని నిశితంగా చిత్రించే మాటలు.

4. మొదటి పదం సూచించే వాతావరణానికీ, పరిస్థితికీ సరిపడి, వాటిని స్పష్టంగా సూచించే సమర్థమైన మాటలు.

5 కేవలం మొదటిదానికి ఉదాహరణపూర్వకంగా నిలిచే మాటలు ఇవీ :

మొదటి తరగతికి చెందిన కొన్నిటిని పరిశీలిద్దాం.

1. అప్పూ సప్పూ
2. అతుకూ సతుకూ

'స' వలెనే "అడుగూ బొడుగు" లో 'బొ' కు బదులు 'స' యే వచ్చి ఉండ వలసింది. ఈ పదం ఒక్కొక్కచోట వరుషాదీ మరొక చోట సరళాదీ కూడా అవుతూ ఉంటుంది — ఇంకొకటి 'అతుకూ సతుకూ' అన్న దానికి "అతుకూ బొతుకూ" అనే రూపాంతరం కూడా ఉంది. ఈ [illegible] రూపాలూ, వీటి యేర్పాటులూ చూస్తే అతి విచిత్రంగా ఉంటయ్.

ఈ జంటలో రెండూ తెలుగు పదాలుండాలని లేదు ఒకటి అన్యజాతీయం కావచ్చు లేదా రెండూ కావచ్చును - ఈ సందర్భంలో వచ్చే పదాలన్నీ సాధారణంగా హిందీ పదాలుగానే కనిపిస్తున్నయ్. సంస్కృత పదాలు బహుకొద్ది - ఇట్లా వచ్చిన పదాలు పరభాషాపదాలుగా అనిపించడమే లేదు. అవి తెలుగులో కలిసి లీనమైపోయినవి. [illegible].

1 అజా పజా

2. ధక్కా మొక్కీ

3 గల్లాముల్లీ

4. కచ్చా పచ్చా : - వంటివి.

మొదటి పట్టికలో ఒకరకపు మాటలుకొన్ని కనిపిస్తున్నయ్ అవి,

భూమి పుట్రా

నగ నట్రా

పురుగూ పుట్రావంటివి.

ఇక్కడ కూడా ఈ 'ట్ర' తో అంతమయ్యే పదానికి అర్థం లేదు. కాని యీ పదాలన్నీ ఒక సూత్రానికి కట్టుబడినట్టు తోస్తుంది. మొదటి పదం లోని మొదటి అక్షరమే రెండవపదం మొదట అవృత్తిత మవుతుంది. తరు వాతి అక్షరమే. ఈ 'ట్ర', ఈ 'ట్ర' అనేది ఎట్లా ఏర్పడిందో వాడుకలో కింతగా ఎందుకు వచ్చిందో ఆలోచించదగ్గ విషయం. విశాఖ మాండలిక

ఇరుకుకూ సంబంధం చప్పున స్ఫురించదు. కాని, హిందీ వ్యావహారిక భాష పరిశీలిస్తే హాత్ సలక్ గయా ప్రయోగం [illegible] ల, ర ల, అభేదాన్ని లట్టీ ఇది యీ సరక్ అనే క్రియేనేమో అనుకోవడానికి విప్రతిపత్తిలేదు- పై హిందీ వాక్యానికి అర్థం 'చెయ్యి బెణికింది' అని. అంటే తొలగు, జరుగు అనే అర్థాన్నిచ్చే సరక్‌నా "చెయ్యి ఎముక తొలగు. కీళ్ళ పట్టు జరుగు" వంటి అర్థ విశేషాన్ని పొంది ఉండవచ్చు. దీన్నిబట్టిచూస్తే మానవ శరీర సంబంధిగా రూపొందిన ఈ యిరుకు సరుకులు రెండూ కలిసి చివ రకు ఇంటి యిరుకూ, తొడిగిన వస్త్రపు టిరుకూ వంటి వాటిని బోధించేదిగా వాడుకలో స్థిరపడినవి. 'సరుకు'ను గురించి నా ఊహ యిది- ఇదే నిజ మైతే సరుకు విజాతీయపద [illegible] రెండు పదాలూ [illegible] అయిన 'అజా పజా'ను చూస్తే అజ అనే దానికి తెలుగులో రూఢమైన అర్థం 'లెఖ్ఖ' అనీ 'జాడ' అనీ-

1. అ 'అజల' న్ని నీ కెందుకోయ్?

2. వాడెక్కడా 'అజ' లేదు- [illegible] ప్రయోగాలు.

'అజ' అంటే హిందీలో ఉన్న అర్థం 'ప్రకృతి' అని. అంటే 'రూపు' అని, మనం విపులీకరించుకోవచ్చు. ఇక పజ అనే [illegible] ని 'పజ' అంటే 'ఆకృతి, నడత' అనే అర్థాలలో ఒక పదం కనిపిస్తుంది, 'ప, వ'లు రెండూ ఒకదాని కొకటి మారేవి. ఈ 'పజా' అనేది గుంటూరు మాండలికంలో విడిగా కూడా కనిపిస్తుంది. నూడం, ఆ 'వజాస' జాము సేపై వాడట్లా అరుస్తుంటే ఎవరూపట్టించుకోరేం?- ఇక్కడ ఈ [illegible]కిఅర్థం 'ఆరీతిగా', 'ఆ ప్రకారంగా' ఇంకా నిశితంగా చూస్తే, 'ఆ ఆకృతిలో' అని- కాబట్టి ఈ రెండుపదాలూ ఇంకో భాషలోనయినా కలిసి జంటపదమై మెలు గులు చిందినవి. కాని యీ జంట మళ్ళీ హిందిలో కనిపించదు.

హిందీలో ఉన్నవి తెలుగులోకి అట్లాగే వచ్చి చేరినవి కొన్ని ఉన్నాయి. అవి :

4. మెప్పూ మెహర్బానీ [illegible]

5. సిగ్గూ సెరం.

"ఏదో ఇంత 'మట్టో మశాణమో' కొట్టుకు [illegible] నేగురాదు పాపం"- ఇక్కడ యీ జంటమాట వాడుక చూడండి; ఆ బయలు దేరే వాడు, 'ఆదరా బాదరా' ఇన్ని మెతుకులు నోట్లో వేసుకుని వెళ్ళడాన్ని చిత్రించే జంట పదమది. ఆ త్వరగా తినే ఆతురత వాడిని మట్టో, అన్నమో అనే విచక్షణతో చూడనీయదని దీనికి వివరణ. ఇటువంటి సందర్భంలో వాడిన 'మట్టి' కి తోడు 'మశాణం'- బహుశ ఇది శ్మశాన పదానికి వికృతి కావచ్చు. హిందీలో దీని రూపం 'మశాన' మట్టికి సంబంధించింది శ్మశానమే. పాంచభౌతిక శరీరం మట్టిగా మారేది ఇక్కడనే ఈ విధంగా శ్మశానానికి మట్టితో సంబంధం ఉన్నది. మట్టిని బట్టి వ్యక్తి తినే అన్నంతో కూడా ఆ బంధం [illegible]న్నది.

ఇక రెండవది 'పెట్టే బేడా'-

"పెట్టే బేడా సర్ది సిద్ధంగా ఉండు; నాలుగు గంటలకే బండి;" అని భర్త భార్యనే హెచ్చరించాడనుకుందాం. ఆ యిల్లాలు పెట్టెలు సర్దుతుంది. నిజమే; కాని సర్దడానికి బేడలనేవేమిటి ? ఇవి సర్దడ మేమిటి ? అనే సంశయం కలగవచ్చు. దీన్ని వెనుకటి కొన్నిటికిమల్లే అర్థస్ఫూరకత లేని వ్యర్థపద మనవలెనో అనే దొక ప్రశ్న. వ్యర్థ పదమే [illegible]. దానికి మొదటి పదాన్ని పోతే అక్షర సామ్యమన్నా ఉండవలసింది. ఇక్కడ అదీ లేదు. మరి ఇది యిక్కడున్నందువలన సార్థక్యమేమిటి ?

'బేడ' అనే దానికి తెలుగులో, 'పరక రూపాయ, కాయధాన్యముల పప్పు అని అర్థాలు. ఈ రెండు అర్థాలూ మొదటి పదంతో సరిపోవు- దీన్నెట్లా పరిష్కరించడం ?

నాదొక చిన్న ఊహ : హిందీలో బేడ్ అంటే అవరణమనీ, దడి అనీ అర్థం. బహుశ పెట్టె పక్కనున్న 'బేడ' మన తెలుగు బేడకాక

ఉదా :- "ఉత్త 'తాలు గింజ' లొచ్చినయ్ ఈ పాలి!' 'తప్పు' అన్నా అదే అర్థం. కాని శబ్దరత్నాకరంలో 'తప్ప' అనే పద మొక్క యిచ్చి, దానికి "గింజపట్టని ధాన్యము" అనే అర్థాన్ని సూచించాడు. కాని 'తాలు, అంటే వెన్ను తీసివేయగా ఎండిన పొలము అని వివరించాడు. ఏదో అయినా యీ రెంటిలోనే. ఇంతటితో రెండవ విభాగం సరి.

ఇక మూడవది. దీనికిందికి వచ్చేవన్నీ మొదటి మాటకు పూర్తి వ్యతిరిక్తమయిన అర్థాన్ని సూచిస్తూనే సన్నివేశాన్ని నిశితంగా చిత్రిం మాటలు. అవి,

1. మంచి సెబ్బరా

2. వంటా పెంటా

3. ఎగా దిగా

4. పెద్దా చిన్నా

5. మిన్నూ మన్నూ - వంటివి.

మంచికి సెబ్బర సరిగ్గా వ్యతిరేకార్థాన్నిచ్చేపదం. 'సెబ్బర' అంటే చెడు అని, దీనికి రూపాంతరం, సెబ్బు.

"మంచీ సెబ్బరా చూడకుండా రంగంలోకి దిగవాకు !" అన్న వాక్యం తీసుకుందాం. సంస్కృతంలోని "విచక్షణా విచక్షణం. లాభా లాభాలు దోషాదోషాలు'వంటి సమాసరచనకిది సరిపోయే జంటపదం. వాళ్ళకు వ్యతిరేకార్థదంచెయ్యడానికి 'నై' (నఞ్) చేర్చుకోవడమే దారి. మనకు, అట్లా కాక ప్రత్యేక పదాలున్నవి.

[illegible] రెండవది కూడా. ఇక మూడవది. "ఎగా దిగా నా వైపు అట్లా చూస్తావేం?" అనేవాడుకలో, ఆ చూపువలని [illegible]గుణం, చూచెవాడి ధోరణిలోని ఆతురత, సందేహం అన్నీ మిళితమై ఇద్దరి మనస్త

పదాలూ, ఒకదానిమీద మరొకటి బలంగా గుణ విశదీకరణచేస్తూ అర్థవంతాలుగా ఉన్నవి.

తర్వాత 'మట్టూ మర్యాదా' - దీన్ని చూస్తే ఇక్కడ ఒకటి తెలుగుపదం; మరొకటి సంస్కృత పదం. మట్టు అనగా 'కుదురు' అని ఒకర్థమూ మితి మీరి మరొకర్థమూ-ఈ రెండూ కాక త్రొక్కు అనే ఇంకొ కర్థంలో ఈ పదం విశాఖమాండలికంలో ఎక్కువగా [illegible]

ఉదా. "వాడు నాకాలు మట్టేశాడు."

ఈ 'మట్టు'కు దగ్గరిబంధువు 'మట్ట' అనేదానికి సమప్రదేశమనీ, శూన్యమనీ రెండర్థాలు. రెండవఅర్థానికి ఉదాహరణ, "వాడికి బుద్ధి మట్ట .- ఎచ్చు తగ్గులు లేకుండా, సరిగ్గా అనే అర్థానికి 'మట్టసరిగా' అనే వాడుక గుంటూరు ప్రాంతాలలో [illegible] అయితే వీటన్నిటిలో మనకుకావలసింది 'కుదురు' అనే అర్థం. అనగా సమమైన [illegible] లేని, మూలమైన, అనేవి దానికి పర్యాయాలు - వీటికి మరొకఅర్థం 'మితి.' చూడండి "మట్టు మీరు; మట్టు మిగులు" అనే రెండు క్రియలు వాడుకలో ఉన్నవి మనకు, అంటే అతిశయించు; మితిమీరు అనే అర్థాలలో - దీన్ని అంతా విశదంగా చూస్తే 'మట్టు' అనే పదం, ఒక అంచులు మీరని విషయ సమ్యగతను సూచిస్తుంది. దానికి కించిత్తు హెచ్చు వాటిల్లినా అదంతాఅతి అనక తప్పదు- ఇదీ యీ మట్టుకు అర్థం. మర్యాద అనగా హద్దు-సమగ్రంగా ఉండే విషయ స్వరూపానికి ఉన్న హద్దును సూచించే పదమే ఈమర్యాద. గాబట్టి ఒక దానికొకటి అలంబన మిచ్చుకుంటూ [illegible] విక్కడ.

తర్వాత 'పోలూ పొందికా' —

"వాడన్న దానికీ చేసిందానికీ ఎక్కడా 'పోలూ పొందికా' లేకుండా పోయింది!- అనేది ప్రయోగం.

ఇక్కడ పోలు అనేది, నామవాచకమే అనుకోవాలి. అర్థం 'పోలిక' అని లేదా 'సరిపోలు' అనే అనుకుంటే అది క్రియ, 'అలా పోలూ' లేదు. అన్న చోట 'జాడా జవాబూ' లేదనే అర్థం. ఒక వ్యక్తి మరొకరితో పోల్చుకోవడం; ఒక వస్తువును ఇంకొక దానితో పోల్చడం ఇక్కడ ప్రమేయాలు- ఇక 'పొందు' అనగా 'ప్రాప్తించు; సంధించు' అని అర్థాలు.

పొందిక-చేరిక-ఈ ధాతువునుండి వచ్చిన మరొక నామవాచకం పొంతన. దీన్ని అన్నిచోట్లా క్వాచిత్కంగా వాడి వివాహకార్యసందర్భంలో వధూవరల జాతకాలు సరిపోల్చేటప్పుడు విశేంగా వాడుతారు. ఉదాహరణకు.

"పిల్లకీ పిల్లవాడికీ 'పొంతనాలు' కుదిరినట్టేనా ?" అనీ "సీతో నా కసలు 'పొంతన' కుదరనే కుదరదు" అనీ— ఈ పొంతనము; పొందు తనము అని ఏర్పర్డ దనుకుందామా ?

ఇంతకూ ఇక్కడ 'పోలీ' ఒక విషయమూ, పోలిన తరువాత దగ్గరకు కూడే ఒక విషయమూ చెప్పాల్సి వచ్చినప్పుడు ఈ రెండుపదాలూ కూడి జంట ఏర్పడుతుంది. అయితే ఇక్కడ ఒక వైపరీత్యం ఉంది. ఈ జంటమాట ఎప్పుడూ, 'పోలీ పొందూ' కుదిరిన సమయాలలో ప్రయోగింప బడటం లేదు. కేవలం కుదరని సమయాలలోనే, ఆ కుదరనితనాన్ని ఎత్తి చూపించడానికే ఉపయోగపడుతున్నది.

తరువాతది "మాటా మంతీ,"-"ఒక 'మాటా మంతీ ఏమీలేదూ? ఎప్పుడూ 'ఎడాపెడా' యేనా ?" అన్నార[illegible]ం. ఇక్కడ ఈ జంట పదానికి ఉమ్మడిగా, కలిసి మెలిసి వ్యవహరించే స్వభావమని అనుకోవచ్చు. ఒక వ్యక్తికి మరొక వ్య[illegible]గే ఆప్యాయత [illegible]నే తె[illegible]స్తుంది. సంభాషణలో తొలుకాడే ప్రీతి, మార్దవమూ, ఆదరణా, ఇవి ఎదుటి వ్యక్తిని మన యెడల సుముఖుణ్ణి చేసి సదభిప్రాయానికే దారి తీస్తవి. అందుకనే 'మాటా' దాని వెనుక మంతీ ఒక వ్యక్తికి ఇతరులతో ఉండే సంబంధాన్ని

సూచించటోయేముందు ఏర్పడింది. ఇంతా చెప్పానుగాని, ఈ 'మంతి' చరిత్ర నా కంతుపట్టలేదు. 'మంతనము' అనే తెలుగుమాటకు 'ఆలోచన' అనే అర్థం ఉంది బహుశ ఈ మంతికి దానితో ఏమన్నా సంబంధమున్న దేమోనని నా [illegible] ఇది కాదని కొట్టిపారవేస్తే మంతిని 'మంచి'గా మార్చుకోనూవచ్చు. అప్పుడా పదం 'మాటా మంచీ' అవుతుంది. మాటా, దానివల్ల [illegible] [illegible] చక్కని జంట కాదనడానికి వీలు లేదు.

'రవ్వా రట్టూ' అనేది మరొకటి. "రవ్వారట్టూ లేకుండా హాయిగా ఉంది సంసారం" అనే వాడుక చూద్దాం. అల్లరిపాలు కాకుండా కుదిమట్టంగా ఉండే సంసారం ఇటువంటి పొగడ్తకు లోనవుతుంది. 'రవ్వ' అనే పదానికి అర్థం పరిశీలిస్తే, శబ్దరత్నాకరకారుడు ఇచ్చినది, అణువు, పుష్పొడి, రవ, వజ్రము, ఖండము అని-ఇదికాక, 'రవరవ'. అనే ధ్వన్య నుకర శబ్దం ఒకటున్నది. ఇదయినా, శ ర. కారుల అభిప్రాయాన్ననుస రించి కేవలం కాంతి విశిష్టతను సూచించేది మాత్రమే. ఇందుకాయన ఇచ్చిన ఉదాహరణ,

"రవరవలు నెఱపు నీలంపురప రపణము" అని - కాగా ఈ రవరవ అనే పదం, జనసామాన్యంలో మరొక విధంగా వాడుకలో ఉంది.

"వాడి మనస్సులో 'రవరవలు' రేగినయ్."

"ఇద్దరి మధ్యా 'రవరవలు' లేకుండా పొందుగా బ్రతకండి!"- దీనికి స్పర్థ లేక, రాపిడి అనే అర్థాన్ని మనం ఆపాదించుకోవాలి - ఇదే అర్థం రవ్వారట్టూ లోని 'రవ్వ' కు సరిపోతుంది. అంతేగాని శబ్ద రత్నాకర కారుని అర్థా లేవీ సరిపోవు.

అయితే 'రవ్వ' కు వాడుకలో ఉన్న మరి కొన్ని అర్థాలు 'విసరు;' 'నివ్వురవ్వ' అని -

"రవ్వంత నెయ్యి రాల్చు" - అన్నచోట వాడిన ఈ రవ్వ అల్పతను సూచిస్తూ, పై వట్టికలోని 'అణువు' అనే అర్థంతో చెలిమి చేసుకుంటున్నది.

"రవ్వలు ఎగురుతున్నయ్. అటు చూడకు:" అని రైలు కిటికీ నుండి తొంగి చూస్తున్న పిల్లవాడిని హెచ్చరించిన చోట, రవ్వకు విస్ఫులింగమనే అర్థం. [illegible]న్ని సూచించే దీనికి 'వజ్రం' లోని [illegible]నికి సంబంధం చూచాయగా స్ఫురిస్తుంది. ఇంతకూ 'రవ్వ' అనే దానికి సామాన్యార్థం క్లిష్టతను సూచించే స్పర్థలేక రాపిడి అనే చెప్పుకోవచ్చును.

'రట్టు' అనే పదానికి బహిరంగమగు, బట్ట బయలగు అనేవి అర్థాలు. అనగా ఒక విషయం. అభ్యంతరాన్ని విడిచి నలుగురినోళ్లలో నా[illegible] సంసారం రవ్వపాలై తర్వాత రట్టుకావడమనేది సహజం. అందుకే ఈ జంటలో సామరస్యం చక్కగా కుదిరింది.

[illegible]వే మిగతావికూడా. పోతే ఈ విభాగంలో మరొక చిన్న విభాగం కూడా అంతర్గతంగా ఉన్నది. మొదటి పదం చిత్రించే వాతావరణాన్ని మెఱుగుపెట్టి పరిస్థితిని మరింత నిశితంగా చూపిస్తున్నా, ఇక్కడ ఉత్తర పదం పూర్వపదంతో తెగిపోని [illegible]న్ని కూర్చుకున్నట్లుగా ఉంటుంది. "మొదటి పదం రాబట్టి నేనూ రావలసివచ్చింది. అని అధి కృతిచేసి హక్కున్నంత ధాటిగా ఉంటుంది- ఆ రెంటి కలయికా [illegible] మాటలు,

1. పిల్లా జెల్లా
2. చిన్నా చితకా
3. కాయా గసరూ
4. పిల్లా పీసూ
5. ఇల్లూ వాకిలీ

6. గుడ్డా గుడుసూ
7. సొమ్మూ సంబంధం
8. తిండీ తిప్పలూ
9. కూరా నారా
10. చెప్పూ చేరూ
11. బొట్టూ బోనం
12. పెళ్ళీ పెటాకులూ
13 ఈడూ జోడూ,-ఇవీ. ఇక వీటిని కొంత పరిశీలిద్దాం.

"ఈ పిల్లా జెల్లా వీళ్లనందర్ని వేసుకు ఎక్కడికి కదల్ను ?"-

ఇక్కడ 'జెల్ల' అంటే ఉన్న అర్థమేమిటి? పిల్లలతో దీనికున్న ప్రసక్తి ఏమిటి అని అన్వేషించుకోవాలి. 'జెల్ల' అనగా మత్స్య విశేషమనే ఒక్క అర్థమే, రూఢార్థం. అయితే వాటికిక్కడ స్థానమేమిటి? పిల్లలను కొని ఏ[illegible], తోడనె చెఋవు చే[illegible]ల్సి కూడా [illegible] వెల్తారా? ఆదే నిజమైతే ఈ ప్రయోగం అబ్రాహ్మణులలోనే పుట్టి బ్రాహ్మణులచే ప్రయోజ్యం కాకుండా [illegible]గలిగిన మాట-పుట్టుక ఎవరివల్లనైనా, ఈ వాడుక రెండు వర్గాలలో సమానంగానే ఉన్నది

మత్స్యాలలో జెల్లలు బహు చిన్నవి దానికి తోడుముళ్ల పుట్టలు. బహుళ జెల్లలలోని చిఋతదనమూ, ప్రశా[illegible]తంగా భుజించి ఆనందించడానికి [illegible]గా అడుగడుక్కి అడ్డువచ్చె ఆ ముండ్ల తనమూ మత్స్యాహరుల మనస్సుకు పట్టి ఉండవచ్చు, పిల్ల[illegible]వారు, చిన్న వాళ్ళు. పై పెచ్చు క్షణక్షణానికి హద్దు మీరిచేసే అల్లరులు పెద్దల మనశ్శాంతికి భంగకరాలు అయినా అందులోనే ఆనందం. అందుకే పిల్లలూ జెల్లలూ కలిసి సరితూగ గలిగాయి

చిలుకకు గోరువంకా, దానికి చిలుకా, ఒకదాని కొకటి కూడి, పొంది అందా న్నిచ్చేవిగా ఉంటాయని భావం.-

రెండవది పాలూ నీరూ-

వాళిద్దరూ 'పాలా నీరూ'లా కలిసి మెలిసి పోయారు. ఇక్కడ పై రెంటిలోని కలయికే పరమార్థం. ఆ విధంగా ఆ రెంటికీ పొత్తు-

[illegible]నే మిగతావికూడా.

ఇప్పటికి చెప్పదలచుకున్న విభాగాలన్నీ చెప్పినట్లే-

నా వ్యాసరచన కూడా ముగింపుకు వచ్చింది. అయితే దీనివల్ల సాధింపబడిం దేమిటి? భాష అనేది ఒక ప్రజ్వలిత మహాగ్నిగుండం. అందులో ఉండే విశిష్టతగానీ, హృదయాన్ని హత్తి పలికే ప్రత్యేకతగానీ, అతి గంభీరమై ఎవరికీ అం[illegible] ఆకాశానికి నాలుకలు [illegible] దాన్ని పట్టి బంధించి ప్రతివారికీ విశదం చేయాలనుకోవడం సాహసం. కాకపోతే ఇటువంటి రచనలన్నీ ఆ [illegible]నుండి విడివడి సుడులు తిరిగే విస్ఫులింగాలు. వాటి వునికి ఒక క్షణమే అయినా కాంతిని చిమ్మా లనే, విశిష్టంగా ఉండాలనీ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తూంటవి. అంత మాత్రాన అన్ని ప్రయత్నాలూ విజయవంతాలు కావాలనీ లేదు. అన్నీ మొగ్గలోనే మాడి పోవాలనీ లేదు. అంతే ! !

భారతి - జూన్ 1968.

కొన్ని తెలుగు పదాల పుట్టుపూర్వోత్తరాలు

భాషకు ఆదిలో ఉన్న ప్రయోజనాలు రెండే రెండు. ఒకటి మనిషికీ మనిషికీ మధ్య పరస్పర భావగ్రహణం జరగాలన్న అవసరం. రెండవది నిత్యవ్యవహారాలకూ, కార్యకలాపాలకూ మరొకరు అడ్డు తగలని వాతావరణాన్ని సృజించుకునే అవసరం

మనుష్యుడు పోను పోను నాగరికత నేర్చుకున్నాడు. అతని భాషకూడా నాజూకు తేలింది భాషాప్రయోజనం ఇంకా పెరిగింది మనుష్యుడి హృదయంలో చిత్రవిచిత్ర భావ సముదాయం వెల్లులికి పైకి రావాలని విశ్వ ప్రయత్నాలూ చేసింది. ఎవరో ఒకరు వారిని విని మెచ్చుకోవాలన్న కాంక్ష అతనిలో ఉన్మ్మఖంగా రేగింది దానికి సాధనంగా భాష రంగులు మార్చుకుని వింతవింత నగిషీలతో అతనికి వశమై అతని ఆశయసిద్ధికి ఉపయోగ పడ్డది. అప్పుడాతన్ని లోకం కవి అన్నది. అతనికి బ్రహ్మరథం పట్టింది. ఆ విధంగా భాష కవిత్వానికి ఉపయోగపడ్డ రోజులు వాటంతటఅవే మెల్లిగా వచ్చినయ్.

కవిత్వాన్ని మెచ్చుకుని ఆనందించే రసజ్ఞులు ప్రతి చోటా ఉంటారు. కవిత్వమంతా [illegible] ఊహ భావానికి మూలమవుతుంది. భావమే స్థాయీ గ్రహణం చేసి రసస్వరూపాన్ని పొందుతుంది అయితే రసస్పందనకు మూలమైన ఊహ కొక ఆకారం కలిగేది భాషవల్లనే. అటువంటి భాషను విస్మరించ కూడదన్న జిజ్ఞాసువుల కృషిఫలితంగా భాషాశాస్త్రమనేది యేర్పడ్డది. కవికీ కావ్యానికీ శోభ యిచ్చి మనిషి కీ మనిషికీ మధ్య విడవరాని లంకెలా ఉన్న ఈ భాష యేమిటి? దీని పుట్టుక విధ మేమిటి? - అంటూ ఆ జిజ్ఞాసువులు ప్రశ్నించు కున్నా

ప్రశ్నలకు సమాధానం ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా తోచింది. ఒకటే నికరమైందని చెప్పడానికి వీల్లేదు అట్లా అని అందులో ఏ ఒక్క దాన్నీ పూర్తిగా తీసివేయడానికి వీల్లేదు.

ఏది యేమైనా భాష ప్రవాహి, సర్వకాల సర్వావస్థలయందూ, అన్ని ప్రదేశాలలోనూ మారుతూ ఉండడమే దాని స్వభావం. ఆ మార్పు ఆయా ప్రదేశాలమీదా, మనుష్యుల తత్త్వాలమీదా చాలావరకు ఆధారపడి ఉంటుంది. ఇట్లా ప్రదేశాల ననుసరించి విభిన్నంగా మారే భాషలు పోను పోనూ మాండలికాలుగా తయారవుతాయి. అనంతమైన కాలచలనమే ఈ మాండలికాల మధ్య కలిగిరే అవి సోదరభాషలుగా కూడా మారుతవి. మూల ద్రావిడభాష ఏనాడో ఉండేదనీ, ఒక్క చెట్టునుండి పలుశాఖలు కలిగినట్లుగా, పలు మాండలికాలు కలిగిన ఆ భాష మారిమారి ఆ మాండలికాలనే సోదర భాషలుగా మార్చి వేసిందనీ విజ్ఞుల అభిప్రాయం. తమిళాదులయిన ఆ భాషలలో ఒకటి మన తెలుగు.

ఇంతకూ ఇక్కడ చేయబోయే పని తెలుగుభాషలోని కొన్ని పదాల చరిత్రలను విపులంగా పరిశీలించగోరడం. నిజానికి, ఈ పనిలో మగ్నమైతే ఒక నవల చదివినంత ఉల్లాసం దానంతట అదే కలుగుతుంది. శబ్దాలన్నీ స్థూలంగా [illegible], నామవాచకాలనీ విభజ్యాయినవి. కాని నామవాచకాలుకూడా ధాతుజన్యాలే కావడంవల్ల భాష భాషంతా ధాతుజన్యమే [illegible] కాబట్టి ఒక భాషయొక్క చరిత్ర తెలుసుకోవడానికి ఆ భాషలోని ధాతువుల చరిత్ర తెలియాలి. అట్లాగే ఒక శబ్దం విషయంలోకూడా ! అయితే ఒక్కొక్క భాష కెన్నో మాండలికాలు. మూలభాషలోని ధాతువులన్నీ అన్ని మాండలికాలకూ రావాలనే నియమం లేదు కొన్ని రానేరావు. కొన్ని రూపాంతరం పొంది ఏర్పడకుండా వస్తాయి. కొన్ని నామవాచకాలుగా వస్తాయి. ఇట్లా దాగు[illegible] తండే పదాలకు కారకులయిన ధాతువులను కనుక్కోవడం సులభమేమీ కాదు. ఎంతో పరిశీలనాదృష్టి, విషయ

గ్రహణ కౌశలమూ ఉంటే [illegible] కొన్నిటి నిజమైన రూపం తెలుస్తుంది.

పదాలనుగురించిచెప్పుకునేటప్పుడు చాలా కోణాలనుండి పరిశీలించటం అవసరం, మొదట [illegible]కృతానికిదగ్గరా ద్రావిడభాషకుదగ్గరా అని-అంటే తత్సమ తద్భవాలకు చెందినదా దేశ్యమా అని. రెండవది ఆ పదానికిమూలమైనధాతువు అట్లా ఏర్పడటంలోసక్రమమైన మార్పునే పొందిందా, లేక ఏమైనా విశిష్టత లున్నవా అని. మూడవది ఒక మండలానికి చెందిన ఆ పదమే మరొక మండలంలో కూడా ఉపయోగ్యమా లేక ఉపయోగించబడుతూ ఉంటే అర్థభే[illegible]ా ఉన్నదా, అర్థభేదం ఉన్నా ఆ భేదంలో కూడా దూరంగా ఎక్కడో సామాన్య లున్నట్లు కనిపిస్తున్నవా ? ఒకవేళ కనిపించకపోతే అంత అర్థ విపరిణామం కలగడానికి కారణాలేమన్నా [illegible] ? — [illegible] ప్రశ్నాపరంపర. వీటి కన్నిటికీ పూర్తిగా సమాధానం దొరికితే శబ్ద చరిత్ర మనకు తెలిసినట్లు. కాని యీ ప్రశ్నలకు వేటికీ లొంగని కొరకరాని కొయ్యలు మన భాషలో చాలా శబ్దాలున్నాయి. అవన్నీ ధాతువులు విస్మరింపబడ్డ శబ్దాలు. అట్లా కావడం మన పండితులలో, చూపిన వల్లమాలిన సంస్కృతాభిమానంవల్ల.

ఇక్కడ చర్చించబడే పదాలు కొద్ది. అవీ చాలావరకు విశాఖ[illegible] పదాలు. అందులో కొన్నిటికి మూలధాతువు "ఇది అయి ఉంటుంది." అని ఊహించడానికి కూడా లేదు. ఆ పదాలు :

1. ఉండ్రాళ్ళు, 2. చౌక, 3. మారకం, 4. పైన, 5. ఎచ్చులు, 6. దాహం, 7. జోడు, 8. సయించు, 9. తప్పు 10. ఒల్లకో.

(1) ఉండ్రాళ్ళు :- విఘ్న వినాయకుడు ఏనిక మోము దేవరకు ప్రీతిపాత్రమైన ఒకరకపు తెలుగు [illegible] ఈ శబ్దం ఏ గుండ్రాతినో నిస్సంశయంగా జ్ఞప్తికి తెస్తుంది. దీని చరిత్ర ఏమిటి ? ఇందులో విన

-పడే "రాయి" గట్టిదనాన్నీ గుండ్రపుతనాన్నీ సూచిస్తున్నదనుకున్నా దాని పూర్వభాగాని కేమర్థం? గుండ్రాళ్ళను గుండు + రాళ్ళు అని విశ్లేషించగ-గానే ఉండ్రాళ్ళను ఉండు + రాళ్ళు అనవలెనా? అంతే దానివల్ల మనం సాధించగలిగిందేమిటి? ఇవన్నీ ప్రశ్నలు. తెలుగుకు సోదర భాష అనుకో-వాల్సిన అరవంలో ఒక ధాతువుంది. అది "ఉణ్"- అంటే "తిను" అనే అర్థాన్నిచ్చేది. ఆ ధాతువే మార్పులవెంబడి పది "ఉండ్రాళ్ళ"లో తెలుగులోకి ప్రవేశించిందనుకోవచ్చు. అట్లా రావడం నామవాచకంగా వచ్చింది. కాని ధాతువుగా రాలేదు. తినుటకు ఉపయోగించే రాయివంటి గట్టి, గుండ్రని పదార్థంగా ఈ పదానికి అర్థం ఇప్పుడు కుదురుతుంది. ఈ ప్రస్తావనలోనే యింకో విషయం— "ఉణ్" ధాతువుకు క్రియారూపం "ఉంగు"- ఇక్కడ ధాతువులకూ, క్రియలకూ భాషా ప్రకృత్యనుసరించి భేద [illegible] గని గ్రహించగలగాలి. [illegible] ప్రత్యయాలు చేరి పెరిగిన రూపం క్రియ. ఈ రెండింటికీ ఎప్పుడూ ఒక అంతరం భేదం ఉండకతీరదు. మనకు తెలుగులో "ఉగ్గు" అనే పదం ఒకటుంది. చిన్న పిల్లలకు తాగించే ద్రవ విశేషమది. ఇది "ఉంగు" నుండి వచ్చినదేమో అనుకోవాలని [illegible] ఏమైనా వీటికి ధాతువు "ఉణ్," మూల మనడం అసహజ మేమీ కాదు.

2. చౌక :-- దీనికి [illegible]ర్థం తక్కువ ఖరీదుగల. లేక సులువుగా దొరకు అని. కాని విశాఖ మండలంలో "చౌక" అంటే నాలు గణాల రూక అని అర్థం. ఇది ఎక్కువగా "ముచ్చౌక"లో (ముప్పావలా అనే అర్థ మిచ్చే పదం) వాడబడుతూ ఉంటుంది. "చౌక" అంటే అందరు విస్మరించిన అర్థం నాలుగోవంతు. దాన్నుండి రూపాయలో నాలుగోవంతైన పావలాకు సంక్రమించి విశాఖలో "చౌక" వాడుకలో ఇంకాఉందనుకోవచ్చు. ఇది సంస్కృత చతుర్థ శబ్దం వికృతి అని పెద్దల అభిప్రాయం. "చవితి" కూడా [illegible]

3. మారకం :-- ఈ పదానికి వ్యవహారంలో రెం డర్థాలు. ఒకటి "తాకట్టు పెట్టు" అనీ, రెండు "చావు" అనీ. ఈ రెండర్థాలూ కించి

త్రయినా సామ్యం లేనివి. [illegible] ఒకే పదానికి ఎట్లా అంటకట్టబడ్డట్లు దీన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే కొంచెమైనా ఆరా దొరుకుతుందా ? దీన్ని [illegible] వడం చేతనయ్యేపనేనా అనుకునేదాన్ని. నిజంగానే నాకీ చరిత్ర [illegible].

తెలుగులో లేని "మార" అనే ధాతువు మిగిలిన ద్రావిడభాషలై [illegible] కన్నడంలో దీని కర్థం "అమ్మ" ( ) అని "మారల్ పడుత్తదే, మారుతదె" వంటి ప్రయోగాలవల్ల ఇది స్పష్టమౌ తున్నది. తాకట్టు పెట్టడం ఇంచు మించు అమ్మడం వంటిదే. అమ్మి వస్తువుకు లాభమో నష్టమో డబ్బు పూర్తిగా వస్తుంది. తాకట్టు పెట్టినదాన్ని యజమాని విడిపించుకోవడమే అరుదు. పోనీ తాకట్టు పెట్టడం, అమ్మడ ఒకటి కాదనుకున్నా ఈ రెండు అర్థాలకూ సామ్యం ఉందని ఒప్పుకో తప్పదు. ఒక భాషలోని మాండలికాలలోనే ఇట్లా దూరంగా మారిన పదాల [illegible] పూర్తిగా రెండు భాషలుగా ఏర్పడ్డ తెలుగు కన్నడాలలో ఈ మాత్రం అర్థ విభిన్నత రావడం [illegible] మేమీకాదు. కాగా మార్ అనే ధాతువు ఉత్తర హిందూస్థాన భాషలన్నిటిలోనూ ఉన్నది. దీనికి అర్థం "కొట్టు, చంపు" అని. "మార్తే", "మార్‌దాలో" వంటి ప్రయోగాలతో ఇది స్పష్టం. ఉత్తర హిందూస్థాన భాష లన్నిటికీ మూలం సంస్కృతభాష. ఆ భాషకు వికృతులయిన ప్రాకృతాలూ, ఆ ప్రాకృత భాష[illegible]ష్టిన ఉత్తరహిందూస్థాన భాషలూ ఇవన్నీ ఒక గుంపు. ఇట్లా యీ భాష లన్ని టికీ ప్రాణమైన సంస్కృతంలో "మృ" ధాతువుకు "చంపు" అని అర్థం కదా ! దాన్నుండే, "మృతి, మరణము" వంటి తత్సమాలూ, 'మిత్తి, వంటి తద్భవమూ తెలుగులో ప్రవేశించినవి. ఈ "మృ" నుండి "మార్" అనే ధాతువు ఉత్తర హిందూస్థాన భాషలలో ఏర్పడి, ఆ ధాతువు మూలంగా 'మారకము" అనే పదం, తద్భవంగా మన భాషలోకి కూడా వచ్చింది. కాబట్టి విభిన్నార్థమై "మారకము" అనే పదం. ఆ రెండర్థాలలోనూ

రెండు రకాలుగా ఏర్పడింది. ఒకటి ద్రావిడ [illegible], ఒకటి సంస్కృత [illegible]

1. ఈ చెంబు ''మారకం'' పెట్టి నాలుగు [illegible] పట్రా (రాకట్టు)

2. వాడిది తండ్రి ''మారకంలో'' పుట్టిన జాతకం, (చావు) ఇవీ యీ పదానికి ఉదాహరణలు,

4. పైన :- ఈ పదం ''క్రింద'' కు వ్యతిరేకార్థదమై, ఉన్నతత్వాన్ని సూచించే ''పైన'' కాదు. విశాఖలో ఇది దువ్వెనకు పర్యాయపదంగా వాడుతారు. దీనికి మరొక రూపం పన్ని, పన్నె. ఇది "పెన" అనేదానికి రూపాంతరమేమో [illegible] ''పెన'' అనే పదానికి ''పెడ'' లేక ''ప్రక్క'' అని అర్థం.

అటు ''పెనగా'' టో. మధ్యకు రావాకు" -

''అ ''పెన పెనా'' నెయ్యాల్సిందే". (ఇళ్ళు నేసేటప్పుడు - ఆటుపక్కంతా నెయ్యాల్సిందే అర్థంలో) - [illegible] ప్రయోగాలు. పెన భాషా సంప్రదాయాల్ననుసరించి సుధీ వశాత్తూ, "ఎన" కావడానికి విప్రతిపత్తిలేదు. ఇది అతి సహజమైన మార్పు. విశాఖవారి ''పైన'' కు సమానార్థకమైన ''దువ్వెన'' లోని ''ఎన'' [illegible]దేకావచ్చు. దువ్వు × ఎన = దువ్వుటకు పనికివచ్చు పెడ. అని దీనికి విపులార్థం. అయితే విశాఖమండలస్థమైన "పైన" లో విశేషణ రూపమైన "దువ్వు'' పూర్తిగా విస్మరింప బడ్డదనుకోవాలి, దువ్వెనలో ఈ ''పెన" ''ఎన" గా మారినా, "ఈర్పెన" లో అట్లానే నిలిచి పోయింది. ఈర్చునట్టి పెన ఈర్పెన. దీనికే ''ఈరుపైన" అని విశాఖవారంటూ ఉంటారు. ఇక్కడకూడా ''పెన" కు మారు రూపమైన ''పైన" ను వాళ్లు నగలద [illegible]లేదు,

5. ఎచ్చులు :- ఇదీ ఒక విచిత్రమైన పదం "అతిశయించి చెప్పు" అనేది దీని అర్థం. "కోతలు కోయ్యడం" అనే జాతీయంతో తులతూగే పద మిది.

"ఊరికే నీకుగాంగా చెప్పొద్దు "ఎచ్చులు" కొట్టుకోవాకు" గుంటూరు మాండలికంలో ఈ పదం స్థానే హిందుస్థానీ నుండి వచ్చిన "బడాయి" అనే పదం వాడుతారు.

"బడాయిలు" పోవాకు - అనేది ప్రయోగం. అరవంలో "పెరు" అనే ధాతువుకు అభివర్ధితమగు అని అర్థం. దానినుండే తెలుగులో పెరుగు, పెంచు, పెంపు, పెచ్చు వంటి రూపాలేర్పడినయ్. "పెచ్చు" కు "పెంపుదల" అనే అర్థం అలా ఉండగా "పై పెంకు" అనే అర్థం కూడ తర్వాత వచ్చింది.

1. పై "పెచ్చు" తీసి మరీ తిను? (పెంకు)

2. నీవు చెప్పిందానికంటే రెండు రూపాయిలుపెచ్చున్నయ్ (ఎక్కువ)

3. పై "పెచ్చు" ఆ మాట కూడ అన్నదా? (ఇంతాపైన).

ఈ పెచ్చే కన్నడంలో మనకు కనపడే ఎన్నో పదాలకు మల్లే "హెచ్చు" గా మారింది. ఆ భాషలో "ప" కు బదులు "హ" రావడం సర్వసాధారణం. ఉదాహరణకు.

పాలు - హాలు

పాము - హావు

పెచ్చు - హెచ్చు - అట్లాగే.

ఈ హెచ్చే అచ్చు మాత్రం మిగిలి "ఎచ్చు" గా మారిఉండ వచ్చు. ఇట్లా అభివృద్ధి, పెరుగుదలవంటి అర్థాలు కలిగిన "పెచ్చు" మీదుగా

వచ్చిన ఎచ్చు "డాబు" బడాయి. అతిశయము వంటి అర్థాలలో స్థిరపడి పోయింది. కాని ఇక్కడ కూడా పెరుగుదలతో సంబంధించిన ఛాయామాత్ర మైన అర్థమే. అంటిపెట్టుకుని ఉన్నది అది ఉన్నదానికంటే "ఎక్కువగా" చెప్పుకోవడం ; "అతిశయించి" చెప్పుకోవడం

(8) దాహం '- ఇది తత్సమ పదం. దీనికున్న అర్థం దహించుట. లేక మండుట అని. కాని వాడుకలో ఈ పదం విచిత్రంగా కుదురుకు పోయింది. దప్పిక అయినప్పుడు గొంతు ఆర్చుకుని, నాలుక ఎండి [illegible] బాధా విశేషానికీ ఈ పదం చెల్లుతుంది. దహనానికీ శీలం ఆర్చడం గొంతు ఆర్చుకుపోయేట్లు చేసే బాధకు దాహ మని పెట్టు కోవడం బాగానే ఉంది. కాని యీ పదం వాడుకలో తిరిగిన తిరుగుళ్ళు చూస్తే ముక్కుమీద వేలు వేసుకోబుద్ధి వేస్తుంది ఈ క్రింది ప్రయోగాలు గమనించండి.

1. అయ్యా చెడ్డ ''దాహంగా'' ఉంది. కాసిని మంచినీళ్ళు పొయ్యండి.

2. కాసేపుండు. నేను ''దాహం'' తాగొస్తాను.

3. తమరు ''దాహం'' తీసుకుని కొంచెం విశ్రమించండి.

4. దయతలచి ''దాహమిస్తే'' ఊళ్ళోకెళ్ళి ఉడుకన్నట్లు.

ఇక్కడ మొదటి ప్రయోగం సవ్యంగానే ఉన్నది. తరువాతి మూడిటిలోనూ ఈ పదానికి ''నీళ్ళు'' అనే అర్థం. లేదా, దానికి ప్రత్యయంగా, ఏమజ్జిగో, నిమ్మరసమో వంటివి [illegible] స్వభావంకల ''దాహ'' పదం చల్లని నీటికి వాడబడుతూంది. ఇటువంటి మార్పు కేవలం వాడుకవల్ల కలుగుతూ ఉంటుంది. పదం నలగగా నలగగా వ్యతిరేకార్థాలు కలిగే స్థితికి రావడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఏ భాషలోనయినా ఒక సొగసు ఉంది. చెప్పదలచుకొన్న భావాన్ని ఒక వ్యక్తి తాను సరిగా చెప్పలేననుకున్నప్పుడు, సరిగ్గా దానికి వ్యతిరేకమైన పదాన్ని ఆ భావప్రకటన కోసం వినియోస్తారు. అట్లా చెయ్యడంవల్ల ఆతని ఉద్దేశంకూడా చాలావరకు నెరవేరుతుంది. ఉదాహరణ।

1. "వాడు మా 'చెడ్డ' [illegible] ".

2. వాడా వా డెక్కడ "మహానుభావుడు".

నిజానికి 'చెడ్డ' కున్న అర్థం "మంచిదికాని"- అనేదే గ్రహిస్తే దీని పైన "మంచి"కి విశేషణం చెయ్యడానికి వీల్లేదు. కాని యిక్కడి "చెడ్డ"-"ఎక్కువ, గొప్ప, మిక్కిలి" వంటి విశేష[illegible] ఉంటుంది. ఆ [illegible] పెట్టబట్టే ఆ మంచియొక్క "మంచితనం" మనకు గాఢంగా తెలుస్తున్నది. అట్లాగే రెండవ పదంకూడా.

తగవు :- దీనికి సహజంగా ఉన్న అర్థం. "నీతి, న్యాయము" అని.

1. "తగవు" దప్పుట.

2. వాడు "తగవరి".

వంటిచోట్ల ఈ పదంయొక్క నిజరూపం కనబడుతుంది. ఈ నీతి నిచ్చే పదం వాడుకలో మారిమారి "పోట్లాట" అనే అర్థంలో స్థిరమైపోయింది.

1. వాళ్ళిద్దరూ 'తగూలా'డుకున్నారు

2. ఏం 'తగువు' లబ్బా, పొద్దస్తమానం :-

దాహ మనే పదం జలానికి స్థిరపడ్డట్లుగానే యిక్కడ కూడా యీ మార్పు. ఈ మార్పు ఇట్లా కలగడానికి ఒక దారి ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఒకరుగానీ, ఇద్దరుగానీ, న్యాయాన్నర్థించి ఆడుకునే ఆట తగావులాట- ఎవరికివారే మా పక్షం న్యాయపక్షంగా ప్రజలంగీకరించవలెనన్న

జిజ్ఞాసతో ఉంటారు కాబట్టి, సహజంగా ఇరుపక్షాలవారికీ ఘర్షణ కలుగుతుంది. కేవలం "ఆట'' వలె మొదలు పెట్టబడిన, ఈ ''తగవు'' విషయమైన చర్చ, శిఖపట్ల గోత్రంవరకూ వస్తుంది.- అయినా అది అదే. తగవును గురించీ- కాబట్టి ''పోట్లాడ'' కూడా "తగవులాట" అనిపించుకుంటుంది.

జోడు : జత, జంట, జమిలి, జద్దవంటి ఒకే అర్థాన్నిచ్చే అన్ని పదాలూ "జ"తో మొదలవుతున్నాయి. దీనికి గీలకమైన ధాతు వేదో నాకు దొరకలేదు దొరికితే అది ద్రావిడ భాషలోనే దొరకాలి. సృష్టిలో అన్నీ జంటలే. ఒకే మనుష్యుడికి, కాళ్ళు రెండు, చేతులు రెండు, కళ్లు రెండు, చెవులు రెండు. అసలు సృష్టి అంటేనే ప్రకృతీ, పురుషుడూ. అట్లాగే, భార్యా భర్తా, తల్లీ తండ్రీ, అన్నా చెల్లెలూ, అక్కా తమ్ముడూ వంటివి.

భార్యా భర్తలను, ''జోడా, జోడి'' అనడం కూడా కద్దు.

1. ఆ "జోడీ" బాగుంది.

2. వాళ్ళిద్దరిదీ ఉజ్జీ కలిసిన ''జోడా''.

ఇక్కడేకాక ఈ జోడు అనే శబ్దం, కాలి జోడు, కండిజోడు, ఆకు జోడు, అంటుజోడు, మేజోడు, వంటి పదాల్లో విరివిగా కనబడుతుంది. ''జోడు'' అంటే "జత" అన్నదే అర్థమైనప్పుడు, కాలికి ధరించే "జత''కు వేరే పేరేమిటి ? ఈ జతనుండి దాన్ని విడిగా వ్యవహరించడం ఎట్లా అంటే సమాధానం రాదు. కేవలం "జంట''ను సూచించే జోడు ''చెప్పుల''కు వాడబడుతూ ఉంటుంది.

1. "జోళ్ళు" విడిచి లోపలికి రా.

2. ఈ ''జోడె''క్కడ తీశావ్ ? చాలా బాగుంది.

కంటి జోదన్నప్పుడు, కంటి అద్దాలకూ, అంటు జోదన్నప్పు చెవులకు అంటిపట్టే ఒకరకం కమ్మలకూ అర్థం ఇటువంటి "కమ్మ"లకు "తమ్మెంట్లు" అని కూడా అంటూ ఉంటారు. "తమ్మె" అంటే చెవి దిగువ బిళ్ళవంటి భాగం. దాన్ని అంటిపెట్టుకునేవి తమ్మెంట్లు- "కమ్మ" అంటే తాటియాకు అని అర్థం. ఏనాడో ఏ తరంలో తాటిరేకులతో చెవుల ఆభరణాలేకాక, వివాహ చిహ్నంగా మెడలో "తాళిబొట్టు" కూడా కట్టుకు వాడు. తాటియాకు స్థానంలో బంగారమూ, రాళ్ళూ ఇతర లోహాలూ ఆక్ర మించినా, కమ్మలూ తాళిబొట్లూ తమ పేర్లు మాత్రం మార్చుకోలేదు.

"మేజోదు" అనగా మేనికి చేర్చిన జోడు. మీగాలివరకూ శరీ రాన్ని అంటిపెట్టుకునే జోడు. ఇవన్నీ కాక విశాఖలో,

"బాబు బాబు 'జోడా' లండి అనే ప్రయోగం వినబడుతూ ఉంటుంది. అంటే దండాలండి అన్నదానికి సమానార్థం. రెండు చేతులూ జతచేసి చేసే నమస్క్రియకూడా "జోడా" అయింది.

సయించు :- దీనికి "సాయించు" అనే రూపాంతరం కూడా ఉంది. దీ న్నెప్పుడూ నిషేధార్థంలోనే (నఙ్) లోనే వాడుతూ ఉండడం జరుగుతూంది. అనగా,

"నా కన్నం సయించింది" అన్న ప్రయోగం కనిపించదు కాని,

"నా కన్నం సయించలేదు" అనే ప్రయోగాలవంటివి కనపడు తాయి. దీని కర్థం హితము, ఇష్టము అని. సంస్కృతంలోనుండి వచ్చిన "సహించు"కు ఇది వికృతరూప మేమో అనిపించవచ్చు.

సహించుకు "ఓర్చుకొను" అని అర్థం.

"నేను కాబట్టి యీ కష్టాలు సహిస్తున్నానమ్మా" అనేది ప్రయో గం. దీనివల్ల 'సయించు'కు, 'సహించు'కు అర్థభేదం ఉన్నట్లు స్పష్ట మవుతూ ఉంది.

కాని "యీ భేదం ఒక భాషలోనుండి మరొక భాషలోనికివచ్చిన వికృతి పదాలకు ఉండడం అసహజ మేమీ కాదు.

కాని ''తెలుగు''లో ''ససి'' అనే ఒక పదం ఉంది. దానికి "బాగు, ఆరోగ్యము" అనేవి అర్థాలు. వాడుకలు చూస్తే,

''నాకేమీ ఒంటో 'ససి'గా లేదు''

''ససి చక్కంగ ప్రియుండు వర్థిలుటకై''

వంటివి కనిపిస్తవి పోతే "సయించలేదు" అనే వాడుక కేవలం వ్యక్తి అనారోగ్యంగా ఉన్నప్పుడు, ఒంటో నలతగా ఉన్నప్పుడు వాడేది.

''నాకు అన్నం సయించడంలేదు'' అనగలరుగాని "వారి చర్యలు నాకు సాయించవి" అనే వాడుక లేదు. కాబట్ట యీ ''సయించు'' అనే క్రియ ''సహించు''కు వికృత రూపంగా ''సహి'' [illegible] వచ్చినది కాక ''ససి'' మీదనుండి వచ్చిందేమో అనుకోవడానికి అస్కారం ఉంది.

ససించు సయించు ఇట్లా ఏర్పడిన యీ పదానికి నాగరకులు సంస్కృతం కల్పించి "సహించు" "సహించలేదు" అంటూ మూలం వెతుక్కోవచ్చును.

తప్పు :- ''తప్పు'' అంటే దోషం. కాని యీ పదానికి ఈ అర్థం విచిత్రంగా వచ్చింది. "తగవు" అనే పదానికి ''పోట్లాట'' అనే అర్థం వచ్చినట్లే వచ్చింది. ''తప్పు'' అనే క్రియా రూపానికి, ''వైదొలగు'' అని అర్థం ఉంది. విశాఖలో ''బాబ్బాలు కూసింత తప్పుకోండి"అంటే కాస్త దారివ్వండి అని దోషార్థానికిరూఢమైన "తప్పు" పుట్టుకకుకూడా పైక్రియా రూపమే మూలమని నా ఊహ.

మంచితన మెప్పుడూ సత్పథంలోనే ఉంటుంది. దా న్నుంచి తొలగిననాడు లేక తప్పుకున్నవాడు చేసేపనే తప్పైతీరుతుంది ''తప్పులు''

కలవాడు దోషి అయినప్పుడు, ఆ తప్పులు అనేదే దోషం కాక తప్పుడ అట్లా "తప్పుకు దోషమనే అర్థం రూఢమైందేమో అనిపిస్తుంది

ఒల్లకో విశాఖ మాండలికమయిన దీనికి "ఊరుకోను" అనేది అర్థం. ఆ ఊరుకోవడం నిశ్శబ్దం భరించి కావచ్చు, లేదా నిర్వ్యాపారతవల్లనయినా కావచ్చు.

1. "చేతగాకపోతే మానె ఒల్లకోనయినా వల్లకోదూ"

2 గడయ్సే పొల్లకోరా తీతూపిట్ట లాగ నీ వాగుడూ నువ్వు." ఇటువంటివి ప్రయోగాలు. ఈ పదం చరిత్ర చిత్రంగా ఉంటుంది.

"పలుకు" అనేది క్రియ దానిమీద "పలుకకుండు" అనేది వ్యతిరేకార్థాభిధాయి అయిన క్రియారూపం. అదే వాడుకలో నలిగి, పలకకుండు, పలక్కుండు అన్న రూపాలు ఏర్పడి పలక్కుండులోని "క" ద్విత్వం మెల్లగా జారి ముందున్న "ల" కారానికి ద్విత్వం ఏర్పడింది. ఇక ఒక అక్షరంలోని మార్పులు పక్కనున్న అక్షరాలకు అంటుకోవడం భాషాశాస్త్ర మర్యాదకు విరుద్ధ మేమీ కాదు. కాబట్టి "వల్లకుండు" అనే రూపం తయారయింది. "ప" కారం "వ" కారం కావటం సహజమేనని వెనకనే స్పృశించాను. ఆ సూత్రాన్ననుసరించి, పల్లకుండు, "వల్లకుండు" అయి "ఒల్లకుండు" కాగలగడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఇట్లా పదాలనుగూర్చి, వాటి పుట్టుపూర్వోత్తరాలను గూర్చి ఆలోచించడం ఎప్పుడూ ఆహ్లాదకరంగానే ఉంటుంది.

కిన్నెర - డిసెంబర్ - 1958

తెలుగుల ఊళ్ల పేర్లు

తెలుగుభాషలో ఒక ప్రత్యేకత ఉన్నది. ఇది ద్రావిడ భాషల కోవకుచెందినా సంస్కృత భాషా సంపర్కంవల్ల పెరిగింది. అందుకే ఇది రెండు భాగాలుగా విభజించడానికి వీలవుతుంది. ఒకటి సంస్కృతసంబంధి. ఇదే తత్సమ తద్భవ భాష. రెండవది ద్రావిడ సంబంధి ఇది దేశి భాష. ఈ దేశి విభాగమే లేకపోతే తెలుగు సంస్కృతభాషకు బిడ్డ అని ఎవరయినా యిట్టే ఒప్పుకోవచ్చును. కన్నతల్లిని వదలి దత్తతపోయిన బిడ్డ. పెంపుడు అమ్మా నాన్నల సర్వ లక్షణాలనూ అలవాటు చేసుకొని వారి బిడ్డగానే లోకాన్ని ఎలా భ్రమింపచేయగలదో, తెలుగు భాష సరిగ్గా అలానే చేసింది. అయితే యీ భ్రమను చీల్చుకుని పోయే నిశిత పరిశీలన, ఈ భాషయొక్క పుట్టు పూర్వోత్తరాలను అందుకోవడంలో విఫలం కాదు

భాష అనగానే పరస్పర భావ ప్రకటనకు [illegible] శబ్దార్థక లిపి పూర్వక ప్రక్రియ. భాషలో శబ్దాత్మకత అనేది ఉండక తప్పదు. శబ్దం లేకపోతే భాషే లేదు. అయితే ఈ శబ్దమనేది కేవలం అవ్యక్తమైన పక్షుల [illegible]వలెనో, క్రూర జంతు భీకర రావాలవలెనో కాక భావస్ఫోరకత కలిగి ఉండాలి. అటువంటి పనికి సమర్థత కలిగినదీ [illegible] భాష కుండే అతి ముఖ్య లక్షణం మార్పును కోరుతూ ఉండడం. అనగా భాష ప్రవాహిని. ఒక సెలయేరు అనుక్షణమూ ప్రవహిస్తున్నట్లుగానే, భాష కూడా క్షణక్షణమూ మార్పు వైపుకు అనుగమిస్తూ ఉంటుంది. అయితే ఈ మార్పుల్ని పొందడంలో దానికి ఒక క్రమపద్ధతి ఉన్నది. మన ఇష్టం వచ్చినట్లుగా దానిని మారమంటే అది మారదు. దానంతటది ఒక కట్టు బాటుకు లొంగి నిశ్చయంగా, మెల్లగా మారుతూ ఉంటుంది. ఒక్కొక్క

గనుక- ఒక పదం పదిమంది ఉచ్చరించినా మారుతుంది. పదిసార్లు ఉచ్చరించినా ప[illegible]ది పదిచోట్ల ఉచ్చరించబడితే కూడా పది విధాలుగా ప[illegible] ఇలా మనుష్యుల్నిబట్టి, కాలాన్నిబట్టీ, స్థలాన్నిబట్టి భాష మారుతూనే ఉంటుంది. ఇటువంటి మార్పుల్ని గ్రహించలేక అర్థం అందుకో లేనంతమాత్రాన ఒక పదాన్ని ''అర్థ మేదీ లేక గుర్తుగా మాత్రం భాషలో స్థిరపడిపోయింది" అని చెప్పడానికి వీలులేదు. అలా జరగదు. మనం అర్థం వివరించలేని ప్ర[illegible] ఆ అర్థాన్ని సూచించే ధాతువునుండి ఏర్పడి ఉండాల్సిందే; మన కా ధాతువు దొరకడం దొరకక పోవడం అది వేరే సంగతి.

తెలుగు ఊళ్ళ పేర్ల పుట్టుపూర్వోత్తరాలూ, వాటి వాటికి నియమితమైన అర్థాల అసలు చరిత్రలూ ఈ దృష్టితోనే శోధించడానికి పూనుకోవాలి. అప్పుడే ఆయా స్థలాలయొక్క స్వరూప స్వభావాలను ఆకళించుకోవడంలో కొంతవరకూ విజయం సిద్ధించగలదు.

ఊళ్ళపేర్లను చూచినట్లయితే వెంటనే ఒక విషయం గోచరిస్తుంది. ప్రతి పేరూ రెండుగా విభజింపబడి ఉంది. అందులో మొదటిభాగం విశేషార్థాన్ని ఇవ్వడానికి ఉద్దేశింపబడగా, రెండవ భాగం 'గ్రామము' అనో 'భూమి' అనో సామాన్యార్థాన్ని మాత్రమే యివ్వడానికి సమర్థమవుతుంది, ఉదాహరణకు భట్టిప్రోలు, గిద్దలూరు, కొత్తవలస, పత్తిపాడు వంటివి ఎన్ని ఊర్లు పరిశీలించినా భట్టి, గిద్ద, కొత్త, పత్తి అనేవి మొదటి భాగంగానూ, ప్రోలు, ఊరు, వలస, పాడు వంటివి రెండవ భాగంగానూ విభజింపబడతాయి. ఇందులో మొదటి పదం విశిష్టార్థమైతే, రెండవది గ్రామ సామాన్యవాది. ఇది కేవలం [illegible] వంటిది. ఈ [illegible]గాలు, ఎన్నో రకరకాలుగా గ్రామ నామాల చివర మనకు కనబడుతున్నాయి, అయితే ఇన్ని రకాల పదాలు, కేవలం 'గ్రామము' అనే అర్థాన్ని మాత్రమేసూచిస్తూ ఈ ఒక్క స్థానంలో ఎందుకు ప్రయుక్తమవుతున్నాయి? ఒక్కొక్క గ్రామానికి

ఒక్కొక్క సంబంధం వాడటంలో అంతర్యం ఏమైనా ఉన్నదా ? లే ఏదో ఒకటి అన్న మన స్తత్వంతో ఏది పడితే అది ఏ గ్రామానికి పే ఆ గ్రామానికి సంబంధంగా చేర్చబడ్డదా ? ఈ అనుబంధ పదాల చరి ఏమిటి? వీటి పూర్వరూపా లేమిటి ? వీటి కినాటికి సంక్రమించిన మార లెటువంటివి ?- ఈ విధమైన ప్రశ్న లన్నిటికీ జవాబివ్వడానికి ఈ వ్యాస శాయశక్తులా ప్రయత్నిస్తుంది.

ఈ అనుబంధ పదాలు అటు దేశి పదాలుగానూ, ఇటు వైశ్య తత్సమ పదాలుగానూ కనిపిస్తున్నవి దేశి పదాలు కాని పదాలకన్నిటి మూలరూపం సంస్కృతంలో సులువుగా దొరుకుతుంది. దాని అర్థ గ్రామము, పల్లె, పట్టణము అని గానీ, కొండ, సరస్సు అని గానీ గ్రాహ మవుతున్నది. అంతకంటే యీ అనుబంధాలలో వర్ణనాత్మకమయిన అర్థ సాధించడానికి వీలు కాదు.

1. నగరము. (నగర్)

భాగ్యనగర్, మహబూబ్‌నగర్, బాలనగర్.

నగర మన్నది తత్సమం. దీనికి పురమనీ, పట్టణమనీ అర్థం ప్రాచీన కవి కావ్యాలలో మనకు, 'నగరి, నగరు' అనే పదాల వాడుక క సంస్కృతి వీటికి అర్థం రాచనగరనీ, దేవగృహమనిన్నీ, సంస్కృతనగర శబ్దానికి కల బహు విశాలమైన అర్థం సంకుచితమై కేవలం ఒక కోటకూ, ఒక చేరువుకూ అన్వయిస్తున్నది.

2. గ్రామము : గ్రామాల చివర మనకు కనపడుతున్న ఈ పదానికి సంబంధించిన సంస్కృతం 'గావ్'. ఇది తెలుగుదేశంలో తెలుగు ముద్ర వేసుకుని 'గామ'గా కూడా మారింది.

జనగామ, నందిగామ.

3 వాద ! ఇది 'వాటిక'కు వైకృతం, దీనికి అర్థం [illegible] అని. తెలుగులో 'వాద' అనుబంధంగా కాక స్వతంత్ర పదంగా వాడినపుడు కేవలం 'వీధి' అనే అర్థమే లభ్యమవుతుంది 'వాడపడిన, వాడకట్టు' వంటి ప్రయో[illegible]లిందుకు ఉదాహరణలు.

బెజవాద, గుడివాడ

ఉత్తర హిందూస్థానంలో 'వాద' అనే రూపం కంటే 'వాడి' అనేదే ఎక్కువ.

విఠల్ వాడి, వాడి,

ప్రాచీన శాసనాలలో కూడా ఈ వాటికకు [illegible] రూపాలు 'వడి 'అడి' అనేవి కనపడుతున్నవి. రెణ్ణువటి, బోళ రెణ్డువడి, రామాటి.

4. పూర్ - ఇది పురశబ్దభవం. 'పురా' అనే అనుబంధం కూడా ఉన్నవి.

అలంపూర్, గోపాలపూర్, యాకుట్‌పూరా.

ఇంకా ఆబాద్, గంజ్, ఘాట్, ఘర్ వంటి అనుబంధాలుకల గ్రామనామాలు ఉన్నా అవి తెలుగు దేశంలో లేవు కాబట్టి వాటిని గురించి ప్రసంగించడం లేదు

ఇక దేశి అనుబంధాలను గురించి ఆలో[illegible]తే, ఇక్కడ కూడా పురము, గ్రామము పల్లె అనే అర్థాలిచ్చే [illegible] ఉన్నవి వాటి కా అర్థం ఎలా వచ్చిందో, [illegible] రూపాలు తయారయ్యాయో మనకు ఒక్కొక్కచోట వివరాలు కూడా అందుతాయి. ఒక్కొక్కచోట అందవు.

1 గూడెము.

అమ్ముగూడ, తాడేపలి గూడెం.

ఈ పదానికి శబ్దరత్నాకరమిచ్చిన అర్థం కొండదొరన నా యించిన బోయపల్లె అని, అడవి ప్రాంతాలలో రెండాకులూ రెండు కర్ర ఉపయోగించి కట్టిన యిళ్లన్నీ వలయాకృతులే అరవంలో 'కుడై' అ పదానికి "వలయాకారంగా బోలుగా తేలు" ( ) అని అర్థ ఈ ధాతువునుండే 'కుడి' - ఇల్లు; కూడ - గూడు; కుడల్ - బో (గుండ్రని) ఆనే పదాలు ఏర్పడ్డవి తెలుగులో కుడి సరళాదిగా కేవ దేవాలయమనే అర్థంలో స్థిరపడ్డది అట్లాగే 'కూడ' 'గూడు' గా మారి లకు వాసస్థానమైనాయి 'గుడిసె' అనే పదం గుండ్రని ఆకులతో నే ఇంటికి వాడబడ్డది ఈ 'కుడై' తో సంబంధం కలదే 'గుడుసు' అనే ప కూడా మన కుంది. "వారికి గుడ్డా గుడుసూ అవసరం" అన్న వాడకంలో 'గుడుసు' కు అర్థం 'ఇల్లు' అన్నదే. అయితే నిఘంటువుల్లో దీనికి కేవ 'గుండ్రని' అనే అర్థం చెప్పబడి 'గుడుసుకైదువు' అనగా చక్రాయుధ అని ప్రయోగాలతో సహా ఇవ్వబడ్డది. ఈ 'గూడెం' కూడా పైన చెప్పి అన్ని పదాలకు మల్లే 'కుడై' అన్నదే మూలంగా ఏర్పడి ఉండవచ్చు. వ యాకారంగా నిర్మింపబడిన ఇండ్ల వలయమే ఈ గూడెం. - తెలు గ్రామాలలో కేవలం గూడెమే అనుబంధాలుగా కల పేర్లు కనిపిస్తున్న తమిళ గ్రా... కుడి, గూడి అన్నవి కూడా మనం చూ వచ్చును

అలక్కుడి, అయంగూడి

వీటికి ప్రాచీన శాసనస్థమై పోలికలలు గల ఏ రూపమూ క పించదు

2 ఊరు : ఇది పురశబ్దానికి వైకృతమని కొందరి అ ప్రాయం 'పుర్'లోని పరుషాక్షరం సంధి వశాన పరుషతను పోగొట్టుకొ మిగిలిన అచ్చుతో ఈ రూపం ఏర్పడవచ్చు ఇటువంటి మార్పులు భాష శాస్త్ర మర్యాదకు లొంగినవే ఉదాహరణకు -

ప్రోలు-వోలు-ఒలు

వంగప్రోలు-వంగవోలు-ఒంగోలు

ఇలాగే 'పూర్' సంధిలో 'ఊరు' గానూ 'ఓలు' గానూ మారిందన్నా అనవచ్చు. కాని, 'పూర్' పురము అన్న అనుబంధపు వాడుక తెలుగుదేశంలో ఎక్కువగా లేదు. రానాను, 'ఊరు' అన్న అనుబంధరూపాలు ఒకనాడు 'పూర్'తో కూడి ఉండాలన్న దృష్టితో ఆలోచిస్తే అటువంటి రూపకల్పన కేవలం అసహజంగా కనిపిస్తుంది. ఆ పదంవెనక చరిత్రలో ఎప్పుడూ అటువంటి రూపంలో ఉన్నట్లు సూచనయినా దొరకదు ప్రాచీన శాసనాలలో కూడ 'ఊరు'తో కూడిన గ్రామనామాలు కనపడ్డవేగాని 'పూర్'తో కూడినవి కాదు

ఉర్పుటూరు, ద్రుజ్జూరు.

ఇక్కడ 'ఉర్పుటూరు' అన్నచోట 'ట' వర్ణం సంధిని కానియ్యకుండా అడ్డుకోవడానికి వచ్చిన వర్ణం. అనగా ఉర్పు+ఊరు-ఉర్పూరు అనే రూపం ఏర్పడటోగా, [illegible] చివరకల ఉనికను [illegible] కోసం 'ట' మధ్యలో వచ్చింది. అలాకాక ఇది ఉర్పు+పూర్ అనే వి[illegible]గాతే మొదటి పదం చివర ఉనిక రెండవపదం మొదట 'పూ' అన్న వర్ణం ఉండడంవల్ల సహజంగా బలహీనమైనదని గ్రహించవచ్చు. అప్పు డది 'ఉర్పూగు' అనో, 'ఉరుపూరు' అనో మారేదిగాని, 'పూ'ను తొలగించి దానిస్థానంలో 'ట'ను గ్రహించడం కాని పని- దీనినిబట్టి తెలుగు గ్రామనామాల చివర కనిపించే 'ఊరు'పురశబ్దభవం కాదేమో నని ఆలోచింప వలసివస్తుంది. "ఊరు" అనగా [illegible] చోటు. ఉనికి అనగా నివాసము; ఉండు అనగా నివసించు; 'ఉఅవు' అనగా నివాసస్థానము. భారతంలోకూడా "నీ యుఋకద కేగి తోడుపడు మెవ్వరికేని" అని 'ఉఋకద' ఉనికి అనే అర్థంలోనే ప్రయోగింపబడ్డది- ఇవన్నీ ఇంచుమించు ఒకే అర్థంలో ఉండడం చూస్తే, వీటి కన్నిటికి కారణమైన ధాతువు

ధాతువుకు, 'ఉండు, నివసించు' అని అర్థం- బహుశా ఇటువంటి దృష్టితోనే హేమచంద్రుడు దేశినామమూలలో 'ఉరో గ్రామః' అని ఉంటాడు. గ్రామ నామాల చివర కనిపించే ఊరు కిది మూలం అయి ఉండవచ్చునుకూడాను

3. ప్రోలు - ప్రోలనగా పురం. ఇది కూడా పురశబ్ద భవ మనే అభిప్రాయం పెద్దలలో ఉంది. నిజానికి 'పోలు' అన్నది ఆద్యరూపమే అయితే సంయుక్తాక్షరమయిన 'ప్రో' విడివడి 'పుర'గా మారి ఉండవచ్చునేమోకాని, పురములోని మొదటి రెండు అక్షరాలూ కలిసి సంయుక్తంగా తరువాతి రూపంలో ఏర్పడడం అసాధ్యం కారణం పదం మొదటి అక్షరానికి ఊనిక ఎప్పుడూ ఉంటుంది ఈ ఊనిక ఎక్కడో సంధివశాన కాని సాధారణంగా చెడదు ఊనిక చెడనిచోట మార్పురాదు కాబట్టి ప్రోలు పుర శబ్దభవంకాదు దీనికి తమిళరూపం పౌఅల్; ఇది 'పత్తె' అన్న ధాతువునుండి జనించిన నామరూపం. పత్తె అనగా వ్యాపించు అని అర్థం అనగా నాలుగు వైపులా వ్యాపించిన ఇండ్లతోకూడిన స్థల విశేషమే ప్రోలు—దీనికి సంధివశాన సంక్రమించిన రూపాంతరాలు బోలు, వోలు, ఓలు

మానుబోలు, ఖోగవోలు, ఒంగోలు, తెలప్రోలు

దీనికి శాసనాలలో కనిపించిన రూపం-

వైదుంబవ్రోలు.

4. పేట:- కేవలం స్వతంత్రపదంగా దీనికివాడుకలోఉన్న అర్థం 'వరుస' అని. ఉదాహరణకు, 'ఆ గొలుసు నాలుగు పేటలు'-'జరీ పేటంచు చీర' అన్నప్పుడు 'పేట' అన్నది "పేటమీద పేట పేరిన కొన్ని పేటల ఖ్యాతి" అన్నది సరియైన అర్థం. పేరు, పెరుగు, పెంపు, మొదలైన పదాలన్నిటికి క్రమ క్రమాభివృద్ధినందు అని అర్థం. ఇవన్నీ తమిళ 'పెర్' ధాతువు నుండి వచ్చినవి. 'పేట, కూడా 'పేరు' అన్న ధాతువుకు నామరూపం

తేరు - తేట

ఊరు ఊట

అయినట్లుగానే, పేరు – పేట అయినది. శబ్దరత్నాకర కారుడు పేటను అర్థాను స్వారయుక్తంచేసి నగరము అనే అర్థాన్నిచ్చి ఉత్త 'పేట' కు వరుస అనే అర్థాన్నిచ్చాడు అర్థానుస్వారయుక్తమైన పేట పింరా శబ్దభవ మని ఆయన ఉద్దేశ్యం ఇక్కడ అర్థంకూడా సరిపోదు. పేటకు అరవంలో సమానపదం 'పేట్టై'.

నరసరావు పేట, జానకమ్మ పేట, సూర్యారావు పేట, అనదాన పేట్టయి (తమిళదేశంలో గ్రామనామం)

దీనికి శాసనాలలో సమానరూపం కనపడదు

౫. పీడు :– దీనికి అరవంలో సమానపదం 'పీట్టై'. కాని అర్థంమాత్రం తెలుగులో 'గ్రామము' అని కాగా తమిళంలో 'ఇల్లు' అని మాత్రమే 'పీడు' ను ప్రాచీన కవి ప్రయోగాలలో 'ఇల్లు' అని కూడా సూచించడం జరిగింది. ప్రస్థగంగో 'పీట్టై' అన్నచోట ధాత్వర్థమైన 'ఉండుటకు పీఠైన' అన్న అర్థమే ప్రధానమై తక్కువ వ్యాపనంకల ఇల్లు మాత్రమే తమిళంలో సూచించబడింది. అదే విశాలమైన అర్థంలో, ఇండ్ల సమూహంగల జనపదానికి తెలుగులో అన్వయించబడ్డది మాండలికాల్లో ఇటువంటి మార్పులు సాధ్యం. ఉదాహరణకు, 'మనె' అనగా కన్నడంలో ఇల్లు; మనికి, మనుగడ, అనగా తెలుగులో ఆత్మ నివసించె యిల్లు, అనగా ఒక వ్యక్తి జీవితం – 'విడు'తో పోలి కలుకల రూపాలు తెలుగులో, విడిది, విడియు వంటివి కనిపిస్తున్నవి.

నూజివీడు, ఆకువీడు.

౬ నాడు : – అనగా జనపదము. లేక దేశము, అరవంలో దీనికి సమానపదాలు 'వాడై, నాట్టుం' – 'నాట్పురం' అంటే పల్లెటూరు. 'నాటుమనిషి, నాటు వాలకం' అన్నచోట పల్లెలకు సంబంధించిన' 'నాగ రకము కాని, అనగా 'మోట' అనే అరాలు వసాయి.

పల్నాడు చెట్టినాడు బిసనాట్టం కదమనాడై

ఇంతటితో గ్రామ సామాన్యార్థంకల [illegible] ఇక మిగిలినవన్నీ అర్థాన్ని విభజించుకుంటే మూడు రకాలుగా తేలవచ్చు అవి :

1. ఆయాగ్రామాల పొంతనో, మధ్యనో ప్రముఖ జల స్థానాల [illegible]ల్ల, వాటిని చేర్చబడే అనుబంధాలు.

2 [illegible] కొండలో, గుట్టలో ఉండడం వల్ల వాటిని జోడ్చే చేర్చబడే అనుబంధాలు.

3. ఆయా గ్రామాలలోని నేలను గూర్చి, సేద్యాన్ని గూర్చి వివరాలిచ్చే [illegible]

ఈ మూడు విభాగాల క్రిందికీ రాక మిగిలిపోయినవి కూడా చాలా కనపడతవి మనకు, వాటి చరిత్ర అవి యేయే ధాతువులవల్ల ఏర్పడిన రూపాలో పోల్చుకోవడం నాకు వీలుకాలేదు. ఒక్కొక్కచోట అనుబంధపద విభజనే సరిగా జరిపానో లేదో అనే సంశయం కలుగుతూంటుంది అటు వంటివి,

1. రాల, అల? - చీరాల, పేరాల, మంచిర్యాల, దుగ్గిరాల. నంద్యాల, ర్యాలి

2 అంగి? .- రేలంగి, అనంతంగి

3. తుఱ్ఱు, తుర్రె ;-మొగలితుఱ్ఱు, వెల్తుర్తి [illegible], అంబాదుర్తె.

ఇటువంటివి ఇంకా అక్కడక్కడా ఉన్నవి.

ఇక జలవాచ శబ్దాలు అనుబంధాలుగా చేరిన పదాలు పరిశీలిద్దాం.

1. చెఱువు :- దీనికి తమిళరూపం 'సిరె' 'శెర్. అనే ధాతువుకు కూర్చు, చేర్చు అనే అర్థాలు ఉన్నవి. 'క, చ' లు రెండూ పరస్పరమూ

వ్యత్యయం పొందేవే ఉదాహరణకు అరవంలోని 'కిళికల్, - తెలుగులో 'చిలుకలు గా మారింది. అరా 'కెర' నుండే చేరు, చేర్చు, చేరువ, చేరిక, చెరువు వంటి రూపాలు చాలా తెలుగులో ఏర్పడి ఉండవచ్చు. వీటన్నిటిలో కన్పించే సామాన్యార్థం - 'ఒకచోట కూరు' అని. చెరువు. అన్నప్పుడు నీటిని తనలో కూర్చుకున్న పల్లము అని అర్థం చెప్పుకోవచ్చు 'చెరువు' అనే క్రియ కూడా మనకు వాడుకలో ఉన్నది."

"అవిఠ తల్లో పువ్వులు చెగుక్కగుంది"

"తల సున్నగా చెరివి, పూలు పెట్టింది" వంటివి ఉదాహరణలు. ఇక్కడ మొదటిచోట 'పువ్వులను తలలో కూర్చు' అనీ రెండవచోట 'తలలోని వెంట్రుకల నన్నిటినీ ఒక చోట కూర్చు' అనీ అర్థాలు. అలాగే చెరువు అన్నచోట 'నీటిని కూర్చు కున్నది' అన్నది వర్ణనాత్మకమయిన అర్థం - ఈ చెరువును సంస్కృతీకరించి, 'సాగరం సముద్రం' అనే అనుబంధాలు కూడా చెప్పారు.

జక్కుల చెఱువు

ములకల చెఱువు

పుట్ల చెఱువు

హిమాయత్ సాగర్

తిమ్మ సముద్రం

ప్రాచీన శాసనాలలో కూడా 'చెఱువు' చేరిన పేర్లు కనబడుతున్నవి.

చిన్నతేని చెఱువు

పోరాయ్యపంగారి చెఱువు

ఇవి 'గ్రామాలు' అనే అర్థంలోనే దానశాసనాల్లో వాడబడ్డవి

2. ఏరు :- అంటే పారే చిన్న నది. నదులూ, సెలయేళ్లూ దగ్గరగా ప్రవహించే గ్రామాల చివర ఈ శబ్దాన్ని తగిలించడం సబబే

కాని కొన్ని ఊళ్ల పేళ్ళను పరిశీలిస్తూంటే ఏ యేరూ లేనిచోట కూడా ఈ ఏరు అనుబంధంగా కనబడుతున్నది.

అనగా 'ఏరు'కు కేవలం చిన్న నది అనేకాక మరొక అర్థమేమైనా ఉన్నదేమోనని వెదకడము అవసరం.

(1) పాలేరు అన్నచోట ఈనాడు పాలికాపు అనే అర్థం రూఢమైపోయినా ఒకనాడు పాలికి తీసుకున్న భూమి అనే వ్యవహరింపబడేది.

(2) భారతంలో 'ఏరునేల' అనే పదం భూపరి -చిగా వాడబడింది.

(3) శ్రీనాధుని చాటువుల్లోని బొడ్డుపల్లిని గొడ్డేటి మోసపోతి అన్న స్థలంలో 'గొడ్డేఱు' అనగా 'గొడ్డుపోయిన నేల' అని అర్థం.

(4) ఏరువాక అన్న పదానికి "నాగలితో దున్నుటకు ప్రారంభించినదాలు అని అర్థం.

అసలు ఏరు అన్న పదం స్వతంత్రగా 'నాగలి' అనే అర్థంలో వ్యవహరింపబడ్డది. ప్రాచీన కాలంలో భూమిని ఇన్ని ఎకరముల నేల అనడానికి బదులు ఇన్ని నాగళ్ళ నేల అని కొలిచేవారు అనగా ఇన్నినాగళ్ళ ఉపయోగముచేత దున్నుటకు వీలైన నేల వారి కొలత. దీనితో సమానార్థకంగా నేటికి మన రైతులు ఇన్ని అరకల సేద్యం ... రు ఇక్ష్వాకు వంశపురాజు వాశిష్ఠీపుత్ర శాంతమూలుని శాసనాల్లో అతన్ని 'గోసత సహస హలసత సహసపదాయిస' అని వర్ణించిన సందర్భాలున్నవి. అంటే అతడు శతసహస్రాలు హలాలు దానాంచేశాడని కాక, శతసహస్ర హలాల భూమిని దానం చేశాడని అర్థం. హలము అంటే నాగలి. ఇట్లా మొదట 'ఏరు' అంటే నాగలిని నిర్దేశించే పదమై, నాగలి భూపరిమాణ వాచి కావడం చేత 'ఏరు' కూడా ఏ భూమికైనా అనువర్తించే సామాన్యవాచిగా మారిపోయి ఉండవచ్చు. అందుకే ఏ నదులూ లేని ఊళ్ళ చివళ్ళ కూడా ఈ ఏరు చేర్చబడి ఉండవచ్చు.

ఆలేరు, ఒంకల కోడేరు, వాన్నేరి.

దీనికి ప్రాచీన శాసనాల్లో ఏ రూపమూ కనబడదు.

8. మడుగు : అనగా నీటితో నిండిన పల్లము అని అర్థం. మడ, మడవ అంటే ప్రవాహమార్గము. మడి అనగా వరిపొలము. మడక అంటే నాగలి. మట్ట అనగా దున్నుతున్నప్పుడు నాగలి తిరగక నిలిచిన కొంద్ర.

ఈ పదాలన్నీ ఒకధాతువునుండి వచ్చిన పదాల్లా కనిపిస్తాయి. మడుగు; మడువు; మడ; మడవ [illegible] నీటితో అర్థ సాదృశ్యంకూడా ఉన్నది- [illegible], ఉదికిన మడుగు ధోవతులు అన్నపుడు, మడి మడుగు అనే రెండు విశేషణాలలోనూ నీటిని సూచించే ప్రయత్నం ఉంది. వీటిచే తడిసి పవిత్రతనందిన, స్వచ్ఛతనందిన అనే అర్థం వస్తుంది కాబట్టి 'వరిమడి' అన్నచోట కూడా నీటి తో పదును పెట్టబడి వరి పెరుగుతున్న భూ[illegible] అనే అర్థం లభిస్తుంది అన్ని పైరులకుమల్లే కాక వరిపైరుకు నీటి ఆసరా ఎక్కువ కావాలి. ప్రతివరి పైరుకూ ఒక నీటి పాయ పక్కన ఉంటుంది. 'మడ' అనగా ప్రవాహమార్గం కాబట్టి 'మడ' కలది 'మడి' అయిందనన్నా అర్థం సరి పెట్టుకోవచ్చును. ఈ మడి మొదట వరిపైరునే నిర్దేశించినా, తరువాత భూసామాన్యవాచియై యెన్నో గ్రామాలకు [illegible]గా చేర్చ బడ్డది. సుమతి శతక కారుడు, 'మడి దున్నక బ్రతుక వచ్చు మహిలో' అని చెప్పినప్పుడు 'మడి' అన్న పదానికి 'భూమి' అని మాత్రమే.

'ఎల్లాయికి ఎడ్లు లేవు, మల్లాయికి మడ్లు లేవు' అని ఇప్పటికీ వినిపించె నామడిలోని మడ్లు మడి యొక్క బహువచన రూపమే. అనగా అర్థం భూఖండాలు అని- ఇంతకూ కేవలము నీటి పల్లము అనే అర్థా న్నుండి, నీటితో పదును పెట్టబడిన నేల అనే అర్థం వరకూ గల మార్పు లన్ని సాధ్యాలు కాబట్టి 'మడుగు' కూ 'మడి'కి గల [illegible]తువు ఒకటి అని ఒప్పుకోవచ్చును.

తుమ్మల పుడుగు, తొలమడుగు తొలమడ్ల కొర్రైమడై.

4. కుంట : దీని అర్థం కూడా 'పల్లము' 'నీటి దొరుపు' అని. ఇది భూపరిమాణవాచిగా కూడా ఉపయోగింపబడుతుంది

వాడికి నాలుగు 'కుంటల' భూమి ఉంది దీని రూపాంతరం 'గుంట'.

అయితే 'గుంట' కేవలం 'కుంట'కు రూపాంతరంగా వ్యవహరిస్తూ అ అర్థాలనే యిస్తున్నా, దీనితో పోలిన గుంటి, గొంటి అనే పదాలకు 'చెని భాగము' అనే అర్థం లభ్యమవుతున్నది. ఈ 'గొంటి'కూడా గ్రామాల చివర కన్నడదేశంలో కనిపిస్తున్నది ఉత్తర హిందూస్థానంలో గుండ, గుండి, కుండి అనే అనుబంధాల చేరిక ఎక్కువ

కురుకుంట	రామగుండ
[illegible]	బాలెగుండి
బిట్రగుంట	సహస్రకుండి
ఎఱ్ఱగుంట్ల	
దేవనగొంటి	

ఇక రెండవ విభాగం. 'కొండ' అనే అర్థంకల గ్రామానుబంధాలు.

1 కొండ :- దీనికి తమిళపదం కున్రు, కుఱ్ఱుగా మారి, తమిళంలో ద్విత్వ 'అ' కారానికి ట) అనే ఉచ్చారణ ఉండడంవల్ల 'కుటు)' [illegible] తరువాత గట్టిపడి, 'కుట్టు' కావచ్చు. ఈ 'కుట్టే' గుట్ట కట్ల; కట్ట వంటి రూపాలు పొందవచ్చు తెలుగులో ఈ రూపాలన్నీ ఉన్నవి. గ్రామానుబంధాలుగా కనిపిస్తవి వీటన్నిటిలో సూచ్యమయే సమానార్థం ఎత్తైన ప్రదేశము అనే!

ప్రాచీన శాసనాలు పరికిస్తే, మేదల్కొండ, టికొణ్ణ అని 'కొండ' చివరకలవీ శర్కరకున్రు అనీకున్రు కలదీ, ముయ్యలి కుట్టుఅని 'కుట్ట చివర కలది, 'రాని కొన్త అని కొండకు మరొక రూపమైన 'కొన్త గలదీ-వివిధ దశల లోని సంగ్రహ రూపాలు కనిపిస్తున్నవి.

గజ్జలకొండ	అప్పికట్ల
వినుకొండ	తుమ్మనగుంట్ల
దొనకొండ	కాపికుట్టు

2, కుఱు :- పైన చెప్పిన ప్రకారం 'కొండ' యొక్క మరొక రూపం కుఱు' అని తెలుస్తుంది. ఇది యీనాటి గ్రామనామాల చివర ద్వితీయావిభక్త్యంగమైన 'ఇ' చేరడంవల్ల మారిన 'కుర్తి' అనే రూపంలో వాడబడుతున్నది.

ఇక్కుర్తి, పులుకుర్తి.

ఎత్తైన ప్రదేశాలు) అనే అర్థాన్నిచ్చే దిబ్బ, తిన్నె గడ్డ వంటివి కూడా గ్రామనామాలుగా చేర్చబడ్డవి. వీటి చరిత్ర మృగ్యం.

గాజుల దిబ్బ, గార్లతిన్నె, దేవరగడ్డ.

3. కల్లు :- అనగా వాడుకలో "రాయి" అని అర్థం. దీన్ని తెనుగులో విడిగా వాడకపోయినా, తిరగలి సన్నికల్లు, ఉప్పుగల్లు అనేచోట్ల ఇది కనపడుతున్నది. అలాగే రాతి ప్రదేశాలకూ, కొండలుగల గ్రామాలకూ ఈ అనుబంధం చేర్చబడి ఉండవచ్చు.

జూలకల్లు, ఓరుగల్లు.

కాని కొన్ని గ్రామాల చివర "కల్లు" అన్న రూపంకాక "కొల్లు" కోలు" అనే రూపాలు ఉన్నవి. కేవలం సంధివశాన, ఉచ్చారణత్వరలో, అటువంటి మార్పులు పొందాయనడం కంటే ఈ 'కొల్లు, కోలు, అనేవి, 'కల్లు'

కంటే ఈ 'కోలు' కంటే విభిన్నమైనవని చెప్పవచ్చు. 'కొల్లము' అంటే పల్లము లేక గుంట అనిఅర్థం. 'కొలి' అంటే పిల్లలు బిళ్ళంగోడు ఆడుకునేటప్పుడు తవ్వుకునే చిన్న గుంట. 'కొలను' అంటే సరస్సు. ఇలా ఈ పదాలన్నీ ఒక ధాతువునుండే ఏర్పడి ఉండవచ్చు. ఈ కొల్లమే చివరచేరి 'కొల్లు, కొలు, అయి ఉండడం కూడా సలబే.

పాలకోలు, ఇంకొల్లు.

ఇక చివరదీ; మిగిలిందీ అయాగ్రామాల నేలనుగూర్చి, సేద్యాల్ని గూర్చీ వివరాలిచ్చే అనుబంధాల చరిత్ర.

1. పల్లె :- అనగా శబ్దరత్నాకరకారు డిచ్చిన అర్థం గుడిసె అనీ, చిన్న గ్రామమనీ ప్రాచీన శాసనాలలో 'పల్లె, పల్లి, వంటి రూపాలు లేకపోయినా 'పల్లము అనే రూపం కనపడుతున్నది ఉదా: గోరగ పల్లము దీనినిబట్టి ఈపల్లమే, పల్లె పల్లియ, పల్లి, వంటి రూపాలనుపొందిందనవచ్చు. దీని అర్థం 'పల్లపు నేల' అని. ఇందులో పరుషత జారిపోయి పల్లి, విల్లివంటి రూపాలు కూడా తెలుగులో ఉన్నవి, ఇదే కన్నడదేశంలో 'హళ్లి' గా మార్పు చెందింది.

గుళ్ళపల్లి, అగస్త్రియంపల్లి, అరసవిల్లి, ఆలవల్లి, రేపల్లె, అర్జున హళ్ళి.

2. కాడు :- 'కాట్' అనే ప్రథమ రూపానికి అరణ్యము అని అర్థం అరణ్య పరిసర గ్రామాలకు 'కాడు' అన్న అనుబంధం చేర్చవచ్చు.

అరవంకాడు, కుడికాడు.

3 చేడు :- 'చెడి' అంటే మళయాళంలో సున్నపు నేల. దీనికి. తమిళపదం 'చెట్టి' తెలుగు నిఘంటవులు 'చేరి, చేడు' ల జోలికి పోకపోయినా, జడి జడియ అనే పదాలను స్పృశించి బురదనేల అనే అర్థాన్ని ఇస్తున్నవి. కాని మన గ్రామనామాల చివర చేడు, చేరి, చెర్ల, జేడి, జెళ్ళ,

జంగ్ల వంటి [illegible] ఉన్నవి. ఇవన్నీ ఒక ధాతువుకు సంబంధించిన పదాలే కావచ్చును 'చ, జ' ల వ్యత్యయం భాష ఒప్పుకుంటుంది అర్థంలో కించిద్భేదాలను కూడా భాష అంగీకరిస్తుంది

కురిచెడు, చేమంచేరి, జెడచెర్ల, చేవెర్ల, నూజేళ్ళ, వేజెండ్ల, తిరుప్పచ్చేట్టి.

శాసనాలలో కూడా చేడు కనిపిస్తున్నది. ఉదా... కారణచ్చేడు.

4. మెట్ట '- మెట్టనేల అనగా నీరాసరా లేక ఉండే నేల. తొన్న మొరలైనవి [illegible] వ్యావసాయికమైన దృష్టిలో చూస్తే రైతుకు భూమి అంతా మెట్ట అనీ 'మాగాణ' మని రెండు భాగాలుగానే విభింపబడుతోంది, ముఖ్యంగా

దిగువమెట్ట, ఖమ్మంమెట్టు.

5. పాడు . 'పాడు' కు నశించిన, మంచిదికాని అనే అర్థాలు ఉన్నవి - "అది పాడుగోడ", "పాడు వాసన" అన్నప్పుడు స్ఫురించే అర్థాలు ఒక ఊరు ఎత్తుపడి పాడైపోయినతర్వాత అక్కడనేల కొన్నాళ్ళు ఎవరిదృష్టినీ ఆకర్షింపకుండా [illegible] గుట్టగా, ఆమట్టిని ఎవరూ కదపకుండా [illegible] ఉండడంవల్ల అది సారవంతమవుతుంది. ఇటువంటి నేలను 'పొడినేల' అనీ, ఆ మన్నును పొడిమన్ను అని వ్యవహరించడంకద్దు వ్యవహారంలో, ఊరు పాడుపడిపోయి, గుట్టలుగా దిబ్బలుగా పెరుగుతున్న నేలను "పాడుపెరుగుతున్నది" అనడంకద్దు ఈనేలరైతులకు బంగారంవంటిది. అయితే 'పాడు' అన్న అనుబంధం, కేవలం నశించిన గ్రామాలమీద పునర్నిర్మింపబడిన గ్రామాలకు చేరిందా అన్న విషయం ఆలోచించవలసిందే

ఈ పాడుకు ప్రథమ రూపాలు 'పాఱు' 'పాఱ' అన్నవి శాసనాలలో ఉన్నవి.

చవిటిపాఱు మత్తియపాటు

టత్తపాలు జీవరక్షపాటు

మళయాళంలో 'పాఖమ్' అనగా మాగాణి నేల.

అరవంలో 'పాట్టు పాట్టి' అన్న సదృశరూపాలుకల గ్రామ నామా లున్నవి.

అత్తిపాట్టు ఛత్రపాటి-కాబట్టి 'మాగాణి' భూమినే 'పాడు' అని వ్యవహరించారనుకోవచ్చును

దోసపాడు, ధూళిపాడు.

6 పఱ్ఱు - 'పఱ', పఱ అనగా ఇసుక బయలు లేదా ప్రవాహముకల నేల ఈ పఱ్ఱు - పఱ్ఱు - పటు అనే రూపాంతరాలు పొందివుండవచ్చును. అనగా పఱ్ఱులోని అర్థమూ పట్టులోని అర్థమూ ఒకటే కాక తప్పదు

ప్రాచీన శాసనాలలో, కలయంబఱ్ఱు, వజ్జపఱ్ఱు అనే రూపాలు ఉన్నవి.

ఈనాడు, మోపఱ్ఱు, తాడిపఱ్ఱు అనే రూపాలు ఉన్నవి.

పఱ్ఱు 'పర్తి'గా మారినరూపాలు కూడా తెలుగు గ్రామాలచివర కన్పిస్తున్నవి. అనపర్తి, చింతపర్తి, వనపర్తి

దీనినిబట్టి ఇసుకనేలకు, పట్టు, పఱ్ఱు, పర్తి వంటి అనుబంధాలు చేరిఉండవచ్చును. తాడిపఱ్ఱు లోని 'పఱ్ఱు', చెంగల్పట్టులోని 'పటు రెండూ ఒకే ధాతువునుండి వచ్చిన రూప భేదాలు

7. పూడి మళయాళంలో 'పుఅ' అనగా చెరువు తమిళంలో పుదై అనగా 'పలుచనిగుంట (?)' అని తెలుగులో 'పుఱ్ఱు' అనేది దీనికి సమానార్థకం. 'పూడు' అన్న పదంకూడా ఇంచుమించు ఈ అర్థాన్నే ఇస్తున్నదని నా అభిప్రాయం. 'బావిలో, చెఱువులో పూడు తీయిస్తారు' కాని, ఎండిన నేలమీద గొయ్యి ఒకటి పూడిపోగా, ఆ మట్టిని ఇవతలికి

లాగడం, పూడు తీయటం అనరు. దీన్నిబట్టి 'పూడు' అన్న పదానికి 'నిండినది' అని అర్థంకాక "పలుచని బురద" అనే అర్థం సూచ్యమవుతున్నది. ఇంతకూ చిత్తడి నేలకు, అనగా పూడుకల నేలకు 'పూడి' అనే అనుబంధం చేరిందేమోనని నా అభిప్రాయం మనుచరిత్రలోని 'ఏడులు పూడులు పట్టు" అన్నచోట 'పూడులు' - అన్న పదానికి నిఘంటువులు 'అనేకములు' అనే అర్థాన్నిచ్చాయి, ఈ అర్థం ఇక్కడ సబబైనది కాదు

తడకలపూడి, బాదంపూడి, గుమ్మడి పూండి 'పుటి' అనే అనుబంధాలు గల నామాలు తమిళంలో ఉన్నవి.

వెల్లప్పుటి, మురుక్కంపుటి

ఇక ప్రాచీన శాసనాలలో మనకు కనిపిస్తూ ఈనాడు వాడుకలో లేని అనుబంధాలు కొన్ని నేల యొక్క వివరాలను తెలియజేసేవి ఉన్నవి.

1 గరుసు :- గుమ్మజేని గరుసు, ఇడియూరి పొలగరుసు.

ఇక్కడ 'గరుసు' భూస్వరూపాన్ని తెలియజేసేదే మామూలుగా మనం గరుగునేల, గరుపనేల అన్న పదాలు గులకరప్పచే గట్టిపడ్డ నేలకు వాడుతూ ఉండడం కద్దు గరుము, గరువు అనగా ఇసకలో కలిసిన నల్ల మట్టి అని వ్యావసాయికమైన పరిభాష.

2. కోడు - పెద్దకోడు

కోడు అంటే నీటి పల్లము అ: మనకు ఇటువంటి అనుబంధ గ్రామాలు లేక పోయినా దక్షిణ దేశంలో కోడైక్కోడ్ కనిపిస్తున్నది

3. మడువు - కొడమడువు.. మడుగునేల అనగా బురద నేల చిత్తడి నేలకి అనుబంధం చేరి ఉంటుంది.

4 చోళ : - పెద్దచోళ పూసచోళ

తెలుగు సామెతలు

ఏ భాషకైనా వెలకట్టలేని ఆభరణాల్లాంటివి సామెతలు. వీటిని గూర్చి సమగ్రంగా వ్రాయాలనుకోవడం పిచ్చితనం అయినా వీటిని చదివి నప్పుడు, విన్నప్పుడు, వీటి నిర్మాణప్రక్రియనుగూర్చి ఆలోచించినప్పుడు, మనస్సులో రేగిన [illegible] బయటికి చెప్పాలనే కాంక్ష పరవళ్ళు త్రొక్కుతుంది. నిజానికి ఇంత విలువగల వాఙ్మయంలోని యీ భాగంవైపు ఎవరూ దృష్టిని కేంద్రీకరించడం లేదేమో ! మన భాషలోనినుడి కారాలూ, సామెతలూ, సమగ్రంగా ఇవీ అని ఎత్తిచూపించడానికి, ఒక్క పుస్తక మైనా రాలేదు. దాన్ని తీసుకురావడం కష్టం కాకపోయినా ఆసక్తి కుదర లేదని చెప్పాలి. రత్నాల్లాంటి సామెతలతో నానుడులతో వెలిగే మన భాషలో ఆ రత్నాలు మాటునే ఉంది మనకు కేవలం కాంతి సాంద్రతను ప్రసాదించి కనులు మిరుమిట్లు గొలుపుతున్నవి.

సామెత సమతాశబ్దభవమని ఎవరో అన్నారు. సమత అనగా సమానత. ఒక విషయానికి మరొక విషయానికి ఉన్న కొన్ని సమాన చిహ్నాలు చూచి పోలికలు ఏర్పరచుకోవడమే 'సామెత'ల ముఖ్యోద్దేశ్యం. అందుకని సమత పదంలోనుండి సామెత వచ్చిందంటే అర్థాన్నిబట్టి నిజ మేమో అనుకోవలసి వస్తున్నది. అనుభవం పండి కాచివడపోసిన మనస్తత్వంతో వ్యక్తులు మాట్లాడే మాటల్లో కొన్ని సుభాషితాలు వాటంతటవి ప్రత్యేకంగా నిలుస్తవి ఇవి రానురాను కర్తృత్వం పోగొట్టుకుని లోకానికి చెందిన ఒక నిధిలా మారుతే [illegible] రు ఉపయోగించుకుంటూ వాటిని జాతీయం చేసుకున్నారు - ఇవి నిజానికి ఏ భాషకైనా ఆమెతల్లాంటివి.

సృష్టిలో ఉన్న సత్యాలన్నీ యి సామెతల్లో జొరబడుతూనే ఉంటవి. పిపీలిక మొదలు బ్రహ్మ పర్యంతరం అలుమగలు జగడాలనుండి

శక్తికి మించిన వి[illegible]లేనుగాని ఉండదంలో కావలసిన "నిర్మొహ మాటం", నిర్లజ్జా స్వభావం, మోటురనం వాళ్ళు అలవాటు చేసుకోలేరు. చేసుకోగలిగితే వాళ్లూ [illegible]కుంటారు.

వాళ్ల చుట్టూ సంస్కృతి సంబంధమైన గీరలు గీచుకుని, ఆ గీర్లల్లో తమతమ మనః ప్రవృత్తులను అణచుకొని నటించే స్వభావం నాగరికులది. నటన సత్యస్వరూపాన్ని చంపుతుంది. నటించడంరాని పల్లె ప్రజలు ఒక్కొక్క సత్యాన్ని నిశితంగా బయటపెట్టే సామెతల్ని సృజించి మనచే "ఆహా" [illegible]న్నారు.

ఇటువంటి సామెతలు కొన్ని విభాగాలకు లొంగుతాయన్నాను. స్థూలంగా ఈ విభాగాలు మూడు. (1) [illegible]ధి. (2) వ్యక్తిగత వివేచనా సంబంధి (8) సత్యవిషయ సంబంధి - నామనస్సులో రూపు దాల్చిన ఈ మూడు వి[illegible] వినగానే మనస్సుకు తట్టేటట్టు నిర్దేశించగలవిగా లేవీ పేళ్లు. అయినా ఇంతకంటే మంచి పేర్లు నా బుద్ధికి అందలేదు. కాబట్టి అవి అట్లాగే ఉంచి వివరణం చెప్పుకుంటున్నాను.

మొదటి విభాగం, ఒక వ్యక్తికి మరొకవ్యక్తికీ మధ్యగల బంధుత్వాన్ని పురస్కరించుకొని సృష్టింపబడ్డ సామెతల సమూహం. ఈ విభాగములలో తెలుగు [illegible]లోని అత్త కోడలు, అన్న, చెల్లెలు, అల్లుడు, మామ, ఇల్లాలు - అందరూ వచ్చి తమతమ వ్యక్తిత్వాలను ప్రస్ఫుటంగా మనకు తెలియజేస్తారు.

ఇంక రెండవ విభాగం కేవలం ఒక వ్యక్తి, లోకానికి వెలిగా నిలుచుని, తన కళ్ల ఎదుటి [illegible]లోని వ్యక్తులమీద తానే అధికారి అయినట్లు వాళ్ళ చర్యలను వాఖ్యానిస్తూ సృజించిన సూక్తుల గుంపు.

మూడవది: కేవలం ప్రకృతిలోని సత్యాలను సలహాల రూపంగానో, సూచించాలనే ఉద్దేశ్యంతోనో సూటిగా హృదయానికి తగిలే విధంగా చెప్పే విభాగం.

వీటిని ఒక్కొక్కటిగా పర్యాలోచిస్తే మొదటి విభాగంలో మొట్ట మొదట మన కళ్ళకుకట్టే బంధువు అత్త. ఈ పాత్ర నిజానికి విచిత్రమైన పాత్ర. ప్రపంచ వాఙ్మయంలో ఏ జాతి వాఙ్మయమైనా యీ పాత్రచిత్రణం చెయ్యాల్సివచ్చినప్పుడు సునాయాసాను తెచ్చుకోదు. ఆవిడ కోడళ్ళ పాలిటి పెద్దపులి అయినట్లు, వాళ్లను కాల్చుకుతినే మహాశక్తి అయినట్లు వర్ధిస్తుంది. అట్లాగే యీ సామెతలో కూడా ఎక్కడవెదికినా, ఆవిడ మృదుస్వభావగా, కోడళ్లను కన్న కూతుళ్లలా చూచుకునే మాతృమూర్తిగా కనిపించదు. బహుశ అత్తవిషయంలో ఏర్పడ్డ సామెతల కన్నిటికి కోడలి పాత్ర నిర్వహించేస్త్రీలేకర్తలేమో. అటువంటి అత్త దయలేనిది.'దయలేని' అత్తకు దండం పెట్టినా తప్పే '' ఆ "అత్తగారింటి సుఖం ◌ నేలకొట్టిన దెబ్బ. ఆవిడ కోడల్ని సాధించి సంతృప్తిచెందుతుంది. ఆ సాధింపులకి కారణాలు సరియైనవి దొరకనక్కర్లేదు, కోడలు చేసిన పొరపాట్లవంటివి తానూ చేయడం తటస్థిస్తే కోడలి చర్యలకొక వ్యాఖ్యానమూ తన చర్యలకు మరొక వ్యాఖ్యానమూ చెప్పుకుంటుంది. చూడండి.

"అత్తకొట్టిన కుండ అరుగోటికుండ, కోడలు కొట్టిన కుండ కొత్తకుండ." ఈ సందర్భంలో పదవాఙ్మయంలోని గీత మొకటి నాకు జ్ఞాపకం వస్తున్నది.

"పచ్చిపాలమీద మీగళ్ళు ఏవి ఓలమ్మా

వేడి పాలమీద వెన్నల్లు ఏవి ఓలమ్మా" అని కోడల్ని ప్రశ్నించే అత్తగారి నిరంకుశత్వమే యీ సామెతలోనూ ప్రకటితమవుతున్నది. అటువంటి అత్తగారిని ఏవగించుకోవడం కోడలికి అసహజమేమీ కాదు. కాని ఆ యేవగింపును పైకి చూపించే సమర్థతలేని వ్యక్తి కోడలు. ఆ పాత్ర అటువంటిది. అందుకే చాటుచాటున "అత్తమంచి వేము తీపినా" అనుకుంటుంది. "అత్తలేని కోడ లుత్తమురాలు" ◌ ◌ కర్మచాలక

అత్తగారు ఆరోగ్యం చెడి మంచ మెక్కినా దాన్ని సానుభూతితో సమన్వయం చేసుకోలేక "అత్త కొక రోగం, నా కొకరోగం—అద్దెడు తపేళాకు ఏ రోగమూ లేదు" అని కసిగా [illegible] ఇది తాను, మంచమెక్కిన అత్తగారికి సేవ చెయ్యాల్సివచ్చెనే అని. "అత్తమీద చూపించడానికి శక్తి లేని ఆ కోపాన్ని దుత్తమీద చూపిస్తుంది" లేదా "అత్తపేరు పెట్టుకున్న కూతుర్ని కుంపట్లో వేస్తుంది." ఇటువంటి కోపం అస్థాన ప్రకటితమైన కోపం. కాబట్టి యిది పేద కోపం. "పేద కోపం పెదవికి చేటు." కోపం వచ్చి పెదవి కొరుక్కుంటే పెదవి చేటు నొందినట్టే పేద కోడలిచేతిదుత్తా, కూతురూ చేటును పొందే నిరపరాధ విషయాలు. ఇంతటసికీ కత్తకూ పాటు పడే అత్త నిజంగా నిర్భాగ్యురాలు. "అత్తా ఒకయింటి కోడలే" అన్న సత్యాన్ని మర్చిపోవడంవల్ల అత్త శోచనీయంగా మారిపోతుంది. ఇంత నిరంకుశంగా ప్రవర్తించే అత్తలను సవాలుచేస్తున్నట్లు నిర్దాక్షిణ్యచిత్తలు కోడళ్ళూ ఉన్నారు. వీళ్ళు భర్తను వశం చేసుకుని అత్తగారిని వేపుకుతినే వారు. ఇటువంటి కోడళ్ళనుగూర్చి అత్తగార[illegible] "కనీ పెంచిన్నాడు కొడుకులుగాని, కోడళ్ళు వచ్చాక కొడుకులా ?"–దీనితో సరిపోయే మరొక సామెత "అడ్డాలనాడు బిడ్డలుగాని గడ్డాలు వచ్చాక బిడ్డలా ?" గడ్డాలు యౌవనంలో వస్తాయి యౌవనంలో పురుషులు [illegible] లవుతారు ఆ భార్యలే తమ బిడ్డలను తమకు కాకుండా చేస్తారు. ఇటువంటి కోడలు "గృహప్రవేశం చెయ్యగానే, అత్త అగ్ని ప్రవేశం చేస్తుంది." శాస్త్రోచితంగా కర్రలు చేర్చి అగ్ని రగిల్చి, చితిమీద తాను కూర్చోవడాన్ని సహించకపోయినా ఆ యిల్లు ఆవిడకు జాజ్వల్యంగా నాలుకలు కోసే అగ్నిగుండంలాంటిదేనని [illegible]. అటువంటి కోడలితో "ఆ, అంటే అవరాధం, ఊ, అంటే అపరాధం [illegible] అంటే బూతు మాట" కోడ [illegible] అత్తగారికి ఆవిడను ఏలుబడి చెయ్యడంలో పరమతృప్తి [illegible] చూడండి "ఎఱువు పెట్టిన చేలూ [illegible]

కోడలూ వ్యర్థం కావు." ఇంకా "అత్త ఏలిన కోడలు చిత్రపట్టిన వరిచేను" ఇటువంటి సామెతలవల్ల స్పష్టమయ్యే అత్తా కోడళ్ళ సంబంధాలు.

ఇక ఆడబిడ్డా తోడికోడలూ :- "ఆడబిడ్డ ఆ యింటి కోడలికి అర్థ మొగుడు." "ఉబుసుపోక పిండి బొమ్మను చేసి పీటమీద పెడితే, అది ఆడబిడ్డతనానికి అదిరదరి పడుతుంది" ఇటువంటి శక్తి ఆవిడలో ఉంది ఇక తోడికోడలు ; "అప్పచెళ్లెలు బ్రతుకు కోరితే తోడికోడలు చావు కోరుతుంది." చచ్చిపోతే ఇంటికి తానొక్కతే ఏకచ్ఛత్రాధిపత్యం వహించవచ్చును గదా అని, అందుకే తోడికోడళ్ళకు ఒకరికొకరికి సాధారణంగా పడదు. "ఏస్త్రీ అయినా మొగుడు కొట్టినందుకు ఏడవదుగాని తోడికోడలు నవ్వినందుకు ఏడుస్తుంది." ఆవిడకు సవతితోనైనా సరిపడవచ్చునేమోగాని తోడికోడలితో సరిపడడానికి వీలులేదు. ఈ విషయాన్ని స్పష్టంచేసే సామెత.

"సవతాలి కుండనైనా ఉడుకుతానన్నదిగాని తోడికోడలి కుండను ఉడక నన్నదట."

హైందవ కుటుంబాలలో సమష్టి [illegible]ంలో సంఖ్యఎక్కువ. అత్త, ఆడబిడ్డ, బావ, మరది, తోడికోడళ్ళు ఇందరి మధ్య మెలగడం స్త్రీకి అవసరం అది తెలిసి ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించరు. కావేషాలు పెంచుకోకుండా ఉండడానికి కృషిచెయ్యరు ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం, ఒకరిచాటున ఒకరు మెటికలు విరవడం అతిసహజమైన విషయంగా అమరిపోతుంది. చిన్నవాళ్ళయితే పెద్దవాళ్ళమీద చాడీలు చెప్పుకుంటారు. పెద్దవాళ్ళయితే నిరంకుశంగా చిన్నవాళ్ళ మొహం మీదనే నోటికి వచ్చినట్లు వదరి వాళ్ళ మృదుహృదయాలను గాయపరుస్తారు. ఈ అలవాటు విడవలేని విధంగా ఒక్కొక్క జాతిని పట్టుకుని మసకలు రేపుతున్నది. ఇదే ఇంతవరకూ చూచిన సామెతలో కూడా [illegible]ంగి.

ఇక అల్లుడిని గూర్చి. ఈ అల్లుడు [illegible] కావచ్చు; మేనల్లుడూ కావచ్చు. ఇతన్ని సామెతలలో చిత్రించబడ్డ విధంగా చూస్తే

రెండు రకాలుగా కనిపిస్తారు. మామగారి మీద తగని అధికృతి చెలాయించి గాంౘ్రుమనే అల్లుడు అత్తగారింటి మన్ననలందుకునే స్తోమతలేక వాళ్ళకు చులకనై అపహాస్యాల పాలయ్యే అల్లుడు- అత్త కోడల్ని కాపాడుతుంది లేదా కోడలే అత్తను సాధిస్తుంది అట్లాగే అల్లుడు మామ గారికి పెద్దపులన్నా అవుతాడు, లేక చేతగాని దద్దమ్మన్నా అవుతాడు. ఈ బంధుత్వాలలో ఎక్కడా మధ్యమత్వం లేదు. మొదటి తెగకు చెందిన అల్లుడు మహా డాబు దర్పాలవాడు. "వాడికిగనక ఐశ్వర్యంవస్తే పట్టపగలు దీపాలు పెట్టమంటా"డు. దీపా లేమిటి "కొండమీది కోతిని తెమ్మన్నా తేక తప్పదు. ఇటువంటి అల్లుళ్ళ కోరికలన్నీ మామలకు హిరణ్యాక్ష వరాలు. మామగారు అల్లుణ్ని చాటు చేసుకుని, ఇదో దశమగ్రహం అని నిరసించేది యిటువంటి పట్లే. రెండవరకపు అల్లుడు ఉత్త అవలక్షణాలవాడు. అటువంటివాడి చేతికి అక్షింతలిస్తే అవతలకుపోయి బియ్యపుగింజలు కదా అని నోట్లో వేసుకుంటాడు. ఈ "దాద[illegible] చెప్తే వినడు కొడితే ఏడుస్తాడు." "అంగట్లో అన్నీ ఉన్నా వీడి నోట్లో మాత్రం శని" ఉంటుంది. ఈ అల్లుడొచ్చేవరకూ అమావాస్యయినా ఆగదు." ఆగదన్న విషయం అతగాడికి తెలియదు. వీడికి రెండే గుణాలు. "తనకు తోచదు, చెబితే వినడు."

ఇక కూతుర్ని గురించి. ఈవిడ విషయంలో తల్లికి శ్రద్ధాపేక్షలు ఎక్కువ. త్వరత్వరగా పెద్దదై పరాయింటికి పోయి కోడరికం చేస్తుందనో ఏమో మరి; "కుంచమంత కూతురుంటే తల్లికి మంచంమీదే కూడు"- కొంచెం ప్రాయంవచ్చిన కూతురు చేతులో ఉన్నా తల్లి మహారాణీలా మంచం దిగకుండా సేవలు చేయించుకోవచ్చునని కాబోలు దీని ఉద్దేశ్యం. నిజానికి తల్లియెడల ఆప్యాయతా ప్రేమాదరాలూ, చూపే కూతుళ్ళ సంఖ్య మన హైందవ [illegible]లో ఎక్కువే "కొరివి పెట్టేవాడు కొడుకూ, కూడు పెట్టే తల్లి కూతురూ" అని ఒక సామెత. నిజానికి తల్లీతండ్రీ కూతురి రక్షణలో పెరగరు. అప్పుడప్పుడు చుట్టపు చూపుగావచ్చి ఆవిడ సంసారం చూచి ఆనందించి పోతుంటారు ఈ చుట్టపు చూపువల్ల వాళ్ళలోని హార్దికత

చెడదు. అందువల్లనే కూతురు మంచిదైనా, ఎప్పుడూ దగ్గర ఉండే కొడుకూ కోడలూ కొరివిపెట్టేవారిగా మాత్రమే తయారవుతారు. ఆటువంటి కూతురి పెళ్ళి విషయంలోమాత్రం తల్లి తల్లడ[illegible] "ఆడపిల్ల పెళ్ళి అడుగు దొరకని బావి అంతం చూచేవే" [illegible] "కొడుకుల్ని గన్నమ్మకు కుర్చీ[illegible] కూతుళ్ళ గన్నమ్మకు కాలి తీపులు".

తరువాతవ్యక్తి ఇంటిని సమర్థించుకునే యిల్లాలు. పదవాఙ్మయం చూచినా ఈ సామెతల నన్నిటినీ పరికించినా, ఎక్కువగా ఆడవాళ్ళు తమ తమ గృహజీవన విశేషాలతో ప్రత్యక్ష[illegible] రు. ఇంటి విషయాలలో వీళ్ళ బయటికి వచ్చినంతగా పురుషులు రాలేరు; ఇంతకూ ఇల్లాలికి సంబంధించిన సా[illegible] పత్రమూ లేదు.

ఈవిడ రూపాన్ని తెలియజేసే ఒక సామెత "ఇల్లు ఇరకటం ఆలి మర్కటం," ఆవిడకు సౌందర్యం అక్కరలేదు. ఆవిడ తిరిగే ఇంటికి విశాలతా అక్కరలేదు, ఎక్కువ విశాలంగా ఉంటే రెక్కలు కట్టుకుని ఎగిరిపోతుంది. ఇంటి యజమానికి ముప్పు తెస్తుంది. దీనికి పూర్తిగా వ్యతిరేకంగా "ఇల్లు చూడు, ఇల్లాలిని చూడు" అని మరొక సామెత. ఇక్కడ ఇల్లూ ఇల్లాలూ యజమానియొక్క సంపన్నతనూ సంతోష స్థితినీ తెలియజేసే ప్రధాన విషయాలు [illegible] ఇంటికీ ఇల్లాలికీ అవినాభావసంబంధం. ఆవిడ పెండ్లి చేసుకునేది ఒక పు[illegible]క అతనకి [illegible] ఇంటినీ అతనికి వండిపెట్టి పొయ్యేనీ! "ఏపాటు తప్పినా సాపాటు తప్పదు." అనే సామెతలో సాపాటును తీరుగా అమర్చే నిర్వాహకురా లీవిడ. కాబట్టి తన పాలనకు లోబడే ప్రదేశం వంటిల్లుగానే స్వీకరిస్తుంది. అది ప్రధాన కేంద్రంగా చేసుకుని గృహ[illegible]న్ని చక్క[illegible] అందరిమీదా అధికార ప్రదర్శనం చేస్తుంది ఇటువంటి చోట్ల భర్తతో ఆవిడకు కయ్యాలు ప్రాప్తించడం కద్దు. కాని అవి ప్రణయ కలహాలు. "చిటికి చిటికి గాలివాన" అయినా, ఆ గాలివానలోని ఉరవడినీ ఉధ్ధృతాన్నీ ఆలు మగళ్ళిద్దరూ గమ

నించరు. వాళ్ళు గమనించినా చుట్టూ ఉన్న లోకులు, వాళ్ళు గమనించ నట్లుగా భ్రాంతిలో పడవేస్తారు. కాబట్టీ ఆ కయ్యాలు "అద్దంమీది పెసర గింజల్లా" అస్థిరంగా దొర్లిపోయేవి. ఒకవేళ నిలిచినా "ఆళ్ళుడికినంత సేపయినా" నిలవవు అన్ని ధాన్యాలలోనూ అప్పు త్వరగా ఉడికేధాన్య విశేషం. ఇటువంటి సంసారంలో "అయ్య కదురువలె, అమ్మ కుదురువలె" ఉండి ఇంటికి క[illegible]తుు తెస్తుంటారు. ఇల్లాలికి తన పిల్లలమీద ప్రేమ మెండు. వాళ్ళు గు[illegible], అంద వికారులయినా, "కాకిపిల్ల కాకికి ముద్దని" మురిసిపోతుంది. "తన కొంగునున్న రూక తన కడుపున పుట్టిన బిడ్డ ఏనాటికీ ఒడుగే" అనుకుని తృప్తి పడుతుంది ఎంతమంది పిల్లలున్నా ఇక చాలు ననుకోదు. అందుకే "కన్నమ్మకే వాపు, తిన్నమ్మకే తీపు" అనే సామెత జనించింది. అట్లా అని కేవలం బిడ్డల సంపాదనమీద ఆధారపడే తత్త్వం కాదావిడది. కాబట్టే "ఊళ్లేలే కొడుక్కున్నా ఉపాదాన మెత్తే మొగుడు మేల"[illegible]

అయితే సామెతలన్నీ ఇల్లాళ్ళ మంచితనాన్నే చెప్పవు. కారణం ప్రపంచంలో ఇల్లాళ్ళందరూ మంచివాళ్ళే కారుకనుక. ఇందులో కొందరు "ఆశలేని కూటికి ఆరళ్లే లేవు" అన్న సత్యం మీద నమ్మకంకలిగి ఒడుదుడుకులేని జీవయాత్ర సాగించేవారు. మరికొందరు "మాకు భాగ్యమూ మాకు బంగారమూ మీకు సర్వనాశనమూ" అనే తెగకు చె[illegible] రు వీళ్ళలో మౌర్ఖ్యం ప్రాలు మాలిక, అసూయ, పేరాశ, వాపిరిగొట్టుతనం - ఇన్ని అవలక్షణాలు స్ఫు[illegible] నిజానికి ఇటువంటి యిల్లాళ్ళే మన ఎదుట ఎక్కువగా కనిపిస్తారు. ఒకగడుసు యిల్లాలు అందరికీ, "మీ యింట్లో భోంచేసి, [illegible] చెయ్యికడగండని చెప్తుంది. దీన్నే మరొక రకంగా చెప్పడం "మాటలు తేటలు మా యింట మాపటి భోజనం మీ యింట" మరొక ఆవిడ పొరుగింటి సొత్తుకు సంబరపడే భాగ్యవతి. ఆవిడకు "పొరుగింటి పుల్లగూర రుచి". పొరుగింట్లో అట్లు పోస్తుంటే తనదాకా రాకపోతవా" అని వెన్న కాచుకొని ఎదురు చూస్తుంది. ఒకొ్కక్క మొండి యిల్లాలు

అందరూ తూర్పంటే తాను దక్షిణ మంటుంది. "ఊరంతా ఒకతోవ ఉలిపి కట్టెదొకతోవ" అనే సామెతలో ఉలిపికట్టె యీవిడ.

ఈ ఇల్లాళ్ళలో ఇంటికి చేటు తెచ్చుకుంటూ ఇతరుల కోసం పాకులాడి వాళ్ళకు మంచి చేసేవాళ్ళూ ఉన్నారు. [illegible] "ఇరుగుకు శ్రీలక్ష్మి పొరుగుకు మహాలక్ష్మి ఇంటికి జ్యేష్ఠాదేవి"

వీరంతా సమయం వస్తే అబద్ధాలు చెప్పేవారే. "ఆడవాళ్ళు బొంకితే గోడకట్టినట్లు, మగవాళ్లు బొంకితే తడిక పెట్టినట్లు" కాబట్టి వాళ్ళు తామాడిన అబద్ధాలకు భయపడరు. ఈ యిల్లాళ్ళలో కొందరు "ఆచారపు అచ్చమ్మలు, దాదస్తపు చల్లమ్మలు". మరికొందరు ఉత్త అమాయకత్వంలో "పోరులేని గంజి పుడిసెడయినాచాలు" అని తృప్తిపడేవారు.

వీళ్ళలో కొందరికి జీవితంలోగ అమోఘమైన దృష్టి ఉంటుంది. తామేమో చెయ్యగలమని నగలూ నాణాలూ సంపాదించి భాగ్యవంతులు కాగలమని ఉంటుంది. కాని వాళ్ళ ఆశలు ఏనాడు క్రియారూపాలకు రావు. వాళ్ల "బుద్ధి భూమండలమంతా ఉంటే, రాత గాడిదలు [illegible]" అయినా వీళ్లు ఆపేక్షలు చంపుకోరు. అదీ ఆభరణాల విషయంలో, బోసిగా కాడూ బొందుతో ఉండటం తోటి స్త్రీ లోకంలో తలవంపులుగా భావిస్తారు అందుకే వీళ్లు "ఉత్తి చెవికన్నా కాటాకు చెవి మేలు" అని తీర్మానించు కుంటారు. బంగారం లేనినాడు కనీసం ఉత్తుత్తి అలంకారాలయినా కావాలి వాళ్లకు. ఇట్లా "అందానికి పెట్టుకున్న సొమ్ము ఆపద కడ్డమవు తూంటుంది." కాబట్టే ఇల్లాళ్ళందరూ ఒక విధంగా పురుషులకు నిక్షేపా ల్లాంటి వాళ్ళు.

వీళ్లు తమ గొప్పతనాన్ని గురించి డాబులు చెప్పుకుంటారు. తాము చెప్పే అతిశయోక్తులకు దృష్టాంతరంగా నిలువగలిగే శక్తి తమకు లేదని స్పష్టంగా తెలిసినా సరే. ఎదుటివాళ్ళెవరయినా ఉంటి "వేడినీళ్ల కొర్వ లేనమ్మ సహగమనం చేస్తుందట" అని సామెతల రూపంలో వెక్కిరిస్తే,

''రా దూర కంతలేదు, మెడ కొక డోలా?- నీకు చేతగాని విషయాల్లో మమ్మల్ని నెక్కి గింగవస్తావా'' అని తిరగబడి తిట్లపూజ చేసి పంపుతారు. అందుకే ''మున్నూరు తలలు చేరతాయిగాని. మూడు కొప్పులు కూడవు'' అనే సామెత పుట్టింది.

వీళ్ళకు ''పుణ్యంకొద్దీ పురుషులు, దానంకొద్దీ బిడ్డలూ'' కలుగుతారు. భర్త సుఖంగా ఉండాలనీ, తాము సౌభాగ్యంతోనే యీ లోకాన్ని విడవాలనీ వీళ్ళ వాంఛ. ''పసుపూ కుంకుమకోసం పదామళ్ళు వెళ్లే పవిత్ర జీవులు వీళ్ళు.'' ఇది సామెతలవల్ల ప్రస్ఫుటమయిన యిల్లాళ్ళ చరిత్ర. దీనితో బంధు సాంబంధిత్యాన విభాగానికి మంగళం పాడుకుంటే, రెండవది వ్యక్తి సంబంధి....ఇంకా...

(2) ఈ విభాగానికి విపులార్థం మొదటే చెప్పుకొన్నాను. ఒక వ్యక్తి తాను సంఘానికి సంబంధించినా, సంబంధించనట్లుగా వెలిగా నిలచి, తనకు ఇతరులను శాసించే అధికారం ఉన్నట్లుగా స్ఫురింపజేస్తూ కొన్ని సూక్తులను ఎత్తి చూపిస్తాడు. ఎన్నికకులోబడి నిలిచే సామెత లీ విభాగంలోనివి. ఇక వీటి పరిశీలనకు దిగితే-

1. ''పుణ్యానికి పుట్టెడిస్తే వీపు కుంచమని పీకులు తిన్నట్లు''

2. ''దయదలచి దాహమిస్తే ఊళ్లోకెళ్ళి ఉడుకన్నట్లు.''

3. పెట్టె నా యమ్మా, నీ మొగుడితోపాటు పెట్టమన్నట్లు.''

ఈ మూడూ ఒక కోవకు చెందినవి. ఇంచుమించుగా ఒకే అర్థంలో ఒకే సందర్భంలో వాడబడేవి ఎవరో మహనుభావులు దయదలచి తోటి వ్యక్తికి సహాయపడబోతారు అది సహాయమనీ, కేవలం సానుభూతితో జరిగే కరుణావృత్తి అనీ గ్రహించిన ఆ వ్యక్తి, ఆ సహాయం అట్లా తనకు జరగడం తన హక్కయినట్లు అది యింకా చక్కని మార్గంలో అభివర్ధక

ఎప్పుడూ రాజ్యా లేలాలనుకుంటే గాని, గ్రహచారం గాడిదలు కాయ" మంటుంది. "ఒంగితాళ్ళ కడుపు కూటి కేడుస్తుంటే కొప్పు పూల కేడుస్తుంది."

మరొక రకపు వ్యక్తులు ప్రపంచంలోని యే విషయాన్నైనా తమదేనన్నట్లు నెత్తిన వేసుకునేవాళ్ళు. అట్లా నెత్తిన వేసుకోవడం వల్ల వారు ఒరగ బోసుకునేది ఒక్క అప్రతిష్ఠ, ఒక నిరర్థకమైన నైచ్యమూ తప్ప ఘనత ఏమీ ఉండదు. అయినా వారికట్లా కలుగజేసుకోపోతే తోచదు. ఇటువంటి వాళ్ళ "కాలిది తీసి తలకు రాచుకొనేవాళ్ళు." వీళ్ళను "ఎక్కడిదిరా ఈ పెత్తనమని అడిగితే మూలనుండే నెత్తికెత్తుకున్నానులే" అని సమాధానం చెపుతారు. ఇలాంటివాళ్ళకే "ఊళ్లో పెళ్లయితే కుక్కలకు హడావుడి" "ప్రయోజనం లేని హడావుడికన్న పెట్టెలు మోసేవారి హడావుడి జాస్తి" అనే సామెతలు వర్తిస్తాయి.

ఇంక కొందరికి ఒక విధమైన నటన బాగా అలవాటైన జీవితంలో. వారి వ్యక్తిత్వాలకు విలువనిచ్చి ఆదరించే మానవు లెవరూ లేరని పూర్తిగా వాళ్ళకు అవగాహన అయినా దాన్ని వారంగీకరించరు. పైపెచ్చు తమ సంగతి తెలిసిన పరిచితులతో తామీ ప్రపంచంలో ఉత్కృష్ట స్థానాన్ని వహించిన ప్రజ్ఞాశాలు లన్నట్లు తమ గౌరవ మర్యాదలవల్లనే లోకం క్రమం తప్పకుండా సాగిపోతున్నట్లుగా హెచ్చులు కొడతారు. నిజానికి వీరికి, "మింగ మెతుకు లేకపోయినా, మీసాలకు సంపంగినూనె సంపాది స్తారు. వీరి కన్వయించే ఒక సామెత చూడండి. "తాబోతే తాడు దొరకదు గాని రాయరా నన్నాలకు చీటి". ఈతారు ఇక్కడ ఉరిపెట్టుకోవడానికి, అదే దొరకకపోగా ఎవరినో తన తరపున మరింత ఉత్కృష్ట వస్తువుల కొరకు పంపడం విమర్శనాసమమే. మరొక సామెత "అసలుకు గతిలేదు గాని, కొసరకోయినాడట." ఇంకొకటి, "తా దూర కంతలేదు, మెడ కొక డోలు" వీరి బ్రతుకంతా "ఇంట్లో ఈగలమోత, బయట పల్లకీ మోత"- వీరిని విమర్శించి ఎత్తిచూపేవే మరికొన్ని సామెతలు.

1. "పొగాకు అడుక్కోవాలి అందలం బయటపెట్టరా."

2. "నియోగపు ముష్టికి బనారసు సంచి."

3. "మని ఉన్ననాడు మజ్జిగ లేదుగాని ఒలికిలోకి పాడి ఆవు."

ఈ చివరి సామెతలోని "ఒలికి"కి చితి, కాడు అనేవి అర్థాలు. బహుశ వ్యక్తి చనిపోయిన తరువాత గోదానం చెయ్యడమనేది యిక్కడ ప్రసక్తమేమో.

ఇట్లా వ్యక్తిలో ఉండే లక్షణాలూ అవలక్షణాలూ, గౌరవ కారణాలూ, బలహీనతలూ, అన్నీ ఎత్తిచూపుతూ వ్యక్తియొక్క నిజరూపాన్ని కళ్లముందు నిలుపుతూ ఈ విభాగం కిందకు వచ్చే సామెతలకు లెక్కా, పత్రమూ లేదు పైన మనం చూచినది దిఙ్మాత్రమే.

ఇకపోతే మూడవది, విషయ సంబంధి కేవలం సృష్టిలో ఘటిల్లే వాస్తవ విషయాలను సామెతల రూపంలో అమర్చి మనకు అందిచ్చే విభాగమిది-నిజానికి ఇది సామెత అనడంకంటే సూక్తులనడం బాగు. ' ...కి కారణం, ఇవి ఒక విషయాన్ని నిశితంగా ఉన్న దున్నట్లు శాసనరూపంలో అమర్చి చెప్పేవి. వీటిల్లో పోలికలు అరుదుగా కనపడతవి. చూడండి.

1. "వచ్చే కాలంకన్నా వచ్చిన కాలం మెఱుగు".

2. "దాసి కొడుకయినా కాసుంటే రాజు."

3. "చిత్తంకొద్దీ విభవం,-విద్యకొద్దీ వినయం".

ఈ మూడిటిలో ప్రస్ఫుటమయిన విషయాలు సృష్టిలోని సత్యాలు- "ఊరంతా వడ్లు ఎండబెట్టుకుంటే" అన్న సామెతలో ఉన్న అన్యాపదేశం కానీ, "పొగాకు అడుక్కోవాలి అందలం బయటపెట్టరా" అన్నప్పుడున్న వ్యంగంకానీ వీటిలో లేవు.

ఇక పై మూడిటినీ వ్యాఖ్యానింపతలపెడితే- గడచిన దినాలే శుభదినాలు. ఆ రోజులు రమ్మన్నా రావు. రావుకదా అంటూ ఉసూరుమని వాపోయే పెద్దలను మనం చూస్తూనే ఉంటాం.

అట్లాగే మనమూ వచ్చే కాలంకన్నా వచ్చిన కాలం మెరుగను కున్నాం. నిజానికి జరిగిన సంఘటనల మంచి చెడ్డలు మనకనుభూతా లయిన విషయాలు. అనుభవించిన చెప్పుడూ స్పష్టంగా తేలిక. అనను భూత విషయాలను గూర్చి మనం నిర్మించుకునే భయాలూ, ఉద్రేకాలూ వాటికోసం చేసే ప్రయత్నాలూ, అవి కాకుండా ఉంటేనే బాగుండునేమో అనిపిస్తవి. ఈ అనిపించడం భూతకాలిక సంఘటనల్లోని ఆదరమూ, గౌరవమూ కలగడానికి కారణం.

అట్లాగే రెండవదానిలో చెప్పినట్లు ఈ ప్రపంచంలో దాసి కొడు కయినా కాసుంటే రాజే. ధనమూల మిదం జగత్తనే ముఖ్యసూత్రంమీద నడిచే ప్రపంచ మిది. విత్తంకొద్ది విభవం, విద్యకొద్ది వినయముఅన్నప్పుడు గుణాలకెల్లా సర్వోత్తమమైన వినయ గుణం మనుష్యుణ్ణి నలుగురూ మెచ్చు కునేట్లు చేస్తుంది. అందుకే "తాలిమి తన్నుకాస్తుంది ఎదిరిని కాస్తుంది" అనే మరొక సూక్తి జన్మించింది. కాని విద్యాశాలికి వినయగుణం. ఈ ధన ప్రముఖ ప్రపంచంలో బ్రతికడ మెట్లాగో నేర్పదు. అందుకే విద్యకు విత్తం లేకపోతే లాభం లేదు.

ఈ విత్తానికి సంబంధించినంతవరకూ వ్యక్తులకు కలిసికట్టుతనం ఉండదు. ఉంటే వీలున్నా వాళ్ళు కల్పించుకోరు. "రంగడికీ లింగడికీ స్నేహమెగాని రాట్టెదగ్గర గిజగిజ" ఇటువంటివే మరొకటి. "ఎక్కడయినా బావగాని వంగతోట దగ్గర బావ గారు"...

స్నేహమనే పదానికి ఎంతలోతైన అర్థముందో అది యిక్కడ ప్రసక్తమే కాలేదు. ఇది డబ్బుకి సంబంధించిన విషయం లేదా స్వభుక్తికి సంబంధించిన విషయం. నిజానికిటువంటి విషయాల్లో ఈ స్నేహాలకవిలెను

ఆవుతుంది. "వాడికి మూర్తి కొంచెమయినా కీర్తి విస్తారం," "కాకై కల కాలం బ్రతికేకంటే హంసయి ఆరు నెలలు బ్రతకడం [illegible]" వారు.

ఈ రకపు వ్యక్తులకు పేదతనం భయంకరం కాదు. దానిపట్ల వాళ్ళు మొండికి పడతారు "కానున్నది కాకమా[illegible]రు." "కొంగు తడిస్తే చలిగాని కోక తడిస్తే ఏం చలి?" [illegible]రు. పేదరికంలో పూర్తిగా మునిగిన వీళ్ళని తన్మూలమయిన బాధ గజగజ లాడించదు.

ఇట్లా చెపుతూ ఉంటే యీ చెప్పడానికిక అంత మెక్కుడా కనుపించదు. ఈ విభాగంలోని, కేవలం సలహాలరూపంలో ఏర్పడ్డ సామెతలను కొన్ని పేర్కొని ఇక ఈ వ్యాసరచనను విరమిస్తాను.

వ్యక్తుల శ్రేయాన్ని కాంక్షించి వాళ్ళను తప్పు మార్గాల పట్టనీయకుండా బోధచేసే ధోరణిని కలిగి ఉండే వీరిని చూస్తుంటే ప్రపంచానికంతటికీ శ్రేయస్సును కోరిన యే మహాత్ముడో వీరికి కర్త [illegible]స్తుంది

ఒక వ్యక్తి దారి తెలియని కష్టాలలో ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. అతనికి ధైర్యం కావాలి. ఆ ధైర్యం యివ్వకపోతే వాడిగతి తలక్రిందులు కావచ్చు. [illegible] ది దగ్గరచేరి,

"కష్టాలు కలకాలం కాపుర ముండవు."

"కొన్ని రాత్రుళ్ళు చీకటి కొన్ని రాత్రుళ్ళు వెలుగూ", "కష్ట సుఖాలు కావడి కుండలు."

"కష్టపడి [illegible]న్నారు"-అంటూ చెప్పిపీపు తడితే అతనికి ధైర్యం సమకూరవచ్చు. ఆ ధైర్యం వాడిగతిని మార్చినా, మార్చకపోయినా, అటువంటి ఆశావాదుల మధ్య వాడికి కష్టాలలోనయినా సుఖానుభూతి కలుగవచ్చు.

మరొకచోట ఈ సామెతలలో ప్రజలు [illegible] ఉన్న ఊహాలు తప్పని ఖండించే నిరంకుశత్వం కూడా కనిపిస్తుంది

మనం ఒక విషయాన్ని గురించిఒక తీర్మానాన్నీ చేసుకుంటాం. ఆది బయట పెట్టగానే సర్వసామాన్యమన్నది తప్పు.

1. ''ఎద్దుకేం తెలుసు అటుకుల రుచి''

2. ''తెడ్డుకేం తెలుసు కూర రుచి'' అంటూ బయటకు వచ్చే సామెతలు కొన్ని :

సామెతలవల్ల మనం పరిస్థితులు మారుతాయనిగానీ, వ్యక్తులకు మార్చటానికే యీ విధి నిషేధరూపాలయిన సామెతలు పుట్టాయనిగానీ నా ఉద్దేశ్యం కాదు నిజానికి వ్యక్తులవల్ల సామెతలు కలిగాయిగాని, సామెతలవల్ల సంస్కరించుకోలేదు పదరు.

సామెతలు వాదదం, సంభాషణలో కనుపించే ఒక ఒదుగు. చెప్పదలచుకొన్నది నిశితంగా రమ్యంగా చెప్పాలనుకున్న వక్త, వ్యంగ్య ప్రధానమో, అన్యాపదేశమో, ఉపమాన సహితమో చేసి, తన భావాన్ని శ్రోతకు అందీయాలనే చేసే ప్రయత్నాలకు ఈ సామెతలకు వాదిక ఒక సాధనం. ఇది ప్రయత్నపూర్వకంగా వక్తకు అలవడ్డదికాక, దానంతట కలిగే సహజ సాధనం.

ఇటువంటి సామెతలను గ్రంథస్థం చేసినా చేయకపోయినా పల్లెటూళ్ళలో వీటి వునికికి క్షతిలేదు. ఇక ఇంగ్లీషునేర్చి, సంభాషణలలో ఆంగ్లత్వం పూర్తిగా స్ఫురించే నాగరికులనోటఒక్క సామెతయినా దొర్లటం లేదేమో అన్నది నా అనుమానమూ, చింతా కూడా. ఇలాంటివాళ్ళకు మా భాషలో ఇన్ని సామెతలున్నాయని ఇవి పోగొట్టుకోదగ్గవి కావని చెప్పదంలో ఈ వ్యాసం కృతకృత్యమైతే నా శ్రమ ఫలించినట్లు

— తెలుగు స్వతంత్ర, జనవరి 1954

తెలుగుమీద సంస్కృతాధికారం

తెలుఁగువాళ్లకు అన్నిటితోపాటు తమ భాషను గుఱించి గొప్ప చెప్పుకునే గుణం కూడా ఉంది. తెలుఁగు "తెలి అగు" భాష. అనగా స్వచ్ఛమైన భాష. అలాగే తెనుఁగు "తేనె అగు" భాష. అనగా తేనెవలె మిక్కిలి తీయనైన భాష.

"దేశ భాషలందు తెలుఁగు లెస్స" అని మనవాళ్లుఅన్నప్పుడూ Italian of the East అని పరాయివాళ్లు అన్నప్పుడూ, నిజముగా మన తెలుఁగు గొప్ప భాషే అని పొంగిపోవడం మనకు అలవాటు.

> బహువన పాద పాబ్ధి కులపర్వత పూర్ణ సరస్సరస్వతీ
> సహిత మహామహీధర మజ్రస సహస్ర ఫణాళి దాల్చి దు
> స్సహతర మూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్యయైన య
> య్యహిపతి దుష్కృతాంతకుఁడనంతుఁడు మాకు బ్రసన్నుఁ
> డయ్యెడున్.

అన్న నన్నయ పద్యమూ,

> మౌళి స్రక్సంగ రంగన్మధుకర పటలీ మానసాకృష్టి విద్యా
> శాలి స్ఫారాబ్జ రేఖాంజలి పుట ఘటనాచారు పాలస్థల శ్యా
> పాలశ్రేణి విశాలాంబక కుముదవనీ బాంధవాయత్తచంద్ర
> శ్రీ లీలా గాఢ కాంతి స్మితవదన రుచి స్ఫీతు నాగేంద్రకేతున్.

అన్న తిక్కన పద్యమూ,

> శ్రీ స్తన కుంకుమ ద్రవ నిషిక్త భుజాంతర భాగ విస్ఫుర
> త్కౌస్తుభ రత్న నూత్న రుచి గర్విత నాభి సరోజ సౌరభ

ప్రస్తుత మత్త భృంగరవ రాగ రసోల్బణ భోగి భోగత
ల్పాన్తరణుం దలంచు సుకృతాత్ములపాస్త సమస్త కల్మషుల్.

అన్న ఎఱ్ఱన పద్యమూ ఇలా ఒక్కొక్క కవి పద్యం చదివి, "ఆహా తెలుగు ఎంత తీయని భాష-ఇందులో చెవుల కెంత ఇంపైనధోరణి. ఈ ప్రసన్నత మరెక్కడున్నది ?" [illegible] ఉండడం మనకు పరిపాటి.

నిజానికి ఇటువంటి పద్యాలలో తెలుగు లేదు. విభక్తి ప్రత్యయాలూ, చిగురున, 'ఉన్నామా, లేమా' అన్నట్లుగా కనిపించే చిన్నచిన్న క్రియాపదాలూ తప్ప ఉన్నదంతా తెలుగు ముద్రవేసుకుని, 'తత్సమభాష' అని [illegible] సంస్కృతం మాత్రమే ఇటువంటి తెలుఁగుకాని తెలుఁగును వినడం, వ్రాయడం మాత్రమే అలవాటు చేసుకున్న మనకు సిసలైన తెలుఁగు యొక్క స్వరూపం బోధపడదు. ఒకవేళ మననం చేసుకోవాలని [illegible] అది వికృతంగానే ఉన్న[illegible] అందువల్లనే చదువుకున్నవారంతా సిసలయిన తెలుఁగును పండితులు ఆదరించే భాష కాదని [illegible] ఉంటారు.

ఇలా అనుకోడానికి రెండు మూడు కారణాలు లేకపోలేదు. అందులో మొదటిది సంస్కృత భాషకు సహజమయిన శ్రుతి పేయత తెలుగుకు లేకపోవడం, తెలుఁగులో డ, ట, ల వంటి పరుషాక్షరాలు చేరిక ఎక్కువ. ఇవి చెవికి కటువుదనం కలిగిస్తూ ఉంటవి.

రెండవది, సంస్కృత ప్రాకృతాలు. రాజభాషలుగా ఉన్న కాలంలో, ప్రజలు తెలుగును చూచిన చిన్నచూపు. ఆనాడు, రాజస్థానాలలో పెద్ద హోదాలలో ఉన్న పెద్దవాళ్లదగ్గరనుండి, మామూలు లౌక్యబుద్ధికల అతి సామాన్య వ్యక్తులవఱకూ, అందఱూ తెలుగును నిర్లక్ష్యము చేసి నెట్టివేసినవారే. కాబట్టి అది సంస్కృతంవంటి ఉదాత్తభాషల సంపర్కం లేని పల్లె ప్రజలలోనే 'పీరేగతి' అంటూ ఆశ్రయించి ఊపిరి నిలుపుకుంది.

మూడవది, మనమూ, మన భాషా అని వ్యక్తిత్వాలను ప్రదర్శించే [illegible], సరిగ్గా తెలుగుభాషమీద చూపు నిలిపి ఆదరించక పోవడం, వాళ్ళకునిత్య వ్యవహారా[illegible]చ్చే సిసలయిన తెలుగుమాటలు దొరకవు. అలా దొరకక పోవడానికి కారణం దానికి ఆదినుండీ జరిగిన అన్యాయమేననీ, దొరికించుకోవడానికి కొంత శ్రమా, వెదుకులాటా అవసరమనీ అనుకోక, 'కేవలం తెలుగుభాష స్వయం సమృద్ధమయిన భాషకాదు. సంస్కృతం లేనిదే దీనికి అస్తిత్వం లేదు. ఇది సంస్కృతంలో పూర్తిగా కరిగిపోయింది.' అని నిస్పృహ చెంది, దాన్ని నదమంతరంగా వదిలి వేయడం.

మనకు మొదటికవి నన్నయకాక తిక్కన వంటి "దేశి" మీద అభిమానం కలవాడే అయి ఉంటే తెలుగు భవిష్యత్తు మరొకలా ఉండి ఉండేది. నన్నయ చెవికి, [illegible], పామర వ్యవహారంలో నలుగుతూ, విపరీతమైన అర్థవిపరిణామాలు పొందే [illegible]ంటి తెలుగు మాటలూ, సొగసుగా వినిపించలేదు. ఆయన తెలుగు భాషను ఉద్ధరించలేదు. సభలలో పండిత రంజక[illegible]గా, అందరికీ ఒప్పిదమైన సంస్కృతాన్నే తెలుగులో ఎలా జొప్పించడమో, ప్రయోగం చేసి చూపించాడు. ఆ ప్రయోగం ఫలించడం చేతనే, ఆయన తత్సమ శైలిని, [illegible] తరువాతి కవులందరూ ఆమోదించి శిరసావహించడము జరిగింది. మధ్య మధ్య, పాల్కురికి సోమనా, తిక్కనా, గౌరనా, అనంతామాత్యుడూ వంటి "దేశిపద్ధతి" యందు ఆదరం కల కవులు, తెలుగులో రచనలు చేసినా ఆ మార్గం శాశ్వతంగా సాహిత్య చరిత్రలో నిలిచి నలుగురి ఆమోదం పొందలేక పోయింది - మన భాషకు అదృష్టం చాలక, సంస్కృతం ఆద్యప్రకృతి అనీ, తెలుగు దాని వికృతి అనీ, అపప్రధ పాలై పోయింది.

ఈ విషయంలో, తెలుగుకంటె మరీ సంస్కృత [illegible] భాష, తెలుగుకు సోదర భాష అయిన మళయాళం. అందులో తత్సమ

బహుళమైన శైలిని ఆదరించడమేకాక, మళయాళ పదాలూ సంస్కృత పదాలూ కలగలిపి సమాసాలు చేసీ, వాటికి చివరల, సంస్కృత విభక్తులు చేర్చి, "మణిప్రవాళ శైలి" అనే ఒక విశిష్టమైన శైలిని తయారుచేసి ఆదరించారు. మనలో, మోజుపడి పాల్కురికి సోమన వంటివాడు కేవలం తమాషాకు ఇటువంటి శైలిలో పద్యాలు వ్రాసినా, ఇది మన అదృష్టం కొద్దీ ప్రచారంలోకి రాలేదు.

తెలుఁగు కంటే ఒక విధంగా కన్నడం సంస్కృతానుసరణ తక్కువగా కల భాష. పదవ శతాబ్దంలోనే మొదలైన వాళ్ళసాహిత్యం మొదట మొదట తత్సమ బహుళమైన శైలిని ఆదరించినా, పన్నెండవ శతాబ్ద ప్రారంభంనుండీ "దేశి" రచనా పద్ధతిమీద ఆదరం పెంచుకున్నది. ఆ యుగంక్రాంతి యుగం. ఆనాడు వెలసిన "బసవణ్ణ" "అల్లమ ప్రభువు" "అక్క మహాదేవి" వంటి వచన వాఙ్మయ ప్రవక్తలు తత్సమ తద్భవేతరమైన "దేశి" నిపైకెత్తి వెలుగులు ప్రసరింపజేసిన వారు.

ఏ మాత్రమూ సంస్కృతానుకరణకు తల ఒగ్గని భాష తమిళం. అందుకు కారణం, వాళ్ల వర్ణోచ్చారణా విధానమూ, అక్షరాల గుణింతమూ సంస్కృతానుకరణకు అనువుగా లేని పద్ధతిలో ఉండడం,

వాళ్లు సంయుక్తాక్షరాలను విడగొట్టకుండా పలక లేరు.

బ్రాహ్మణులు - పిరామిణాళ్

అభిప్రాయము - అబిప్పిరాయమ్.

2. వాళ్ళకు, పదాదిన ఉండే సరళాలను పరుషాలుగానూ, పద మధ్యంలో వచ్చే పరుషాలను సరళాలుగానూ మార్చుకోవడం అలవాటు.

దంతము - తందమ్

భాగ్యము - పాక్కియమ్.

3. సంస్కృతభాషకు సహజమైన ఒత్తక్షరాలూ, ఊష్మాలూ వారికి వాడుకలో లేవు. లిపిలో కూడా ఒక్కొక్క వర్గంలో ఉండే మొదటి నాలుగేసి వర్ణాలనూ వాళ్ళు ఒకే అక్షరంద్వారా సూచిస్తారు. అయా ఉచ్చారణ సందర్భోచితంగా గ్రహిం[illegible]ందే. భాషలో ఇన్ని కట్టుదిట్టాలు [illegible] వాళ్ళకు ప్రతి సంస్కృతపదమూ తద్భవంగా వచ్చిందేగాని తత్సమంగా రాలేదు అలా తమ భాషను తత్సమ బహుళం చేయకపోవడం వాళ్లకు గర్వకారణం; చేయడం మనకు.

భాషా లక్షణాల ననుసరించి వారు సంస్కృతానుకరణ చేయలేక పోవడమేకాక, సంస్కృతపదం తమ భాషలో ఎక్కడ వాడవలసి వచ్చినా వాళ్లు భావగ్రహణం మాత్రంచేసి స్వతంత్ర పదజాలాన్ని సృష్టించుకున్నారు. ఉదాహరణకు, మన "ఆదికవి" వాళ్లకు "తొల్కాప్పియనార్."

మనం నామవాచకము అని సంస్కృత పదాన్నే గ్రహిస్తే వాళ్ల దాన్ని "పెయిర్" అని పిలుచుకున్నారు. అలా,

క్రియ-వినై-(పని)

అచ్చు-ఉయిర్-(ఉపిరి)

హల్లు-మెయ్ఱ్(మేను)

ఇట్లా ఎన్నో పదాలు ఉదాహరణలుగా ఇవ్వవచ్చును. మనం నామవాచకము, క్రియవంటి పదాల్ని తత్సమాలు చేసుకోవడంతో ఊరుకోక సంస్కృత వ్యాకరణాలో ప్రత్యాహార స[illegible] అచ్చుల హల్లులను కూడా తత్సమాలుగానే గ్రహించాము. మన భావ స్వాతంత్ర్యమూ, [illegible] నమూ [illegible].

2. తెలుగు పదాల అర్థవైవిధ్యం:- అభిప్రాయ నివేదనకు, సంస్కృత సంపర్కంలేని తెలుగు పదాలకు శక్తి లేదని ఒక వాడుక ఉంది. ఏ భాషలోనయినా పదాలకు అర్థవైవిధ్యం ఉంటుంది.

ఒక్క తెలుగుకేకాదు ఏభాషపదానికైనా, రెండేసి మూడేసి అర్థాలు ఉండడం కద్దు. అటువంటివాటినే ప్రతివాడూ తన విద్యార్థి జీవితంలో 'నానార్థాలు' అని పేరుపెట్టి వల్లెవేస్తాడు. అయితే ఒకొక్కపదానికి ఎన్నో అర్థాలు ఉన్నా, సాధారణంగా ఆ అర్థాలన్నీ, ఎక్కడో అజ్ఞాతంగా ఉండే ఒకే ఒక్క మౌలికమయిన అర్థలేశానికి [illegible] మనం గ్రహించవచ్చును. చిన్న నిప్పు రవ్వను ఆధారంగాచేసుకుని విజృంభించిన ధూమం దిక్కులన్నిటినీ కప్పగలిగినట్లు, ఈ బీజార్థాన్నుండి పుట్టే అర్థవైవిధ్యాలు విజృంభించి మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేయవచ్చును. భావ పుట్టుక అతి చిన్న కొలతలపై జరుగుతుంది. ఒకనాడు విశ్వవ్యాప్తంగా ఉండి దిక్కులన్నిటినీ ఏలినభాష, ఆదికాలంలో పది లేక పదిహేను పదాలతో ఆరంభమై ఉండవచ్చు ననడంలో అతిశయోక్తి ఉండదు. ఒక్కొక్క [illegible] నుండి విభిన్నార్థాల నిచ్చే కొన్ని పదుల పదాలు రావడానికి వీలుంటుందని మామూలు భాషా శాస్త్రవేత్త సులభంగా గ్రహించగలడు. కాలం జరుగుతున్న కొద్దీ దేశ కాల [illegible], శీతోష్ణస్థితులనుబట్టి, చుట్టూ ఉన్న ఇతర భాషల సంపర్కాలనుబట్టి ఒక్కొక్క భాష తనలో ఉన్న పదాలకు కొత్తరూపాలు కల్పిం[illegible], కొత్త కొత్త క్రియలను చేర్చుకుంటూ క్రమంగా పెరుగుతుంది. ఇలా పెరుగుతున్నప్పుడు కూడా తాను పుట్టిన నాటినుండీ తనకు సహజమైన, తనవీ [illegible]నే లక్షణాలను విడవకుండా వృద్ధిపొం[illegible]న్నప్పుడే ఆ భాష నిలచి ప్రత్యేకత సంపాదించుకోగలుగ[illegible] లేనినాడు మన తెలుగుకు మల్లెనే మరో భాషకు విధేయమై పోయి అసలు రూపం మరుగుపడేంత చేటు దాస్యం చేస్తుంది.

తెలుగు సంస్కృత విధేయం కాకుండా దానంతట అది నిలిచేటంత స్తోమతకల భాషేనా అనే సందేహం రావచ్చును. బహూశా [illegible] సందేహం కలగబట్టే నన్నయ తత్సమబహుళమైన శైలిని చే[illegible] ఉంటుంది. తిక్కనకూడా అటువంటి సందేహ నివారణ కోసం ప్రయత్నించ

బట్టే దేశి సరళంలో భారత రచన సాగించవలసి వచ్చి ఉంటుంది. అచ్చ తెనుగు కావ్యకర్తలు, సుగ్రీవుణ్ణి - "మంచిమెడ ఎకిమీడు" అనీ, అశ్మవ ఖుణ్ణి రాటోర రక్కసుడనీ, అచ్చ తెలుగు వాడకాలు వాడి తెలుగుభాషకో వికృతత్వం కల్పించవలసి వచ్చి ఉంటుంది. ఇది మరీ చాదస్తం. ఒక భాషకు మరో భాష విధేయంగా ఉండకూడదంటే ఆ భాషలో ఇతర భాషా పదాలు రాకూడదని అర్థం కాదు. అలా రాకపోతే భాష అసలు పెరగదు. గిడసబారి పోతుంది.

తిక్కనాదుల కావ్యాలు చదువుతూ ఉంటే తెలుగు స్వయం సమృద్ధమయిన భాషేనని, అందులో ఒక్కొక్క పదం ఒక్కొక్కరకంగా వాడబడి సముద్రమంత అర్థ గాంభీర్యాన్ని రాబట్టగలదనీ మనం తెలుసుకో వచ్చును. పాల్కురికి సోమనా, అనంతామాత్యుడూ, గౌరనా, కదిరీపతీ వంటి తెలుగు అంటే అభిమానం చిలికించే కవుల కావ్యాలు నిజంగా మన భాషకు పెన్నిధులు. మన కీనాడు వాడుకలో లేని అర్థాలూ, మనం వినక పల్లెల్లో మాత్రమే ఇంకా బ్రతికి ఉన్న [illegible] వారి కావ్యాలలో చూడవచ్చు. కాని ఈ మాటలను అర్థం చేసుకునే విధ మేది? మరుగు పడిన అర్థాలను సాధించడానికి, నలుగురితో [illegible], నాలుగు మాండలిక విభేదాలను గుర్తించ గలిగే స్తోమతా తప్పకుండా ఉండాలి. కేవలం ఇంట్లో కూర్చుని, నాలుగు గోడలు మధ్య, అదీ, మన స్థాయిలో సమాన స్థాయి కలవారి మాటలు మాత్రమే వినడానికి అలవాటు పడితే ఇటువంటి తెలుగు అర్థం కాదు. ఎన్ని డిగ్రీలు సం[illegible], ఎంత తెలుగులో పాండిత్యం గడించామనే అర్హత సంపాదించినా ఇటువంటి తెలుగు కొరుకుడు పడదు. ప్రతివారికీ, దేశ పర్యటనా, వ్యక్తులతో [illegible] చేసుకుని వారి భాష కుతూహలంతో వినే శ్రమా తప్పించేందుకు, కనీసం మనకు సిసలయిన [illegible] లేవు మనకు ఇదివరకు ఉన్న [illegible], ఇప్పుడు తయారింపులో ఉన్నవీ. అన్ని కోణాలనుండి పరిశీలిస్తే సమగ్రాలు మట్టుకు కావు. అటువంటప్పుడు తెలుగు [illegible]

మనే జిజ్ఞాసువుకు మాటల అర్థాలు నిర్ణయించుకోవడానికి కేవలం స్వయం కృషి మాత్రమే ఆధారమవుతున్నది.

ఉదాహరణకు "తెలివి" అనే పదం గ్రహించి పరిశీలిస్తే;

దీనికి ఈనాడు వాడుకలో ఉన్న అర్థం "జ్ఞానము" అని. ఇది లేనివాడు తెలివితక్కువ వాడు. అనగా మూర్ఖుడు. ఇది కేవలం మానవుని మేధకు సంబంధించిన గుణ విశేషం. దీన్ని మనం చూడలేకపోయినా, ప్రతివాడూ కరచరణా ద్యవగా ...తో చేసే ప్రతి చిన్న చేష్టవల్లా వాడికి తెలివి ఉన్నదీ లేనిదీ గ్రహించవచ్చును. దీనికి వాడుక.

1. వాడు మంచి తెలివి కలవాడు.

2. వాడిది తెలివైన మొహం

3 వాడి తెలివి తెల్లవారినట్లే ఉంది.

ఇట్లా వుంటుంది, కాని మరీ సూక్ష్మంగా పరిశీలిస్తే మొదటి రెండు వాక్యాలలోనూ ఉన్న తెలివికి పర్యాయపదంగా "జ్ఞానము" అనే పదం పట్టదు. ఇందులో తెలిసిన తనమూ, చురుకు తనమూ. సమయజ్ఞతా, ఉచిత ప్రవర్తనావంటి లక్షణాలన్నీ కలిసిన తీక్షణబుద్ధిమత్త్వం అనే అర్థం గోచరిస్తుంది. కాని ఇది జ్ఞానానికి దగ్గతే. దీనికి అతి దూరంగా పోయి, ఏమీ సంబంధం లేనంతగా విభేదించిన అర్థంలో కూడా ఇది వాడబడటం కద్దు, అది.

1. వాడు తెలివి దప్పి నడిరోడ్డు మీద పడి పోయాడు.

2. వాడికి ఒంటిమీద తెలివి లేదు.

ఇక్కడ ''తెలివి'' అనగా జ్ఞానమనే అర్థం రాదు. కేవలం, ''చైతన్యము'' అనే అర్థం వస్తున్నది. మనిషికి చైతన్యమనేది ఉన్నప్పుడే వాడిలో ఉన్న ''జ్ఞానం'' ఉపయోగ పడుతుంది. అనగా అంతర్గతమైన

జ్ఞానాన్ని బయటపెట్టే మూలభావన చైతన్యమే. జ్ఞానానికి ''తెలివి'' అనే పదంలో ఉండే అర్థం నప్పినప్పుడు, దానికి మూలభావమైన చైతన్యానికి కూడా నప్పించితే అది అసమంజసం కాదు. అందుకనే ''తెలివి'' ''చైతన్యము'' అనే అర్థంలోకూడా కనిపిస్తున్నది.

ఇది వాడుకలో ఉన్న తెలివి కథ. కాని ప్రాచీన కావ్యాలలోని [illegible] గమనిస్తే ఎన్నో అర్థాలలో ఈ పదం వాడబడినట్లు గ్రహించ వచ్చును. ఆ ప్రయోగాలూ, అర్థవైవిధ్యాలూ వాడుకలో ఎందుకు నశించి పోయినవో దుర్గ్రాహ్యమైన విషయం.

ఈ పదం యొక్క అర్థభేదాలను గురించి చర్చింపబోయే ముందు, ఈ పదం పుట్టుక [illegible] ఊహించడంలో సబబు లేక పోలేదు. దీనికీ తమిళ కన్నడాలలో సమాన పదాలు, తెళి, తెళివు, తెళిహు అనేవి. తమిళంలో ''తెళ్'' అనే రూపమొకటి కనిస్తుంది. ఇది ఆదిరూపం కావచ్చును. దీన్ని ధాతువుగా గ్రహిస్తే, దీనినుండి ఉత్పన్నమై ఉండ వచ్చునని ఊహించే కొన్ని పదాల క్రమం క్రింద సూచించిన విధంగా ఉండ వచ్చును.

తెళ్

Whiteness	Brightness	Clearness	[illegible]	[illegible]
తెలి	తళతళ	తేట	తేలిక	తెలివి
తెల్ల	తళుకు	తెల్లము	తేలు	తెలియు
తెల్లన		తేరు	తెప్ప	తెలివిడి
తెలతెల		తెలుచు		
తెలుపు		తెరి		

ఒక్క ధాతువు ద్వారా సూచించిన, ధావళ్యము, ప్రకాశము స్వచ్ఛత, సుకుమారత, [illegible] అనే [illegible]న్నీ ఒకదానితో ఒకటి అంది పొందే గుణాలు.

1. ఈ అద్దము తెల్లగా నున్నది.

2. సూర్యుడు ప్రకాశించుచున్నాడు

3. వాని బుద్ధి బహు తెలివైనది. అనే వేర్వేరు వాడుకలలో కనిపించే, తెల్లగా, ప్రకాశించు, తెలివైన అనే పదాలలో ఉండే అర్థాలకు పొత్తిగా పోలికలు లేనట్లుగా కన్పించవచ్చును. కాని సందర్భాన్ని అభిన్నంగా ఒక్క దాన్నే తీసుకుని ఈ వేర్వేరు పదాల నన్నిటినీ దానికి సమన్వయం చేగ[illegible]ితే అలా కుదరవచ్చు కారణం, తెల్లదనానికి ప్రకాశమానతకూ సంబంధం ఉన్నది, అనగా ప్రకాశమయినవన్నీ తెల్లగా ఉన్నా ఉండకపోయినా, తెల్లనివన్నీ తప్పక ప్రకాశించేవే అలాగే ప్రకాశహీన వస్తువులు మొద్దుగా మోటుగా ఉండవు. నాజూకుగా, నిశితంగా గన్పిస్తవి. నిశితమయిన వస్తువులన్నీ ప్రకాశించకపోయినా, తేజోవంత[illegible] నైశిత్యం కలిగిఉంటవి. తేజము అనే మాటకు కల అర్థం ప్రకాశము అన్నదే. కాని ఇది 'తేజ్' అనే అపభ్రంశ రూపంగా మారి. ఉత్తర హిందూస్థాన భాషలలో ''వాడి, పదును, [illegible] '' అనే అర్థంలోవాడబడుచున్నది. అంటే తేజోవంతమయినదీ తీక్ష్ణతను కూడా కలిగి [illegible]లో బేసబబు ఏమీ లేదు. ఈ విధంగా ఈ అర్థాల నన్నిటినీ ఒకదానితో ఒకటి తైపారు వేసుకుంటే, ఇవి ఒక క్రమానికి కట్టుబడి ఒకదానితో ఒకటి సంబంధం కలుపుకునే పద్ధతిలో ఉంటవని తేలుతుంది. ఆ క్రమం ఇలా ఉండ వచ్చును.

తెల్లదనము - కాంతిమత్త్వము - చురుకు దనము నాజూకు దనము - స్వచ్ఛత -

ఈ [illegible] డి ఏర్పడిన ఇన్ని రకాల పదాలూ ఇన్ని రకాల అర్థాలలో వాడబడినట్లు మనకు తిక్కనాదుల ప్రయోగాలు సాక్ష్యం. 'తెలివి' అనే ఒక్క పదమే, కాంతి, వికాసము, జ్ఞానము, తెల్ల[illegible], తేటదనము వంటి యెన్నో అర్థభేదాలతో కనిపిస్తుంది. వాడుకలో ఇన్నిభేదాలూ నశించి, [illegible]చెప్పినట్లు, జ్ఞానము, చైతన్యము అనే రెండు అర్థాలు మాత్రమే నిలిచి ఉన్నవి.

అభివృద్ధిచెందే భాషకు [illegible] లక్షణం ఇదికాదు. శాఖోప శాఖలుగా విజృంభించిన వెనకతేని పదజాలం సృష్టించుకోవడంలో ఉత్సుకత చూపవలసినభాష, వెనకటిదీపాలే విస్మరించి, పరభాషా పదాలను పట్టుకు లాడడం ఆరోగ్యకరమయిన త్రోవలో పెరుగుతున్నట్లు లెక్క కాదు.

తెలుఁగుభాషకు చుట్టూఉన్న పరిస్థితులు చిత్రమైనవి. ఈభాషకు సోదర భాషలయిన తమిళ కన్నడాలకు కూడా లేని ఒక ఇరకాటమయిన పరిస్థితి తెలుగుకు ఉన్నది. ఉత్తరహిందూస్థాన భాషలన్నీ సంస్కృత జన్యాలు. అందులో సంస్కృతపదాలు చొప్పింపబడినా, అవి ఆ భాషలకు పరాయివి కావు; అనగా వాటిమీద ఆ భాషను మాతృభాషగా కలవారికి అన్యత్వ బుద్ధి ఉండదు. దక్షిణ హిందూదేశ భాషలయిన తమిళ కన్నడాలకు సంస్కృతదాస్యం ఎక్కువగా లేదు. ముఖ్యంగా తమిళం సంస్కృత పదాలన్నిటిమీదా, తనదీ అనే ముద్రవేసి మరీ వాటిని తనలో కలుపుకున్నది. అంతేగానితెలుగు[illegible] అదేసంస్కృతంగా మారిపోలేదు. తెలుగు మాత్రం అటు తాను వాడుకునే సంస్కృత సమాసాలను తనవి అనిపించుకోలేదు. తాను సంస్కృత జన్య భాషనని చెప్పుకోనూ లేదు సంస్కృతం మీద ప్రీతిగల పండితులు దాన్ని సంస్కృతమయం చేయడం జరిగింది. దేశిమీద అభిమానం కల చిన్నవారు దాన్ని ఒక భాషగా [illegible] పాటుపడ్డారు. అందుకే [illegible]కూడా మనకావ్యాల్లో సంస్కృత భూయిష్ఠ

మయిన ప్రబంధ రచనలూ, కేవలం సంస్కృతపు పౌరాణికాలూ, కక్షతో వ్రాసిన అచ్చ తెలుగు కావ్యాలూ కన్పిస్తున్నవి. ఇటువంటి ద్విధా విభక్తమయిన రెండు మార్గాలకు లోనై తెలుగుభాష అడపాదడపా ఒక స్థయిర్యం లేకుండా ఇరుకున పడిపోయింది.

ఏ భాష మాట్లాడుకునే ప్రజలనయినా రెండు గుంపులుగా విభజింపవచ్చు. 1. నాగరకులు, 2. జానపదులు. నాగరకులు సహజంగా లౌకిక జ్ఞానం కలవారు. తమ సంఘంలో తమ స్థానాన్ని అనుక్షణమూ ఉన్నతం చేసుకునే ప్రయత్నాలలో విసుగులేనివారు' తమ ఔన్నత్యం నిలువబెట్టుకోవడానికి, భాష, ఆచార స్వభావాలు, నడవడిక మొదలయినవన్నీ టిసీ, అటో ఇటో కాలానుగుణంగా మార్చుకోవడానికి సంకోచం లేనివారు. అదీగాక భిన్నజాతుల, ఆదార స్వభావాలతోటీ, భాషలతోటీ, సంస్కృతులతోటీ సంబంధం కలగడం నాగరకులకు సహజం. జానపదులకు కాదు. అందువల్ల చాంచల్యం నాగరకులకు కలిగినట్లుగా జానపదులకు కలగదు. వారు ఒకంతట ప్రతి చిన్నదానికి చలించరు వాళ్లకు స్థయిర్యమూ, అధికార వాంఛ లేమీ, నాగరకులకంటే ఎన్నోరెట్లు ఎక్కువ.

ఒకకాలంలో సంస్కృతం మనకు రాజభాష. నాగరకులు దానిపై మోజుపడి అంతకు ముందు తాము వాడుతూ ఉండిన తెలుఁగు పదాల స్థానంలో తత్సమాలను జొప్పించుకున్నారు. అనగా తమ భాషను సంస్కృత బహుళంచేసుకున్నారు వారు చిన్నచూపుచూచిన తెలుఁగుపదాలకు కల అర్థాలలో రకరకాల మార్పులు రావడం జరిగింది. ఈ మార్పులన్నీ ఒకానొక నిరసనవల్లా అనాదరణవల్లా జరిగినవేనని స్పష్టంగా గ్రహించవచ్చును. తెలుఁగు కావ్యాలు తిరగవేస్తుంటే ఎన్నో అతి సుందరమయిన తెలుఁగుపదాలు ఈనాడు వాడుకలో లేకుండా పోయిన విషయం గుర్తింపవచ్చును. నిక్షేపంలాంటి అసంఖ్యాకమయిన ఆ పదాల నన్నిటిసీ, కొత్త నీరు వచ్చి పాతనీరును కొట్టివేసినట్లు, సంస్కృతపదాలు నామరూపాలు

లేకుండా చేశాయి. జానపదులలో మాత్రం ఈ మార్పు త్వరగా, తీవ్రంగా రాని కారణంచేత, తెలుగుభాష వారియందు బ్రతికి తన ఉనికిని అంతో ఇంతో నిలువబెట్టుకుంటున్నది. అనగా మనం తత్సమాలు వాడుకుంటూ ఉంటే వారు దేశి పదాలు అదే అర్థంలో వాడుతున్నారు. వారు సహజమైన అర్థంలో వాడే ఆ పదాలనే మనం ఆ అర్థాలకు తక్కువస్థాయికి కుదించో నీచార్థ కల్పనచేసో వాడుకుంటున్నాము. విషయం ఉదాహరణ పూర్వకంగా చూస్తే స్పష్టం కావచ్చును.

నిత్య జీవితంలో వ్యక్తికి ముఖ్యావసరం భోజనం. దాని తర్వాతే సర్వ ప్రపంచమున్నూ, ఇద్దరు తమిళులు మాట్లాడుకోగా వింటే, ''సాపాటాచ్చా,', అని వినపడవచ్చు. ఇద్దరు కన్నడులు కలుసుకుంటే, ''ఊట ఆ౧యితె ,'' అనే పరామర్శ రావచ్చు. కాని తెలుగువారు మాత్రం ''భోంచేశారా ?... భోజనమైందా?'' అనే పలకరించుకుంటారు. పైన సాపాటు, ఊట అనేవి ఆయాభాషలకు సొంత పదాలు. భోజనం మనం అప్పుతెచ్చుకున్నపదం. ఈ పదం ఇచ్చే అర్థానికి సరియైన అర్థాన్నిచ్చే తెలుగుమాట ఈనాడు మనకు లేదు. కాని ఒకప్పుడు నాలుగైదు దేశిపదాలు ఆ అర్థంలో వాడుకలో ఉండేవి. అవి.

1. కూడు, 2. బువ్వ 3. బోజనము 4 తిండి
5 సాపాటు 6. కది - అనేవి.

1. కూడు :- ఈ పదానికి ప్రాచీన కవి ప్రయోగాలెన్నైనా చూపించవచ్చును అన్నీ "భోజన పదానికి సమానార్థంలో వాడబడినవే.

1. కాళ్లు కడిగికొని యాచమించి యా శకటంబుపైఁ గూడుఁ గూరలుఁ గుడువంగ, (నన్నయ)

2. ప్రియ మెసఁగన్ తగన్ పిలిచి పెట్టెడి
కూడది లెస్స కూడు (తిక్కన)

వాడుకలో పామరుల వ్యవహారంలో ఇది భోజనానికి పర్యాయ పదంగానే వాడబడు తున్నది.

1. కూడు దిని మరీ పన్లోకివో
2. ఇయ్యాల కూట్లోకి కూర లేదు.
3. కూటి కుండలు డింకీలయ్యేదే పని.
4. కూడు కుదిచ్చి కొచ్చినవా, లేదా ?

నాగరకుల్లో, ఈ పదం వాడుకలోంచి నిష్క్రమించక పోయినా, అర్థం పూర్తిగా మారిపోయింది. కోపము, నిరసనావంటి భావ ప్రకటన చేయవలసి వచ్చినప్పుడు, భోజనానికి బదులుగా ఈ పదం వాడడం జరుగుతున్నది

1. చేసిన నిరువాకం చాలుగాని ఇక కూటికి నడు
2 నోట ముక్కునా ఇంత కూడు కొట్టుకుని
3. కూటికి లేకపోయినా సీటుకు లోటా ?

2. బువ్వ :- ఈ పదం [illegible] కనిపించినా, పసిపిల్లలు తినే అన్నము అనే అర్థంలో కన్పిస్తున్నది. అక్కడా అక్కడా చాటుపద్యాలలో 'భోజనం' అనే సామాన్యార్థం లేకపోలేదు.

1. "పువ్వుట జాబిల్లి, చల్వ బూచట, జేజే
బువ్వట." (రామలింగకవి చెప్పినట్లున్న చాటువు)
2. "పాలుం బువ్వయుఁ బెట్టెదం గుడువరా
పాపన్న...."
(ధూర్జటి)

కాని పామరుల వారుకలో ఇది భోజనానికి పర్యాయపదమే.

1. ఇయేల బువ్వ దాగలేరు

2. బువ్వొండి పెట్టు

3. బువ్వకీ గుడ్డకీ లోటులేదు. అనే వాడుకలు వినిపిస్తూ ఉంటవి.

నాగరకుల్లో మాత్రం ఇది కేవలం పసి పిల్లల పరమై పోయిన పదం. వాళ్ళుతినే అన్నానికే ఇది వాడబడుచున్నది.

1. బాబూ! బువ్వ తినవూ?

2. బువ్వ పెడ్తానురా?

3. బువ్వ తిని హాయిగా బజ్జో

ఇదే "ము" ప్రత్యయం చేరి "బువ్వము" అయి మరో అర్థంలో వాడబడు తున్నది. పెండ్లిండ్లలో ఆడపెళ్లి వారూ, మగపెళ్ళివారూ, ఆడా, మగా అంతా కూర్చుని సరసాలాడు కుంటూ చేసే భోజనం "బువ్వం". దీని బంతి "బువ్వంబంతి" దీన్నే "బూజం బంతి" అని కూడా పిలుస్తారు

3. బోనము :-ఇది "భోజన" పదానికివికృతి, కావ్యాలలో ఉన్నది.

1. ఎల్ల వంటకములు నేర్పడ బోనాలు పెట్టింప. (తిక్కన)

ఒక్క పదమే కాక, 'బోనకాడు, బోనకత్తియ, బోనము వాగలు' అనే పదాల వాడుక కూడా మనం కావ్యాలలో చూడవచ్చును.

పామరుల్లో మాత్రం ఇది భోజనానికి పర్యాయపదంగా వాడబడ డం లేదు. వీళ్ళల్లోకూడా ఈ పదానికి అర్థ విశేషం సంక్రమించింది కేవలం దేవతలకు. ఆదీ పోతేరమ్మ, నూకాలమ్మ వంటి గ్రామ దేవతలకు, నైవే ద్యంగా పోసే అన్నపురాశిని మాత్రమే వాళ్ళు బోనము అని [illegible].

1. అమ్మతల్లికి రేపు బోనాలెత్తుతారు

దేవతలకు పోసే కుంభరాశికి 'బోనము" అనడం అలవాటై పోబట్టి, బహుశా మనుష్యులు తినే [illegible] ఆ పదం [illegible] డం వాళ్ళకు ఇష్టం లేకపోయి ఉంటుంది. అందుకే వాళ్ళ [illegible]రంలో

ఈ పదం రాలేదు. కాని మనం ''కూడు'' వాడినట్లే వాళ్ళు ఎవరినైనా తిట్టేటప్పుడూ, నిరసన చూపించేటప్పుడు దీన్ని వాడడం కద్దు.

1. వాడికి బోకెడు బోనం కావాల
2. పూట పూటా బోనం దోచుకు పోరాదు.
3. నాగరకుల్లో ఈ పదం భోజనమనే అర్థంలో కనిపించదు.
4. తిండి :- ఇదీ కావ్యాలలో వాడబడిన పదమే.

1. ఉపవాసములఁ దద్దయును గృశింపక మేను
తిండిచేఁ బోషింప రుద్రదేవ (పినవీరన)

2. తిరిసిన కూడు దెచ్చి నలుదిక్కుల బోరలు
తిండి పెట్టగాఁ బెరిగిన పొట్టతోడ
(నాచన సోమన)

3. తిండిపోత నీకు ఖండనం బేటికి ? (తిక్కన)

పామరుల్లో దీనికిఅంత ఎక్కువ వాడుక ఉన్నట్లుకనిపించదు. కాని 'తిండి కోసం', 'తిండి గింజలు', ''తిండిపోతు'' అనే వాడుకలు అన్ని రకాల మనుష్యుల్లోనూ, భోజనాన్ని ఉద్దేశించే వాడడం కనిపిస్తుంది.

నాగరకులు దీన్ని 'కూడు' ను వాడినట్లే వాడుతారు.

1. ఇక తిండికి పద.
2. తిండికి తిమ్మరాజు పనికి పోతరాజు.
3. తిండి తిప్పలూ అడక్కుండా బతికే రకం.

అచ్చ తెనుగు కావ్యాల్లో, "చీకటి తిండి, చలువ వెన్నెల తిండి, పొలసు దిండి" వంటిప్రయోగాల్లో, ఆయా వస్తువులను తిండిగా కలిగినవి అనే అర్థంలో ఈ పదానికి వాడుకలు కనిపిస్తున్నది.

5. సాపాటు :- ఇది తమిళపదం అని చెప్పవచ్చును. మనం వాడే భోజనానికి ప్రత్యామ్నాయంగా వాళ్ళు "సాపాటు" వాడుకుంటారు.

ఇక్కడో చిత్రం, మనం "అన్నం తిన్నారా ?" అంటాము. "కాఫీ తిన్నారా ?" అనము. కాని వాళ్ళు "సాదం సాపడియ ?" అన్నట్లే, "కాఫీ సాపడియా ? అంటారు. ఆ నిర్మాణం మనసులో పెట్టుకునే, మనల్ని అడిగేంత తెలుగు వస్తే. మీరు "కాఫీ టోంచేస్తారా ?" అంటారు. ఇంతకూ ఇది తమిళ పదమైన తెలుగులోకి శ్రీవైష్ణవ సంప్రదాయం మూలంగా వచ్చింది. దీనికి గ్రాంథిక ప్రయోగాలు వెదకాలి.

పామరుల్లో క్వాచిత్కంగా దీని వాడుక [illegible]. అదీ తెలంగాణాలో.

1. "అయ్యా సాప[illegible] ?"

2. "సాపడి జ్వరంతయినా గాలేదు."

నాగరకుల్లో కూడా ఇది [illegible] అదీ నుడికారాల్లో ఎక్కువగా.

1. సాపాటు రాయఁడు.

2. ఏపాటు తప్పినా సాపాటు తప్పదు

3 కడి :- దీనికి అసలర్థం "ముద్ద" అని. తినే అన్నపుముద్దలకు ఈ పదం వాడబడి మెల్లగా [illegible] అరిగి అన్నానికే పర్యాయపదమై పోయింది. కావ్యాలలో ముద్దకూ అన్నానికి కూడా ఈ పదం వాడబడిన ప్రయోగాలు కనిపిస్తవి.

1. కమలతాండము నొక్క కడి చేసుకొని
   మ్రింగ [illegible] కాలాంతకుండో ? (భాస్కరుడు)

2. చనుదెంచి కడిగడి కొని తానె కుడుపు
   (పాల్కురికి సోమన)

3. కడి తఱుగగ [illegible] గానిన్
   పుడమిన్ పడిన కనరాక (పెద్దన).

కడిఁగొను (భుజించు); కడి కంచము (భోజన పాత్ర) అనే పదాలు కావ్యాల్లో కనిపిస్తున్నవి. రాయలసీమ ప్రాంతపు జానపదుల్లో ఇది 'భోజనాని'కి పర్యాయంగా వాడబడుతున్నది.

1. కసువు నూకి కడి దొబ్బు.
2. కడి మింగడానికి బహు జోరు –

నాగరకులో దీని వాడుక అంత ఎక్కువగా ఉన్నట్లు కనిపించదు.

ఇలా భోజనానికి ఒక కాలాన పర్యాయపదాలైన తెలుఁగు పదాలను గురించి చర్చించడం జరిగింది. ఈనాడు, నాగరకుల్లో ఇన్ని పదాల్లో, ఏ ఒక్కటీ భోజనానికి పర్యాయంగా వాడడానికి వీలు లేనంత అర్థ భేదం కన్పిస్తున్నది. తెలుఁగు పదాల వాడకం ఇలా నానాటికి దిగజారిపోవడానికి కారణం, ఒకనాఁడు మనం సంస్కృతాన్ని ఆదరించి దానిపై మోజుపడి, దాన్నే మనభాషగా స్వీకరించి దాని మూలాన తెలుఁగును చిన్నచూపు చూచి ఉండడంవల్ల.

–తెలుగు స్వతంత్ర, మార్చి 1968

తొలి తెలుగు కవయిత్రి-మొల్ల

ప్రాచీనాంధ్ర సాహిత్య ప్రస్థతైన కవులను ప్రశంసించుట ఆనంద దాయకము కాని వారి కాలనిర్ణయము చేయుట కష్టసాధ్యము. ఈ సత్యము నాంధ్ర సాహిత్యమునందాస్థగల వారందరెరిగినది. అందువలన మొల్ల కాలనిర్ణయము చేయుట గూడా సులభ విషయము కాదు. దానిని బట్టి యామెను తొలి తెలుగు కవయిత్రిగా నిర్ధారించి చెప్పుటలో కూడా సౌలభ్యము లేదు. ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు వ్రాసినట్లు మొల్ల 16 వ శతాబ్దమునకు చెందినదైనచో, తొలి తెలుగు కవయిత్రియను ఘనత యామెకు చెందక, ప్రసిద్ధ పదకర్త తాళ్ళపాక అన్నమాచార్యుని భార్య తిమ్మక్కకు లభించును. ఆమె 'సుభద్రాకళ్యాణము, ప్రీ రచితమైన తొలి తెలుగు కావ్యమగును. అన్నమాచార్యులు కాలము క్రీ శ. 1424-1503- గా నిర్ధారింప బడినది కాన తిమ్మక్క కాలము నదియే యగును.

కాని మొల్ల [illegible] గూర్చి విభిన్నాభి[illegible] కలవు. 14 వ శతాబ్దినుండి 16 వ శతాబ్ది వఱకును గల మధ్యకాలములో నెప్పుడైన యీ కవయిత్రి కావ్యసృష్టిచేసి యుండవచ్చునని, పలువురు జిజ్ఞాసువులు, రకరకముల యాధారములతో చేసిన నిర్ణయముల వలన స్పష్టమగుచున్నది. నా యభిప్రాయమును బట్టి యామె 14 వ శతాబ్ది యందు జీవించి కావ్యరచన చేసిన వ్యక్తిగా కాన్పించును. ఈ యభిప్రాయమునకుగల సాధ్యాసాధ్యములను విచారించి, యీ వాదమును స్థాపించుటకు నాకు గల [illegible] వెల్లడిచే[illegible] నా విధి, మొల్లను తొలితెలుగు కవయిత్రిగా పేర్కొనుటకు ముందు, ఆమె కాలనిర్ణ[illegible] [illegible] కలదు.

ఒక రచయిత కాలమును గూర్చి నిర్ధారించుటకు తోడ్పడు సంశయములు కొన్ని గలవు. అవి (1) రచయిత రచనలో లభించు నాధారములు - ఉదా. (ఎ) ప్రాసంగికముగా నా రచయితచే స్తుతింపబడిన కవులు (బి) ప్రకటితమైన జన్మస్థలవంశాది విశేషములు, (సి) కృతిభర్తను గూర్చి వెల్లడియైన సత్యములు ; (2) రచయితను గూర్చి యితరత్ర లభ్యములైన చారిత్రకాధారములుగాని, శాసనాధారములుగాని, లేదా యితర గ్రంథస్థాధారములు గాని, (3) రచయితను గూర్చి జనశ్రుతిగా ప్రచారములోనున్న కథలు.

తాలుదొల్త, మొల్లరామా[illegible]ంతర్గతముగా నేవేని యంశములామె కాలమును నిర్ణయించుటకు తోడ్పడునేమో పరిశీలింతము. ఈమె తన రామాయణమున, తాను ఆతుకూరి కేసనసెట్టి తన[illegible], మొల్ల యను నామధేయము కలదాననని యు విఖ్యాత గోపవరపు శ్రీకంఠమల్లేశు కృపచే కవిత్వము చెప్పనేర్చిన దాననని యు చెప్పెను - ౧ం గోపవరము నెల్లూరు జిల్లాకు చెందిన రావూరు తాలుకాలోని గోపవరమై యుండవచ్చును. ఇంటి పేరైన ఆతుకూరు నెల్లూరు జిల్లాలోనిదే. దీనిని బట్టి యామె నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా చెప్పవచ్చును. ఇక నీమె కాలమున గ్రంథస్థ సూచనల న[illegible]రించి నిర్ణ[illegible]నిన చో [illegible]ను. మొల్ల గ్రంథారంభమున కవిస్తుతి చేయుచు నీ పద్యమును చెప్పినది.

"స్తుత గుణోద్దాము నాచనసోము భీము
నవ్యమంజుల వాగ్ధుర్యు నన్నపార్యు
రసికుడైనట్టి శ్రీనాధు రంగనాధు,
తిక్కకవి రాజును నుతించి ధీనిమించి"

ఇందు పేర్కొనబడిన కవులందరిలో కాలక్రమమున చివర రావలసిన కవి శ్రీనాథుడు. పండితులు నిర్ణయించిన శ్రీనాథుని కాలము 1366-1440, [illegible] శ్రీనాథుని తరువాతి కవయిత్రి యనుకొన్నచో, నెంత

కాలము తరువాత యను ప్రశ్న నెదుర్కొనవలసి వచ్చును. శ్రీనాథుని తరువాత సుప్రసిద్ధులైన కవులు పెద్దనాదులనుట నిర్వివాదాంశమేయైనను, వారికంటె ముందు కాలమున నుండి చక్కని కవిత్వమల్లి పేరు ప్రతిష్ఠలు నార్జించుకొన్న కవులును గలరు వీరిని రెండు గుంపుల క్రింద విడదీయ వచ్చును. అందు మొదటి గుంపునకు [illegible] రు మడికిసింగన, (1420), జక్కన (1422), కొఱవి గోపరాజు (1425), గౌరన (1430 , వీరంద రును శ్రీనాథునకు సమకాలికులును, శ్రీనాథుని చరమదశ (1445) యందు ప్రౌఢ వయస్కులై కావ్య రచన చేయుచు కీర్తి గడించుచున్న వారునునై [illegible] నిర్ధారితమగు చున్నది ఇక రెండవ గుంపునకు [illegible] రు అనంతామాత్యుడు (1485) పిల్లలమఱ్ఱి పినవీరన (1487) నందిమల్లయ, ఘంట సింగయ (1480) దూబగుంట నారాయణకవి (1465,- వీరందరును శ్రీనాథుని జీవత్కాలమున బాలురైయుండి యాయన యనంతరము కవిత్వ సృష్టి[illegible] లబ్ధప్రతిష్ఠులై రనవచ్చును.

ఈ రెండు విభాగములకు చెందిన కవుల తరువాతనే పెద్దనాదుల యునికి, మొల్ల యీ కవులలో, నే యొక్కరిని గూర్చియు చెప్పలేదు. కాగా మొల్ల కవిస్తుతి సందర్భమున వ్రాసిన మరియొక పద్యము గమనింపదగ్గది

"తొల్లిటి యిప్పటి సత్కవి
వల్లభులను రసిక వినుత వాగ్విభవ కళా
మల్లులఁ గవితా రచనల
బల్లిదులై నట్టి ఘనుల భక్తి గఁదలతున్."

దీనినిబట్టి యీ కవులలో తొల్లిటి కవులేగాక, యిప్పటి కవులును గలరని స్ఫురించు చున్నదిగదా! ఆ "యిప్పటి కవుల" [illegible]సతే మొదట వ్రాసిన పద్యములో కడపటివాడగు. శ్రీనాథుడు దేరుననుట యుక్తి సహము. ఈ యుక్తిని నిలువ బెట్టుటకు గ్రంథమైన మరియొక యంశము ముచ్చటింపదగును. మొల్ల శ్రీ [illegible] రసికుడను విశేషణమును జేర్చినది.

శ్రీనాథునకు బాగుగా వెనుక కాలమునకు చెందిన వారందరును ఆయనను గూర్చిచెప్పవలసివచ్చినపుడు ఆయన కవిసార్వభౌమత్వము నుగ్గడించిరి గాని రసికత్వమును చెప్పలేదు. దీనిని బట్టి మొల్ల శాలివాహన సప్తశతిని నుడివినప్పటి నూనూగు మీసాల నూత్న యౌవనపు శ్రీనాథుని (1380)తన గ్రంథమున ప్రశంసించి [illegible]. అందుకే యాతనిని కవిసార్వభౌముని గా కాక రసికునిగా మొల్ల పేర్కొనుట జరిగినది. ఈ కాలనిర్ణయము రా[illegible] యాధారమును బట్టి చేసినది.

[illegible]ండెచటను మొల్ల పేర్కొనబడలేదు కృతిభర్త రఘు రాముడే యగుటవలన నెట్టి చారిత్ర కాధారములు లభి[illegible] సదవకాశము లేకుండ బోయినది. కాని యేకామ్రనాథుడు రచించిన ప్రతాప చరిత్రము నందును, కాసెసర్వప్ప సిద్దేశ్వర చరిత్రము నందును మొల్లయొక్క ప్రసక్తి కానవచ్చును. [1]ప్రతాపచరిత్రము కాకతి ప్రతాపరుద్రుని చరిత్రమునుచెప్పు వచన కావ్యము, దీని ఛాయలలోనే! దీనిని ప్రభావితమైనట్లు చెప్పబడి, కాసె సర్వప్పచే ద్విపద కావ్యముగా ప్రారంభింపబడి వచనకావ్యముగా ముగిసినది [2]సిద్దేశ్వర చరిత్రము. ఈ రెంటి యందును, మొల్ల కాకతివంశభూషణుడగు రెండవ ప్రతాపరుద్రుని యాస్థాన కవయిత్రిగా చెప్పబడినది. సుప్రసిద్ధ చారిత్రకులగు శ్రీ. శే. పుట్టపర్తి శ్రీని[illegible]రు రెండవ ప్రతాపరుద్రుని రాజ్యకాలమును 1[illegible] 1325 గా నిర్ణయించిరి.

ఈ యథార్థమునుబట్టి మొల్లకాల నిర్ణయమునకు మొదటి హద్దును ప్రతాపరుద్రుని కాలముగా నిర్ణయింపవచ్చును. శ్రీనాథుని బాలకవిగా నెరిగిన మొల్ల ప్రతాపరుద్రుని యాస్థానమున నొకప్పుడుండి[illegible]నాకాల సమన్వయమును ఎట్లు [illegible]? ఈమె 1310 ప్రాంతమున జన్మించి 80 యేండ్లు జీవించిన దనుకొన్నచో, ప్ర[illegible] రాజ్యపాలనపు చివరిరోజులలో, (1326) పదునారేండ్ల పడుచై, శ్రీనాథుని నూత్న

1. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక అందు ముద్రితము.
2. సిద్దేశ్వర చరిత్రము -ప్రవేశిక -డా పి శ్రీ[illegible].

యౌవనవు [illegible] (1880) డెబ్బది యేండ్ల వృద్ధయై యుండ వచ్చును.

ప్రతాపరుద్రుని యాస్థానమునుండి యామె వచన [illegible] చెప్పినదని సిద్దేశ్వర చరిత్రము చెప్పుచున్నది. దీనినే యామె బాగుగా వయస్సు పండిన డెబ్బదియేండ్ల ప్రాయమప్పుడు పద్యకావ్యముగా తీర్చినదన వలయును. రాజాస్థానము నలంకరించినప్పుడే యామె రామాయణమును పద్యకావ్యముగా నిర్మించి యుండినచో, రాజునుగూర్చి సూచనగా నొక్క మాటయైన నేల చెప్పలేదు? ఇది యితర గ్రంథ స్థాధారములను బట్టి చేసిన కాలనిర్ణయము. ఇదియ మొల్ల రామాయణగతమైన యాధారములచే నిర్ణయింప బడిన యంశమునకు సరిపోవుట మన యదృష్టము.

పోగా లోకములో మొల్లనుగూర్చి కొన్ని కథలు వాడుకలో నున్నవి. ఇందులో నొకటి మొల్లను, తిక్కనామాత్యుని తండ్రియైన కొమ్మ నకు పుత్రికగా చెప్పుచున్నది కొమ్మనామాత్యుడు రంగప్పయను కుంభ కారుని పుత్రికను పొందుటచే మొల్లయు? భారత లేఖకుడని [illegible] బడిన కుమ్మర గురునాథుడును, జనించిరని యీ కథ చెప్పును. దీనిపై నాధార పడి మొల్ల కాలమును నిర్ణ [illegible]చో, నీమె కాలమును తిక్కన కాలమును (1220-1300) నొక్క [illegible]కును. కాని మొల్ల తన రామా యణమున నాచన సోముని (1340-70 ప్రాంతము) శ్రీనాథుని (1365-14 40) [illegible], సిద్దేశ్వరచరిత్ర మొల్లను రెండవ ప్రతాపరుద్రుని కాల మునకు చెందిన దానిగా చెప్పుటయు నీ విధముగ [illegible] విరు ద్ధములు.

మరియొక కథ. మొల్లను శ్రీ కృష్ణ దేవరాయలకు నంపుడు క తెగా చెప్పును. ఇంకొకటి, తెనాలిరామన మొల్లయింటి పేరునుబట్టి యాక్షే పించి [illegible] చేసినాడని చెప్పును. ఈ కథలను మాత్రమే నమ్మి కాలనిర్ణయము చేసినచో నీమె 16వ శతాబ్దికి చెందిన వ్యక్తి యగును.

సాహిత్య చరిత్రకారులు కొందరీకథపై నాధారపడియే యీమె కాలమును 16 వ శతాబ్దముగా నిర్ణయించిరి-గ్రంథస్థాదారములును, నితరములును మరియొక లాగుండగా కేవలము పుక్కిటి పురాణములను నమ్మి కాల నిర్ణయము చేయుట వాంఛింపదగినది కాదు కదా !

రెండుమూడేండ్ల క్రిందట భారతిసంచికలలో పలువురు విజ్ఞులు మొల్లకవయిత్రి కాలనిర్ణయముగూర్చి చర్చలు జరిపిరి. వేదము వెంకటరాయ శాస్త్రిగారు (మనుమడే) మొల్లను ఎఱ్ఱన కాలమునకు (1280-1850) చెందిన దానినిగా నిర్ణయించిరి. అందుకు ఆమె శ్రీనాథుని స్తుతించెనను సత్యము ప్రతిబంధకముగానున్నట్లు ఆయన కనిపించెను. కావున మొల్ల తన కవిస్తుతి యందు పేర్కొనినది శ్రీనాథుని గాదనియు, అచట నామె శ్రీనాథ పదమును రంగనాథునకు విశేషణముగా వేసెననియు నీయన తీర్మానించిరి. అనగా రంగనాథుడే "రసికుడైనట్టి శ్రీనాథుడని" యాయన యభిప్రాయము రంగనాథుడు రామాయణము రచించుటచే, రామాయణ కర్త్రియైన మొల్ల యాయనపై విశేషాభిమానము కలిగి [illegible]చ్చెనని శ్రీశాస్త్రిగారి తీర్మానము. 17వ శతాబ్దపు అప్పకవి చెప్పిన రామా[illegible]డుడైన రంగనాథుడును. మొల్ల స్తుతించిన రంగనాథుడును ఒక్కటికాదు. మొల్ల పేర్కొనిన రంగనాథుడు చక్రపాణి రంగనాథుడు, ఈయనను గూడ సిద్దేశ్వర చరిత్రము, పరాపరుద్రుని కాలమున నున్నవానిగ చెప్పుచున్నది. శ్రీనాథుని వలెనే యీయనయు వైష్ణవనామమును ధరించియు శైవాభిమానియైన కవి.

మొల్ల [illegible] వృద్ధాప్యము (1850) నందు ప్రౌఢవయస్సురాలై యుండియే [illegible]చ్చును. ఆ విషయమును స్థా[illegible] శ్రీనాథుని క[illegible] మాయము [illegible] యవసరము కానరాదు.

[1]తురగా కృష్ణమూర్తిగారు,శాస్త్రిగారి వాదమును ఖండించుచు మొల్లను శ్రీనా[illegible] సమకాలికురాలినిగా నిర్ణయించిరి శ్రీనాథుడు కవిసార్వభౌమ బిరుదము నందుకొన్న సంవత్సరము 1410-30న మధ్యయని

1. మొల్ల కవయిత్రికాలము-భారతి సెప్టెంబరు 1968

నిర్ణయించి మొల్ల 1410కి ముందే రామాయణ రచన [illegible], అందువలన శ్రీనాథుని కవి సార్వభౌమునిగా నీమె యప్పటి కెఱుగదనియు వారు నిర్ధారించిరి. కాని ప్రతాపచరిత్ర, సిద్ధేశ్వర చరిత్రముల యందలి కథనమును లెక్కకు గొనినచో, నీ విషయము పొసగదు.

[2] ఆరుద్రగారు కూడ మొల్ల కవయిత్రి కాలనిర్ణయము చేయుపట్ల తమ అభిప్రాయముల నొక క్రొత్త పద్ధతిలో నమర్పసాహసించిరి. వీరా నిర్ణయము చేయుటకు కేవలము యామె [illegible]ందలి కొన్ని పద్యములు నాధారముగా గ్రహించుట జరిగినది. చారిత్రకాధార[illegible], గ్రంథస్థములైన ఇతరాధార[illegible], కాలనిర్ణయము జరిగిన వెనుక, దాని కుపబలకముగా శైలీ వి[illegible], రచనాపద్ధతిని సమకాలికుల రచనలతో తైపారువేసి చెప్పట [illegible]. కేవలము రచనా పద్ధతిపై మాత్రమే యాధారపడి కాలనిర్ణయము చేయుట [illegible].

ఆరుద్ర మొల్ల రామా[illegible]గలి "వలిపెపు సన్న పయ్యెదను" అను పద్యమును చూపుచు, తైచరాజు వేంకటనాథుని పంచతంత్రము నుండి మరియొక పద్యము నెత్తి చూపి, యిందు రెండవపద్యముచే ప్రభావితమై మొదటి పద్యము ర[illegible] నిర్ణయించిరి. అనగా మొల్ల వేంకటనాథుని రచనచూచి, రా[illegible] రచించుచు, నందలి కొన్ని పద్యముల నాయన యడుగు జాడలబడి రచించినదని ఆరుద్రగారి స్థిరాభిప్రాయము. అనగా మొల్ల వేంకటనాథునకు [illegible] (1500-1570) వారి తీర్మానము.

[3] శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మగారు, తైచరాజు వేంకటనాథుని పై పద్యమునకు మూలమని యొక సంస్కృతశ్లోకము నుదహరించిరి. తైచరాజీ శ్లోకమును తెలుగు చేయగా దానిని మొల్లగ్రహించి

2. మొల్ల - [illegible] - రతి జనవరి 1964.
3. మొల్ల [illegible] -పీఠిక -ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ (ప్రచురణ).

రూపాంతరము చెందించి రామాయణమున జొన్పినదని యింతను ఆరుద్ర గారు నమ్ముచున్నారా ।

ఆరుద్రగారు తన వాదమున కుపబలకముగా నుండుటకై మరి యొక యంశమును ముచ్చటించిరి వసుచరిత్రయందలి మంగళాశాసన పద్యములోనున్న కల్పనచే ప్రభావితయై, మొల్ల తన రామాయణమున గుహునిచే రాముని కాళ్ళు కడిగించు నంశమును ప్రవేశ పెట్టెనని వారి యభిప్రాయము. రాముని పాదరజము సోకి రాయి యహల్యగా మారెను గాన, నట్లే యాయన పాదరజమువలన తనకు జీవనాధారమైన పడవయు పడతియగు నేమోయని గుహుడు [illegible] జానపదుల కల్పన. ఇది యొక్క రామ రాజ భూషణుని సొత్తుకాదు.

ఈ కల్పనను కైగట్టి పాడిన పాటలును ఉన్నవి. వాల్మీకము కాని యీ కల్పనను, సంక్షిప్త రామ[illegible] గ్రహించినవి. మొల్ల యీ కల్పనను జానప[illegible]నే గ్రహించి యుండవచ్చును. లేదా సంస్కృత రామా[illegible] గ్రహించి [illegible]కవచ్చును. అంతేకాని, దానికై యామె, అన్వయ క్లిష్టతతో భ్రాంతి మదలంకారముగా, రామరాజ భూషణునిచే ద్రావిడ ప్రాణాయామము చేసినట్లుగా చెప్పబడిన పద్యమునే యనుసరించ వలసిన యవసరము కన్పింపదు..

ఆరుద్రగారిమెనిట్లు 16 వ శతాబ్ది పూర్వార్థమునకు నెట్టగా [1]శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి గారును అట్టి యభిప్రాయమునే వెలిబుచ్చిరి. కాని దానికాయన చూపిన [illegible] వేరు. రామ[illegible]నందలి యొక పద్యము నాయన యెత్తి చూపి యందుగల 'యవన' శబ్దమును పరామర్శించుచు దీనిని మొల్ల యుద్దేశ్య పూర్వకముగనే వా[illegible], ఆ యవనులు, 16వ శతాబ్ది యందు విజయనగర సా[illegible] అల్లకల్లోలము

1. భారతి. ఫిబ్రవరి 1964

చేసిన ముసల్మానులనియు యభిప్రాయపడిరి. కావ్యనాయకుడగు రాము నకును ఆనాడధికారము నెఱపిన అళియ రామరాయలకును మొల్ల యభేదా [illegible] తన కావ్యమును తీర్చినదనియు వారి వాదము.

కం. ఆది రఘురాము చరితము
నాదరముగ విన్న క్రొత్తయై లక్షణసం
పాదమ్మై పుణ్యస్థితి
వేదమ్మై తోచకున్న వెఱ్ఱినె చెప్పన్.

అన్న మొల్ల పద్యములోని 'క్రొత్తయై' [illegible] రామ రాయలిని స్ఫురింప జేయుటగా నాయన యర్థము చెప్పెను.

ఈ వాదమునకు ప్రతిబంధకములుగా కొన్ని యంశములు కాన్పించుచున్నవి. అవి,

1 మొల్ల శ్రీనాథుని వఱకుగల కవులనే పేర్కొని తరువాత వారిని పేర్కొన [illegible].

2 [1]సుప్రసిద్ధ చారిత్రకుల నిర్ణయము ప్రకారము ఏకామ్రనాథుడు 1481-1525 మధ్యవాడు. అళియ రామరాయలకు (1542-1565) ముందున్న ఏకామ్రుడు మొల్లను ప్రతాపరుద్రుని యాస్థాన కవయిత్రిగా చెప్పుట.

3. రామరాయలు మకుటములేని మహారాజువలె విశృంఖలముగా వ్యవహరించినాడు. మొల్ల చేసిన రామస్మరణము వెనుక నెవడో యొకరాజు దాగియే యున్నాడన, వలయునని, నా రాజును బహిరంగముగా కీర్తించి నచో, చుట్టునున్న ప్రభువులో, ఆశ్రయమిచ్చినవారో [illegible]న్న భయము మొల్లకు కలుగునంత క్లిష్టపరిస్థితి యందారాజు ఉండి [illegible]ల యును కాని అళియ రామరాయలు అట్టివాడు కాక సర్వతంత్ర స్వతంత్రముగా వ్యవహరించిన వాడగుట.

1 సిద్దేశ్వర చరిత్రము - ప్రవేశిక - డా పి శ్రీనివాసాచారి.

ఈ సందర్భమున నొక చిన్న యూహ తలెత్తుటకు అవకాశము కలుగుచున్నది. రెండవ ప్రతాపరుద్రుని చరమదశయందు ముసల్మానులకు సహాయము చేయుటకై కటకము నేలు రామచంద్రుడను వాడు ఓరుగల్లున నధికారము నెరపు చుండెనట. ప్రతాపరుద్రుడు, సుల్తాను చెర నుండి వెలువడిన వెనుక తన సోదరుని కుమార్తె 'ముమ్మక్క' ను ఈ రామదేవరాయల కిచ్చి వివాహముచేసి కటకమునకు పంపివైచెనని ప్రతాప చరిత్రము చెప్పుచున్నది. ఒకవేళ రామనామములో తాదాత్మ్యము పొందించి ఈ రామదేవరాయలనే మొల్లస్మరించి యుండునా?

ప్రతాపరుద్రుని యనంతరము రామాయణ కావ్యరచనము చేసిన మొల్ల, కటకమునకు [illegible] రామరాయలను స్మరించుటలో గల యౌచిత్యా నౌచిత్యములను నిర్ణయించుట కితరాధారములు మృగ్యము. ఇది కేవలమొక యూహ మాత్రమే.

ఇంత దీర్ఘ చరిత్ర యనంతరము మొల్లను 1810-1390 మధ్య కాలమున జీవించి కావ్యరచన చేసిన తొలి తెలుగు కవయిత్రిగా నేను నిర్ధారించు చున్నాను.

పుస్తక ప్రపంచం- ఏప్రిల్ 1967

తెలుగు జానపద భాషలో మార్పులు-చేర్పులు

భాష ప్రవాహంవంటిది. ప్రవాహం అది మెట్టిన క్షేత్రాన్నిబట్టి దాని లక్షణాలను పొంది భిన్నరూపాల్ని గుణాల్ని పొందుతున్నట్లే భాష కూడా। ఒక మండలానికీ మరోమండలానికీ మధ్యనున్న భాష వైవిధ్యంతో కూడిందిగా ఉంటుంది. పర్వత వాసి పలుకుల్లోనూ సాగర తీరస్థుని మాటల్లోనూ ఎంతో విశేష [illegible] చదువు నేర్చిన నాగరికుని భాషకూ, చదువు రాని జానపదుని భాషకూ మధ్యనుండే అంతరం ఎక్కువ. ఒక భాషాపరిశోధకుడికి మౌలిక రూపాలు చెక్కుచెదరకుండా నిలుపుకునే భాషే చాలా ఆనందాన్ని కలగజేసేది. నాగరికుని భాషతో పోల్చిచూస్తే జానపదునిభాష అతగాడికి షటువంటి ఆనందాన్నివ్వగలదు అది అతనికి ఒక పెద్దనిధిలాంటిది.

తెలుగు జానపద భాషను క్షుణ్ణంగా ఒక పథకం ప్రకారం పరిశీలిస్తే భాషావేత్త పొందేలాభాలు కొన్ని ఉన్నాయ్. అవి.

1. ద్రావిడ కు[illegible]తో తెలుగుకు ఉన్న సంబంధాన్ని స్థాపించి దాని స్థానాన్ని నిర్ణయించగలగడం.
2. తెలుగుమాండలిక భేదాల్ని స్థాపించి, మాండలికాలను నిర్ణయింపగలగడం
3. ప్రాచీన కావ్యాల్లో మాగ... ...గాలుగా (ఇంకా పండితులు దిద్దకుండా ఉన్నవి) మిగిలి అర్థ నిర్ణయం చెయ్యడానికి కొరుకుడు పడని పదా... ఎ...న్ని ర... పరిశోధన సహాయంవల్ల వివరించగలగడం.

కాని ఈ పని ఓపథకం ప్రకారం ఆంధ్రదేశపు నాలుగు చెఱగుల నుండి జానపదసాహిత్యాన్ని సేకరించి చేయవలసివున్నది. ఇంత బృహత్ప్రణాళికను నిర్వహించడం ఒక సంస్థ కనువు పడుతుందే కాని ఒక వ్యక్తికి కాదు.

వ్యక్తిగతమైన కుతూహలంతో ఎవరైనా జానపదభాషను పరిశీలించి, అక్కడి ధ్వనుల మార్పును, పదనిర్మాణవైఖరినీ, కొత్త మాటల్ని, కల్పించుకొనే పద్ధతినీ, అవగాహన చేసుకొని, ఆనందించవచ్చు. ఈ వ్యాసంలో జరిగేది అటువంటి ప్రయత్నం మాత్రమే.

1. ధ్వనిపరిణామం :

భాషానిర్మాణానికి ధ్వనులు పునాదిరాళ్లవంటివి. ప్రాచీన భాషకూ వర్తమాన భాషకూ మధ్య సంబంధాన్ని నిర్ణయించే అనేక అంశాలు ఈ ధ్వనులకు సంబంధించినవే, వీటి మార్పుల్ని గుర్తించి ఆ మార్పులు జరిగిన దేశకాలాల్ని బట్టి భాషా చరిత్రనూ, మాండలిక చరిత్రనూ నిర్మించడానికి వీలున్నది. వీటివల్లనే ఒక భాషలో ఒకే పదానికిభిన్న భిన్న రూపాలు ఏర్పడడానికి వీలుకలుగుతున్నది ఈ మార్పుల్ని నాలుగురకాలుగా విభజించవచ్చును. అవి.

1. అచ్చులలో కలిగే మార్పులు.
2. హల్లుల్లో కలిగే మార్పులు.
8. వర్ణాంశం లోపించడంవల్లనో, సమకూడడం వల్లనో, కలిగే, మార్పులు.
4. వర్ణాంశవ్యత్యయంవల్ల కలిగే మార్పులు.

పరుషాలు సరళాలుగా మారడం, పదాదిహల్లులు కొన్ని జారిపోవడం, గ వ, బ వ, చ స, ర డ వంటి మార్పులూ, సమీకరణం, వర్ణవ్యత్యయం, లోపదీర్ఘత, దీర్ఘలోపం, వర్ణనాశం, స్వరభక్తి

వంటి ధ్వనిపరిణామక్రమాలూ, - ఇవన్నీ భాషావేత్తలు గుర్తించి, అంగీకరించినవే.

ఇవేకాక మరికొన్ని కొత్తవైన, ధ్వనిమార్పులు కూడా, ఈ జానపద భాషా పరిశీలనలో వెలికి రావడం గమనించవలసిన విషయం.

1 అచ్చుల మార్పు-

(1)	-అ	-ఇ	-పందల	పందిలి
			జడ్డిగం	జిడ్డిగం
			కావడి	కావిడి
			పోబడి	పోబిడి
	-అ	-ఒ	మగ	మొగ
	-అ-	-ఒ-	గజుగోరు	గొజుగోరు
	-అ	-ఎ	పడిగ	పడిగె
(2)	-ఇ-	-ఉ-	రిత్త	రుత్త
	-ఇ-	-ఎ-	గిటక	గెటిక
			గిరివి	గెరవు
			కాసి	కాసె
(3)	-ఉ-	-ఇ-	గురిగింజ	గిరిగింజ
	-ఉ-	-ఇ-	జులుము	జులిమి
			మాలుము	మాలిమి
			బులాకు	బులాకి
	-ఉ	-ఎ	తీను	తీనె
	-ఉ	-అ	రుమాలు	రుమాల
	-ఉ	-అ	ధాతువులు	దాతవలు
(4)	-ఎ-	-ఒ-	రెయ్య	రొయ్య
	-ఏ-	-ఓ-	గేదె	గోద

(5)	-ఓ- -ఊ-	సంగోరు	సంగూర
	-ఓ- -ఔ-	ఓటి	ఔటి
(6)	-ఔ- -ఆ-	కౌగిట	కాగట

పై మార్పులన్నిటినీ మూడు నాలుగు [illegible] చేసుకుని వివరించడానికి ప్రయత్నించవచ్చు.

(ఎ) పదం చివరన మిగిలే అచ్చుపై, ఊనిక ఉండదు కాబట్టి, అది ఎటువంటి మార్పుకైనా సులువుగా లొంగడానికి వీలున్నది.

పడిగ	పడిగె
కాని	కాసె
జులుము	జులిమి
లీను	తీనె
రుమాలు	రుమాల

వంటివి. ఈరకంగా మార్పు చెందినవే

బి) కొన్ని అచ్చులు పక్కనున్న అచ్చు ప్రభావా న్ని[illegible], దాని జాతిలోకి చేరిపోయే మార్పును పొం[illegible]యి.

జడ్డిగం	జిడ్డిగం
కావడి	కావిడి
గురిగింజ	గిరిగింజ

(సి) ఈ తరహాకు చెందిన మార్పును [illegible] అంత సులువుగా అనిపించడంలేదు. పదంలో ఒకఅచ్చు మారిన తర్వాత దాని తర్వాత ఉన్న అచ్చులన్నీ అంచెల ప్రకారంక ఉచ్చారణం సౌలభ్యాన్ని వాంఛిస్తూ చకచకా మారిపోవడం కనిపిస్తున్నది.

గిరివి గెరవు.

గిరివి	ఇ	ఉ	వు
గె	ఎ	ఒ	
	అ		
	ర		

ఈ మార్పునిలా సూచించవచ్చు [illegible] ఉదాహరణలు మరికొన్ని [illegible] చేసేకాని ఈ మార్పును గూర్చి ఏపీ నిర్ధారణగా చెప్పడానికి వీలులేదు.

పైన యిచ్చిన అచ్చుల మార్పిడి పట్టికలో రెండు మూడు పదాలను గురించి ప్రత్యేకంగా చెప్పడం అవసరం.

1. పందల : తెలుగులోని వాడుకను బట్టి పందిలి, పందిరి అనే ఇకార ఘటిత రూపాలే ఆద్యాలుగా మనల్ని భ్రమింప జేస్తున్నాయ్. వాటి నుండే స్వర భేదం వల్ల 'పందల' అనే రూపం ఏర్పడ్డ దనుకోవచ్చును. కాని ఈ పద చరిత్రను పరిశీలింపగా 'పందల' అన్న అకార ఘటిత రూపమే తొలి రూపంగా స్వీకరించడానికి ఎక్కువ బలం ఉంది. ద్రావిడ భాషలో ఈ పదపరి[illegible]క్రమం ఇట్లా ఉంది.

తమిళం	మళయాళం	కన్నడ	కొడగు	కోలామి
పందర్	పందల్	పందర్	పంద	పంద్రి
పందల్	పందర	పందర		
	పందర్			

[illegible]

ఇక్కడ ఒక్క కోలామీ రూపం తప్ప మిగిలిన వన్నీ అకారఘటిత రూపాలే కాబట్టి తెలుగులోను మొదట ఏర్పడ్డ రూపం 'పందల' అనుకోవడమే [illegible] అది జానపదభాషలో భద్రపరచబడ్డది.

2. రెయ్య రొయ్య—తెలుగులో ఎక్కువగా వాడుకలో ఉన్నరూప
రొయ్య- కొన్ని మండలాలలో "రెయ్య, రెయ్యి" రూపాలు కూడా వాడు
కలో లేకపోలేదు ఈ పదపరిణామక్రమం ఇట్లా ఉంది.

తమిళ	-	పర్జి	-	కుయి
ఇరవు		రేద		రేడు
ఇర				
ఇరల్				

దిఇడి 440

కాబట్టి తెలుగులో కూడా ఇకారఘటిత రూపమైన 'రెయ్య' ప్రాచీ
నికమూ, రొయ్య తరువాత ప్రాప్తించిన రూపమూ అనుకోవడం సమంజసం

2. హల్లుల మార్పు :

1.	క	గ	కొప్పెర	గొబ్ర
			కవ్వ	గవ్వ
	-క-	-గ-	రాకిడి	రాగిడి
2.	-గ-	-వ-	వాలగ	వాలవ
			సగరేత్రి	సవరేత్రి
			ధగిడీ	ధవిడీ
			లోగిళ్ళు	లోవిళ్ళు
3.	-గ-		బిగిసిమాలి	బైసిమాలి
4.	-ట-	-డ-	గుమ్మెట	గుమ్మెడ
5.	-డ-	-న-	వడగండ్లు	వనగండ్లు
6.	-డ-	-ణ-	గవిడి	గవిణి
7.	-డ-	-ర-	మెదడు	మెదురు
8.	-త-	-ద-	తోరణము	దోర్నము
9.	-ద-	-జ-	ప్రమిద	ప్రముజు

10.	-ప-	-వ-	కపిల	కవిల
11.	-బ-	-వ-	కబళము	కవళము
12	చ	స	చాలు	సాలు
13.	-చ-	-జ-	పంచెలు	పంజెలు
14	-చ-	-ద-	గడవంచెలు	గడవందులు
15.	-జ-	-ద-	నజరు	నదరు
	జ	ద	జంట	దంజ
16	హ		హవుదా	అవుదా
			హెచ్చు	ఎచ్చు
	-హ-		వహి	వై
			మొహిరీలు	మోరీలు
17.	-హ-	-గ-	లాహిరి	లాగిరి
18	న		నఱ్ఱి	అఱ్ఱి
19.	న	ర	నోట్లు	రోట్లు
			నొల్లు	రొల్లు
	-న-	-ర	(తక్షణము) తచ్చనము	తచ్చరము
20	-న-	-ల-	ఉజిని	ఉజిలి
21.	-ణ-	-ళ-	జమకాణము	జమకాళము
22.	-ణ-	-డ-	రుణము	రుడము
23.	-ర-	-డ-	జంగిరి	జంగిడి
24.	-ర-	-ల-	జారాడ	జాలాడ
25.	-ర-	-న-	శిఖరము	సిగనము
			జంజరము	జంజనము
26.	-ల-	-ర-	పందిలి	పదిరి

27. య	యుగం	ఉగం
	యంత్రం	అంత్రం

ఈ మార్పులన్నీ చాలవంకు ధ్వని పరిణామ సూత్రాలకు కట్టుబడేవిగానే కనిపిస్తున్నయ్. వీటిలో ముఖ్యంగా గమనింపదగ్గవి లేక పోలేదు.

1-గ-తెలుగులో అపదాద్యమూ, అసంయుక్తమూ, అయిన 'గ' కారం 'వ' కారంగా మారడాన్ని వ్యాకరణం గుర్తించింది. నిజానికి ఆగమంగా వచ్చిన ఈ 'వ కారాన్ని 'గ కారం జారిపోగా సంధి నిషేధానికై వచ్చిన గ్లైడ్ గా గ్రహింపవలసి ఉంటుంది

పగల	పఅలు*	పవలు
బగిసి	బఇసి*	బయిసి, బైసి

ఈ రెండవ ఉదాహరణలో సంధి నిషేధానికి 'వ' కాక ''య'' కారం వచ్చి చేరడం గమనించాలి. సంధి జరిగినందువల్ల ''బైసి'' అనే రూపం ఏర్పడుతున్నది కాబట్టి ' ''ంటిగోట్ల ''వ'' కారాన్ని గానీ, ''య'' కారాన్ని గానీ సంధినిషేధానికై వచ్చి చేరిన ఆగమాలుగానే గుర్తించవలసి ఉంటుంది. అప్పుడు గ వ అన్న సన్నివేశం కాక గ అన్న సన్నివేశమే సరియైనదిగా పరిగణి‑‑ ‑‑ ‑ ‑.

2. -ద- -జ-

ఈ మార్పు పరిణామపద్ధతిలో ఇమిడేదే. కాని దీన్ని సూచించే ఉదాహరణలు తెలుగులో ఎక్కువగా లేవు. నాకు జానపద భాషలో దొరికిన ఉదాహరణకు రూపనిష్పత్తి క్రమం ఇలా ఉంటుంది.

ప్రమిద ప్రముజు.

డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తిగారు తాలవ్యాచ్చుతో కూడినప్పుడే ద జ మార్పు ‑‑‑ ‑‑‑ ఉదాహరణలు చూపించారు. పై ఉదాహరణ దానికి విరుద్ధమైనది. జానపద భాషలోనివే మరో రెండు పదాల

నిక్కడ పరిశీలించడం ఉచితం. 1. జంజెనము. 2. జంజెరము. ఇవి "జందెము" నకు పర్యాయ పదాలు : వాటి రూప నిష్పత్తి.

జంధ్యము జందెము జంజెము-ఈ మార్పులో కృష్ణమూర్తిగారి నియమం వర్తిస్తుంది. జంజెనము, జంజెరములలోని "న, ర" లు ఆగమాలు కావచ్చును. ఈ ఆగమాలకు జానపదుని స్ఫురణలో మెరిసిన మరేపదాల సామ్యమో కారణం కావచ్చును.

3. -జ- -ద-

ఇదిపై మార్పుకు వ్యతిరేకమైనమార్పు. నిజానికి ధ్వనుల మార్పులో ఈవిధమైనరాకపోకల పద్ధతి సాధారణంగాతక్కువ. అందే ద జ మార్పును ఒక ఘట్టంలో మనం గుర్తించిన తర్వాత మళ్ళీ జ ద మార్పుకూడా జరుగుతున్నది అని చెప్పడం కష్టం. కాని యిక్కడ అందుకు స్పష్టమైన ఈ ఉదాహరణలు లభ్యం కావడం చిత్రమే. మాండలిక వృత్తిపదకోశం (వాల్యూమ్. 1) లో ఈ మార్పుకు పాతిక పైగా ఉదాహరణలున్నయ్, నాకు జానపద భాషలో లభించినవి మూడు.

పూజించు పూదించు

పూజుకుండ పూదుకుండ

ఘడోంచీ గడవంచ గడవంజ* గడవంద

4. నోటు రోటు-

ఇది కొంత విచిత్రమైన మార్పే అయినా వివరణకు లొంగేదే. ప్రాచీన ద్రావిడ 'న' వర్ణం అన్ని సోదరభాషలలోను 'న' వర్ణం గానే ఏర్పడింది.

జానపదభాషలో నాకు దొరికిన మూడు ఉదాహరణలలో, న ర మార్పు స్పష్టంగా గోచరిస్తున్నది. అందులో రెండు అన్యదేశ్యాలు కావడం వల్ల నకారయుక్త రూపమే పూర్వరూపం అని నిర్ధారణగా చెప్పడానికి వీలుంది.

నోటు రోటు
నొల్లు రొల్లు
తక్షణము తచ్చనము తచ్చరము-

'నొల్లు' కు తమిళరూపం ''నాళ్''. ఇదే మాలో భాషలో 'లాల' అన్న రూపాన్ని పొందుతున్నది. కాబట్టి దీని రూపనిష్పత్తి ఈ ప్రకారంగా ఉండవచ్చును.

	నొల్లు	లొల్లు*	రొల్లు
అట్లాగే	నోటు	లోటు*	రోజు

(ల ర మార్పుకు లోపల రోపల అనే ఉదాహరణాన్ని స్వీకరించవచ్చును) ఒకవేళ పై రకపు వివరణను కాదనుకుంటే మరోవిధంగా ఈ రూప సాధనను సంగ్రహించుకోడానికి వీలుంది. భాషలో, ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క తరహాకు చెందిన మార్పులు అంతకుముందు ఎప్పుడూ జరగనివైనా సరే, ఏర్పడుతూ ఉండడం [illegible] కాదు. అటువంటి ప్రక్రియనే భాషావేత్తలు నవ్యకల్పన (   ) అని వివరించడం కద్దు. ఆ దృష్టితోనైనా న ర మార్పు మనం అంగీకరించవచ్చును.

౭. మెదడు మెదురు-

దీన్ని వివరించడానికి మూడు పద్ధతులు అవలంబించవచ్చును.

1. డ ర మార్పునుసూచించడం కాని ఈ మార్పును క్రమబద్ధం చెయ్యడానికికాని ముందు మనకు చాలా ఉదాహరణలు భాషలో లభ్యం కావాలి. అప్పుడు కూడ ''డ'' కార [illegible] పూర్వరూపాలనీ ''ర'' కారరూపాలు మార్పు పొందిన రూపాలనీ నిర్ణయించే ఆధారాలు దొరకాలి. కాని తెలుగులో ఈ మార్పును సూచించే ఉదాహరణలు దొరకడం లేదు.

ప్రాచీన ద్రావిడ ''ట'' కారం తెలుగులో అచ్చుల మధ్య ''డ'' కారంగా మారడం శాస్త్ర సమ్మతం. కాని అది తెలుగులో అచ్చులమధ్య

"ర" కారంగా కూడా మారుతున్నదని నిశ్చయంగా నిరూపిస్తే అందుకి ఉదాహరణ బలాన్ని ఇస్తుంది. అప్పుడు తమిళంలోని మిదళ్ అన్న రూపానికి, తెలుగులోని "మెదురు" అన్న రూపానికీ నిశ్చితమైన సంబంధం ఏర్పడుతుంది. ద్రావిడభాషలలో ఈ పదపరిణామం ఇలా ఉంది.

తమిళం	కోలామీ	కన్నడ	గోండీ
విదట్	మెండ్ల	మిదుళ్	మెదుర్
		మెదుళ్	
		మిదుడు	
		మెదడు	

డిఇడి 4153

8. లేదా, తెలుగులోని "మెదురు" అన్న పదం గోండీలోని "మెదుర్" నుండి [illegible] (Loan word) వచ్చి[illegible] ఈ రూపాన్ని [illegible]డానికి వీలున్నది.

9. వర్ణాంశాల మార్పు

వర్ణాంశమంటే, మహాప్రాణత్వం, దీర్ఘత, హ్రస్వతవంటి అంశాలు. ఇందులో ముఖ్యంగా మహాప్రాణాన్ని గురించే ఇక్కడ వివరిస్తున్నాను.

ఇది తెలుగు భాషకు సహజలక్షణం కాదు. కాని సంస్కృతభాషా ప్రాబల్యం వల్ల తెలుగు ఆ లక్షణాన్ని కొంతవరకూ తనలో జీర్ణం చేసుకున్నది. దాన్ని అంగీకరించి, తన విధానము (System) లో ఒకటిగా నిలుపుకోవడానికి ప్రయత్నం చేసింది. ఆ ఫలితమే మనం, రథం, ఘంట, మధ్య, బుద్ధి, ఫలం, భర్త, వంటి సంస్కృత పదాలను [illegible] ఉచ్చరింపగలగడం. కాని తర్వాత, ఉర్దూ, పార్సీ, మరాఠీ మొదలైన భాషలనుండి తెలుగులోకి మాటలు చేరినప్పుడు, చిత్రంగా తెలుగు చాలావరకు స్వీకరించ

నిరాకరించింది. అనగా దాన్ని జార్చి, [illegible]వరకూ పదాలను వైకృతాలుగా మాత్రమే గ్రహించింది - ఈ అంశం నిర్ధారించడానికే ఇక్కడ ఉదాహరణాలను [illegible]న్నాను.

1 ఖ-	క-	ఖాయిదా	కాయిదా
ఖ-	-క-	జమఖాణం	జమకాణం
2. ఘ-	గ-	ఘడోంచీ	గడోంచీ

(నోటు :- ఇదే మార్పు సంస్కృతపదం "ఘటం" పట్ల రాలేదు-పామరుడు, కూడా దాన్ని [illegible], ఉచ్చరిస్తున్నాడేగాని, ఆ లక్షణాన్ని జారవిడవడం లేదు.

ఉదా. "అ దుత్త [illegible] "
"ఈ ఘటం ఇట్లా వెళ్ళవారి పోవాల్సిందే"-)

3. -భ-	చ-	బిధాణా	బిదాణా
4. ధ-	ద-	ధోకా	దోకా
5. -ఫ-	-ప-	ఉల్ఫా	ఉలపా
6. -భ-	బ	భరోసా	బరోసా

4. వర్ణాంశవ్యత్యయం :

ఇక్కడ వర్ణాంశంలో కేవలం మార్పుకాక, ప్రత్యయం ప్రధానంగా కనిపిస్తుంది. అనగా ఒక పదంలోని ఒకవర్ణంలోని అంశం, పక్క వర్ణంలోని మరో అంశంతో మార్పిడిని చెం[illegible] ఇది సాధారణంగా వైకృతాలుగా వచ్చిన [illegible]లోనే కనిపిస్తున్నది. దీర్ఘ హ్రస్వాల మధ్యా మహాప్రాణ, అల్పప్రాణాలమధ్యా ఈ మార్పిడి గోచరిస్తున్నది.

ఉదా. -చురీ	చూరి
జగా	జాగ
సందూక్	సందుకా

ధిమాక్	దీమకు
బాధ	భాద

ఈ నాలుగు [illegible] జానపదభాషలో నేను గమనించిన ధ్వనులమార్పును, సంపూర్ణంగా వెల్లడి చేయగలుగుతున్నా [illegible] ఈ మార్పును ఓ పరిణామక్రమంలో అమర్చి వాటిని సుస్పష్టంగా, నిశ్చితంగా నిర్ణయించడానికి వీలుంది- ఈ క్రింది ఉదాహరణలు [illegible]

1. వర్ణసమీకరణం (Assimilation)

కంబడి	కమ్మడ
మంచె	మచ్చె
వర్తి	వద్ది

2. వర్ణవ్యత్యయం ([illegible])

బర్రు	బర్లు
చర్నకోల	చంద్రకోల
గుండెబిగులు	గుండెబిలుగు
పగలజీరు	పలగజీరు

3. అక్షరలోపము ([illegible])

ఎలవ	ఎల్వ
జులుము	జుల్మి
కొపిర	గొబ్బ్రి
ఎముక	ఎంక

4. లోప దీర్ఘత ([illegible])

గ్రహణము	గ్రాణం
పెండ	పేడ
వెంప	వేప
మొహిరీలు	మోరీలు

5. దీర్ఘ లోపము (Loss of length)

దూడ	దుడ్డె
తోవ	తొవ్వ
తీనె	తిన్నె
సోరలు	సొర్రలు

6. వర్ణనాశము (Heplology)

జోగుకోల	జోకోల
తోడెమంత	తోమంత
ఎదురు రొమ్ము	ఎరురొమ్ము
పోక చెక్క	పోచెక్క

7. స్వరభక్తి (Anaptyxis)

ఉల్పా	ఉలపా
ఫర్మానా	పరమానా
ప్రదక్షిణ	పరదక్షణ

ఇవన్నీ శాస్త్ర సమ్మతాలైన ధ్వని పరిణామ క్రమాలు.

2. కొత్త మాటల్ని కల్పించుకోవడం.

ఈ విషయంలో జానపదుడు తన పాత్రను జయ ప్రదంగా నిర్వహిస్తూనే ఉంటాడు. ఈ పద కల్పనా కార్యక్రమం రెండు మూడు పద్ధతులలో జరగడానికి వీలుంది. అందులో మొదటిది.

1. పదారోపం (Meta analysis) - ఈ మార్పు ఏర్పడడానికి ముఖ్యకారణం 'సామ్యం'. ఒక పదానికో స్థిరరూపం ఉన్నా ప్రయోక్తకు తెలిసిన ఇతర పదాల సామ్యం వల్ల ఆ పదంలో ఇతర పరభాగాలు చొప్పింపబడడమే పదారోపం. ఇటువంటి మార్పు నాగరికుల భాషలో కన్నా జానపదుల భాషలోనే ఎక్కువ.

ఉదా. : ఉల్పాలు ఉలపావులు, ఉ...

ఇక్కడ ప్రయోక్తకు తెలిసిన "పాయలు" "పావులు" అనే ఇతర పదాలు, సామ్యం వల్ల "ఉలపా" లో చోటు చేసుకుని, పై పదాలు ఏర్పడడానికి కారణమైనాయి. ఆటువంటి వాటికి మరికొన్ని ఉదాహరణలు :

చింతామణి	ఇంతామణి
సురాపానం	సూర్యపానకం
ముక్కాలిపీట	మొక్కల పీట
స్వాతివాన	సాటివాన

2. పదభ్రంశం (Contamination) ప్రయోక్తకు పరిచితి ఉన్న రెండు పదాలలోని రెండు భాగాలు కలిసి మరో కొత్తపదం ఏర్పడడం ఉదా. ముస్తాబు, ముస్తీదు-అనే రెండు పదాలూ ఉర్దూలో అలంకరణ అనే అర్థంలో ఉన్నయ్. ఈ రెంటినీ కలగలిపి "ముస్తాదు" అనే మరోకొత్త పదం తయారు చేసికోడానికి ప్రయోక్తకు వీలుచిక్కింది ఇదే పదభ్రంశం.

3 నాగరీకరణం (Hyper S- -ardization)

జానపదుడు తనభాషలో కొన్ని పదాలు మరీ ఆనాగరికంగా ఉన్నాయేమో అన్నస్పృహను పొందినప్పుడు, వాటిని దిద్దాలన్న కాంక్షతో కొన్ని కొత్తరూపాలను నిర్మిస్తుంటాడు.

— అతడు నాగరకభాషా లక్ . గుర్తించే అంశాలు కొన్ని ఉన్నయ్. అవి :

1. మహా్ప్రా త్వ..
2. పు ~ -గే, అచ్చుకు బదులు "వ" కారం
3. పదాదియందో, సమానమైతే ఉత్తరపదం మొదటనో, సంయుక్తాక్షరాలు చేర్చడం.

ఈ లక్షణాలు జొనిపితే, తనభాష నాగరక భాషగా మారుతుందన్న ప్రయోక్త అభిప్రాయమే కొన్ని కొత్త పదాల నిర్మాణానికి కారణం అవుతున్నది

మహాప్రాణత్వం	-స్నానము	స్థానం
		థాణం
	తాళి	స్థాళి

సంయుక్తాక్షరత - గంధతరులు గ్రంధస్తరులు

తంలళి	స్తంలళి
తాంబాళము	స్థాంబాళము
స్నానపానాలు	స్తాన ప్రాణాలు.

వకారం జొనపడం :

ఎముకలు	ఎంకలు	వెంకలు
ఇస్తనని	విస్తనని	
ఎంగిలి	వెంగిలి	
ఎగతాళి	వెగతాళి	
ఎక్కిరింత	వెక్కిరింత	
ఎన్ను	వెన్ను	

జానపద భాషలో ఈ మార్పు మాట అలా ఉంచి, నాగరకులు కూడా ఈ పద్ధతి వల్ల ''వెక్కిరింత'' "వెన్ను" వంటి పదాలను అంగీకరించక తప్పలేదు.

4. పద్యకల్పన (Innovation)

జానపదుడు తన ఊహకు పదును పెట్టి కొన్ని పదాలను నందర్భాను సారంగా, అర్థగర్భితంగా, నిర్మించుకోవడం కూడా ఈ భాషలో కనిపిస్తుంది. ఇటువంటి నిర్మాణంవల్లనే భాష భావనం పుష్టం కాగలుగుతున్నది. ఈ తరగతికి చెందిన పదాలు జానపదభాషలో కొల్లలు.

ఉదా. సంకసాటు - చిన్నపిల్ల (సంతానం)
తొమ్మ చిప్పలు Brasseries

వేల్పులోరు - పూజారి
పరయింటి దీపం - ఆడపిల్ల
పదస్త్రళం చేయు - ఇతరస్థలమున భుజించు
ముంద్రగాసం - మనోవర్తి
ఋణము విప్పు - పెండ్లిచేయు
మనుసాల Living room
ధర్మ బల్ల witness box
ఇల్లు చేసుకొను - పెండ్లియాడు

ఇటువంటివి ఎన్నైనా చూపించవచ్చును.

ఇంతేకాక నగలు, చీరెలు, అవికలు, ధాన్య విశేషాలు, పశువులు ఇవన్నీ జానపదుని కల్పనావైభవం చేత తీరుతీరుగా క్రొత్త క్రొత్త పేర్లతో మనోహరంగా ధ్వనిస్తాయి.

ఇట్లా ఎన్నోరకాలుగా జానపదుని భాష సుసంపన్నం కాగలిగింది. కాని ఇక్కడ లభించే ఎన్నో పదాలకు సమగ్రపరిశీలనవల్ల, సందర్భానుసారంగా ఓపికతో, శ్రద్ధతో అర్థనిర్ణయం చెయ్యడానికి పూనుకోవాలి, కేవలం మనకు ఈనాడున్న నిఘంటువుల సహాయాన, అర్థాన్ని కిట్టించడానికి పూనుకోవడం, భాషకు మనం చేసే పెద్ద నేరమే అవుతుంది.

అక్షరార్చన 1972

సాంఘికచరిత్ర - ఆచారవ్యవహారాలు

తాను పుట్టిన దగ్గరనుండి ఈ క్షణంవరకూ వస్తున్న పరిణామంతో కూడిన సం[illegible]క్క చరిత్రే సాంఘికచరిత్ర. సంఘం అంటే కేవలం మనుష్య సమాహారం అని చెప్పడానికి వీలుకాదు. ఒక సంతలోనో, సినిమాలోనో, ఒక సభలోనో తాత్కాలికంగా చేరి మళ్ళీ ఒకరినొకరు కాకుండా విడిపోయే మనుష్యుల సమూహం సంఘం అని పిలిపించుకోదు. ఒకరికొకరు పరస్పరం సహాయం చేసుకోవాలనీ, తోడుగా జీవితం నడపాలనీ, ఒకరివల్ల మరొకరు సుఖసంపాదనం చేయాలనీ నిర్ణ[illegible] నివసించే సమూహమే సంఘం. ఈ దృష్టితో జీవించే వ్యక్తులు తమచుట్టూ స్వేచ్ఛావలయాన్ని నిర్మిం[illegible]రు. ఈ వలయం, ఆనాటి మతం, రాజకీయ మానవ జీవిత విధానం మొదలయిన విషయాలవలన ఏర్పడేవలయం. వాళ్ళు ఏ సగ్గి[illegible]సు ఈ వలయపు పరిధినిదాటి బయటకు రావడానికి ఇచ్ఛగించరు తాము ఆ వలయంలో పరస్పరం సహకారాపేక్షతో ఒకటిగా కూడి మళ్ళీ తమలో తాము బలమైన వ్యక్తిత్వ నిర్మాణం చేసుకుని జీవిస్తుంటారు. [illegible] ఒక సంఘం యొక్క అలవాట్లు, ఆచారాలు నియతాలై ఒక నిర్దీతపద్ధతిలో క్రమ పరిణామం చెందుతూ కనిపి[illegible]యి.

ఆదిమ [illegible] ఇట్లా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎప్పుడు [illegible] అని ప్రశ్నించుకుంటే లభించేసమాచారం కుతూహలజనకంగా ఉంటుంది. అతడు సంస్కృతి పథంలో పయనించిన ప్రస్థానాన్ని మూడు దశలుగా విభజించడానికి వీలుంది. అందులో మొదటిది ఆటవికత (Savagery) రెండవది [illegible]తం (Barbarism) మూడవది నాగరకత (Civilization).

ఆటవికత . అడవులలో, గుహలలో, చెట్లమీదా నివసించే ఆనాటి మానవుడు క్రూర మృగాలతో ఘోరయుద్ధాలు చేసేవాడు. పండ్లూ

దుంపలూ ఆకులూ వేళ్ళూ తినే వాడు. తాను చంపిన మృగ మాంసాన్ని తనకు ఆహారంగా అమర్చుకునేవాడు. సీతు బాధ శరీరానికి సోకకుండా సహజంగానే శరీరమంతా రోమకవచం ఉండేది, అప్పుడప్పుడే మాట్లాడడం, మాటల ద్వారా భావవ్యక్తీకరణ చెయ్యడం అనే ప్రక్రియా, దీనికి మౌలిక కారణమైన వివేచనాశక్తీ మనుష్యుణ్ణి అతని చుట్టూ పెరుగుతున్న జంతు ప్రపంచాన్నుండి వేరుచేయసాగింది. ఈరకమైన స్థితిలో తొలి మనిషి కొన్ని వేల యేండ్లు ఉన్నట్లు నృశాస్త్రవేత్తలు చెప్తుంటారు. ప్రస్తుతం ఆటువంటి వాళ్ళు ఎక్కడోకాని లేరు. వాళ్ళకు సంఘమూ, నియమాలు, వాటికికట్టుబడి ఉండడం తెలీదు. వాళ్ళు గుంపులు కట్టి తిరిగినా అవి కేవలం జంతువులు కట్టిన గుంపుల్లాంటివి, అనగా అవిమనుష్య సమూహాలే కాని సంఘాలు కావు. అయితే ముందు ముందు ఏర్పడబోయే సంఘ స్వరూపం లీలగా, బీజ ప్రాయంగా ఆ గుంపుల్లో అంతర్నిహితంగా ఉన్నదని చెప్పకుండా ఉండ లేము. ఒక స్త్రీలగుంపు ఒక నాయకుడికే చెందాలనీ, ఒక గుంపులో మనుష్య లంతా కలిసి సంపాదించిన మృగాలు ముందుగా నాయకుడికే నివేదింప బడా లనీ నిర్ణ[illegible] ఒక రకమైన సాంఘికాచారంగానే పరిగణింప బడ డానికి వీలుంది. అయితే ఈ కట్టడి నాయకుడి బలం వలన కలిగే భయంతో ఎర్పడ్డదేగాని, పరస్పరావగాహన వల్ల కలిగిన ఆలోచనలతో ఏర్పడ్డది కాదు. అందువల్ల దాన్ని సంఘం అని చెప్పడానికి కుదరదు

[illegible]:- మొదటి దశనుండి ఈ దశకు మనుష్యుడు మార డానికి ముఖ్య కారణం 'నిప్పు'. సాంఘికమైన ప్రతిపత్తికే ప[illegible]ది సంస్కృతి పథంలో [illegible]డానికీ, మానవుడికి సంబంధించిన సర్వ విధాలైన పురోభివృద్ధికి మౌలిక కారణం నిప్పు. అందువల్ల దీనికి మానవ సంస్కృతి చరిత్రలో సర్వ[illegible]మైన స్థానం ఉంది. [illegible]నే అతడు సృష్టించిన దేవతలు కూడా అగ్నిముఖులు కావడం [illegible]చింది. నిప్పును వాడుకోవడంతోపాటు జలచరాల్ని ఆహారంగా గ్రహించడం కూడా అతనికి [illegible]ధించిన సంస్కృతి చరిత్రకు గట్టి పునాదుల్ని తయారుచేసిపెట్టింది.

జలచరాల్ని ఆహారంగా స్వీకరించడం నేర్చుకొన్న మనిషి, అడవులు వదిలి నదీ తీరాలనూ, సముద్రతీరాలకూ ఆశ్రయించాడు. తనకు ఎక్కువగా [illegible] ఉండే నీటి ప్రాముఖ్యాన్ని గుర్తించగలిగాడు. ఆటవిక జీవనాన్నుండి వ్యావసాయిక జీవనంవైపు తన పురోగమనాన్ని సాగించాడు. ఆ విధంగా తీరాల వెంబడి మానవ సంఘాలు విస్తరించసాగాయి. సింధు, నైలు, యూఫ్రటీస్, టైగ్రిస్ నదీ తీరాల వంటివి నాగరకతకు [illegible] ఆటవిక దశలో, బలిష్టమైన జంతువుల్ని గుదియలతో మోది [illegible]. అదే మనిషి రెండవ దశలో కొంత చాలీశ్యాన్నీ లక్ష్యశుద్ధినీ పెంచుకుని దూరంగా ఉన్న జంతువును చంపడానికి విల్లంబుల్ని సృష్టించుకోగలిగాడు. ఈ స్థితిలో [illegible] మూడవదశ అయిన నాగరికత. ఈ దశలోనే [illegible] భావాన్ని సాహిత్యంగానూ, పలుకును సంగీతంగానూ, గీతను చిత్రలేఖనంగానూ, శరీరశ్రమను [illegible]ప్రదికాలుగానూ మలచడం నేర్చుకున్నారు ఇవే కళల[illegible]న్నాయి. ఈ కళలు ఎప్పటికప్పుడు సమకాలిక సంఘ పరిస్థితుల్ని [illegible] వాటిమీద వ్యాఖ్యానాలు చేస్తూ, అవసరమయితే వాటిని సరిదిద్దుతూ ఉండడంచేత, ఇవి మానవుడికి మహత్తర సందేశ హారిణులు [illegible]గలిగాయి. ఈ దశలోనే, మట్టినీ రాతినీ మాత్రమే ఎరిగిన [illegible] లోహాలని గుర్తించి, ఆయుధాలు, పాత్రలు, అలంకార విశేషాలు తయారు చేసుకోవడం నేర్చుకున్నాడు. తాను తయారు చేసిన సాహిత్యంలో తనకు లొంగని సృష్టి రహస్యాలకు, ప్రకృతినో మరొక శక్తినో అధినేతగా చేసి ఆ శక్తి చుట్టూ ఊహల్ని అల్లి తొలి మతానికి రూపకల్పనం చేసుకోగలిగాడు. ఈ స్థితిలో పుట్టినదే తొలి సంఘం, ఆ సంఘానికి చెందిన న్యాయాల్నూ, ఆ సంఘాన్ని నిర్వచించి చెప్పే ఆచార వ్యవహారాలున్నూ.

సంఘంలో ప్రముఖంగా కనిపించే అంశం స్త్రీ పురుషుల మధ్య నెలకొనే సంబంధం. ఈ అంశం చుట్టూ అనాదినుండీ ఎన్నో ఆచారాలు అల్లుకునిపోయి [illegible]. ప్రాచీన మానవుడికి మూడవదశలో

సాంఘిక వ్యవస్థతో పాటు కుటుంబ వ్యవస్థ కూడా ఏర్పడ్డదని చెప్పవచ్చు, గుంపులో ఉన్న ఒక స్త్రీఆ గుంపుకు చెందిన పురుషులందరి సొత్తు అనీ, అదే విధంగా పురుషుడు కూడా స్త్రీ లందరిసొత్తు అనీ నిర్ణయించే ఆచారం అతి ప్రాథమికమైన ఆచారం ఇది నిజానికి ఆటవికదశలో ఏర్పడిన ఆచార మయినా దీని ప్రభావం మనిషి మోటుతనపు దశను దాటి నాగరకదశలో అడుగుపెట్టిననాడు కూడా అతని జీవితంలో కనిపిస్తూనే ఉంది. అందుకు తార్కాణంగా ప్రాచీన [illegible]యిన రామాయణ భారతాల్లో ఎన్నో పాత్రల్ని చూపించవచ్చు. ఒక పురుషుడుకి ఒక స్త్రీ, ఒక స్త్రీకి ఒకే పురుషుడు అనే సాంఘిక నియమం కట్టుదిట్టంగా అచరించబడడానికి ముందు ఒక స్త్రీకి ఎందరో పురుషులు, ఒక పురుషునికీ ఎందరో స్త్రీలు అనే ద్రవ స్థితిలో ఉన్న కుటుంబ వ్యవస్థ ఉండి ఉండాలి. అనాటి సాంఘిక న్యాయం అదే. అనగా ఇప్పటి కుటు[illegible]టి కుటుంబం ఏర్పడక ముందు వాడుకలో ఉన్న ఆచార వ్యవహారాలవి. వీటివలన అనాటి సంఘ స్వరూపం, తన్మూలంగా కుటుంబ జీవన పద్ధతి చక్కగా మనకు విదితం కాగలవు. భారతంలో ద్రౌపది పాత్ర, ఉద్దాలకుని భార్య పాత్ర, మాధవి పాత్ర, [illegible]లో తారపాత్ర ఈ ఆచారానికి చక్కని తార్కాణాలు.

రా[illegible]లో దశరథునికి మూడువందల పైచిలుకు భార్యలు. భారతంలో ధృతరాష్ట్రుడు కూడా [illegible]కుడే. అన్న భార్య మమతను తమ్ముడు బృహస్పతి అర్థించి బలాత్కరించి పొందగలిగాడు. ఇవన్నీ సాంఘిక న్యాయాలు. ఇప్పటి క[illegible]టి కుటుంబం ఏర్పడకముందు నెలకొని ఉన్న సాంఘికాచారం

ఇట్లా సంఘ వ్యవస్థ పటిష్టంకాని తొలికాలం అన్నతమ్ముడూ అప్పచెల్లెలూ, భార్యాభర్తలుగా ఉండడం తప్పుకాదు. మనకు పురాణాల్లో కనిపించే యమ యమీ వివాహ కథవంటి దిందుకు తార్కాణము. బైబిలు లోని ఆదామ్ అవ్వలు తోబుట్టువులు. గ్రీకు గాథలలో ఇటువంటికథలు లెక్కలేనన్ని.

ఒక వ్యక్తికి, చుట్టూవున్న బంధువులతో ఎన్నో రకాల బంధుత్వాలు కల్పించవచ్చు. మొదటి దశలో, ఒక వ్యక్తి అన్నలు, తమ్ములు, పినతండ్రి, పెదతండ్రి కొడుకులు, మేనత్త మేనమామల కొడుకులు అందరూ ఒక తరం వారవ్వ కారణం చేత వీరందరూ అన్నదమ్ములుగా భావింపబడే వారు. అదే విధంగా, అక్కలు చెల్లెళ్ళు పినతండ్రి పెదతండ్రి కూతుళ్ళు మేనత్త మేనమామ కూతుళ్ళు అప్పచెల్లెళ్ళుగా భావింపబడేవారు. వీరందరూ రక్త సంబంధం (   ) కలవారు కావడం చేత, పరస్పర వివాహ యోగ్యులుగా ఆమోదింపబడేవారు. అనగా రక్త సంబంధం కలిగిన స్త్రీ పురుషులైన ఒక తరానికి చెందిన వారైతే వారు వివాహ మాడవచ్చు. ఈ సాంఘిక న్యాయం మనకు ఎబ్బెట్టుగా కన్పించ వచ్చు. కాని ఇది ఒకనాటి ఆచారం. దీని నుండి ఉద్భవించి మనకు ఆమోద యోగ్యంగా కనిపించేదే, మనం గౌరవిస్తున్న మేనరికం. మేనరికంలోనే మనం ఒక తరానికి చెందిన అప్ప చెల్లెళ్ళ బిడ్డలతో అన్నదముల బిడ్డలను వివాహ యోగ్యులుగా అంగీకరిస్తున్నాము. కాని అన్నదమ్ముల బిడ్డల మధ్యా, అలాగే అప్పచెల్లెళ్ళ బిడ్డల మధ్యా ఈ సంబంధాన్ని ఊహించనైనాలేము. అదిమహాపాపంఅనగాఅతిప్రాచీనాచారంలోఒకభాగంఈనాటిఒకసంఘంలో అంగీకారయోగ్యమైన ఆచారంగా మారింది. ఇక్కడ ఒక నంఘం అని ప్రత్యేకించడానికి కారణం ఉంది, ఇదే ప్రాచీనాచారం నుండి సెమెటిక్ జాతులలో అన్నదమ్ముల బిడ్డల మధ్య వివాహం అంగీకారయోగ్యం. అలాగే అప్పచెల్లెళ్ళ బిడ్డల మధ్య కూడా కాని మనకు అంగీకారమైన మేనరికం, వాళ్ళకు చాలా తప్పు. ఆ సంఘంలో ఆచారం మన సాంఘికాచారం కంటే భిన్నంగా ఉంది, అయినా రెండూ ఒక ప్రాచీన సాంఘికాచారం యొక్క రెండు భాగాలుగా మనం సులువుగా గుర్తింపవచ్చును.

రానురాను ప్రాచీన సాంఘిక వ్యవస్థలో చాలా మార్పులు రావడం కనిపిస్తుంది. అప్ప చెల్లెలూ అన్నదమ్ముడూ ఒకే బిడ్డకు తల్లి దండ్రులు కావడానికి వీలులేదనే నిర్ణయం వచ్చింది. అంతేకాక రక్తసంబంధం కలవారు

లేదా ఒకే గోత్రం కలవారు పరస్పర వి[illegible]గ్యులు కారన్న నియమం పటిష్ఠం కావొచ్చింది. ఈనాటికి ఉత్తర ప్[illegible]లో మేనరికం దూష్యం రక్తసంబంధం కలిగిన వివాహాలు [illegible] కావు మనలో కూడా సగోత్ర వివాహాలు కానీ, ఒకే యింటి పేరు కలవారి మధ్య వివాహాలు కానీ దూష్యాలు.

ఇట్లా, ఈనాటి సాంఘిక వ్యవస్థలో స్థిరపడ్డ కొన్ని ఆచారాలు ప్రాచీన కాలంలోని ఏ సాంఘిక న్యాయాన్ని బట్టి రూపు చెందాయో వివరించవచ్చు అనగా ఇప్పటి ఆచారాలను ఆధారంగా గ్రహించి ఒకప్పటి సాంఘిక చరిత్రను నిర్మించడానికి వీలున్నది అనడం నిర్వివాదాంశం.

ఇట్లా, మన సంఘంలో నేడు పాతుకు పోయిన రకరకాల ఆచారాలను నిశితంగా పరిశీలిస్తే, ప్రాచీన మానవ స[illegible] విధానాన్ని రూపొందించవచ్చు. ఈనాడు, అర్థమెరుగకుండ, మూఢంగా మనం పాటించే ఎన్నో [illegible] వెనక ప్రాచీన చరిత్ర నిక్షిప్తమై ఉంది. ఈనాటి మత-సంబంధి ఆచారాలలో కొన్ని

(1) ముడుపు కట్టడం; తలనీలాలివ్వడం

(2) దేవి ముందు నిమ్మకాయ కోయడం గృహప్రవేశ సమయాన ఇంటి వాకిట గుమ్మడికాయను పగలగొట్టడం.

(3) ప్రసూతి గృహం ముందు వాకిలికి చెప్పులు, ఉల్లిపాయలు, కలబంద మట్టలు మొదలైనవి ఉంచడం.

(4) చిన్న పిల్లలకు తాయెతులు, రక్షరేఖలు కట్టడం దిష్టితియ్యడం

(5) వివాహ సమయంలో పెండ్లి కూతురి నడుముకు తాడు బిగించడం – గళ సూత్రధారణ, క్రిష్టియనులలో వివాహ చిహ్నంగా ఉంగరం ధరించడం, గాంధర్వ వివాహమైతే మాలికాధారణ.

(6) వ్యక్తి [illegible]ప్పుడు ఖననం చే[illegible]స్తే, శవాన్ని తొర్లగిలవేసి మన్ను కప్పడం, ఇంట్లో మరణిస్తే ముహూర్తం మంచిది కానప్పుడు, గోడ పగలగొట్టి ఆ వివరం నుండి శవాన్ని తీసుకుపోవడం ఇల్లుపాడు పెట్టడం, మూడవ రోజున పాలు పోయడం; ఇంకా అప్పుడు పాటించే రకరకాల శ్రాద్ధ క్రియలు

(7) ఎన్నో శకునాలను పాటించడం. పాలపిట్ట పలికితే శుభం. పైడికంటి జంటకూస్తే శుభం. నక్క కుడినుండి యెడమకు పోతే శుభం. అందుకు వ్యతిరేకిస్తే అశుభం పాము అడ్డమైనా పిల్లి ఎదురు వచ్చినా అశుభం. బల్లి పలికితే శుభం బల్లి శరీరాంగాల మీద పడితే ఎన్నో [illegible].

ఇటువంటి ఆచారాలు ఎన్నిటికో వివరణలను వెతికి కనుక్కోవడం ద్వారా, ప్రాచీన సంఘస్వరూపాన్ని వివిధ కోణాలలో నిర్మించడానికి వీలున్నది.

మతమన్నది మనుష్యుని ఊహలనుండి రూపుదిద్దిప్రత్యేకంగా విశిష్టంగా ఏర్పడుతున్న తొలికాలాన, ఆ మత స్వరూపం ఆసక్తిదాయకంగా ఉండేది. కేవలం తన ఊహకు అందని ప్రకృతి శక్తులు విజృంభణ తన కళ్ళ ముందు జరిగే జనన మరణాలు తొలి మనిషిని ఆలోచనా ధీయుక్తి చేసి మత సృష్టికి కారణాలు కాగలిగాయి. అప్పుడు అతని ఊహల్లో జనించిందే అతీత మానవశక్తి. ఈ అతీత శక్తికి మరణించిన ఆత్మకూ ఆ లంకె పెట్టి ఆ ఆత్మే అద్భుతశక్తిగా భావించి దాన్ని ఆరాధించడం మొదలు పెట్టాడు. [illegible], ఆ దశే మానవమత ప్రస్థానంలో ఆత్మారాధన దశ. ఈ దశలో ఆత్మ తనకు చెరుపు చేస్తుందనీ, బ్రతికి ఉన్న వాళ్ళను తన వైపుకు ఆకర్షించు[illegible]నీ, మనుష్యుడు భయపడి ఆ భయోద్వేగంతోనే ఆత్మారాధన (Animistic worship) ప్రారంభించాడు. ఈ ఆత్మకు

ప్రత్యేక రూపం లేదు. చెట్లనూ పుట్టలనూ ఇది ఆశ్రయంగా ఉంటుంది. ఒకప్పుడు పక్షిగానో పాముగానో పురుగుగానో ఉండవచ్చు. ఈనాటికీ మనం వేపచెట్టుకూ రావిచెట్టుకూ ప్రదక్షిణాలుచెయ్యడం, పుట్టలోపాలు పొయ్యడం, ఈ దశావశేషాలే. అప్పుడే జనించిన ప్రాణిని ఈ రకమైన ఆత్మశక్తి ఆకర్షించడానికి ప్రయత్నిస్తుందనీ వీలయితే ఈ లోకంలో ఉంచకుండా, చంపి ఆ ఆత్మను తనతో తీసుకుపోతుందనీ భయం అప్పటి మనిషి మనస్సులో జనించడం సహజం. అందువల్ల పురిటీ ఇంటిలోపలికి ఏ శక్తి ప్రవేశించడానికి వీలులేని విధంగా, వాకిట ముళ్ళకంప పాత చెప్పులు, ఊదర, మొదలైనవన్నీ ఉంచి పరిరక్షించే ఆచారం ఉత్పన్నమైంది, ఆ శక్తి పురుగు రూపంలో రావచ్చుననే కథ ఎన్నెమ్మ కథగా ప్రచారమైంది. అంతటితో తృప్తిలేక, దీనికి బాలగ్రహంగా స్థానం కల్పింపబడి, పురాణ కథల్లో సప్త మాతృకలలో అభేదం సాధించబడ్డాగి ఇటువంటి శక్తుల్ని లొంగదీసుకునే రజ్జు తంత్ర (Chord magic) ఒకటి వాడుకలోకి వచ్చింది. పిల్లలకు తాయెత్తులు కట్టడం, ఒక పచ్చని దారు కట్టి, దాన్ని విప్పి వంటిమీద దిగదుడిచి పచ్చని చెట్లు మీద వెయ్యడం మొదలైన ఇప్పటి ఆచారాలన్నీ ఒకనాటి సంఘంలో ఉన్న ఈ రజ్జు తంత్ర ప్రాధాన్యం వల్ల ఏర్పడినవే జబ్బుగా ఉన్న వాళ్ల శరీరాలనుండి రోగాలను తరమి వెయ్యడానికీ, ఒక వ్యక్తిని మరో వ్యక్తికి లోబడేట్లు చెయ్యడానికీ ఈ రజ్జు తంత్ర ఉపయోగింపబడేది. (Chord magic) -పెళ్ళిళ్ళలో ఇప్పటికీ కనిపించే, మంగళసూత్రం కట్టడంలో ఈ రజ్జు తంత్రమే ఉంది ఇదే కొన్ని చోట్ల పెళ్ళికూతురి నడుముకు బంధించేదారుగానూ, మరికొన్ని చోట్ల మాలికగానూ లేదా ఉంగరంగానూ కనిపిస్తుంది. మౌలికంగా ఇందులో నిక్షిప్తమైనది. స్త్రీని పురుషుడికి లొంగేటట్లుగా చేసే రజ్జు తంత్రమే. ఆత్మారాధన దశలోనే, ఆత్మశక్తిని అదుపులో ఉంచుకోవడానికి, మంత్ర కలాపం,తాంత్రికపద్ధతి (magic sorcery) ఏర్పడ్డది. ఆత్మలను, ఆకర్షింగడం, ప్రీతుల్ని చెయ్యడం, శక్తిని తగ్గించడం. దూరంగా తరిమి కొట్టడం వంటి వన్నీ ఈ తాంత్రిక పద్ధతివల్ల

సాధ్యమైనాయి అంటే అప్పటికే రెండు రకాలుగా విభజింపబడ్డాయి. అందులో మొదటిది, తమకు మేలుచేసే తమపూర్వీకుల ఆత్మలు. రెండవది కీడుచేసే పిశాచ ప్రాయాలైన ఆత్మలు. ఈ రెండవది ఆత్మారాధన దశలో నుండి [illegible] పిశాచ రూపకల్పన (Demon cult) వీటిని అదుపులో ఉంచుకోవడానికి మంత్ర చర్య తాంత్రికత అవసరం కావలసివచ్చింది. వాటి అవశేషాలే ఈనాటికీ ఉన్న [illegible] విభూతి, రక్షరేకలు మొదలైన ఆచార విశేషాలు.

ఆత్మారాధన దశలోనే, ఒక వ్యక్తి మరణించగానే ఆ శరీరం నుండి బయటికి పోయిన ఆత్మ తిరిగి తిరగీ, తన పాత ఇంటికి రావాలని [illegible]దనీ, తన వాళ్ళతో సంబంధాలుంచుకుని వాళ్ళకు ఇబ్బంది కలిగిస్తుందనీ ఆనాటి మానవుడు నమ్మాడు. అటువంటిది జరగకుండా కట్టుదిట్టాలు చేసుకునేవారు శవాన్ని రుద్రభూమికి తీసుకు వెళ్లే దారిలో ఏడు చోట్ల దింపడం వల్ల, ఆ ప్రేతం, ఈ ఏడుచోట్లవల్ల పరాకుపడి తనతొలి నివాస్థానాన్ని కనుక్కో లేకపోయే ప్రమాదం ఉంది ఖననం చేసేటప్పుడు, శవాన్ని బోర్లా ఉంచడంవల్ల, ఆత్మ పైకి వచ్చే [illegible] పోతుంది. ఇల్లుపాడు [illegible], గోడలకు వివరాలు చేసి శవాన్ని తీసుకుపోవడంవల్లా, ఇంటిని ఆ ప్రేతం కనుక్కునే వీలులేకుండా పోతుంది. ఈ విధంగా, ఈనాడు మనం పాటించే ఆచారాల వెనక ఒకనాటి మతపరమైన సాంఘిక చరిత్ర అవగతమౌతున్నది.

ఇక మనం పాటించే శకునాలను పరిశీలిస్తే అవి చాలా వరకు పిల్లి, పాము, బల్లి, నక్క, పాల, గూల మొదలైన తిర్యక్కుల గమనం, మీదా [illegible] ఆధారపడి క[illegible]. ప్రాచీన మానవ సంఘ చరిత్రలో, [illegible] ప్రాధాన్యమిస్తూ, వాటిని కులదైవాలుగా పూజించిన ప్రస్థానం ఒకటి ఉంది. ఆ జంతువులు వంశమ[illegible], విస్తర కారకాలున్నూ అయిన [illegible]. ఆ జంతువులో ఆ వంశాల మూల శక్తి నిహి

తమై [illegible] ప్రాగ్[illegible] నమ్మేవాడు-అందువల్ల వాటిని పూజించ డం, వాటి పరంగా తనకు తానుకొన్ని అంశాలు విధించుకోవడం చేసే వాడు. అటువంటి అంశాలూ [illegible] కల్పించినవే ఈ శకునాలుగా నిర్ణ యించవచ్చు. అనగా ఈ శకునాలను, వీటి వలన నేటి సంఘంలో ప్రతిష్ఠ మైన ఆచారాలను పరిశోధిస్తే, [illegible] ప్రాధాన్యం వహించిన ఒకనాటి సాంఘిక చరిత్ర అవగతం కాగలదు. ఈ రకంగా మనం ఈనాడు పాటించే మతాచారాల వెనకా, విధులవెనకా, ఎంతో ప్రాచీన సాంఘిక చరిత్ర దాగి ఉంది. దానికి సుస్పష్టమైన రూపాన్ని ఇవ్వడానికీ, అదీ, ఇదీ అని నిర్ణ యించడానికీ ఈనాటికీ మనం అనుసరిస్తున్న ఆచార వ్యవహారాలు చక్కగా తోడ్పడతాయి. నేటి ఆచారాలనుపరిశీలించి, అవి యిచ్చే సూచనలవల్ల, పొరపాట్లు రాని విధంగా, ప్రాచీన సాంఘిక చరిత్రను నిర్మించుకోవలసి వచ్చింది. అదే సమకాలికమైన సాంఘిక చరిత్రను నిర్మించవలసివస్తే, అది మన కళ్లముందే ఉన్నది కాబట్టి దాని నిర్మాణానికి, ఇంతగా శ్రమపడవల సిన పనిలేదు

ఇంత విపులమైన చర్చ అనంతరం, మనం ఈనాడు అర్థరహి తంగా భావిస్తూ కూడా, అచరించడం మానని ఎన్నో ఆచారాలవెనకా, విధులమాటున ఒకనాటి సాంఘిక స్వరూపం దాగి ఉంటుందనీ, దానికి నిశ్చితమైన రూపాన్ని ఇవ్వడానికి మనం, మన ఆచారవ్యవహారాలను ఆశ్ర యించక తప్పదనీ, నిర్ణయించవచ్చును.

— ప్రపంచ తెలుగు మహా సభల గోష్ఠి - 1976

జానపద సాహిత్య చరిత్ర

ఏ దేశచరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం? అని శ్రీశ్రీ నోట్లో సరస్వతి చిందులు తొక్కింది. ఏ దేశ చరిత్రో ఎందుకు మన ఆంధ్రదేశాన్నే చూసుకుందాం ప్రతి ఆంధ్రుడూ వెనక్కు తిరిగి చూసుకోవ టానికి మనకు [illegible]నం ఎంతో ఉంది ఆంధ్రుల కొకప్పుడు ఉజ్వల భవిష్యత్తు ఉండేది. వాళ్ళు దిగ్గంతులకు మల్లే విజృంభించి ఆసేతు శీత నగమూ ఆకట్టుకున్నారు. ఆంధ్రరాజులు గౌతమీపుత్రుడు, రుద్రమ్మ, కృష్ణరాయలు [illegible] కథల్లో మెరిశారు. ఇట్లా ఊహలు మన మస్తిష్కా లలో పరవళ్ళు త్రొక్కడం మాత్రం పరిపాటైపోయింది. అందుకే;

"పూర్వ పౌరుష మెరిగి బ్రతకాలి
కార్యశూరులు నేడు కావాలి!"

అని ఆక్రోశించేవారు ఎక్కువయినా, [illegible] దొరకడం మాత్రం సందర్భ[illegible]లేదు.

మనకు గౌతమీపుత్ర శాతకర్ణి ఎవరో, ఆయనను గూర్చిన వివ రాలేమిటో తెలుసు కృష్ణదేవరాయల జీవితకాల మేమిటో ఆయన [illegible] వాడో తెలుసు. నిజానికి పేరు ప్రతిష్టలుగన్న ప్రతివాడు కొద్దోగొప్పో, అందరికి తెలిసి ఉండడంలో ఆశ్చర్యంలేదు. కాని ఈ రాజకీయ చరిత్రల వలన ఆనాటి సామాన్య మానవుల మనస్తత్వ పరిజ్ఞానం కనపడుతుందా! జీవన విధానం గోచరిస్తుందా!

రాజుగారికి కోపం వచ్చినట్లు సామాన్యుడికి రాదు. వచ్చినా దాని ప్రకటనా, ఫలితాలూ అట్లా ఉండవు. వాళ్ళ తృప్తి వేరు. జీవిత భ్రమణం వేరు. ఇవన్నీ పేరు మోసి ప్రతిష్ఠగడించుకున్న పెదవాళ్ళ జీవి.

శాలనుండి ఎట్లా గ్రహించగలం! అక్కర లేదని కొట్టిపారవేస్తే దేశచరిత్ర తెలిసే మార్గం లేదు. తెలియకుండా మా పూర్వులు అగస్త్యులాళ్ళు ఇటు వంటివాళ్ళని కోతలు కోయలేము. సామాన్యులు ఎక్కువగా నివసించేచోట వాళ్ళ చరిత్రే దేశచరిత్ర. వాళ్ళ వ్యవహారాదికాలూ, సాంఘిక జీవిత వ్యవస్థాపనలూ, ఇవి కావాలంటే ఆస్థానకవులు వ్రాసి రాజుల కంకితం చేసిన పుస్తకాల్లో దొరకవు. ఇదివరకు ఏ కవి ఒక సామాన్యుడి జీవిత చిత్రణం చేసి, తర్వారా తన నృపతిని సంతోషపెట్టిన తార్కాణం లేదు. తమ నమ్మని పనియందు అనాదరణ అనేది మానవ స్వభావం కాబట్టే సామాన్యుల జీవిత చిత్రణ జరగలేదు. మన తెలుగుకు ఇంద్రగిరి దీ కలిగిన దుస్థితే ఇది. దేశి కవితను ఆదరించినవారు చాలా తక్కువ దేశి కవులన్న పేరు గణించుకున్న పాల్కురికి లాటి వారుకూడా మతాన్ని చేపట్టడం జరిగిందికాని సామాన్యుణ్ణి కాదు ద్విపదలో కావ్యాలు వ్రాసిన కవులకు కూడా అంత పేరు ప్రతిష్టా కలగలేదు. మనదంతా ఎరువుసొమ్ము మెఱ మెఱ.

ఆ సంస్కృతంలో ఎంతో పచ్చబంగారం ఉంది. అది తెలుగులో ప్రత్యక్షంగా మెఱవకపోయినా, కాకి బంగారమన్నా కాకపోతుందా? ఏదో ఒకటి, మాతృక అంటూ మూలాధిష్ఠితమై ఉండాలి లేకపోతే ఈ తెలుగుబిడ్డకు వన్నే వాసీ లేనేలేవు. ధైర్యం చేసి చేసి సూరన్నగారు కళాపూర్ణోదయం వ్రాస్తే, రామరాజు భూషణుడు అందుకుని కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నాలని దుయ్యబట్టడం జరిగింది.

ఇట్లా ఉండేది ఒకనాటి మన సాహిత్యస్థితి.

మెల్లమెల్లగా ఆ వ్యామోహం దిగిన గత వంద సంవత్సరాలలో సామాన్యుడి జీవిత చిత్రణ విరివిగా జరగడం తటస్థించింది లేదా పునరుద్ధరించడం జరిగింది. వాడు పడే సంఘర్షణ, నిత్య సంఘటనలతో మనస్సుకు జరిగే యుద్ధం: వాడి మనోభావ పరిశీలన విపులంగా జరిగింది.

అట్లా అక్షరాలలో పాడికోరూపు జీవితానికో నియమిత స్థితి ఏర్పడి మన కళ్ళముందు నిలువగలిగింది.

అయితే మన జానపదవాఙ్మయంలో మాత్రం చాలావరకు సామాన్యుడే ప్రముఖపాత్ర వహించినవాడు, జానపదవాఙ్మయం సాహిత్యం కాదు. వాఙ్మయ, సాహిత్య భేదాలు విభిన్నతలూ, వాటిమీద పెద్దలకు కలిగిన చర్చలూ అందరికీ తెలిసినవే.

ఈ వాఙ్మయమంతా చాలావరకు గేయవాఙ్మయం. పాటపాడే హక్కు స్వతహాగా స్త్రీలకు, పురుషులు దాన్ని గుత్తగొని సాధన చేస్తే, అ మనోహరతరాదు. వాళ్ళలోని మొరటుతనం, తెంపరితనం వాళ్ల పాటలలో [illegible] గేయానికి సహజగుణమైన సుకుమారతను నాశనం చేస్తుంది. నిజానికి ఈ వాఙ్మయమంతా గేయరూపంలో [illegible] వచన రూపంలో ఎందుకు లేదు? అనిప్రశ్నించుకుంటే సమాధానం చెప్పడం సులువు మనుష్యులలో కలిగే భావోద్వేగ్నతకు వచనం నిలవదు పద్యమో, శ్లోక గీతమో దాన్ని తనలో యిముడ్చుకుని గంభీరంగా కనపడుతూ, ఉదాత్తంగా ఉంటుంది. పాద, ప్రాస, యతి నియమాల్లో ఏదో ఒకటి ఉంది మధురార్థ శ్లోకమైంది గేయం. ఇవి లయాత్మకమైన సుందర మధుర గీతాలు. వీటిలో ఉన్నదే కవిత్వం. కవిత్వమంటే యేమిటని మళ్ళీప్రశ్నిస్తే అది తెగని ప్రశ్న. ప్రతి [illegible]కుడూ తనకు నచ్చిన ఒక్క గుణానికి ప్రాధాన్య మిచ్చుకుంటూ, కవితను ఒక్కొక్క కోకదలో నిర్వచించ గలుగుతాడు. ఇందులో ఏదీ సమగ్రంగా కవితా స్వరూప నిరూపణం చేస్తూ ఉండదు. కాబట్టి ప్రపంచంలో కవిత్వానికి నిర్వచన మివ్వాలని చెప్పిన ప్రయత్నాలన్నీ వమ్ము కాక తప్పలేదు - ఇంతకు జానపద వాఙ్మయమే కాని సాహిత్యం కాదనకున్నాం. కాబట్టి దీనికి [illegible]రికులు చెప్పే సరియైన లక్షణాలబ్బ నక్కరలేదు. కాని ఒక్కటి మాత్రం జరుగుతున్నది. ఈ వాఙ్మయం చదవటం వల్ల హృదయ స్పందనం జరుగుతున్నది. అంటే రససోఫరకత

దానిలో అంతర్గతంగా ఉండడం వల్ల అది మన హృదయాలను కరిగించ గలుగుతున్నది. తనస్ఫూర్తి భావన, ఊహాశక్తి - ఇవి జానపద వాఙ్మయానికి ఆకృతినివ్వ కలిగాయన్న విషయం మనం మననం చేసుకోవలసిన అనల్ప విషయం.

నిజానికి వాఙ్మయమంతా పారబోసుకున్న పాలు. పూర్తిగా భద్రపరచడానికి మలినం కాకుండా కాదు. పద స్ఖాలిత్యాలు కొన్ని, అర్థ సందిగ్ధతలు కొన్ని, [illegible] దృష్టిలోపహాదోషాలు మరికొన్ని. ఇన్నీ కలిసి తెల్లగా మల్లెలా కలకలలాడాల్సిన దాన్ని మసక మసకగా తయారు చేసినయి. అయితే రుచి ఎక్కడికి పోయిందని? నోటిలో ఇసక గరగర లాడినా తియ్యదనం ఎగిరిపోదుకదా!

ఈ వాఙ్మయం ఏ భాషలోనయినా అతి ప్రా[illegible] భాషకు లిపి ఏర్పడకపోయినా, నాగర వాఙ్మయం రూపు దిద్దుకోకపోయినా, జానపద వాఙ్మయం మాత్రం అక్కడ ముఖేముఖే వి[illegible]నే ఉంటుంది. దీనికి లిపితోనూ, గ్రంథస్థం కావడంతోనూ ప్రమేయం లేదు. నిత్యవ్యవహారంలో అభిప్రాయ ప్రకటనకు భాష యెంత ముఖ్యమో తొలిరోజులలో మనోగతమయిన భావావేశ ప్రకటనకు జానపద వాఙ్మయమూ అంత ముఖ్యంగానే భాసించింది. అనగా ఏ జాతిలోనయినా నాగరకత పుట్టక ముందే జానపదవాఙ్మయం జనించింది, ఈ విధంగా ఇది అగ్రజన్మ.

జానపద వాఙ్మయం జానపద విజ్ఞానం (Floklore) లో ఒక భాగం సాహిత్యమేకాక మతం రాజనీతి సాంఘికశాస్త్రం [illegible] వన్నీ ఈ విజ్ఞానంలో అంతర్భాగాలు.

మనుష్యుని కౌటుంబిక జీవనం, నిత్యాచార పద్ధతులూ, వావివరుసలూ, విధి నిషేధాలూ, జననమరణాలూ, సాంఘికశాస్త్రానికి సంబంధించినవి మనుష్యుని మేధోవికాసం, పరిణామక్రమం నృశాస్త్ర విజ్ఞానానివి. ఆదికాలంనుండీ వచ్చే ప్రభుత్వ విధాన[illegible], నాయకుడూ, వానికి

గుంపులమీద ఆధిపత్యం, రాజుకూ, మనిషికీ మధ్య నిర్ద[illegible]షంగిక సంబంధాల సామాన్య సూత్రాలూ, సుఖ లబ్ధి నిచ్చే మానవుని నైతిక జీవన పద్ధతీ, అన్నీ రాజనీతికి సంబంధించినవి. ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయ రాని విధంగా పెనవేసుకుపోయిన మత సిద్ధాంతాలు, వ్రతాలు, పూజలు, ఆచారకాండ, శకునాలు, నమ్మకాలు, మంత్రతంత్రాలు, దయ్యాలు, అభౌమ శక్తులను గురించిన ఊహల పారమ్యం ఇవన్నీ జానపద విజ్ఞానంలో భాగాలే.

ఐతే జానపదుల రాజనీతిసాంఘికన్యాయం, మతం, భాష మొదల యినవన్నీ జానపద విజ్ఞానంలో అంతర్భాగాలుగా ఉండడమేకాక జానపద వాఙ్మయంలోకూడా ప్ర[illegible]కం కనిపిస్తుంది. సంగీ[illegible] చే[illegible]లలో పరిష్కృతరూపం పొందనిసహజభాషా స్వరూపాన్నివెదికి పట్టుకోడానికి ఈ పొలమే అనువైనస్థలం. కాబట్టి ఈ సా[illegible]న్న పరిశోధనపువిలువలు చాలా హెచ్చు.

తెలుగుదేశంలో ఆదినుండీ జానపద వాఙ్మయంమీద మోజు హెచ్చే. పల్లె పట్టులలో గ్రామిక గేయాలు, తత్వాలు, భజనలు, కీర్తనలు, రోకటిపాటలు, ఆచార లంధురాలయిన గేయాలు, నిత్య జీవనంలో పలువిధా లయిన సంఘటనల్ని వివరించే పాటలు, రకరకాల కథలను వినిపించే పాటలు, ఇవన్నీ పండిత పామర మనోరంజకాలై అందరినీ కదిలించేవే. అంతేకాక ఇళ్లల్లో చిన్నపిల్లల్ని పోగేసుకుని ముసలమ్మలు చెప్పేకథలూ, రచ్చబండలదగ్గర కథాప్రవర్తకులు అభి[illegible] పాడే స్థానిక మతగాథలు, అన్నీ జనరంజకాలే. అవి అందరి యెదదల్లో ఆహ్లాదాన్ని కురిపించి, మేనికి పులకల నారు పోయించేవే. అయితే తెలుగుదేశం వీటిని విని ఆనం దించడం మాత్రమే నేర్చుకున్నది. వీటిని శాస్త్రదృష్టితో తరిచి చూచి వీటి వలన కలిగే ప్ర[illegible]న్ని అందుకోవడం నేర్చుకోలేదు. ఆ పని తెలుగు జానపద క్షేత్రంలో తొలుత చేసిన వారుకూడా పాశ్చాత్యులే. వారివల్లనే ఈనాడు [illegible] ఈ సాహిత్యంపట్ల శాస్త్రదృష్టి అచ్చిం[illegible]గంలో సందేహం లేదు.

జానపద వాఙ్మయ సేకరణకు జీవితాన్ని మీదు కట్టినవారు శ్రీ నేదునూరి గంగాధరంగారు. శ్రీ సురవరం ప్రతాపరెడ్డి, మల్లంపల్లి సోమ శేఖరశర్మ, చింతాదీక్షితులు, దేకుమళ్ల కామేశ్వరరావు, పంచాగ్నుల ఆది నారాయణశాస్త్రి దేవులపల్లి రామానుజరావు, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, హరి ఆదిశేషువు మొదలయిన వారంతా ఈ సాహిత్యంలో నిక్షిప్తమైన అంతస్సౌందర్యాన్ని వెలికితీయడానికి బృహత్ప్రయత్నాలు చేసినవారే. దీన్ని పరిశోధనా పాత్రంగా గుర్తించి కృషిచేసిన వారిలో తొలుతగా, శ్రీ బి. రామరాజు, తరువాత ఈ వ్యాసకర్త్రి, ఆపైన టి. వి. సుబ్బారావు, ఆర్. వి. యస్. సుందరం, యల్లండ రఘుమారెడ్డి ఎన్నదగినవారు. ఇంకా ఎంతో మంది జిజ్ఞాసువులు, ఈ సాహిత్యంలోని పలుశాఖల్ని వివరణాత్మ కంగా పరిశోధన దృష్టితో అధ్యయనం చేయ బూనుకోవడం ముదావహం. ఈ సాహిత్యపు విలువల్ని గుర్తించి, దీనికో అభిమాన పాత్రమైన అర్హ స్థానాన్ని ప్రప్రథమంగా ఇచ్చిన ఘనత తెలుగు దేశంలో ఉస్మానియా విశ్వ విద్యాలయానికి చెందుతుంది

ఇంత పరి వ్యాప్తంగా ఇందరిచే అధ్యయనం చేయ బడుతున్న ఈ వాఙ్మయాన్ని ఎన్ని శాఖలుగా విభజించాలి ? ఏ దృష్టితో ఆయా విభా గాల్ని తీర్చిదిద్దాలి ; ఒక్కో విభాగానికుండే ప్రత్యేక ప్రయోజన మేమిటి ? అనే సరియైన ఆలోచనా పద్ధతిని రూపు చెందించడం ముఖ్యం.

తెలుగు సాహిత్యచరిత్రను చదువుకుంటున్నవారు ప్రాఙ్నన్నయ యుగం నుండి నేటివరకు ఎలా క్రమ నిర్ణీత పద్ధతిలో పరిశీలించు కుంటూ వస్తారో, అదేవిధంగా జానపద సాహిత్య చరిత్రను చదవాలనే కలవారు ఒక విషయం వెంట మరొకటిగా, ఒకశాఖ తర్వాత మరొకశాఖగా ఈ సాహిత్యాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకునే మార్గం ఒకటి ఏర్పడ వలసి ఉంది. ఏ విధాంగా ఈ సాహిత్య శాఖల్ని అమరిస్తే, జానపద సాహిత్యా ధ్యయనం ఒక నిర్ణీత పద్ధతిలో సాగుతాందో వివరించడమే ఈ వ్యాసం ధ్యేయం.

జానపద సాహిత్యంలో కనిపించేవి మూడు ముఖ్యమైన శాఖలు. అవి (1) కవిత (2) వచనం (3) నాటకం.

1 కవితాశాఖ:- ఇది జానపద సాహిత్యాన్నంతటినీ [illegible] ఆక్రమించిన శాఖ. ఈ కవిత సంప్రదాయ కవితా మార్గానికి భిన్నమైనది. ఇందులో గణచ్ఛందానికి ప్రవేశంలేదు. కేవల మాత్రాచ్ఛందమే యిచ్చట కనిపిస్తుంది. రాగ తాళయుక్తమై పాడుకోవడానికి వీలయిన లయ ఇందులో అంతర్గతంగా ఉంటుంది. - ఇక్కడి భాషకు పాండిత్య స్పర్శతక్కువ. దేశ్యమైన పదసామగ్రి [illegible] [illegible], విరివిగా ఇక్కడ కనిపిస్తవి ఇది లిఖితం కాకుండా, అనుశ్రుతంగా ముఖే ముఖే [illegible] ప్రక్రియ- ఈ శాఖలో రెండు ప్రధానాంతర్భాగాలు చేయడానికి వీలున్నది. ఈ రెండు భాగాలూ, మొత్తం శాఖ అంతటా, స్పష్టంగా వ్యాపించే విభాగాలు. అవి (i) కథారహితశాఖ (ii) కథాసహిత శాఖ.

(i) కథారహితశాఖ:- ఈ శాఖకు చెందిన జానపద కవిత్వం ముక్త కాల రూపంలో కనిపిస్తుంది - ఇందులో వివరింపబడే విషయాలను బట్టి దీన్ని మరికొన్ని ఉపవి[illegible] [illegible] అమర్చడానికి వీలు కలుగుతుంది. అవి, (a) గ్రామిక గేయాలు (b) పారమార్థిక గేయాలు (c) కౌటుంబిక గేయాలు.

(a) గ్రామిక గేయాలు.- పొలాల్లో, గనుల్లో, బాటల మీదా పనులు చేస్తూ స్త్రీ పురుషులు పాటలు పాడుకోవడం మనం ఎక్కడైనా గమనించ వచ్చు. శ్రమాపనోదనానికైనా గొంతెత్తి వారు పాడే పాటలు బహు విషయాలతో కూడుకుని ఉంటాయి. కథను ఆశ్రయించే గ్రామిక గేయాలు కొన్ని ఉన్నా, ఎక్కువగా ఇవి కథారహితాలై ఆత్మాశ్రయ లక్షణం కలిగినవి. శృంగార మో, హాస్యమో, కరుణమో, ఈ ముక్తకాలలో ప్రధానంగా భావిస్తూ, ఉంటాయి [illegible], శృంగార గేయాలు, హాస్య గేయాలు, కరుణ గేయాలు.

పారమార్థిక గేయాలు - హైందవుడికి ఈలోకం మీద కంటే పరలోకం మీద ప్రత్యయం హెచ్చు ఇక్కడ తిన్నా తినక పోయినా పరవా లేదు. అక్కడ తనకో స్థిర స్థానం ఉండి తీరాలి - ఆ దేవుడితో ఈ జీవుడి బంధం వీడతీయరానిది - ఈ శాఖను తిరిగీ మనం మూడు విభాగాలు చేయ వచ్చును (1) తాత్త్విక గేయాలు (Philosophic songs) (2) మార్మిక గేయాలు (Mystic songs) (3) భక్తి గేయాలు (Divotional songs) తాత్త్విక గేయాలలో, జీవాత్మ పరమాత్మల సంబంధాన్నీ, ఈ లోకంతో మనిషికి ఉండవలసిన అంటీ పట్టని తనాన్నీ, వివరించడం జరుగుతుంది. మార్మిక గేయాలలో, ప్రతీకత, విడదీయరాని తెరలమధ్య అణగి, జీవాత్మ పరమాత్మల సంబంధాన్ని క్లిష్టంగా, ప్రదర్శించడం జరుగుతుంది. భక్తి గేయాలు, సగుణారాధనకు సంబంధించినవి ఇవి ఎక్కువగా భగవంతుని రూపగుణ విశేషాదుల స్తుతితో కూడి ఉండడం జరుగుతుంది.

(c) కౌటుంబిక గేయాలు - తెలుగు [illegible] కు, అందునా, జానపద కుటుంబాలకు సంబంధించిన సర్వ సమాచారమూ ఈ గేయాలలో పొదువుకుని ఉంటుంది.- వీటిని తిరిగీ రెండు భాగాలుగా చేయడానికి వీలుంది. (1) బంధుత్వప్రదర్శకాలు (2) ఆచారప్రదర్శకాలు - కుటుంబంలో ఉండే వ్యక్తుల మధ్య సంబంధాన్నీ. అపేక్షలనూ, కోపతాపావేశాలనూ తెలియజేసే శాఖ బంధుత్వప్రదర్శక శాఖ. ఇందులో అత్తకోడళ్ళు, వదినా మరదళ్ళు, బావామరదళ్ళు, స్త్రీకి పుట్టింటి వారితో సంబంధం, అత్తింటి జీవితం, మొదలైనవేకాక, స్త్రీకి తన పిల్లలతో ఉన్న అనుబంధం, పిల్లలకు తమ ఆటలతో ఉన్న అనుబంధం ఇటువంటి వన్నీ ఈ శాఖలో ఒదిగే అంశాలు.- ఆచార ప్రదర్శకాలలో, మనుష్యుడు పుట్టిన దగ్గర నుండీ మరణించే వరకూ, అతని జీవితంలో అతను [illegible] వివిధాచార [illegible] ముఖ్యఘట్టాలను వివరించే గేయాలను పొందుపరచవచ్చును.

పైన పేర్కొన్న ఈ విభాగాలన్నీ కథారహిత విభాగానికి చెందినవి.

(11)

(ii) కథాసహితశాఖ:- మొత్తం జానపద సాహిత్యంలో ప్రముఖ స్థానాన్నాక్రమించుకున్న శాఖ ఇది.

ఇందులో ప్రస్ఫుటమై జానపదులచే అభిమానింప బడే కథాంశం (Story element) కొన్ని మూసల్లో ఇమిడ్చేదిగా ఉంటుంది. ఇది ప్రాక్తన దశలో మనుష్యుడికి లభించిన పురాగాథా (Mythical) స్వరూపమే అనిచెప్పవచ్చును.

పురాణగాథ ప్రాచీన దశలో సరళంగానూ, అక్లిష్టంగానూ ఉండి పరిణామ దశలో చిక్కులతోటీ కల్పనలతోటీ కూడు కున్నదిగా ఉంటుంది. ఒక జాతికి స -ధింగిక నమ్మకాలు, ఆచారాలు, ఆ జాతికి ప్రాచీన కాలం నుండీ పరంపరగా సంక్రమించే పురాగాథల వలననే స్పష్టమౌతాయి. అంటే ఒక జాతి యొక్క పురా గాథలలో మత విషయక మగు ప్రాధాన్యం, పవిత్రత ఉండడమే కాక, అది ఆ జాతికి అనూచానంగా లభించే నమ్మకాలకూ, నడవడికలకూ మూలస్థానాలై రూపొందుతవి. అయితే వీటిని సత్యాంశాల సమాహారమని గానీ, లేదా కేవలం అభూత కల్పనలగని అని గానీ చెప్పడానికి కుదరదు. ఇవి కొన్ని చోట్ల సృష్టి పుట్టుకనూ, విస్తరణాన్నీ తెలియ జేసే కథలుగా కనిపిస్తే, మరికొన్ని చోట్ల పరిణత ప్రపంచంలోస్థిరస్థానాన్ని పొందిన వలు మత స్వరూపాల మౌలిక బీజాలను సంతరించు కున్న కథలుగా కనిపిస్తవి. వీటిలో అధిమానవాంశ సృష్టీకరణా, విశ్వోద్భవం, చరా చర వస్తు సంచయ నిర్మాణ క్రమం, మానవ జననం మతాధార విధులు మొదలైన వన్నీ స్పష్టాస్పష్టంగా వెల్లడి అవుతుంటవి. అందువల్ల వీటిని ప్రాఙ్మానవుని యొక్క కుతూహల పూర్ణమైన ఆలోచనల కల్పనాత్మక స్వరూపంగా నిర్ణయించ వచ్చును. అవి మనుష్యుని ఆలోచన కధీనంగా రూపు చెంది సృష్టికి ప్రతిసృష్టి అనదగ్గవి. వీటిల్లో ప్రతి బింబితాలయిన భూత కాలపు స్థితిగతులను గ్రహించుట వలన ఒకజాతి తానాచరించే మత ప్రధాన కర్మకాండ (Ritual)ను ౼ ౼౼౼౼౼చే నైతిక విధానాన్ని

(moral actin) సంబంధించిన వాటిని క్రమం తప్పకుండా పాటించడానికి అలవాటు పడుతుంది.

జానపద కథల్లో, ఎన్నో మార్పుల్నీ, చేర్పుల్నీ చేసుకుని పురా గాథాంశమే పరిపుష్టమై కనిపిస్తుంది. అందుకే జానపద కథలు ప్రాచీన దశా వైభవ సముపేతాలైన కళాఖండాలుగా రూపు దిద్దుకో గలిగాయి. వీటిని పద కవితలనీ, పామరజన మల్లుకునే కల్లబొల్లి కథలనీ, భాషా సౌష్ఠవం లేని తప్పుల కుప్పలనీ వీటిని చిన్న చూపు చూడడం తగదు. నృశాస్త్రీ (Anthropology) సాంఘికశాస్త్ర (Sociology) నరవర్గ (Ethnology) నరజాతి (Ethnology) శాస్త్ర, పురాశాస్త్ర (Mythology) విజ్ఞానాలను పొందు పరచుకున్న సంక్షిప్త సముజ్జ్వల స్వరూపాలీ జానపదకథలు.

ఇటువంటి కథల్ని పొదువుకున్న కవితా శాఖ మొత్తం జానపద వాఙ్మయంలోనే ప్రధానమైనది. కవిత్వమూ, సంగీతమూ, వాద్య సహాయం, కించిదంగ చాలనం, ఇవన్నీ సమాహారరూపంలో కనిపించేదీ శాఖ లోనే- ఈ శాఖను కూడా మూడు ముఖ్యమైన ఉప విభాగాలుగా విడగొట్ట వచ్చును. (a) కొన్ని కులాల వారు మాత్రమే పాడే వృత్తి పరమైన గాథలు- వృత్తి పరమైన గేయాలుగా వీటిని పేర్కొనడంలో ఒక ఉద్దేశ్యం ఉన్నది- కొన్ని కులాలకు సంబంధించిన వారు మాత్రమే. వారికి వ్యవసాయికమైన కూలి పనులు లేని కాలాన, గేయగాథా ప్రవర్తనను ఒకఉపవృత్తిగా స్వీక రించి ప్రచారం చేస్తున్నారు. పట్టణాలలో, గ్రామాల్లో కూడే కూడలి స్థలా లలో, కథలు చెప్పి పొట్ట పోషించుకోవడం, తమకు దానాలు ఇచ్చే వంశస్థుల కీర్తిని వాళ్ళ యెళ్ళముందు కథలు కథలుగా చెప్పి భృతి సంపా దించుకోవడం, వీళ్ళు చేసే పని. అందువల్ల వీటిని వృత్తి పరమైన గాథ లుగా పేర్కొనడం జరిగింది జంగాలు, పిచ్చుకుంట్లు, పంబల వారు, జాంబవ దాసులు, మాల దాసరులు, గొల్లలు, సిగనాబ్బారు మొదలైనవారు, స్థానిక వీరగాథల్నీ, మత సంబంధమైన గాథల్నీ ప్రచారం చేస్తున్నారు- ఈ కథల్ని అందులో ఉండే విషయ వైవిధ్యం చేత అయిదు ఉప విభాగాలు చేయ

వచ్చును అవి, 1. వీరగాథలు 2. అద్భుత గాథలు 3. మతగాథలు 4. చారిత్రక గాథలు 5. స్త్రీ మహత్త్వ గాథలు. వీరగాథలు వీరుల మహత్త్వాలను ఎన్నగా, అద్భుత గాథలు అద్భుత రసా పాదన కల కల్పనా రమ్యాలయిన అభౌమ గాథలను ఎన్నుతవి. మత గాథలలో, ఆటు సాంప్రదాయిక పురాణ కథలనూ (Great tradition) ఇటు దేశ్యాలయిన గ్రామ దేవతల కథలనూ, (Little tradition) ఎన్నడం జరుగుతుంది. చారిత్రక గాథలలో చరిత్రను సృష్టించే స్థానిక సంఘటనలకూ, వ్యక్తులకూ ప్రాధాన్యం కనిపిస్తుంది. స్త్రీ మహత్త్వ గాథలలో, శీలగాఢతవలన, సాహసిక ప్రవర్తనవలన ప్రాణా లర్పించి దేవతలై వెలసే స్త్రీల కథలు పొందుపరచబడతవి. ఆంధ్రదేశమంతటా సతీ తల్లులుగా వెలసిన శిలారూపాల కీ కథలు వాగ్రూప వ్యాఖ్యానాలు.

(b) స్త్రీలపాటలు.- స్త్రీలు మాత్రమే ప్రత్యేక సందర్భాలలో పాడే కథాత్మకమైన పాటలివి. ఇందులో ఊర్మిళ నిద్ర, లంకా యాగం వంటి పౌరాణిక కథలు పొందుపరచ బడతవి. ఇదికాక ప్రత్యేకంగా వ్రతాలు చేసేటప్పుడూ, పూజలు చేసేటప్పుడు ఆయాదేవతల చుట్టూ అల్ల బడిన కథల్ని స్త్రీలుపాటలుగా పాడడం జరుగుతుంది కామేశ్వరి పాట, బతకమ్మ పాట, కన్నెగౌరి నోము పాట వంటివన్నీ యీ విభాగం క్రిందికి రావచ్చును. ఇవి వ్రతకథలు.

(c) శ్రామిక గేయాలు:- ఇవి స్త్రీ పురుషులు ఇరు తెగలూ పాడే ఉభయాత్మకాలు. ఈ పాటల్లో, కథా విరహిత శాఖలోని ముక్తకాలవంటి శ్రామిక గేయాల్లావలె కాక, కథ కూర్చబడి ఉంటుంది కాని ఈ కథలుకల పాటల్ని వాళ్ళు ఊడచడం, నాట్లు వెయ్యడం, కోతలు కొయ్యడం వంటి శ్రమ చేసేటప్పుడే పాడడం జరుగుతుంది ఆయితే ఈ గేయాల్లో నిక్షిప్తమైన కథ ఎటువంటి కథయినా కావచ్చును వృత్తిపరమైన కథలలోని యితివృత్తమూ ఇదీ ఇంచుమించు ఒకటి కావచ్చును.-

వృత్తిపరమైన కథా గేయాలనుచూచి, ప్రభావితులై, నాగరకులు హరికథను నిర్మించుకున్నారు. హరికథకూ, వృత్తిపరమైన జానపద గేయ కథకూ పోలికలు చాలా ఎక్కువ. (1) ఇవి రెండూ కథా గర్భితాలు. (2) రెండింటికీ గానమే వాహిక (3) రెండింటిలో కథకుడు కించిదంగ చాలనంతో చిందులు వేయడం కనిపిస్తుంది. (4) ఇద్దరికీ వాద్య సహాయం ఆవసరం అయితే గేయగాథ జానపద ప్రక్రియకాగా, హరికథ జానపదుల నుండి గ్రహించి నాగరకంగా తీర్చిన ప్రౌఢ ప్రక్రియ (5)హరికథలో హరిదాసులు గ్రహించే కథ సర్వ సాధారణంగా పురాణాంతర్గతకథ. (6) ఇందులో పద్యాలు, భారత భాగవతాదుల నుండి సందర్భోచితంగా గ్రహించేవి. (7) గానం దేశీయ పద్ధతిలోకాక విదేశీ మట్లతోనూ, లోహరాలు, కీర్తనలు మొదలైన వాటితోనూ కూడుకుని ఉంటుంది. (8) ఉపయోగించే వాద్యాలు [illegible] కాక హార్మనీ వంటి విదేశీ వాద్యాలు. (9) గేయ గాథల్లో వంత పాటగాడు చేసే సంభాషణను, హరికథలో హరిదాసే నిర్వహించడం జరుగుతుంది - ఈ లక్షణాలన్నిటినీ చూస్తే, హరి కథను వృత్తిపరమైన జానపద గేయగాథ యొక్క నాగరకరూపంగా తీర్మానింపవచ్చును.

ఇది జానపద కవితాశాఖ యొక్క సమగ్ర స్వరూపం.

(ii) వచన శాఖ - (1) దీనికి రాగతాళాలతో [illegible] లయకుస్థానం లేదు (2) కవిత్వపుస్పర్శ [illegible] (3) లిఖిత విధానం కాక శ్రుత విధానమే ఈశాఖా ప్రచారంలో అన్వయిస్తుంది. (4) ఈ శాఖకూడా (i) కథా సహితంగానూ (ii) కథా విరహితంగానూ ఉండవచ్చును. (5) కథ ఉన్నచోట, ఆ కథ యొక్క స్వభావాన్ని బట్టి దాన్ని ఆరు విభాగాలుగా చేయవచ్చును. అవి (a) వీరకథలు (epics) (b) నీతి కథలు (Didectics) (c) అద్భుత కథలు Fairy Tales) (d) పురా కథలు (Myths) (e) పురా కల్పిత కథలు (Legeands) (f) పేదరాసిపెద్దమ్మ కథలు (Fables), వీటిని ప్రచారం చేసేవారు,

సాధారణంగా వయస్సు మళ్ళిన పెద్దవారు. ప్రచారస్థలాలు జానపదుల గృహాలు, రచ్చ బండలు. (ii) కథా విరహిత వచన శాఖలో చేరేవి. (a) పొడుపు కథలూ, (b) సామెతలు, (c) జాతీయ ...

(iii) నాటకశాఖ లేదా దృశ్యశాఖ:- ఈ శాఖను రెండు విభాగాలు చేయవచ్చును. అవి, (1) మనుష్యులు తాము పాత్రలై ఆడే ప్రక్రియ (2) మనుష్యులు బొమ్మలను పాత్రలుచేసి ఆడించే ప్రక్రియ.

మనుష్యులు ఆడే ప్రక్రియను, తిరిగీ మూడు విభాగాలు చేయవచ్చును. (a) యక్షగానం (b)వీధినాటకం (c) పగటి వేషాలు.

(a) యక్షగానం - జానపద కవిత్వానికి లభించని రాజాస్థాన గౌరవం జానపద నాటక ప్రక్రియకు లభించింది. పండితులైన నాగర కవులచే గ్రహింపబడి ఆ సరణిలో జానపదులు కాని వారిచేత ఎన్నో యక్షగానాలు వినిర్మింప బడడం జరిగింది. కందుకూరి రుద్రకవి సుగ్రీవ విజయం ఆదిగా ఆరంభమై 17,18,19 శతాబ్దులలో వెలసిన యక్షగానాలు లెక్కకుమిక్కిలి. కవన్నీ, భాషా పాండిత్యం, శబ్ద సంస్కారం లక్ష్య లక్షణ సమన్వయం కల నాగరకవి రచితాలు. వీటిలో ఉండే గద్యలు, శ్లోకాలు, మత్తేభాది పద్యాలు యమకాద్యలంకారాలు సంస్కృత సమాస భూయిష్ఠమైన జటిల రచనలన్నీ అందుకు స్పష్ట నిదర్శనాలు. వీటిని జానపదులకు సంబంధించిన ... చెప్పడానికివీలు లేకపోయినా, ఈ యక్షగాన ప్రక్రియమాత్రం జానపద ప్రక్రియయే. వృత్తిపరాలయిన జానపద గేయగాథలకూ, హరికథలకూ ఎటువంటి సంబంధం ఉన్నదో, జానపద యక్షగానాలకూ నాగరకవి రచిత యక్షగానాలకూ అటువంటి సంబంధమే ఉన్నది. ఇప్పటికీ గేయగాథా ప్రవర్తకులు తాము కథలుగా పాడే గేయగాథలనే నేపథ్యరచనా, రంగస్థల నిర్మితీ, ముందొక తెరను జార్చే వీలూ, కల్పించుకుని, యక్షగానాలుగా రూపాంతరం పొందించి ఆడడం కద్దు- అటు వంటి జానపద యక్షగానాలు ఉన్నవి ఉన్నట్లుగా సేకరించి లక్షణ సమన్వయం చేయవలసి ఉన్నది. ఇది

వరకే ఆంధ్ర యక్షగాన వాఙ్మయాన్ని గురించి శ్రీ యస్. వి. జోగారావు గారు పరిశోధన చేసి ఉన్నా, వారు కేవలం నాగర కవులచే రచింప బడిన యక్షగానాల్ని మాత్రమే గ్రహించడం జరిగింది. అందువల్ల జానపదుల్లో నేటికి సజీవంగా ఉన్న యక్షగానాల సేకరణా పరిశీలనా అవసరం దీనికి సంబంధించిన, మౌలిక లక్షణాలు.- (1) ఇందులో గేయరచనా, వచన రచనా కలగలిసి ఉంటుంది. (2) సంభాషణాత్మకతా, ఆంగి[illegible]గా ఉండి దృశ్యకావ్య లక్షణం కలిగి ఉంటుంది. (3) దరువులు ఏలలు మొదలైన దేశీయ ఛ్ఛందో విశేషాలకు ప్రాముఖ్యం ఉంటుంది. (4) పాండిత్య స్ఫోరకత ఉండదు. (5) దేశ్యాలయిన పలుకు బడులతో శోభించేశైలి ఉంటుంది. (6) వాద్యసహాయమూ, బహుపాత్రల ప్రవేశ నిష్క్రమణా వకాశమూ ఉంటుంది

(6) వీధినాటకం - ఉండవలసిన హంగులలో, దీనికీ యక్షగానానికీ తేడా లేదు కాని (1) ప్రవర్తించే సమయం, యక్షగానానిది, రాత్రి పూటకాగా వీధి నాటకానిది పగటిపూట. (2) ఇందులో పాత్రలు, వేషరచనతో పాటు పగటి పూట వీధుల్లో తిరుగుతూ ఇంటింటి ముందూ ముక్కలు ముక్కలుగా, చిన్న చిన్న ఘట్టాలను ప్రదర్శించడం జరుగుతుంది. దీనికి ప్రత్యేక రంగస్థలమంటూ ఉండదు. (3) సాధారణంగా ప్రదర్శనకు యోగ్యంగా వీరు చేపట్టే వస్తువు· సత్యభామా కృష్ణుల సరసమో, గౌరీ శంకరుల ప్రణయమో, గంగా గౌరీ సంవాదమో, లేదా, వేదాంత పరమైన బోధలు చేసే గురు శిష్యుల ప్రసంగమో [illegible]ి, ఇంటింటి ముందూ ప్రదర్శకులు తమ ప్రదర్శనా నైపుణ్యాన్ని చూపిస్తూ, భృతికోసం యాచన చేయడం ఇక్కడ కనిపిస్తుంది.

ఈ వీధి నాటకమే చదువు సంధ్యలు నేర్చి పాండితీ ప్రకర్ష కలిగిన వారు చేపట్టగా వీధి భాగవతమై రాణించింది- సంస్కృత దశరూపకాల్లోని వీధికీ ఈ వీధికీ ఏ సంబంధమ లేదు. ఆంధ్ర దేశంలో ప్రసిద్ధి వహించిన కూచి పూడి భాగవతానికి మాతృక జానపద ప్రక్రియ యైన వీధి

నాటకమే. కూచిపూడి వారి ప్రాపకం వల్ల గొల్ల కలాపం, భామాకలాపం వంటి వెన్నో చేరి, నృత్యాంశ అధికమై, నాగరక కళాప్రక్రియగా ఇది మరొక దారిలో అభివర్ధిత మైంది.

(c) పగటి వేషాలు :- ప్రదర్శన కళా కుశలులైన వారు వ్యష్టిగానో సమష్టిగానో వేషం కట్టి జనాన్ని రంజించడం ఇక్కడ కని పిస్తుంది. పిట్టల దొర వేషం, విప్రవినోది చర్యలు, ఛత్రాజుల షోగత్తలు, అర్ధనారీశ్వర వేషాలు ఇటువంటి వన్నీ ఈ విభాగం క్రిందికి వచ్చేవి. వీటిల్లో అనుస్యూతంగా కథకానీ, సంభాషణలు కానీ కని పించవు. ఇవి దృశ్య కావ్య ప్రపంచంలో ముక్తకాల వంటివి.


(2) [illegible] ఆడించే ప్రక్రియలో ప్రముఖమైనది బొమ్మ లాట. మనం సంస్కృత నాటకాల ద్వారా పరిచయం చేసుకున్న సూత్రధార ప్రసక్తి బొమ్మలాట వల్లనే జనించి ఉండాలి 200 B.C కి చెందిన భరతుని నాట్యశాస్త్రంలోనే సూత్రధార ప్రసక్తి ఉంది. అంతేకాక సంస్కృత మహా భాగ్వతంలోని రూపోప జీవనమనే విషయాన్ని గురించి నీలకంఠ సం[illegible] వ్యాఖ్యానిస్తూ దీన్ని బొమ్మ లాటగానే తేల్చడం జరిగింది. సంస్కృతాది భాషల్లో ఈ ప్రక్రియ ఎప్పుడు పుట్టినా తెలుగు బొమ్మలాట కూడా ప్రాచీన మైనదే సూత్రధారుడు కథ కనువైన బొమ్మలను తోలుతోనో చెక్కతోనో తయారుచేసి, రంగులు వేసి, రూపరేఖల్ని సరిదిద్ది వాటి వివిధావయవాలకు వేరు వేరు దారాలు కట్టి వాటిని కదుపుతూ, అనుగుణమైన నేపథ్య గానాన్ని చేస్తూ సంభాషణల ద్వారా కథను కన్నులకు కట్టించి స్పష్టం చేయడం ఇందులో విశిష్టత. ఇక్కడ కథా, గేయాల నడకా, భాషా అన్నీ జానపదో చితాలు. నాగరక వాసన నెరుగనివి.

బొమ్మలతో పాటు, గంగిరెద్దులు, కోతులు, గుఱ్ఱాలు, మొదలైన [illegible] ఆ[illegible]చరం కూడా జానపద కళే కాని వీటిని ఆడించేటప్పుడు

వాఙ్మయరూపమైన అంశం అధికంగా ఉండదు ఆయా జంతువుల ఆంగిక చాలనం, వాద్యాలమోత, మాత్రమే అక్కడ ప్రధానాంశాలు.

పైన చెప్పిన పలుశాఖల్నీ, వాటి ఉప విభాగాలనూ, ఒక పట్టిక క్రింద అమరిస్తే ఆ పట్టికలో మొత్తం జానపద సాహిత్యానికి సంబంధించిన విభాగాలన్నీ ఇమడగలవు. ఇందులో ఉండే ఒక్కొక్క శాఖను గ్రహించి, ఉదాహరణ పూర్వకంగా మిక్కిలి విపులమైన వివరణను అందిస్తూ మొత్తం జానపద సాహిత్య చరిత్ర నిర్మాణాన్ని సంపూర్ణంగా చేయవచ్చును.

జానపద సాహిత్య స్వరూపం



ఆలంకారిక రచన - గణాంక శాస్త్రము

సాహిత్యం హృదయిస్పంది అయిన కళ. ఒక కవి రచనను చదివి అందులో ఉండే వృత్తి, రీతి శయ్య, పాకం వంటి అంశాలతో కూడిన కవిత్వ మహత్వానికి ముగ్ధులు కావడం పఠితలకు సహజం. ఈగుణాలన్నీ అంతో ఇంతో చేరకపోతే ఒక భావాన్ని పటిష్ఠంగా చెప్పడం కుదరదు. అనగా ఇవి లేకపోతే ఒక భావం, కేవలభావ మాత్రంగా మిగిలిపోతుందే కాని కవితాత్మకంగా తీర్చబడదు. కాబట్టి కవిత్వాని కివన్నీ అవసరమైనవే.

ప్రాచీన లాక్షణికులు చెప్పిన గుణాలూ, కైశిక్యాది వృత్తులూ, రీతులూ, ద్రాక్షాది పాకాలూ అన్నీ సూక్ష్మంగా పరిశీలిస్తే ఆయాకవులు తమ కావ్యాల్లోవాడిన పదాలమీదా ఆ పదాలలో కూర్చబడిన వర్ణాల మీదాఆధారపడి ఏర్పాటైనవే. రీతి అనగా గుణాలతో కూడుకొనిన పదాల కూర్పు బంధ పారుష్యరహితమైంది, పరుష వర్ణాదులు వాడడం వల్ల కలిగే శబ్దకాఠిన్యాన్ని వర్జించేదీ, దీర్ఘ సమాసాలను పరిహరించేది వైదర్భరీతి కాగా, ఉద్భటమైన రచన కలిగి సమాస భూయిష్ఠ లక్షణం కలిగిన రీతి గౌడి ఈ రెండింటికీ మధ్య మార్గంలో కనిపించేది పాంచాలి.

గుణాలలో కూడా, కొన్ని అర్థాశ్రయాలయినా కొన్ని శబ్దాశ్రయాలు. మాధుర్య గుణం కలిగిన రచనలో పదాలు విడి విడిగా ఉండాలి. శ్లిష్టరూపాలను పొంద కూడదు. అలాగే సుకుమారాక్షర ప్రాచుర్యం ఉన్న చోట సౌకుమార్యం గుణంగా భాసిస్తుంది. అక్షరబంధం వికటంగా దీర్ఘ హ్రస్వాక్షరాలతోనూ, అనునాసిక, నిరనునాసికాల క్రమబద్ధమైన కూర్పు తోనూ, ఒక విన్యాసం ప్రకటితమైతే, అక్కడ ఔదార్య గుణం ఉంటుంది. ఓజో గుణానికి సమాన భూయస్త్వం అవసరం. మాధుర్యగుణం అందుకు వ్యతిరేకం. మాధుర్యానికి వ్యతిరేక లక్షణాలు కలిగిన మరోగుణం ఔర్జిత్యం. ఇక్కడ విడి విడి పదాలు లేని గాఢబంధ రచన విధిగాకనిపించాలి.

అలాగే పాకాలను పరిశీలిస్తే, ప్రస్ఫుట భావార్థ సంగ్రహకమైన ద్రాక్షాపాకం కాగా, నిగూఢ భావార్థ సహితమైనది నారికేళ పాకం- మృదువైనదీ, శ్రుతి పేయత కలిగినదీ అయిన అక్షరబంధం ప్రాధాన్యానికి అవసరమైతే, ప్రౌఢమూ, గాఢపదబంధ విలసితమూ ఐన అక్షరబంధంనారికేళానికి అవసరం ఇలా అంతర్గతంగా ఒక కవి మనసుపడి తన రచనలో ప్రస్ఫుటం చేసే గుణాలవల్ల కూడా ఆ కవి రచన యొక్క పాకం నిర్ధారితం కావడానికి వీలున్నది.

వర్ణవిన్యాసంవల్ల నిర్ణయించే ఇట్టి అంశాలను, గణాంక శాస్త్రానికి సంబంధించిన మౌలికాంశాల సహాయంతో, పరిశీలనచేసి, ఈ గుణరీతి, వృత్తిశయ్యా పాకాదులను మరో విధంగా వివరించడానికి వీలుకలుగుతుందేమో చూడడమే ఈ వ్యాసోద్దేశ్యం. అనగా, ఒక రచనను గ్రహించి, ఆ రచనలో ఉన్న అర్థానికి సంబంధించిన భాగంతో ప్రమేయం లేకుండా, అందులో వర్ణాలు అమర్చిన పద్ధతిని లెక్కలుకట్టి, ఒక క్రమంలో తీర్చడం వలన ఆ రచన ఏ శైలికి చెందుతుందో, దానికి సంబంధించిన, గుణ, రీతి పాకాదు లెక్కించటానికి కాగలవో అంచనా వేయడమే ఇక్కడ చేయబోయే పని.

గణాంక శాస్త్రానికి (Statistics) భాషతో సంబంధం ఉందని పరిశోధన ప్రారంభించిన పాశ్చాత్యులలో మొదటివాడు డి. సాసర్. దీన్ని అభివర్ధితంచేసిన వారు ట్రుబెట్స్కో, జేకబ్‌సన్, కోర్ట్ఎనే, మొదలైనవారు. ఈ రంగంలో పాశ్చాత్య ప్రపంచంలో ఎంతో పరిశోధన జరిగింది. ఎన్నో పుస్తకాలు వెలువడ్డాయి కాని తెలుగులో, సాహిత్యానికి గణాంక శాస్త్రానికి సంబంధాన్ని సూచించే ఈ వ్యాసం, మొట్ట మొదటిది మాత్రమే అవుతున్నది.

ఏ భాషా పరిశోధకునికైనా భాషకు సంబంధించిన మూడు విషయాలను గుర్తించడం ముఖ్యం. అవి, 1. వర్ణక్రమం 2. పదజాలం. 3. వ్యాకరణం.

ఒక భాషను మాతృభాషగా కలిగిన వాళ్ళకు, ఆ భాషకు సంబంధించిన పై మూడు విషయాలూ క్షుణ్ణంగా తెలిసి ఉంటాయి. ప్రతి భాషనూ, వ్యవహారభాష, గ్రాంథిక భాష, శాస్త్ర భాష, సాంప్రదాయిక భాష అంటూ రకరకాలుగా విభజించడానికి వీలున్నది వీటిలో వ్యవహారభాష, అది వ్యవహరింపబడే స్థలాన్నిబట్టీ, కాలాన్నిబట్టీ, దాన్ని వాడే మనుషుల కులం, వృత్తి, సంఘంలో వాళ్ళ స్థానం అనే అంశాలనుబట్టీ ఎన్నో భేదాలను సంతరించుకుని ఉంటుంది. వీటిల్లో వైవిధ్యరతన్నా మళ్ళీ ఆ భేదాల నన్నిటినీ కలిపే ఏక సూత్రత భాషలో ఉండక తప్పదు. ఇన్నిరకాల వైవిధ్యాలు కలిగిన వ్యవహారభాషలో వ్యక్తికీ వ్యక్తికీ భేదంఉండడం గ్రహించవచ్చును. ఈ భేదాన్నే ఆంగ్లంలో Regisral V ariation అని పిలుస్తున్నారు ఈ భేదం ఉన్న భాషను మనం 'రిజిష్టరుభాష' అని పిలుచుకోవచ్చు రిజిష్టరు భాష ప్రతి వ్యక్తికీ ప్రత్యేకంగా ఉంటుంది - పైన చెప్పిన అన్ని భేదాలతో పాటు, ఒక రచనలోని భాషను పరిశీలించ[illegible]కస్తే, ఆ రచనల్లో కనిపించే రీతి వైవిధ్యం మరొకటి (Stylistic Variation) ఆ భాషను ఆశ్రయించుకొని ఉంటుంది.- ప్రతి వ్యక్తీ తనదిగా ముద్ర పొందిన రిజిష్టరు భాష పరిధిలో సులువుగా మెలగ గలదు. అక్కడే చిన్న చిన్న మార్పుల్ని స్వీకరిస్తూ స్వయంవ్యక్తతను సాధించగలదు. అనగా ఆ పరిధిలో ఇమిడిన పదబంధాలనూ, [illegible] [illegible]న్నీ విరివిగా, ఎటువంటి ప్రయాసా లేకుండా ఉపయోగించుకోగలదు. అందువల్ల ఈ రిజిష్టర్లలో మాండలికమైన ఉచ్చారణా వైవిధ్యం, పదజాలం, వ్యాకరణం ఒదిగిఉండడం సంభవిస్తుంది. ఈ రీతి ష్టర్లన్నీ ఇంద్రధనుస్సులోని రంగులకు మల్లే, ఒక దానితో ఒకటి చొచ్చుకు పోతూ సరిహద్దు గీతలు గీయడానికి వీలులేనివిగా ఉంటాయి. అనగా ఏ రెండు రకాలయిన రిజిష్టర్ల మధ్యనైనా ఒక ఖచ్చితమైన నిర్ణాయక రేఖను గీయడం సులువైన పనికాదు. అయినా ఒక మాండలికాన్ని గుర్తించడానికి కొన్ని స్థూల లక్షణా లున్నట్లే ఒక రిజిష్టరును గుర్తించడానికి కూడా కొన్ని లక్షణాలు స్ఫుటంగా గోచరించగలవు.

ఇక గ్రంథస్థమైన రచనల్ని పరిశీలిస్తే, ఒక సాహిత్య గ్రంథములో ఒక కవి వాడిన భాషను ఆ కవికి సంబంధించిన రిజిష్టరుగా వ్యవహరించవలసి ఉంటుంది. ఒక సాహిత్య గ్రంథాన్ని త... లో కవి సాంఘికమైన తన పాత్రనూ, తద్వారా ఆతడు పొందిన భాషాధికారాన్నీ పూర్తిగా వినియోగిస్తుండడం వల్ల ఆ గ్రంథాన్ని అతడు సృష్టిస్తున్నాడని చెప్పవలసిఉంటుంది. అనగా ఆ పుస్తకానికి సంపూర్ణంగా అతడే కర్త. అందులోని రిజిష్టరుభాష అతనిదే

ఒక వ్యక్తి రచన పూర్తిగా అతనికి గల భాషా విషయికమైన శక్తి యుక్తుల మీదనే ఆధారపడిన సృజన. ఈ సక్తి రచయితకు అతని స్వయం కృషి వల్లనే కాక భాషలో ఎల్లవేళలా స్థిరంగా నిలిచి ఉండే ఒక రకమైన అవ్యక్తత (Residual Vagueness) వల్లకూడా సంక్రమిస్తుంది. నిజానికి చక్కని కవిత్వాన్ని అందించే గుణం ఈ అవ్యక్తతలోనే ఉంది కవి ఈ అవ్యక్తతను తన చాతుర్యంతో సమయ...ంగా చక్కగా వాడుకొని దాన్ని కవిత్వంగా ప్రదర్శించవచ్చు. ఇలా ప్రదర్శించగలిగే శక్తి మాత్రం వైయక్తికమైన శక్తి. ఇది పూర్తిగా ఆయా కవుల యొక్క సృజనాత్మకత మీద ఆధారపడి ఉంటుంది

'పిల్లలు నవ్వుతున్నారు' అన్నప్పుడు, అవ్యక్త లక్షణం లేదు. అర్థ బోధకత సూటిగా ఉన్నది. కాని "పువ్వులు నవ్వుతున్నాయి" అన్నప్పుడు ఓ రకమైన అవ్యక్తత ఉన్నది. 'పువ్వు' అనే పదం ఇచ్చే అర్థానికీ 'నవ్వులు' అనే పదంలోకి అర్థానికీ పొంతన లేదు. ఆ ప...దే అర్థాల మీద మాత్రమే ఆధారపడితే పువ్వులు, మనుష్యులు ... నవ్వడం పొసగదు. దీన్నే భాషలో సహజంగా ఉండే అవ్యక్తత అనవచ్చు. మన ఆలంకరికుల వ్యంగ్య వైభవంలోనూ, ... లోనూ ఈ అవ్యక్తతే ప్రముఖ పాత్ర వహిస్తున్నది. దీన్ని కవిత్వానికి ... ఇంగలగా అందరూ గ్రహించిన వారే. ఈ క్రింది ఉదాహరణల్లో కనిపించే అవ్యక్తతనూ, అందువల్ల ... భావ వైవిధ్యాన్ని గమనించండి.

పిల్లలు నిద్రపోతున్నారు.
ఆరుగుతున్న కాలంలో ఆడపిల్లలు నిద్రపోతున్నారు.
పిట్టలు నిద్రస్తున్నాయి.
రెక్కలు తెగిన పిట్టల్లాంటి భావాలు నిద్రిస్తున్నాయి.
మనషులు నిద్ర పోతున్నారు.
మనుషుల మనసుల్లోని నిప్పులాంటి భావాలు నిద్రపోతున్నాయి.
ఇటువంటి వన్నీ కవితాత్మకమైన రచనలు.

భాషలో ప్రతి పదానికీ ఖచ్చితంగా అర్థము నిర్ధారించడానికి వీలులేకుండా, అవ్యక్తత ఉంటుంది. 'పిల్ల' అనే మాటకు తల్లి దృష్టిలో ఒక అర్థం, పడుచు పిల్లవాడి దృష్టిలో ఇంకో అర్థం, ముసలి తాత పరంగా మరో అర్థం! ఇన్ని అర్థాలలోనూ స్థలమూ, కాలమూ, దేశమూ, వ్యక్తి అనే వివిధాంశాలతో సంబంధం లేకుండా, ఈ మాట కిదీ అర్థమని నిర్ణయించ డానికి వీలులేని అవ్యక్తత ఉంటూనే ఉంటుంది. భాషలోని ఇటువంటి అవ్య క్తతను ఖచ్చితంగా కొలవడ మనేది ఏ కొలమానానికీ సాధ్యం కాని విష యం. ఈ లక్షణమే భాషను అంకెల్లోకి మార్చి అలంకారిక సిద్ధాంతాలు చెయ్యడానికి ప్రతిబంధకంగా నిలుస్తుంది. అయితే అర్థంతో ప్రమేయం లేని వర్ణాల విషయంలో ఆ పద్ధతి సాధ్యమే. ఒక్కో రచయితకు వర్ణాల వాడుక విషయంలో పట్టుబడిన ఒక్కో పద్ధతిని గుర్తించి దాన్ని గురించి శాస్త్రీయంగా ఆలోచించడ మెట్లా? నికరంగా నిక్కచ్చిగా ఇతని పద్ధతి ఇది అనే నిర్ణయానికి రావడమెట్లా? అందుకు ముఖ్యమైన ఆధారం ఒకటుంది.

• ఒక కవిక సంబంధించిన భాషా రూపాలు (Linguistic forms) సాధారణంగా ఆతని రచనల్లో ఒకే రకమైన సమాన స్థాయిని కలిగి ఉంటాయి అనగా అతని రచనల్లో అతడు వాడే వర్ణాలు, పదాలు, వాక్య విన్యాసం, ఛందం అన్నీ ఒకే రకంగా గుర్తించడానికి వీలయిన ముద్రతో సాగుతుంటాయి. అనగా 1 ఒక వ్యక్తి రచనలో ఒకే రకమైన వర్ణాల వాడుక అధికంగా ఉంటుంది. 2. రచన ఎత్తుగడలో ఒకే రకమైన స్వభావం

కలిగిన వర్ణాలను గ్రహించడంలో ఆసక్తి కనిపిస్తుంది. 3. ఒక వ్యక్తి వాడే వర్ణాలలోని రకాల నిష్పత్తి సాధారణంగా ఆ వ్యక్తి రచన లన్నిట్లో స్థిరంగా ఉంటుంది. 4. అతడు వాడే దేశ్య అన్యదేశ్యపదాలు అతని రచన లంతటా ఒకే నిష్పత్తిలో కన్పిస్తాయి.

5. ఆ రచనల్లో ఉండే పదబంధాల వాడుక స్థిర నిష్పత్తిలో ఉంటుంది.

ఈ అంశాలను లెక్కల్లోకి మారిస్తే అతని శైలిని గుర్తించడం [illegible]

వెనుక మనం చెప్పుకున్నట్లు ఒక భాషా వ్యవహారంలో ప్రతి వ్యక్తికీ, వర్ణ క్రమం, పదజాలం, వ్యాకరణం, ఈ మూడు [illegible] ఒకే రకమైన పద్ధతిలో అవగత మవుతా యన్నది నిజమే అయినా, వ్యక్తికీ వ్యక్తికీ మధ్య అవి అన్నీ ప్రత్యేకమైన ఉపయోగ ప్రాచుర్యానికి (Fr[illegible]y of use) లోబడి ప్రవర్తిస్తా యన్నది మనం గుర్తించవలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి తన రచన లన్నింటిలోనూ నేత్రార్థంలో 'కళ్ళు' అనే మాటను వాడడంలో మోజు చూపించగా, మరొకవ్యక్తి నయన పదాన్నీ, ఇంకొక వ్యక్తి 'అక్షి' పదాన్ని వాడవచ్చును. ఒకరిని కట్టుకునే వస్త్రం గుడ్డగా సాక్షాత్కరిస్తే మరొకరి కది పరిధానంగా ప్రత్యక్షం కావచ్చు. అదే విధంగా ఒకరి రచనలో అంతటా చిన్న చిన్న వాక్యాలు దర్శన మిస్తే మరొకరి కలాన్నుండి పొడవైన సమాసాలతో గూడిన వాక్యాలు [illegible].

శ్రుతి సుభగత కలిగిన నాదవంతమైన వర్ణాలను ఎన్నిక చేసుకునే వ్యక్తి శ్వాసాక్షరాలనూ, మహాప్రాణాలనూ, తనకు తెలి[illegible]గానే పరిహరించడం జరుగుతుంది. అనగా అటువంటి వర్ణాలలో కూర్చబడిన పదాలను గ్రహించకపోవడం జరుగుతుంది. అదేవిధంగా చిన్నవాక్యాలను కూర్చడం [illegible]యిన వ్యక్తి తన రచనల మొత్తంలో పెద్దవాక్యాలు రాకుండా జాగ్రత్త వడడం జరుగుతుంది. ఇదే ఒక రచయితకూ మరో రచయితకూ మధ్య ప్రత్యేకతను నిలువబెట్టే నియతి. ఈ నియతి

ఏ ఇద్దరు రచయితల మధ్యనయినా, ఇంచుమించు ఒకేరకంగా కనిపిస్తే వారిద్దరి శైలీ ఒకటే అని నిర్ణయించడానికి వీ … .

శైలి విషయంలో ఈ రకంగా కవులు చేసుకునే ఎంపిక (Choice) అలా ఉండగా, దీనికంటే భిన్నంగా కవి యొక్క ఎంపికతో ప్రమేయం లేని ఘటన (Chance) కు కూడా, అతని శైలి నిర్మాణంలో కొంత ప్రాధాన్యం ఉంది కవి తన కవితావాహికగా గ్రహించే ఛందో వైవిధ్యాన్ని బట్టి, ఈ ఘటన ఏర్పడుతుంది. ఉదాహరణకు ఉత్పలమాల వ్రాయవలసి వస్తే పాదం మొదటి నాలుగక్షరాలలో మొదటిదీ నాలుగవదీ గురువులు కాక తప్పదు. అదే చంపకమాల అయితే, నాలుగూ తప్పనిసరిగా లఘువులు కావలసిందే. ఘటన అంటే ఇటువంటి అవసర పరిస్థితి. ఈ నియమాలను గణచ్ఛందోనుసారిగా కవితను వ్రాసే వాడెవ్వడూ అతిక్రమించడానికి వీలులేదు కాబట్టి ఒక కవి శైలిని నిర్ణయించేటప్పుడు అతని ఎంపికతో పాటు ఘటననుకూడా క్షుణ్ణంగా గుర్తిస్తేనేకాని న్యాయం చేకూరినట్లుకాదు.

ఇక్కడ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధులైన ముగ్గురు కవుల శైలిని అంకెలద్వారా నిరూపించడానికి సాధ్యమవుతుందేమో ప్రయత్నిస్తున్నాను.

ఇక్కడ నేను కూర్చిన పట్టికలు నాలుగు. (1) ఒక్కొక్క కవి రచనలో ఏయే వర్ణాల శాత మెంతో చూపే పట్టిక, (2) ఆయా కవులు ఎత్తుగడలో ఎన్నుకున్న వర్ణాలు, (3) ఆ కవులలో తెలుగు సంస్కృత పదాల నిష్పత్తి, (4) వాళ్ళు వాడిన పదబంధాల నిష్పత్తి.

వర్ణాలను లెక్కించడం తేలికేకాని, పదాలను, పదబంధాలను, గ్రహించి లెక్కలలో బిగించవలసివచ్చినప్పుడు ఆ పదాలను విరచడమూ, స్వతంత్ర, అనుబంధ పదాలను పరిగణించడమూ కొంత చిక్కుల్ని తెచ్చిపెట్టేదిగా ఉండక తప్పదు

అంతేకాక పదాల్ని అంకెలలోకి మార్చి సిద్ధాంతాలు చెయ్య దానికి, భాషలో ముఖ్యమైన అర్థపరిణామ లక్షణం ప్రతిబంధకంగా నిలుస్తుంది. అప్పుడే అర్థావధికి (Ｆ tie bond) మనం ఇవ్వవలసిన ప్రాముఖ్యం ఎంతయినా ఉంటుంది. ఉదాహరణకు - బొయిలో పిల్లి లేవ లేదు-అన్న నిర్మాణంలో, పదాంశవిభాగం ప్రకారం అయిదు భాగాలుతేలినా ఇందులో ఉండే అర్థ విశేషాన్నిబట్టి ఒకే పద విభాగంగా గ్రహించడం అవసరం. ఇటువంటి పదాలను లెక్కించి ఆ స్ట్ర్యాక్ట్ ఆ కవియొక్క శైలిని నిర్ణయించడంగానీ, మరో కవి రచనా పద్ధతితో బేరీజు వేయడం గానీ చేయవచ్చును.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారిని, శ్రీశ్రీ పాషాణపాక ప్రభు వనడం ప్రసిద్ధమే. అలంకారిక మార్గంలో చెప్పాలంటే, ఆయనది కదళీ పాకానికీ నారికేళ పాకానికీ మధ్యస్థమైన శైలి – తెలుగుభాషలోని వర్ణాలను ఆయా వర్ణాల స్థానకరణ ప్రభుత్వాల వైవిధ్యాన్నిబట్టి కొన్ని భాగాలుగా విభజించవచ్చు. ఈ భాగాలలో మళ్ళీ రెండు స్థూలవిభాగాలు చేయవలసి ఉంటుంది పరుషాలూ, స్పృష్టోష్మశ్వాసాలూ, ఊష్మాలూ, ఒకకోవకు చెందగా, సరళాలూ, స్పృష్టోష్మనాదాలూ, అనునాసికాలూ, పార్శ్వికాలూ అంతస్థలూ మరొక కోవకు చెందవలసి ఉంటుంది. ఇదేకాక, అన్ని వర్ణాలకూ ఉండే మహా ప్రాణ లక్షణమూ, ద్విత్వతా, సంయుక్తతా, మొదటి కోవలోనికే చేర్చుకున్నాను. ఆ మొదటి విభాగానికి వచ్చే వర్ణాలవల్ల కలుగుతున్న శ్రుతిలో సారళ్య లక్షణం లోపించగా రెండవ కోవలోని అక్షరాల శ్రుతిలో సరళతా, మాధుర్యమూ ఎక్కువగా కూడుకొని ఉంటాయి- అందువలన ఒక కవి ఈ రెండుకోవలలో ఏ కోవకు చెందిన అక్షరాలను ఎక్కువగా వాడుతున్నాడో నిర్ధారించగలిగితే. ఆ నిర్ధారణ అతని శైలీ నిర్ణాయక లక్షణాలలో ఒకటి కావచ్చు. ఈ క్రింది పట్టిక గమనించండి.

ఇక్కడ విశ్వనాథవారివి మూడు కావ్యాలనుండి ఎన్నుకున్న పద్యాలు మూడు. అవి-

(1) ఆంధ్రప్రశస్తినుండి,

మా పూర్వాంధ్ర ధరాధి నాయక కథా సు ... రత్నగా
ధా పద్యావళి పేర్చి హారి సుమనోభ... మాధ్వీక భా
షా పృక్తంబు మహాప్రబంధరచనా సౌందర్యపున్ వాసనల్
తీపై క్రమ్మగ నాంధ్ర సోదరుల కందిత్తున్ కళాంకమ్ముగన్.

(2) 'మాస్వామి' నుండి,

స్వాంతంబన్ మృదుశయ్యపై పరచితిన్ భక్తిప్రథావస్త్ర మ
ద్వ్యంత ... బయి జల్లితిన్ మృదుల భావాఖ్య ప్రసూనాళి నా
యంతర్గేహము బాగుచేసితిని సిక్తై కంటిదారిన్ ప్రతీ
క్షింతున్ వాసకసజ్జికన్ బలె సుమాచి త్తేశ విశ్వేశ్వరా !

(3) రామాయణ కల్పవృక్షమునుండి-

లలిత శ్వేత మనోహరాపఘనలున్ సందేహకృన్మధ్యలున్
కలశీముగ్ధ పయోధరల్ కదళికాజంఘల్ బాల దంష్ట్రాంశుఫా
లలు నేత్రాంచలనంద ... ్మదన హేలల్ రత్నమాణిక్యకుం
డలలున్ వెంబడి వచ్చుచున్ ... చామరగ్రాహిణుల్

అనేవి, ఈ మూడు పద్యాలూ యాదృచ్ఛికంగా ఎన్నుకొన్నవి. వీటిలో ఉండే వర్ణ విన్యాసం ఈ క్రింది పట్టికలు చూస్తే తెలుస్తుంది.

మొదటిభాగం	ఆంధ్ర ప్రశస్తి		మాస్వామి		కల్పవృక్షం		
పరుషాలు-	11	+	10	+	5	=	26
పరుష ద్విత్వాలు-	1	+	1	+	0	=	2
ఊష్మాలు-	7	+	6	+	7	=	20
ఊష్మ ద్విత్వాలు	0	+	0	+	0	=	0
స్పృష్టోష్మ-శ్వాస-	1	+	3	+	4	=	8
,, ,, ద్విత్వాలు-	0	+	0	+	1	=	1

పార్శ్వికాలు-	8	+	6	+	17	=	81
పార్శ్విక ద్విత్వాలు-	0	+	1	+	0	=	1
మహాప్రాణాలు-	6	+	2	+	8	=	11
సం[illegible] — (పరుష-ఊష్మ-పార్శ్విక-మహాప్రాణాలు)	13	+	15	+	12	=	40
	47	—	44	—	49	=	140

రెండవ భాగం :—

సరళాలు	5	+	5	+	2	=	12
సరళ ద్విత్వాలు	0	+	0	+	0	=	0
అనునాసికాలు	11	+	7	+	7	=	25
అనునాసిక ద్విత్వాలు	2	+	0	+	0	=	2
స్పృష్టోష్మ నాదాలు	0	+	1	+	1	=	2
,, ,, ద్విత్వాలు	0	+	1	+	0	=	1
అంతస్థలు	2	+	4	+	3	=	9
అంతస్థ ద్విత్వాలు	0	+	1	+	0	=	1
సంయుక్తాలు- (సరళ, అనునాసిక, అంతస్థ, పార్శ్విక, ఊష్మాలు)	9	+	10	+	13	=	32
	29	=	29	=	26	=	84

ఈ వర్ణాలను శాతం క్రిందికి మారిస్తే మొదటిది, 140/224 = 62.5% ,రెండవది84/224 = 37 5% గా రూపొం[illegible] అనగా ఈపద్యాలలో ఉన్న మొత్తం వర్ణాలలో సారళ్య లక్షణాన్ని 37 5 శాతంగా లెక్కవేస్తే శ్రుతి ప్రౌఢిమను 62.5 శాతంగా గ్రహించవలసి ఉంటుంది. ఇది ఆయన శైలిని నిర్ణయించే లక్షణాలలో ఒకటి మాత్రమే

ఇక రెండవ కవి, భావకవితాయుగంలో పేరెన్నిక గన్న శ్రీ నాయని. సుబ్బారావు. వీరి మూడు పద్యాలు, సౌభద్రుని ప్రణయ యాత్ర, విషాద. మోహనము జన్మభూమి కావ్యాలనుండి వరుసగా గ్రహించినవి.

1. ప్రణయ యాత్ర :—

స్వీకరింపుము ప్రణయదేవీ కరాంచ
లముల జారిన తులసీదళమ్ము లివియు
నా హృదయ రాగ సుధయందు నాని, చెడని
దివ్య సౌరభముల్ ప్రసాదించుకొనియె.

2. విషాదమోహనము

వందారు నిజ భక్తురాలి హృదయమ్ము వ్రయ్యలు గాగ
నందంద యదిమె త్రిశూల మకటకటా జగద్ధాత్రి
కందర్ప దమనుని ఫాలనేత్ర ముగ్రజ్వాల లుమిసె
కందర్ప జనకుని వెలుగు కనులు చీకటికోనలయ్యె-

3. జన్మభూమి :-

అనగా నిందిర పూత క్రొత్తిమిరి చేసై నవ్వె నవ్వె న్సదా
తనుడున్ విచ్చిన పండ్ల బూరుగయి తద్ధాసద్వయ మ్మేకమై
తెనుగుల్ సంస్కృతముల్ పరస్పర రసోత్సేకమ్ముగా మేళగిం
గించిన కావ్యాత్మ గతిం జగమ్ము లలరించె న్నిత్యమాంగల్యమై.

మొదటి భాగం .-

ప్రణయయాత్ర-విషాదమోహనం-జన్మభూమి-

పరుషాలు-	4	+	11	+	12	=	27
పరుషద్విత్వాలు-	0	+	0	+	1	=	1
ఊష్మాలు	4	+	2	+	2	=	8
ఊష్మద్విత్వాలు	0	+	0	+	0	=	0
స్పృష్టోష్మ శ్వాస-	1	+	1	+	1	=	3
,, ,, ద్విత్వాలు-	0	+	0	+	1	=	1
పార్శ్వికాలు-	10	+	11	+	9	=	30

పార్శ్వక ద్విత్వాలు-	0	+	0	+	0	=	0
మహాప్రాణాలు	2	+	2	+	0	=	4
సంయుక్తాలు (పరుష, ఊష్మ, పార్శ్వక, మహాప్రాణాలు)	6	+	7	+	9	=	22
మొత్తం-	27	+	34	+	35	=	96

రెండవభాగం :-

ప్రత్యేకంగా అచ్చులు-	0	+	0	+	1	=	1
సరళాలు-	6	+	7	+	10	=	23
సరళ ద్విత్వాలు-	0	+	0	+	0	=	0
అనునాసికాలు-	10	+	13	+	15	=	38
అనునాసిక ద్విత్వాలు-	1	+	1	+	4	=	6
స్పృష్టోష్మ నాదాలు-	1	+	3	+	0	=	4
స్పృష్టోష్మనాదద్విత్వాలు-	0	+	0	+	0	=	0
అంతస్థలు-	6	+	4	+	2	=	12
అంతస్థ ద్విత్వాలు	0	+	2	+	2	=	4
సంయుక్తాలు- (సరళ, అనునాసిక, అంతస్థ, పార్శ్వక ఊష్మాలు)-	3	+	9	+	9	=	21
మొత్తం-	27	+	39	+	43	=	109

ఇవి శాతంలో, 96/205 - 46.8% మొదటిభాగమూ, 109/205 = 53.2% రెండవభాగమూగా కనిపిస్తుంది. అనగా ఈకవి శైలిలో వర్ణప్రౌఢిమా, సాధారణ భాషాప్రయోగ సమాననివృత్తిలో ఉన్నట్లుగా సూచించవచ్చు.

ఇక మూడవకవి, ఆధునిక కవితా ప్రపంచంలో మంచిపేరు సంపాదించుకొన్న డా॥సి. నారాయణరెడ్డి ఈయన తన కవితకు వాహికగా, మాత్రాచ్ఛందాన్నీ వచన కవితా విధానాన్నీ మాత్రమే గ్రహించడంవల్ల పై యిద్దరు కవుల గణచ్ఛందానికంటే భిన్నంగా వాటినే ఉదహరించవలసి వచ్చింది. అయినా వర్ణాల ఎంపికను (choice)నిర్ణయించడానికికవి యెన్ను కునే ఛందంఅడ్డురాదని చెప్పడంకూడా ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం

ఆయన మూడు ఖండికలూ,

1. నారాయణరెడ్డి గేయాలలో 'యౌవనం'-
మసక మసకగ బ్రతుకు
దెసల ముసిరిన కాల్య
తుహినావ కుంఠనము
తొలగించి వెలువడిన
ఉదయ సంధ్యా కాంతి
[illegible] యౌవనము.

2 గాంధీయంలో-
గులాబీని యే పేరున
పిలుచుకొన్న గానీ
అది సహజ పరిమళమ్ము
వదల దెన్నడేనీ

3. మంటలూ - మానవుడూ లో
మనిషి నడుస్తున్నాడు
తన నీడను చూచి
తానే జడుస్తున్నాడు
ఎవరినో వెన్నుపోటు పొడవబోయి
తన వెన్నుపూసే విరిగి
శోక ముడుస్తున్నారు.

మొదటిభాగం	యౌవనం		గాంధీయం		మంటలు - మానవుడు		
పరుషాలు-	9	+	4	+	9	=	22
పరుష ద్విత్వాలు	0	+	0	+	0	=	0
ఊష్మాలు-	6	+	2	+	2	=	10
ఊష్మద్విత్వాలు-	0	+	0	+	0	=	0
స్పృష్టోష్మ శ్వాసాలు-	0	+	1	+	2	=	3
,, ద్విత్వాలు	0	+	0	+	0	=	0
పార్శ్వికాలు	4	+	6	+	2	=	12
పార్శ్వక ద్విత్వాలు	0	+	0	+	0	=	0
సంయుక్తాలు	5	+	0	+	3	=	8
	24	+	13	+	18	=	55

రెండవభాగం -

సరళములు	5	+	6	+	9	=	20
సరళద్విత్వములు	0	+	0	+	0	=	0
అనునాసికములు	12	+	5	+	9	=	26
అనునాసిక ద్విత్వములు	0	+	3	+	5	=	8
అంతస్థలు	6	+	2	+	6	=	14
అంతస్థ ద్విత్వములు	0	+	0	+	0	=	0
స్పృష్టోష్మ నాదములు	0	+	1	+	1	=	2
,, ద్విత్వములు	0	+	0	+	0	=	0
సంయుక్తములు	2	+	0	+	0	=	2
ప్రత్యేకాచ్చులు	1	+	1	+	1	=	3
	26	+	18	+	31	=	75

ఇవి శాతంలో 55/130 = 42 3% : 75/130 = 57.7%-గా ఏర్పడుతున్నవి అనగా ఈ కవి శైలిలో ప్రౌఢిమను సూచించే వర్ణాల శాతం సారళ్యాన్ని సూచించే వర్ణాలశాతంకంటే బాగా తక్కువ అనగా శైలిలో ఉండే మార్దవ గుణాన్ని ఈ అంకెలు సూచించగలవు.

మొత్తంమీద పై ముగ్గురి కవుల వర్ణవైవిధ్యాల శాతం ఈక్రింది విధంగా ఉంది

మొదటి భాగం	పరుష	ఊష్మ	పార్శ్వక	మహాప్రాణ	సంయుక్తాలు
విశ్వనాథ	(37) 16 5%	(20) 8 9%	(32) 14 2%	(11) 4 9%	(40) 17 8%
నాయని	(32) 15.6%	(8) 3.9%	(30) 14 6%	(4) 2%	(22) 10.7%
~ ~ ~ రెడ్డి	(25) 19.2%	(10) 7.6%	(12) 9 2%	(0) 0%	(8) 6 10%

రెండవ భాగం	సరళములు	అనునాసిక	అంతస్థ	సంయుక్తాలు
విశ్వనాథ	(15) 6.7%	(27) 12%	(10) 4 4%	(32) 14.2%
నాయని	(27) 10 2%	(44) 21 4%	(17) 8 3%	(21) 10.2%
నారాయణరెడ్డి	(22) 14 2%	(34) 24.2%	(17) 12 10%	(2) 1.4%

ఇట్లా ప్రత్యేకంగా చూస్తే పరుషాల వాడుక విశ్వనాథకంటే నారాయణరెడ్డి రచనలలో ఎక్కువ. నాయని రెండు భాగాలకూ చెందిన వర్ణాలను సమాన నిష్పత్తిలో వాడడం కనిపిస్తుంది. ఈ పట్టిక కేవలం

ఒక్కో కవికి చెందిన మూడేసి పద్యాలను విశ్లేషించగా వచ్చిన పట్టిక మాత్రమే. ఈ రకమైన అధ్యయనం చెయ్యదలచుకున్న జిజ్ఞాసువులు, ఆయాకవుల రచనలన్నిటినీ ఇటువంటి పరిశోధనకులోనుచేసి, సరాసరి (Average) గణించి శైలిని నిర్ణయించవలసి ఉంటుంది. ఈ వ్యాసం ఈ పరిధిలో దిఙ్మాత్రకమైనది మాత్రమే.

పై విశ్లేషణ ఫలితంగా వచ్చిన ఈ ముగ్గురు కవుల యొక్క శైలిలోని ప్రౌఢిమ, సారళ్యాలను సూచించే అంశాల శాతం, పట్టికను ఈ క్రింద గమనించండి.

		ప్రౌఢిమ	సారళ్యం
1.	విశ్వనాథ	62 5%	37.5%
2	నాయని	46 8%	53.8%
3.	నారాయణరెడ్డి	42.3%	57.7%

ఒక్కో కవికి, తను రచనలు ఎత్తుగడలో ఒక్కో రకమయిన వర్ణాన్ని వాడడం ఇష్టంగా ఉంటుంది. ఇది ఆయా కవుల మానసిక తత్త్వానికి సంబంధించిన విషయం. ఆంగ్ల కవులలో మెకాలేకు 'A C E. అనే వర్ణాలతో మొదలయ్యే పదాలూ, బనియన్‌కు B. H K. అన్న అక్షరాలు మొదటగల పదాలూ ఎక్కువ సంఖ్యలో గణింపబడ్డాయి. అలాగే ఇక్కడి ముగ్గురు కవులలో, తలా పది పద్యాలు గ్రహించి, ఈ అంశం నిర్ధారించడానికి ప్రయత్నిస్తే అ పట్టిక ఇది.

		1	2	3	4	5	6	7	8	9	10
1	విశ్వనాథ										
1.	మధ్యాక్కరలు	పు	ప్ర	నా	సీ	ఇ	తా	కా	ఒ	ఒ	చ
2.	విశ్వనాథపంచశతి	ఏ	కా	ఒ	ఒ	ఇం	పో	మ	వా	న	హా
3.	కల్పవృక్షము	ఈ	ఇం	స	నా	ఇ	మ	ఎ	అ	అ	కా
4.	కుమారాభ్యుదయం	వి	స	ద	శ	న	కా	న	నే	ఒ	వ
5	శృంగారవీధి	ఈ	లా	క	నే	ల	ఆ	ఖా	కీ	మె	తో

2 నాయని

1. ప్రణయయాత్ర స్వ ప్ర సు మి చూ నె ప్ర గా తె స
2. మాతృగీతాలు ఎ ఎ ఎ సీ సి నే సి ఈ సీ నా
3. భాగ్యనగరకోకిల వ ల వె ఆ కా అ వి క్రో ఇం కా
4. విషాదమోహనం మో శే ఊ ఇ సు ఇ మం చం వం ఎ
5. జన్మభూమి హ ఈ నె నే స ప్ర ఏ ఏ చ అ

3 నారాయణరెడ్డి

1 నారాయణరెడ్డి
గేయాలు ప్రా భా గ బి వి ద్దు అ ఆ సం ష

2 విశ్వనాథ
నాయుడు సూ।పా తుం ప్ర సం రే కృ ద్వి ఆ న
3 స్వప్నభంగం నా తా ఎ నే క పి ఎ నా నే కా
4. మార్పునాతీర్పు నా షా నె ప తె న పం తు నా వ
5. మనిషీ చిలక అ ర పా పె టొ నో నీ ఏం అ ఎ

ఈ పై పట్టికలను పరుషాలూ, పరుషేతరాలూ, అచ్చులూ. అనే మూడు భాగాలక్రింద వింగడిస్తే, వాటి శాతం ఈ క్రింద అమర్చబడిన విధంగా ఉంటుంది.

	కవి	పరుషాలు	పరుషేతరాలు	అచ్చులు
1.	విశ్వనాథ	30%	38%	32%
2.	నాయని	24%	44%	32%
3.	నారాయణరెడ్డి	40%	42%	16%

ఈ ముగ్గురు కవులకూ, పరుషేతరాలను, (అనగా, సరళాలూ అంతస్థులూ, అను[illegible], పార్శ్వికాలూ) [illegible] వాడడం

ఇష్టంగా కనిపిస్తున్నది. విశ్వనాథకూ, నాయనికీ, పరుషేతరాల తరువాత అచ్చుల వాడకం ఇష్టం. ఇక్కడ కేవలం ఒక్కొక్కకవికి 50 పద్యాలవంతున మాత్రమే చూడడం జరిగినందువల్ల, ఇక్కడి ఈ లక్షణాలు వాళ్ళ వాళ్ళ శైలీ నిర్ణాయక విధానానికి తోడ్పడతాయో లేదో చెప్పడం కష్టమే. ఈ పద్ధతిలో వాళ్ళ అన్ని రచనల్నీ చూచి నిర్ణయించవలసిన ఆవసరం పరిశోధకుడికి ఉంటుంది.

ఇక మూడవ పట్టిక. ఈ ముగ్గురియొక్క తెలుగు సంస్కృత పదాల వాడుకలోని విరివిని సూచించే పట్టిక.

	కవి	తెలుగు	సంస్కృతం
1	విశ్వనాథ		
	కల్పవృక్షం	10	20
	మధ్యాక్కర	12	15
	శృంగారవీధి	8	20
2	నాయని		
	జన్మభూమి	21	6
	విషాదమోహనం	18	10
	మాతృగీతాలు	8	10
3	నారాయణరెడ్డి		
	విశ్వనాథనాయుడు	9	5
	స్వప్నభంగం	12	8
	మనిషి చిలక	11	6

ఇవి ఆయా రచనలలో ఒక్కొక్క పద్యం మాత్రమే తీసుకుని చేసిన పరిశీలన. సంస్కృత పదాల వాడుక విశ్వనాథలో హెచ్చు. మిగతా ఇద్దరిలో తెలుగు పదాల వాడుక హెచ్చు. అయినా ఇది ఆయా రచనల

నన్నిటినీ మొత్తం గ్రహించి గణించవలసిన విషయం. ఇక్కడి పరిగణన కేవలం దిక్ప్రదర్శనం మాత్రమే కాగలదు.

నాలుగవ పట్టిక, ఆయా కవుల శైలీ నిర్ణాయక అర్థచ్ఛాయను వివరించే పదబంధాల పరిగణాన్ని సూచించేది.

ఇది వర్ణాలతో సంబంధంలేని అర్థావధికి (Semantic Bord) చెందింది ఇక్కడ ఒక్కొక్కకవి రచనలో, వరుసగా 150 పద్యాలు గ్రహించి అందులో ఉండే పద బంధాలను లెక్కించడం జరిగింది. విశ్వనాథవారి పంచశతీ, నాయనివారి జన్మభూమీ, నారాయణరెడ్డి విశ్వనాథనాయుడూ, ఇక్కడ గ్రహించబడిన గ్రంథాలు.

ఇక్కడ పదబంధాల పట్టికను పొందుపరుస్తున్నాను.

విశ్వనాథ-		పుటసంఖ్య
1.	ఒక కంట సున్నమును వేరొకకంట బెల్లమును-	2
2.	వాడు విప్పెడి పురాణమ్ము ముందు-	16-46
3.	మాయూరి కొంపల నార్పినట్టి యతడు-	17-49
4.	ఎల్లశాస్త్రములును చేతనెమ్మ లేదు-	19-55
5.	గంపబద్ద కాకి విధాన-	39-98
6.	కలుసుకున్నట్టి సతి మాలకాకి యగుట-	40-117
7	కనుల జిల్లేళ్ళు పొదుచుకొను నేలా-	46-136
8	ఎన్నొ తరిగుడ్డలుండ నాగొంతు కత్తితోడ కోయనేల-	49-145

నాయని-		పుటసంఖ్య
1.	తండ్రి వెనక తండ్రి	2-6
2.	సుగ్రీవు నాజ్ఞ	2-8
3	ఒక్కచేయాపి యొందు చేయెరుంగని-	2-8
4	కలిసిరానై తీర్థమున్ స్వార్థమున్-	7-32
5.	చుట్టాల సురభి-	8-34

6	డెందమున స్వారి యొనర్చెదు త త్తరమ్ము-	6-34
7.	విజన తలంబున వి స్తరల్ వేసికో	10-47
8.	తూర్పె త్తిన	10-48
9.	చేతన్ దమ్మిడీ లేద	11-65
10.	ఇత్తొడు గె ట్టిడ్చుట	11-65
11.	కవితెలకు కాళ్ళు వచ్చె	13-85
12.	మది రంపకోత	20-99
13.	పూర్వ ళ్ళ ...ంపండి	23-123
14.	అల్లుకొనియెన్ మాయయ్యను	23-124
15.	పీట వేసికొనె లక్ష్మీకాంతు ...	23-125
16.	తలగొడుగు చిరిగి ఊతమ్ములకోలలు విరిగి	23-133

నారాయణరెడ్డి-		పుటసంఖ్య
1.	బూడిదలో పన్నీరై పోయె	4-24
2	నిప్పులను పుకిలించు గ్రీష్మము	12-75
3.	ఎదలో సహస్ర సురచాపములు విరిసె	13-78
4.	ఇంత చీమ చిటుకుమన్నను	15-86
5.	మూటను నిల్పునా గాలి	20-118
6.	ఆకు మాటు పిందె	21-124
7.	పిండికొట్టి	23-136
8.	ఆకువచ్చనే ఊహలు	24-144

దీనినిబట్టి-

విశ్వనాథ	3
నాయని	16
నారాయణరెడ్డి	8

ఇంతవరకూ నిర్ణయించిన అంశాలను బేరీజు వేస్తే ఈ క్రింది విధంగా ఉన్నది.

1. విశ్వనాథ-

   1. ప్రౌఢత్వాన్ని సూచించే వర్ణాల వాడుక 70% కాగా, సారళ్యాన్ని సూచించే వర్ణాల శాతం 36%.

   2. పరాది వర్ణాలు పోగా పరుషాలు పరుషేతరాలు, అచ్చులూ ఇంచు మించు సమానస్థాయిలో వా[illegible]గం కనిపిస్తుంది.

   3. రచనలలో సంస్కృత పదాల వాడకం ఎక్కువ.

   4. పద[illegible] చెప్పుకోతగ్గంత లేదు.

2. నాయని-

   1. సారళ్యాన్ని సూచించే వర్ణాలశాతం 60, ప్రౌఢత 48,

   2. పదాది వర్ణాలుగా పరుషేతరాలు వాటితో [illegible] సమానంగా అచ్చులూ వాడబడడం కనిపిస్తుంది, పరుషాల వాడుక మిగిలిన రెండింటితో పోలిస్తే తక్కువ.

   3. రచనలో తెలుగు సంస్కృతపదాల వాదకం[illegible] సమానం.

   4. పదబంధాల వాడకమూ ఎక్కువే.

3. నారాయణరెడ్డి-

   1. సారళ్యాన్ని సూచించే వర్ణాల వాడుక బాగా ఎక్కువ. ప్రౌఢిమను సూచించే వర్ణాలశాతం కేవలం 34 మాత్రమే.

   2. పదాది వర్ణాలుగా అచ్చుల వాడకం చాల తక్కువ. పరుషాలూ పరుషేతరాల సంఖ్య [illegible] సమానం.

   3. తెలుగు పదాల వాడకం ఎక్కువ.

   4. పదబంధాల వాడకం తక్కువ.

ఇంకా కావాలంటే మరికొన్ని శైలీ నిర్ణాయక లక్షణాలను, ఆయా కవుల రచనలలో నిర్ధారించి, వాటిని బట్టి ఒక్కొక్క కవియొక్క శైలిని, ప్రత్యేక ముద్రకలిగిన దాన్నిగా నిర్ణయించడానికి వీలు కలిగించుకొనవచ్చును ఒక కవి, (1) ఒక పదాన్ని ఎన్నిసార్లు వాడుతున్నాడు (2) ఆయన విభక్తులు వాడే విధానంలో ప్రత్యేకతలు (3) విశేషణాల వాడుకలో ఉండే విభిన్నతలు (4 అన్యదేశ్యాల వాడుక. (5) అన్యయాల వాడుక (6) వాక్య నిర్మాణ పద్ధతి- ఈ అంశాలనన్నిటినీ ఒక కవి యొక్క అన్ని రచనలనూ క్షుణ్ణంగా పరిశీలించి లెక్కలు కట్టినమీదట, ఆ అంకెలను చూచి, ఆ కవి శైలిని గుర్తించగలిగే సులువు ఏర్పడుతుంది. అటువంటి అంకెల నిష్పత్తిలో ఉన్న వారందరినీ ఒక విధమైన శైలి కలిగిన వారుగా నిర్ణయించవచ్చు. ఆ నిష్పత్తికి మరీ దూరంగా ఉన్నవారి శైలి విభిన్నమైనదిగా గుర్తించవచ్చును

కావ్యం చదివి, అర్థం చేసుకున్నమీదట, ఏ కవికి చెందిన శైలి, రీతి, వృత్తి, శయ్య ఇత్యాది అంశాలనయినా, అర్థం చేసుకోవడానికి వీలు కలుగుతుండగా, వర్ణాలను ఇంత శ్రమపడి అంకెలలోకి మార్చడంవలన ప్రత్యేకంగా ఒరిగేదేమిటి అనే ప్రశ్న ఉత్పన్నం కావడం సహజం.

కాని ఇక్కడ మనం ఒక విషయం గమనించక తప్పదు. ప్రపంచపరివ్యాప్తంగా ఉన్న ఏ భాషకు చెందిన కవుల, రచనా రీతులైనా ఇట్లా అంకెలలో బిగించి అందరికీ అందించగలిగితే, భాష అర్థంకాని ఏ పరిశోధకుడయినా ఆయా కవుల శైలీ పద్ధతుల్ని కేవలం అంకెల్ని చూచి అర్థం చేసుకునే అర్హతను సంపాదించుకోగలడు. అది సాహిత్య రంగంలో అతని పరిశోధన ముందుకు సాగడానికి దోహదం చేస్తుంది. తెలుగు కవులు కేవలం తెలుగు దేశానికే పరిమితులు కాకుండా, విశ్వవ్యాప్తమైన ప్రకాస్తిని పొందగలుగుతారు. అందుకే ప్రతిభాషకూ ఇటువంటి పట్టికలు అవసరం

ఇక రెండవది, కర్తతెలియని కృతి మనకు లభించినప్పుడు, లేదా ఒక గ్రంథకర్తృత్వ విషయంలో తీరని సందేహాలు కలిగినప్పుడు, గణాంకపద్ధతిద్వారా ఆయా రచనల్ని విశ్లేషిస్తే, ఆ అంకెలు, అటువంటి శైలిని, కలిగిన కర్తను మనకు నిర్దేశించవచ్చు-లేదా [illegible] వాడు గ్రంథకర్త కాదు అనే విషయాన్ని తేల్చి చెప్పవచ్చు.

ఈ పద్ధతిలో షేక్స్పియర్ రచనలన్నీ ఆతనివా కావా అనే పరిశోధనకు పాత్రాల్లు కాగలిగాయి.

తెలుగురంగంలోకూనా. శ్రీనాథుని ఇతర రచనలకు పల్నాటి వీరచరిత్రకూ మధ్య నుండే సంబంధం, ఆముక్తకూ, మనుచరిత్రకూ మధ్యగల కర్తృత్వ సందేహం [illegible] ఎన్నో అంశాలను ముమ్ముందు అంకెలద్వారా తీర్చుకోవడానికి వీలు కలుగుతుంది.

జిజ్ఞాసువు [illegible] పరిశోధకులు ఈ రంగంలో శ్రమించి ఖచ్చితమైన ఫలితాలను సాధించడానికి ఈ వ్యాసం దిక్ప్రదర్శనం మాత్రమే కాగలదని మనవి

— వివేచన, డిసెంబరు 1976

భాషలో నవ్యకల్పన

'ప్రవాహినీ దేశ్యా' అన్న వాక్యానికి అర్థం అంద రెరిగినదే. ప్రవహించే నదితో భాషను పోల్చదంలో ఎంతవరకు ఔచిత్యం ఉన్నది ? ప్రవహించే నదికి అనుక్షణమూ మార్పు కలుగుతున్నట్లుగా భాషకు కూడా మార్పు కలుగుతూనే ఉన్నదా ? కలిగే మార్పు నదికి కలిగినంత చురుకుగా, వేగంగా కలుగుతున్నట్లు ఇక్కడ కనిపిస్తున్నదా ?

ఏ భాషనైనా పరిశీలించి చూస్తే, అది రెండు పొరలలాగా కనపడుతుంది. అవి (1) బాహ్య నిర్మాణానికి సంబంధించిన పై పొర. (2) అంతర నిర్మాణానికి సంబంధించిన లోపలి పొర. ఒక భాషలోని వర్ణాలూ, పదాలూ మొదటి విభాగానికి చెందినవైతే. నుడికారమూ, వాక్యనిర్మితీ, రెండవ విభాగానికి సంబంధించినవి. భాష ధ్వనులలోనూ మరింత చురుకుగా వేగంగా నుడికారాల విషయంలోనూ వాక్య నిర్మాణం విషయంలోనూ మారదు. అనగా పరభాషలనుండి కొన్ని భాషాధ్వనులూ, పదాలూ యథాతథంగా ఒకభాషలోనికి ప్రవేశించడం సాధ్యం కాగలదు గాని ఒక భాషకు సంబంధించిన నుడికారం మరోభాషలోనికి యథాతథంగా రాదు. అట్లాగే వాక్యం కూడా అంత సులువుగా ప్రవేశించదు. ఒక భాష మరోభాషమీద ఏ కారణాలవల్లనైనాగాని ఎక్కువ ప్రభావాన్ని చూపించేదయితే అటువంటప్పుడు మాత్రమే స్థల కాల పరిస్థితులకు లోనై మాండలికమైన అంశంగానే ఒక్కొక్కప్పుడు వాక్యాలుకూడా మరోభాషలోనికి అనూదితాలై చొరబడవచ్చును.

హైదరాబాద్‌లో ఇద్దరు తెనుగువాళ్ళు తమ సంభాషణను ముగించే సందర్భంలో ఒకరు రెండవవారితో, ''మంచిది మళ్ళి గలుస్తాం'' అనడం వినిపించవచ్చు అంతే ''అచ్ఛా ఫిర్ మిలేంగే'' అన్న ఉర్దూ

వాక్యాని కిది అనువాదమే. అదేవిధంగా కళాశాలలో [illegible] దగ్గర ఉండే ఆయాలు 'టీచరమ్మకు అన్నం దిసిపిచ్చొస్తా' అన్నా, ఒక విద్యార్థి మరో విద్యార్థితో 'ఇప్పుడు నాకు ధా దాగిపియ్యాలె నువ్వు' అన్నా ఆ వాక్యాలు అనువాద వాక్యాలే. ఖానా ఖిలానా, చాయె పిలానా, అనే వాడుక ఉర్దూ వాడుకే గాని తెనుగువాడుక కాదు. ముఖ్యంగా, ఇంగ్లీషు ఉర్దూ భాషను ధారాళంగా మాట్లాడుకునే అలవాటు కలవారు, తప్పిదారి తెనుగులో మాట్లాడవలసి వచ్చినప్పుడు, ఇటువంటి అనువాద వాక్యాల్ని సునాయాసంగా తయారుచేసుకోగలరు–ఇప్పుడే మా అబ్బాయి తన స్నేహితులతో మాట్లాడడం గమనించగా, నాకు దొరికిన ఒకవాక్యం; వాక్యాన్ని చూడండి! "ఈరోజు నేను కాలేజికి వద్దామనుకున్నా, ఈ లోప లేమని దెలిసిందంటే కాలేజి లేదని!" ఉర్దూ వాక్యచ్ఛాయ ఇందులో ఉంది. [illegible] ఇటువంటి కొత్త ప్రయోగాలు కేవలం మాండలికమైనవిగానే నిలిచిపోవడం సంభవిస్తుంది.

ఈ రకంగా ఇతర భాషల ప్రభావాలవల్ల వ్యవహారంలోకి ఇటువంటి వాక్యాలు చొచ్చుకు రావడం ఒకపద్ధతి, ఇది కొంతవరకు సహజంగా జరుగుతుంది. (Natural innovation) ఇదీకాక ఉద్దేశపూర్వకంగా సాంస్కృతిక కారణాలవల్ల నవ్యకల్పన జరుగవచ్చు (Purposive innovation). ఇది రెండవ పద్ధతి సాధారణంగా, జనం, తాము ఇంట్లో మాట్లాడుకునే భాషకంటే భిన్నమైన భాషను వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు మాట్లాడవచ్చు. వార్తాపత్రికలు, రేడియో, టెలివిజన్‌వంటి ప్రచార సాధనాలలో ఉపయోగించే భాషకూడా [illegible] ఇక్కడ వక వెలిబుచ్చవలసిన భావం వివిధరంగాలకు చెందినది. రకరకాల సాంకేతిక విజ్ఞానాన్ని వెల్లడించేది; మనుషుని జీవితానికి ఉపయోగ కరమైనదే అయినా సాంకేతిక పదజాలంతోనూ, ఇతరభాషలనుండి గ్రహించిన పదజాలంతోనూ నిండి ఉంటేది; [illegible] భావాన్ని చాల సందర్భాలలో ఇంగ్లీషు, హిందీ వంటి పరభాషలనుండి తర్జుమా చేసుకోవలసిన అవసరం కూడా ఉంటుంది

ఈ అనువాద ప్రక్రియలవల్ల, తెలుగులో ఏర్పడేవాక్యాలు, మామూలు తెలుగు వాక్యాలుగా ఉండవు. తెలుగువాక్యాలు సహజంగా చిన్నవైనప్పుడే ఎక్కువఅర్థస్ఫోరకతను కలిగి ఉంటాయి. వాటిలో సూటిదనంఅప్పుడే వస్తుంది. కాని, ఇంగ్లీషులో మాట్లాడే టప్పుడు వాక్యాలు చిన్నవిగా కనిపించినా వ్రాతలో పెద్దవాక్యాలే ఉంటాయి. ఎంతపెద్దవాక్యం వ్రాసినా అర్థబోధకతలో అన్వయక్లిష్టత ఆభాషలోఉండదు. తెలుగులో అట్లా సంశ్లిష్ట వాక్యాలు వ్రాస్తే అన్వయక్లిష్టత తప్పకుండా ఏర్పడుతుంది.

ఉదాహరణకు ఈ క్రింది వాక్యాని పరిశీలిద్దాం ఇది ప్రజాశక్తి (1-1-1978) నుండి ఉద్ధరింప బడిన వాక్యం.

"మితవాద కమ్యూనిస్టుపార్టీ, (ఏకవచనం) ఏ పార్టీతో తాము ఏకమవ డానికి నిర్ణయించుకున్నారో, (బహువచనం) ఆ పార్టీకెల్లా వామపక్ష ప్రజా తంత్ర ముద్రలు తగిలించే, మన మితవాదకమ్యూనిష్టు నాయకుల రాజకీయాలు (... ఎంతటి ... కోరు ... ల్లో (బహువచనం ...ది" (ఏకవచనం) వాక్యం ఇంతపెద్దదిగా తయారయినందువల్ల ఏకవచన, బహువచనాలు తారుమారయినాయి. వాక్యానికి కర్తృత్వ ...చే వాక్యభాగం అ... లో పడిపోయింది.

మరొక వాక్యాన్ని పరిశీలిద్దాం. ఇది ఆంధ్రప్రభ (1-2-1978) నుండి గ్రహించింది.

"చిలకలూరిపేట నుండి పోటీ చేయడానికి అభ్యర్థిగా నిన్నరాత్రి ప్రకటించిన ఆంధ్రాయూనివర్సిటి మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య ఎన్నికలలో పోటీచెయ్యడానికి విముఖత తెలియజేసి నందువల్ల ... శ్రీ పీటర్ పాల్‌కు ఈ నియోజకవర్గంనుండి పోటీచెయ్యడానికి కాంగ్రెస్ టికెట్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి నేడు పత్రికావిలేకరుల గోష్ఠిలో ప్రకటించారు." ఇది చాల పెద్దవాక్యం ఇందులో అన్వయసౌలభ్యం

లేదు. దీన్ని మూ... విభజిస్తే అర్థబోధ బాగా జరుగుతుంది. చూడండి-

1. చిలకలూరిపేట నుండి పోటీ చెయ్యడానికి ... వర్సిటీ మాజీవైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్యను అభ్యర్థిగా నిన్నరాత్రి ప్రకటించారు.

2. ఆయన ఎన్నికలలో పోటీ...నికి విముఖత తెలియజేశారు.

3. ...శాసన సభ్యుడు శ్రీపీటర్‌పాల్‌కు ఈ నియోజకవర్గంనుండి పోటీచెయ్యడానికి టికెట్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి నేడు పత్రికవిలేకరులగోష్టిలో తెలి... రు.- అన్వయ సౌలభ్యంకోసం అనువాదవాక్యాలను చిన్నవిగా విరగొట్టుకోవడం తప్పనిసరి- కాని పత్రికల భాషతో ఇటువంటి వాక్యాలు కుప్పలు తిప్పలుగా తెలుగు భాషలో జొరపడుతూనే ఉన్నవి పత్రికా పఠనం చేసేవారు అటువంటి వాక్యాలను చదవడానికి, తర్వాత రాపీగా అర్థం చేసికోవడానికి మెల్లిమెల్లిగా అలవాటు పడిపోతున్నారు. ఈక్రింది వాక్యాన్ని గమనించండి-

ఈనాడు-80-1-78 :- "మన దేశంలో వినిమయ సరకుల ధరల పెరుగుదలకు ... మన భారీ కీలక పరిశ్రమలోని గరిష్ఠ ఉత్పాదకశక్తి వినియోగంలోకి వచ్చేరీతిలో మన ... ఇతర దేశాలు అధికమైన లాభాలు పొందని పద్ధతిలో మనదేశపు ఎగుమతుల విధానంలో వెంటనే ప్రాతిపదిక స్వరూపపు మార్పులను తీసుకు రావలసిన అవసరం ఉందని గడచిన రెండు దశాబ్దాల అనుభవం వివరిస్తున్నది."
ఈ వాక్యాని ఒక్కసారి చదివి అర్థం చేసుకోవడం అంత సులువైన పని కాదు. అయినా జనం తప్పనిసరిగా చదివి తంటాలుపడి అర్థం చేసుకుంటున్నారు. పత్రికల భాషలోని వాక్యరచన యిలా వాంఛనీయం కాని క్రొత్త దారులు త్రొక్కుతున్నట్లే, ఇతర ప్రచార సాధనాలలోని వాక్యాలు కూడా రూపొల్ని సంతరించు కొంటున్నాయి.

1-2-70నాడు, టెలివిజన్‌లో చూపించిన గ్రామస్థుల కార్యక్రమంలో ఈ వాక్యాలను నేను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం చెఱకు పెంపకాన్ని గురించి. గ్రామస్థులకు వివరించిచెప్పే కార్యక్రమం. ఈ క్రింది వాక్యాలను వాళ్ళు ఎంతవరకు అర్థం చేసుకోగలరో నాకు సందేహమే.

1. మొక్కలు కింద పడకుండా నిటారుగా నిలబడి రోగములు తక్కువ వచ్చు ఆవకాశము లభించును.

2. ,,లి˘˘ రం లేని ఎండ బాగుగా ఉన్న రోజున ఎరువులు చల్లాలి.

3. పుష్కలపంట నీళ్ళల్లో కలిపిన ఎరువులవల్ల తప్పదు.

ఈ వాక్యాలలో నిర్మాణ పరమైన దోషాలను మనం గుర్తించవచ్చును. వీటిని చిన్న చిన్న మార్పులతో, అర్థబోధకాలుగా ఉండేట్లు చేయడం కష్టంకాదు. చూడండి

1. మొక్కలు కిందపడకూండా నిటారుగానిలబడి తే)(వాటికి) రోగములు తక్కువ వచ్చు ఆవకాశము లభించును

2. గాలి దుమారం లే(నప్పుడు) ఎండ బాగుగా ఉన్న రోజున, ఎరువులను చల్లాలి.

3. పుష్కల (మైన) పంట "నీళ్ళల్లో కలిపిన ఎదువులు" వేయటంవల్ల తప్పదు.

ప్రచారసాధనాలలో భాషను వాడేవాళ్ళు తెలుగు వాక్య నిర్మాణంపట్ల కించిత్తు శ్రద్ధ చూపితే ఇటువంటి అర్థక్లిష్టత గల వాక్యాలు కొత్తగా భాషలోనికి చొరబడకుండా జాగ్రత్తపడవచ్చు ఉద్దేశ్యపూర్వకంగా తెలుగు భాషలోనికి ఇటువంటి వాక్యాలను నిర్మించి ప్రవేశపెట్టడం జరుగుతున్నా, ఇవి ప్రజల వ్యవహారంలో స్థిరస్థానాన్ని సంపాదించలేవు ప్రాచీన గ్రాంథిక భాషకులవలె ఇటువంటి భాషకూడా జన జీవితంలో మనిషి మనిషికీవ్యాప్తిని

పొందదు. జనులు కేవలం పత్రికల చదివేటప్పుడూ, రేడియో వినేటప్పుడూ, మాత్రమే ఈ రకమైన వాక్యరచనను పరిమితం [illegible] రు.

ఏ భాషలోని పదజాలమైనా చాల వేగంగా మార్పును కోరుతూ, స్వీకరిస్తూ ఉంటుంది. పదజాలంలో కలిగే మార్పుల్ని రెండు రకాలుగా విభజించుకోవడానికి వీలున్నది.

1) ఇతర భాషలనుండి ఆదానక్రియ (D[illegible]) వలన కలిగే మార్పు.

2) అవసరాన్ని బట్టి, ఒక భాష తనంతట తానుగా వర్ణనాత్మకంగా పదాల్ని నూతనంగా సృష్టించుకోవడం వలన కలిగే మార్పు దీన్నే నవ్యకల్పన (Innovation) అనవచ్చును ఈ నవ్యకల్పనను కొన్ని తెగలుగా విభజించవచ్చును.

1 దేశ్యమైన పదజాలం యొక్క సహాయంతో, వర్ణనాత్మకంగా అవసరానికి తగిన పదాల్ని సృష్టించుకోవడం :- ఉదా॥ జానపదుల భాషలో మగపిల్లవాడు 'తనింటి దీపం'- ఆడపిల్ల 'పరింటి దీపం'

చంకదాటు	=	చంటిపిల్ల
మదుసాల	=	నలుగురూ ఉండేచోటు
పదుసాల	=	వరకటిల్లు

2. ఇతర [illegible] పదాలను గ్రహించవలసి వచ్చినప్పుడు, ఆ పదాలను మక్కికి మక్కి పదానువాదాలను తన భాషలోనికి తీసుకురావడం.

Black Market	=	నల్లబజారు
Dearness Allowance	=	కరువు భత్యం
Evening College	=	సాయం కళాశాల
Certified School	=	ధ్రువీకృత పాఠశాల
F[illegible] pen	=	ఊట కలం

3. ఇతరభాషలనుండి పదాలను సమాసాలుగా తీసుకురావలసివచ్చినప్పుడు, అందులో ఒక భాగాన్ని తన భాషలోదొరికే పదాలతోనూ, మరొకభాగాన్ని, అది యే భాషకు చెందిందో ఆ భాషలోని పదాలలోనూ కూర్చడం.

Petromax Light	=	పెట్రమాక్సు దీపం
Kerosine Oil	=	కిరసనూనె
Motor Car	=	మోటారు బండి
రేల్ గాడీ	=	రైలు బండి
కాఫీ పౌడర్	=	కాఫీ పొడి
టీ పౌడర్	=	టీ పొడి

4. కొత్తభావాన్ని సూచింపవలసి వచ్చినప్పుడు, ఇదివరకు భాషలో వేరే అర్థంలో వాడుకలో ఉన్న పదాలను అందుకు ఉపయోగించుకోవడం.

Notice	=	శ్రీముఖం
Air hostess	=	ఆకాశకన్య
A. I. R.	=	ఆకాశవాణి
S[illegible]	=	సచివాలయం
Vice-Chancellor	=	కులపతి
Con[illegible]	=	స్నాతకోత్సవం
Pro[illegible]	=	ఆచార్యుడు

5. ఒక భాషలో జనించిన పదాన్ని ఎటువంటి అనువాదమూ లేకుండా స్వీకరించి వ్యవహారంలో దాన్ని స్థిరం చేయడం.

I[illegible]	=	ఇన్స్టాల్‌మెంట్	(వాయిదా)
Principal	=	ప్రిన్సిపాల్	(ప్రాధ్యాపకుడు)
Student	=	స్టూడెంట్	(విద్యార్థి)

College	= కాలేజి	(కళాశాల)
Politics	= పాలిటిక్స్	([illegible])
Vote	= ఓటు	
Candidate	= కాండిడేటు	(అభ్యర్థి)

ఇటువంటి పదాలకు అనువాదాలు జరిగినా, (కుండలీ కృతాలు) ఆ అనువాదాలకంటె అసలు పదాలే [illegible]రంలో ఎక్కువగా విని పించడం జరుగుతుంది.

6. కొన్నిపదాలయొక్క అసలు రూపాలకంటె సంక్షిప్త అక్షరరూపాలే (Abbrivited forms) ఎక్కువ వాడుకలో ఉంటాయి. అవే చివరకు ఆ అర్థాలకు సంకేతాలుగా మారి క్రొత్త పదాలై స్థిరపడ తాయి

Dearness Allowance	= డియ్యే	(D.A.)
Road Transport Corporation	= ఆర్టీసీ	(R.T.C.)
Television	= టీవీ	(T.V.)
Overtime	= ఓటీ	(O.T.)
All India Radio	= ఏ అయ్యార్	(A.I.R.)

7. కొన్ని పదాలకు ఒక భాషలో [illegible] కావలసివచ్చినప్పుడు, ఆ భాషలో కేవలం పదానికి పదంగా [illegible]కుండా మొత్తం భావాన్ని [illegible] భావానువాదాన్ని గ్రహిస్తుంది.

Indira wave	= ఇందిర [illegible]
Hijack	= దారి మళ్ళింపు
Running C[illegible]entary	= ప్రత్యక్ష వ్యాఖ్య

ఇట్లు సూక్ష్మంగా పరిశీలిస్తే భాషలోనికి ప్రవేశించే క్రొత్తపదాల ఒరుతెన్నులను ఖచ్చితంగా నిర్ధారించవచ్చును.

భారతీయ భాషలన్నీ సంకేతపదజాలాన్నీ, శాస్త్ర విషయక పదజాలాన్నీ, పర్షియన్ అరబిక్ భాషలనుండీ, ఆంగ్లభాషనుండి గ్రహిస్తున్నాయి. సంస్కృతం ఏ భారతీయ భాషలోనయినా అంతస్స్రోతంగా ఇమిడే భాష. అందువల్ల భారతీయ భాషలలోనికి ప్రవేశించే క్రొత్తపదాలు, చాలావరకు పోలికలు కలిగివుండడం కనిపిస్తుంది. పత్రికలలో వాడే నవ్యకల్పనల్ని* క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ అంశం స్పష్టమవుతుంది.

(ప్రక్క పేజీలో ఉన్న పట్టిక చదవండి)

ఇట్లా ఇంగ్లీషు భాషలలోనికి చేరబడిన సాంకేతిక పదజాలాన్నంతటినీ ఉదహరించవచ్చును.

పదాలనూ, వాక్యాలనూ ఒక భాషలోనుండి గ్రహించేటప్పుడు, గ్రహించే భాషకు సహజమైన నిర్మాణపు మెలకువల్ని, ఒదుగుతూ, గుర్తించి అవసరాలలో గ్రహిస్తే అవి జనవ్యవహారంలో స్థిరత్వాన్నివహించి అల్లుకొనిపోగలవు. నవ్యకల్పన అనే లక్షణం పెరిగే భాషలో విధాయకంగా ఉండే లక్షణం.

---

*ఫిబ్రవరి 1, 2, 3 తారీకులలో ఉస్మానియా యూనివర్సిటీ లింగ్విస్టిక్ శాఖవారు భారతీయ ప్రచార సాధనాలలోని భాష — ఆధునికత అనే అంశంపై జరిపిన గోష్ఠిలో ప్రసంగవశాత్తు అన్ని భాషలలోని నవ్యకల్పనల్ని చర్చించడం జరిగింది. ఈ పట్టిక అక్కడ [illegible] సమాధానంవల్ల కూర్చబడ్డది. అందుకు వారికి కృతజ్ఞతలు.

ఇంగ్లీషు	తెలుగు	కన్నడం	మరాఠీ	హిందీ
Time Capsule	కాలనాళిక	కాలనాళ	కాలకుపీ	కాలపాత్ర
R[illegible]	చక్ర ప్రణాళిక	ఆవర్తయోజనె	ఆవర్తియోజనా	ఆవర్తియోజనా
Black money	నల్లడబ్బు	కప్పుహణ	కాలాపైసా	కాలధన్
A[illegible]	ఆందోళన	ఆందోళనె	ఆందోలన్	ఆందోలన్
Heavy Water Project	భారజల ప్రణాళిక	భార[illegible]	జడజల ప్రకల్ప	భారజల్ ప్రకల్ప
Inter[illegible] missile	ఖండాంతరక్షిపణులు	అంతర్దేశీయక్షిపణి	అంతర్దేశీయ క్షేపణాస్త్ర	అంతర్దేశీయ క్షేపణాస్
Family [illegible] g	కుటుంబ నియంత్రణ	[illegible]	[illegible]	పరివార నియోజన్
United Nations	సంయుక్త రాష్ట్రాలు	సంయుక్త రాష్ట్రగళు	రాష్ట్రసంఘ	రాష్ట్రసంఘ్
Plan	యోజన	యోజనె	పరికల్పన్	యోజన
R[illegible]	అర్థ్యర్థన	బేడికె	అభియాచన	అభియాచన
Air hostess	ఆకాశకన్య	గగనసఖీ	[illegible]	ఆకాశకన్యా
S[illegible]	[illegible]	మంత్రాలయ	[illegible]	సచివాలయ
Social welfare	సాంఘిక సంక్షేమం	సమాజకల్యాణ	సమాజ్ కల్యాణ్	సమాజ్ కల్యాణ్
Hunger Strike	నిరాహారదీక్ష	నిరశనదీక్ష	భూక్ హరతాళ్	అనశన్
Air C[illegible]	వాతానుకూలం	వాతానుకూల	వాతానుకూలిత	వాతానుకూల్